Issued on 22—6—1956



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

THURSDAY, 14TH JULY, 1955.

VOLUME II — No. 5.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

Price 6 annas.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

THURSDAY, 14th JULY 1955.

The House met in the Assembly Hall, Kurnool at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. OATH OR AFFIRMATION BY NEW MEMBER.

Sri V. Kothandarama Reddi took the prescribed oath.

II QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS.

PUBLICATION OF A TELUGU WEEKLY BY GOVERNMENT

149

410 Q.—Sri P. RANGA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that the Government propose to publish a Telugu Weekly or a fortnightly; and

(b) if so, the particulars of such a publication ?

The Hon. Sri B. GOPALA REDDI :—

Clauses (a) and (b)

The matter is under the consideration of the Government and no decision has yet been taken.

SRI P. RANGA REDDI :—ఇతర రాష్ట్రములు అన్నిటిలో కూడా దాదాపు ఇటువంటి పత్రికలు ప్రభుత్వముచే నడుపబడుచున్నవి. మన రాష్ట్రములో కూడా సత్వరముగా నడుపుటకు చర్యతీసుకుంటారా ? తీసుకొనేటప్పుడు ఇటువంటివి 2 భాషలలో (తెలుగు, ఇంగ్లీషులలో ప్రకటిస్తారా లేక తెలుగులోనే ఉంటుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఇతర రాష్ట్రాలలో యీ publicity కోసము ఏవిధముగా ఖర్చుపెట్టుచున్నారో తెలుసును. కాని మనకు అనేక యిబ్బందులు, ప్రింటింగు ఇబ్బందులు ఆర్థికమైన ఇబ్బందులుఉన్నవి. ఇవన్నీ చూచుకోవలసిన అవుసరము ఉన్నది. ఈ విషయము అంతా చూచి ఎన్నిభాషలలో ప్రకటించడం అనునదికూడా ఆలోచించబడుతుంది.

SRI P. SUNDARAYYA :—Statistical Bulletin అనే పత్రికను తెప్పించేందుకు ప్రయత్నంచేస్తారా? ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన లెక్కల వరకైనా తెప్పిస్తారా? ఇవి వారమునకు ఒకసారి Gazette లో వస్తున్నవి. అవి సమగ్రంగా లేవు. కనీసము నెలకొక పర్యాయముఅయినా తెప్పించేందుకుగాని, గెజెట్ లో వేయడానికిగాని ప్రయత్నంచేస్తారా?

THE HON. SRI B. GOPALA REDDI :—ఇప్పుడు వారం వారం ఇస్తున్నాము. మీరు నెలకొకసారి యిమ్మంటారా? వారం వారం ఇచ్చేవి సమగ్రంగా లేకపోతే మాసను మాసముయిస్తే సమగ్రంగా ఉంటాయని అనుకోవడము ఎట్లా?

SRI P. SUNDARAYYA :—ఇప్పుడు ఇచ్చేవి చాలాకొద్ది మాత్రమే Cost of living index తరువాత prices మాత్రము యిస్తున్నారు. కాని కాని వివిధశాఖల అభివృద్ధినిగాని ఇతర ముఖ్యవిషయాలను గురించిగాని Government of India వారి Journal of Industry and Commerce అను దానిలో ఎట్లాయిస్తున్నారో అటువంటి statistics ఆంధ్రకు సంబంధించినంత వరకు తెలుగులో వచ్చేందుకు ప్రయత్నము చేస్తారా!

THE HON. SRI B. GOPALA REDDI :—నేను మొదటనే విన్నవించాను. కొంతవరకు మన Government Press లో మన publications వేయిడానికే వీలులేకుండాఉన్నది. అది చక్కచేసుకుంటేనేగాని ఏదీ తలపెట్టడానికి వీలులేకుండాఉన్నది. సాధ్యమైనంత త్వరలో చేయడానికి ప్రయత్నము చేస్తాను.

SRI D. KONDAIAH CHOWDARY :—గత ప్రభుత్వం దీనిని Weekly గా గాని fortnightly గా గాని publish చేయడానికి ఏమైనా నిర్ణయము తీసుకున్నదా? అట్లా నిర్ణయం తీసుకుంటే మరల ఇప్పుడు దానిని ఆలోచించవలసిన అవుసరము ఏమున్నది?

THE HON SRI B. GOPALA REDDI :—ఆర్థిక లోపమువల్ల.

SRI P. VENKATASUBBAYYA :—ఇప్పుడు వెలువడుతున్న "పాడిపంటలు" అను పత్రిక ప్రభుత్వపత్రిక కాదా?

14th July 1955]

THE HON. SRI B. GOPALA REDDI :—ఏ అది Agricultural Department క్రిందకు వస్తుంది. దానికితగిన ఆదాయం ప్రత్యేకంగా ఉన్నది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—గవర్నమెంటు ఇప్పుడు పబ్లిష్ చేయబోయే పుస్తకాలు పత్రికలుఅన్ని ఆంధ్రలోనే publish చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—తెలంగాణాలో ఉండ కూడదని మా ఉద్దేశ్యము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Madras area లోకి పోకూడదని వీలైనంతవరకు ఇక్కడ industries develop కావాలి కనుక ఇక్కడ workers కు అవకాశము యివ్వాలి గనుక ఆంధ్రలోనే అచ్చు అయ్యేటట్లు చూడాలని నా కోరిక.

THE HON. SRI B. GOPALA REDDI :—మనపని సాగించు కోవాలిగాని ఇంతస్థానిక అభిమానంచూపిస్తే కష్టమవుతుందేమో. మద్రాసుకు కొన్ని పోవలసివస్తాంది. కొన్ని రోగాలకుకూడా అక్కడకు పోవలసివస్తుందేమో.

SRI C. SUBBARAYUDU :—ఈ publication కు ఎంతఖర్చు అవుతుందో అంచనా వేశారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఎంత కావాలంటే అంత పెట్టవచ్చు. దానికి అంచనాఅంటే, అది వారపత్రికా, పక్షపత్రికా ఎటువంటి పేపరుమీదచేయాలి, ఎన్నిభాషలలో వేయాలి, అన్ని సమస్యలు నిర్ణయించుకున్నప్పుడు దాని అంచనా విషయం వేస్తుందికాని, లేకపోతే ఎంతకావాలంటే అంతపెట్టుకో వచ్చు.

SRI P. RAMACHARLU :—ఆర్థికలోపమువల్ల వేరేపత్రికను ప్రచురించనప్పుడు Government వారు చెప్పవలసిన విషయాలు వారపత్రికలవారికి అందిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—దినపత్రికల correspondents ఇక్కడ ఉన్నారు. అప్పుడప్పుడు Government వారి దగ్గరనుంచి సమాచారము స్వీకరిస్తూఉంటారు. దినపత్రికలలో వచ్చినప్పుడు వారపత్రికలలో వేసుకోడానికి మాకు అభ్యంతరములేదు.

Tar Road in Parvatipuram.

150—

*417 Q.—SRI P. GUNNAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the scheme sanctioned 2 years back, of laying a tar road two miles in length in the main bazar street of Parvatipuram, is still not taken up ; and.

(b) if so, the reasons therefor ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) the answer is in the negative.

కాని supplementaries కొంత avoid చేసేందుకుగాను గున్నయ్య గారికి కొంత information ఇస్తే తరువాత వారు మిగిలిన కాలాన్ని వాడుకోవచ్చు. పార్వతీపురం మధ్యనుంచి వెళ్లే యీ రోడ్డుకు తారువేయడానికి రు 9500/- sanction అయినది. Tenders పిలచినప్పుడు 41% ఎక్కువగా tenders వచ్చినందువల్ల వాటిని accept చేయలేదు. తరువాత పిలిస్తే tenders రాలేదు. కాబట్టి departmentalగా యీ పనిచేస్తున్నారు. దాదాపు పని పూర్తి అయిపోయింది. దాదాపు రు 9000/- లు వరకు ఖర్చుపెట్టబడింది. ఇప్పటికి పూర్తి అయి ఉంటుందని అనుకొనుచున్నాను.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా! 2 సం॥ అయినది, tenders పిలిస్తే ఎవరూరాలేదని చెబుతున్నారు. గోదావరిజిల్లానుండి చాలామంది contractors వచ్చిఉన్నారు. అలాంటివారికి Engineer గారు contracts ఇచ్చి sanction అయినటువంటి డబ్బును ఖర్చుపెట్టకుండా ఎందుకు ఉన్నారో, మంత్రిగారు సెలవిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—శ్రీకాకుళంజిల్లాలో రు 9500/- లు ఖర్చుపెట్టగల కంట్రాక్టర్లులేరన్నమాట. అందుకే గోదావరినుండి వచ్చినవాళ్లు 41% ఎక్కువపెట్టారు. ఎవరుఅయితేనేమి మన ఇంజనీర్లు పనిచేస్తున్నారు. దాదాపు పని పూర్తిఅయినది గదా.

14th July 1955]

SIVOIJAMA LANDS IN NELLORE DISTRICT

151--

* 471 Q.--SRI P. GOPALAKRISHNA REDDI : (put by SRI A. C. SUBBA REDDI), Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) the total extent of Sivoijama lands in Nellore districts ;

(b) the total extent granted on pattas ; and

(c) whether any applications are pending with the Government ?

The HON. SRI K. CHANDRAMOULI :--

Clause (a) :—The total extent of Sivoijama lands in Nellore district is 70,000 acres.

Clause (b) :—The total extent assigned is 4,362·45 acres. For an extent of 1,650 acres 563 pattas have been issued.

Clause (c) :—Applications are pending for the assignment of an extent of 22,363 acres.

SRI D. KONDIAH CHOWDARY :—ఇదివరకే పెద్దపెద్ద భూస్వాముల దగ్గర ఉన్నటువంటి సివాయిజమా భూములను వెంటనే ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకొని బీదవారికి ఇస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ప్రయత్నంచేస్తాము.

SRI B. SANKARAIAH :—ఈ కోరవ పట్టాలు ఇవ్వడానికి ఎంతో కాలము పట్టుతుంది? జిల్లాలో అన్నితాలూకాలలో కూడ పట్టాలు ఇవ్వడానికిగాను పేచీ ఉంటూరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఎంతకాలం పట్టుతుందో definite గా చెప్పడం కష్టము. సాధ్యమైనంత త్వరలో చేయడానికి ప్రయత్నిస్తాను.

SRI T. RAMACHANDRA REDDI :—కొన్ని జిల్లాలలో సివాయి జమాభూములకు పట్టాలు ఇవ్వడం నిలుపుదల చేశారు ఎందుకండి ?

THE HON SRI K. CHANDRAMOULI :—వేరే ప్రశ్న వేస్తే చెప్తాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—పెద్ద పెద్ద భూస్వాముల క్రింద ఎన్నివేల ఎకరాలు ఉన్నదో చెప్పగలరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇప్పుడు చెప్పడానికి సాధ్యం కాదు.

SRI S. VEMAYYA :—70 వేల ఎకరాలు సివాయిజమా క్రింద ఉన్నదని చెప్పారు. అందులో భూమిలేని పేదల క్రింద ఉన్నదాని విస్తీర్ణమెంత ? భూమి కలిగి ఉండికూడ, పట్టాభూములు కలిగి ఉన్నవాళ్ల స్వాధీనములో ఉన్నదాని విస్తీర్ణమెంత?

MR. SPEAKER :—Separate question may be put.

SRI C. SUBBARAYUDU :—ఈ 70 వేల చిల్లర ఎకరాలలో, ప్రాజెక్టుల క్రింద వచ్చినది ఎంతఉన్నది? లేనిది ఎంతఉన్నది ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ప్రాజెక్టుల area లో కూంత ఉన్నది సరిగా నిర్ణయం కాలేదు.

SRI P. SUNDARAYYA :— 70 వేల ఎకరాల శివాయిజమా భూములలో 4 వేలు చిల్లరకు మాత్రం పట్టాలుఇవ్వడం జరిగింది, 22 వేల ఎకరాలకు మాత్రం applications ఉన్నాయి అన్నారు. మిగిలిన వాటిని గురించి applications రాలేదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఉన్న information ఇదే.

SRI A. C. SUBBA REDDI :—Pending applications లో political sufferers నుంచి వచ్చినవి ఎన్నిఉంటాయో చెప్పగలరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరే ప్రశ్న వేయండి.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా ! ఈ బంజరు భూములను మార్కెట్‌లో ఒకవిధమైన ధరకు అమ్మాలని ఇప్పుడు ప్రభుత్వము నిశ్చయించుకొన్నది ! కాబట్టి, పట్టాలిచ్చిన భూములకుకూడ ఆ విధంగా ధరరాబట్టడానికి ప్రయత్నం చేస్తుందా ! లేక ఆ భూములను మినహా యిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇదివరకు పట్టాలు ఇచ్చినవారికి యీ విషయము అన్వయించేది.

SRI P. VENKATASWAMI REDDI :—అధ్యక్షా! వెంకటగిరి ఎస్టేటులో ఈ శివాయిజమా భూములు ఈనాటివరకుకూడ, రైతులకు, పేదవారికి ఎవరికీకూడ పంపకంకాకుండా ఉన్నవి. అది ఏకారణంచేత ? ఇకమీదట అవి పంపకం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—Survey, Settlement లలో, difficulties ఉన్నాయి. సాధ్యమైనంతవరకు అక్కడ వాళ్లకు వాటిని ఇవ్వడానికి ప్రయత్నంచేసి తరువాత ఆ భూములు వారికే ఇవ్వడానికి ప్రయత్నంచేస్తాను.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా! నాలుగువేల ఎకరాలకు పైగా పట్టాలు ఇచ్చామనిఅన్నారు. అందులో భూములు లేనివాళ్లు ఎంతమంది ? భూములుఉండి పట్టాపొందినవాళ్లు ఎంతమంది?

MR. SPEAKER :—It is already put and disallowed.

SRI S. NARAYANAPPA :—ఈ శివాయిజమా భూములను పట్టాకు ఇచ్చే సందర్భములో general గా ప్రభుత్వంవారు irrigation projects క్రింద ఉన్నవి ఇవ్వకూడదని, ఉత్తరువులు పంపించారని కలెక్టర్లు చెప్పతున్నారు. కనుక ఈ ప్రాజెక్టులకు సంబంధించినటువంటి శివాయిజమా భూములను పరిష్కరించి పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నంచేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు ప్రయత్నం చేయడంలో అభ్యంతరంలేదు.

SRI G. NAGESARA RAO :—ఇదివరకు పట్టాలుఇచ్చిన వాటిలో అసలు శివాయిజమాదారులకే ఇచ్చారా, లేకపోతే శివాయిజమాదారులను తొలగించిన తరువాత రాజకీయబాధితులకు ఇచ్చినవి ఏమైనా ఉన్నాయా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇక్కడ వేసిన ప్రశ్న శివాయి జమాదార్లకు సంబంధించినది.

MR. SPEAKER :—A separate question may be put.

STARTING OF AN INDUSTRIAL INVESTMENT CORPORATION FOR THE STATE.

152—

* 391 Q.—SRI P. RANGA REDDI :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state ;

[14th July 1955

(a) whether there is a proposal to start an Industrial Investment Corporation for this State ; and

(b) if so, for what purpose ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Yes, Sir. There is a proposal to start a Financial Corporation in this State under the State Financial Corporations Act, 1951.

(b) For the purpose of financing medium and small scaleindustries in this State.

SRI P. RANGA REDDI :—ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఇటువంటి సంస్థ ఒకటి ఉండినదా ? అందులోనుంచి ఇప్పుడు మనకు ఏమైనా quota వస్తుందా ? ఇప్పుడు ఈ corporation లో ఎంతడబ్బు ఉన్నది ? ప్రభుత్వము ఎంత పెడుతుంది ? ప్రజలు అందులో ఎంత ఇవ్వడానికి వీలున్నది ?

THE HON. SRI K. VENKATA RAO :—ఉమ్మడి రాష్ట్రంలో ఇలాంటి corporation ఉన్నది. పంపకంలో మనకు రావలసినవాటా ఇచ్చేశారు. అందులో కొంతభాగము ఇదివరకే మనరాష్ట్రంలో ఆ finance corporation ద్వారా ఇచ్చిన అప్పులు మనకు మార్చారు. మిగిలిన 19 లక్షలుపైచిల్లర మనకు cash ద్వారాకూడా ఇచ్చారు. మొత్తం 38 లక్షలు మనవాటాకు వచ్చింది. అందులో 19 లక్షలు పాతఅప్పులు, 19 లక్షలు ధనమున్నూ. తరువాత మనరాష్ట్రంలో రెండు కోట్ల రూపాయల share capital తోటి మొదలుపెట్టదలచుకున్నాము. ఇందులో ప్రప్రథమంగా 56 లక్షలుపెట్టుబడితో ఆరంభిస్తారు. దానిలో 15 లక్షలు Reserve Bank వారు ఇస్తారు. గవర్నమెంటువారు 20 లక్షలు పెట్టుకుంటారు. తరువాత 15 లక్షలు institutions, co-operative banks ఇస్తాయి. 5 లక్షలు ప్రజల దగ్గరనుంచి share capital తీసుకొంటాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—19 లక్షలవరకు పాతఅప్పులు ఉన్నాయని చెప్పారు. పాత అప్పులు ఎంత వసూలు అయినవి ? ఎంత వరకు వసూలుకావడానికి అవకాశంఉన్నది ?

THE HON. SRI K. VENKATA RAO:—అది అంత త్వరగా చెప్పడం కష్టము. కాని అది వారుచూచి ఇచ్చినటువంటి అప్పులే. అందువల్ల మొత్తము వసూలు అవుతుందని అనుకొంటున్నాము.

14th July 1955]

SRI PILLALAMARRI VENKATESWARLU :—అందులో Bad Debts లేవా ?

THE HON. SRI K. VENKATA RAO :—అందులో Bad debts ఏమిలేవు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా ! ఈ Corporation నుంచి పెట్టుబడి grant పొందే ఆ మీడియం స్కేల్, స్మాల్ స్కేల్ పరిశ్రమలు ఏవో, వాటివివరాలు చెప్పగలరా ?

THE HON SRI K. VENKATA RAO :—అయిదు లక్షలకు లోపుగా ఉండేవి. 5 లక్షలవరకు corporation అప్పుఇవ్వవచ్చు.

SRI P. SATYANARAYANA :—అప్పుతీసుకోడానికి ఉన్నటువంటి షరతులు ఏవో చెప్పుతారా ?

THE HON. SRI K. VENKATA RAO :—Corporation అంటే ఏమిటో సత్యనారాయణగారికి తెలుసుననుకొంటాను. అది స్థాపించినతరువాత, దానికి డైరెక్టర్లుఉంటారు. వారు నిర్ణయించుకొంటారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ 19 లక్షల అప్పులు ఎవరెవరికి ఇవ్వబడ్డాయో చెప్పగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :—వివరములు సిద్ధంగాలేవు. కావలెనంటె ఉత్తరంవ్రాసి తెలుసుకొంటాను.

SRI S. VEMAYYA :—ఈ Industrial Corporation స్థాపించడం small scale industries ను encourage చేయడానికన్ని మంత్రిగారు సెల విచ్చారు. ఏయే small scale industries ను encourage చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదో సెలవిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—Corporation అంటూ పెట్టినతరువాత మనఅధికారము తొలగిపోతుంది. డైరెక్టర్లు ఉంటారు. వారు నిర్ణయించుకొంటారు. కాని small scale industries అంటే, ఏదైనాసరే 5 లక్షలకు లోపుగాఉండేది, medium అంటే 10, 15 లక్షలలోపుగా ఉండేది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇది ఇతరులకు సహాయం చేసేంతవరకేనా ? లేక ఈ corporation తరఫున industries ఏవైనా నిర్మించడానికి అవకాశమున్నదా ?

THE HON. SRI K. VENKATA RAO :—దీని పేరు Finance Corporation. కనుక ఆయనకు ఆమాత్రపు English వచ్చుననుకొంటాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—On a point of order, Sir, ఒకసభ్యుడు అడిగిన ప్రశ్నకు సరియైన సమాధాన మివ్వకుండా "అమాత్రపు ఇంగ్లీషు వస్తుందనుకొంటాను" అని చెప్పడం సరియయినదికాదు. ఇంగ్లీషు రానివారు చాలామంది ఉన్నారు. కనుక ఇటువంటి సమాధానం చెప్పడం సరియయినదికాదు. ఈవిషయంలో మీరు ruling ఇవ్వాలి.

MR. SPEAKER :—There is no insinuation in the answer. What was meant is the member knowing english, will understand the term "finance corporation".

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా! నా point అదికాదు. ఇప్పుడు ఒకసభ్యుడు ఒకప్రశ్న వేసినప్పుడు సమాధానం కావలెనని అనుకుంటాడు. దానికి బదులుగా "అంతమాత్రం ఇంగ్లీషు వచ్చుననుకొంటాను" అంటే, ఆ సభ్యునికి ఇంగ్లీషు వచ్చియుండవచ్చును. అయితే ఇంగ్లీషురానివారు చాలా ఉన్నారు. అటువంటప్పుడు సమాధానము అందరికి తెలియవలసియుంటుంది. ఇంగ్లీషు మంది వచ్చునో, రాదో, అది మరొవిషయము. వచ్చినా రాకపోయినా, సమాధానం చెప్పవలసిన అవసరమున్నది. ఇంగ్లీషు వచ్చునని తప్పించుకోడం మంచిదికాదని మాత్రం నేను విన్నవిస్తున్నాను. కనుక దీనిమీద మీ రూలింగు కోరుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—House లో కొంత humour లేకుండా మన మెంబరుగారు solid stone లాగా కూర్చోడం న్యాయంకాదు. Supplementaries లో కొంత హాస్యరసము, కొంత సరదా ప్రకటిస్తూ ఉండాలి. కనుక వెంకటేశ్వర్లుగూడ కొంత ఆ field లోకి వస్తారనుకొంటాను.

SRI P. SUNDARAYYA :—హాస్యంగా ఛలోక్తులు చెప్పుకోడానికి ఎవరికి ఏమి అభ్యంతరంలేదు. కాని వెంకటేశ్వర్లుయొక్క ఉద్దేశ్యము ఇంగ్లీషులో చెప్పడంకంటె మంత్రులు తెలుగులోనే చెప్పితే, అందరికి ఉపయోగకరంగా ఉంటుందని. అదితప్పితే మరేమిలేదు, ఛలోక్తులు చేసుకోవచ్చు.

NEW RAILWAY LINES IN ANDHRA STATE.

11-30 a.m.

153—

* 430 Q.—SRI P. RANGA REDDI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state ;

(a) whether this Government have suggested to the Union Government any New Railway Lines to be constructed in Andhra State ;

(b) if so, what they are ; and

(c) whether (1) any New Railway Lines are already included in the First Five Year Plan or (2) likely to be included in the Second Five Year Plan ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The answer is in the affirmative.

(b) (i) A broad gauge line from Nandyal to Katpadi via., Maidukur, Cuddapah, Pileru and Pakala.

(ii) A broad gauge line from Nellore to Maidukur ; and

(iii) A broad gauge line from Visakhapatnam to Kothagudem (Hyderabad State) via., Bhadrachalam.

(c) (1) The answer is in the negative.

(2) The decision of the Government of India in regard to the inclusion of the New Railway Lines suggested by this Government for inclusion in Second Five Year Plan is not yet known.

SRI P. RANGA REDDI :—ఈ సూచనలను పంపించిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్ర ప్రభుత్వానికి యీ విషయములో ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినవా ? జరిగివుంటే, వాటి వివరాలు చెబుతారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవి. Part II schemes కు సంబంధించినంతవరకూ యింకా సమాధానము రాలేదు. (సి) భాగములో Part II కు సమాధానం మనవిచేశాను.

SRI P. SUNDARAYYA :—విశాఖపట్టణంనుంచి కొత్తగూడెంకు భద్రాచలంమీదుగా వేస్తారని అన్నారు. భద్రాచలంనుంచి విశాఖపట్టణము చాలా దూరము. చాలా మార్గాలువున్నవి. అంటే యీలైను రాజమండ్రికివచ్చి, అటు

తరువాత అక్కడినుంచి భద్రాచలం వెళ్లవలెనా ? లేకపోతే విశాఖపట్టణంనుంచి సరాసరి ఏజన్సీ ప్రాంతంమీదుగా కొత్తగూడెముకు వేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఏజన్సీప్రాంతాలుఅంటే, అక్కడ రాకపోకలకు, వర్తక వ్యాపారానికి అనుకూలం కలిగించటానికి వీలవుతుందనే ఆలోచనతో, యీలైను విశాఖపట్టణంనుంచి, భద్రాచలంకు, అక్కడినుంచి కొత్తగూడెంకు, వేయడము మంచిదని సలహాయివ్వబడ్డది.

SRI P. SUNDARAYYA :—అయితే, యీలైను ఏ ఏప్రాంతాల మీదుగా వెళ్లుతుందో, చెబుతూ అందులో కొన్ని ముఖ్యమైన గ్రామాలు ఏవైనా వుంటే అవి చెప్పగలరా ?

THE HON. SRI G. LATCHANNA:—మరొక ప్రశ్న వేస్తే, ఆ వివరాలు చెప్పగలను.

SRI P. SUNDARAYYA :—ఏ ప్రాంతమైనా పారిశ్రామికంగా అభివృద్ధిచెందనిదే అచ్చట రైలుమార్గమువేయడం లాభదాయకంకాదు. కొత్తగూడెం ప్రాంతంలో బొగ్గు, అక్కడకు సమీపానవున్న ఖైరాగితిప్పవద్ద ఇనుము లభ్యమవుతాయి కనుక, తెలంగాణాకు ఆంధ్రకు సంబంధించిన ఒక భారీఉక్కు పరిశ్రమనుకూడా ఈ రైలుమార్గంతోపాటు ఏర్పాటుచేయావలెననే సలహా ఈయబడ్డదా ?

THE HON. SRI G. LATCHANNA :—రైలుమార్గము వేయటానికి సలహాలు కేంద్రప్రభుత్వంవారు అడిగారు. అందుకుతగిన సలహాలు యివ్వబడ్డవి.

SRI E. AYYAPU REDDI:-భారతదేశంలో చరిత్రాత్మకంగా ప్రసిద్ధిచెందిన శ్రీశైల మహాక్షేత్రానికి రాకపోకల సౌకర్యాలు కలిగించేనిమిత్తం, తరువాత రానున్న సిద్ధేశ్వరం ప్రాజెక్టు స్థలానికి రాకపోకల సౌకర్యాలు కలిగించేనిమిత్తం, నల్లమలై ప్రాంతంలోని కలపసామగ్రికి ఎగుమతి దిగుమతి సౌకర్యాలు కలిగించేనిమిత్తం, యీమూడున్నూ ప్రబలకారణాలగుటచేత నంద్యాల, కర్నూలునుంచి, శ్రీశైలక్షేత్రానికి ఒక రైలుమార్గాన్ని వేయడానికి సిఫార్సు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసివున్నాము. ఆ విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించనందులకు కారణాలు ఏవైనా వున్నవా ? యిక ముందైనా అంగీకరించి, సిఫార్సుచేయటానికి అవకాశంవున్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—గౌరవనీయులైన సభ్యులు, డిపార్టుమెంటువారు, యింకా యితర ప్రజాసంస్థలు చాలామటుకు proposals

పంపించివున్నారు. వాటినన్నిటిని ప్రభుత్వము పరిశీలనచేసియున్నది. ఇంకను వీలుగా వుంటే, మరికొన్ని చేర్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేకపోలేదు. కాని కేంద్ర ప్రభుత్వమువారు ఇన్ని మైళ్ళకు మించకూడదని ఇంకా అటువంటివి కొన్ని షరతులు పెట్టినందువల్ల ఆ షరతులకులోబడే సలహాలు పంపడమయింది. ఇంకా యితరత్రావి ఏవైనా చేర్చడానికి వీలుగావుంటేచేర్చి, అవి సాధించటానికి తప్పకుండా ప్రభుత్వము ప్రయత్నము చేస్తుంది.

SRI T. LAKSHMINARAYANA REDDI :—ఇప్పుడు మంత్రిగారు యిచ్చిన సమాధానాన్నిబట్టిచూస్తే కోటిపల్లి కాకినాడకువున్న రైలు మార్గము విషయములో ప్రభుత్వము యేమీచెప్పలేదు. ఆ రైలుమార్గము take up చేయటానికి proposal యేదైనా ఉన్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—కాకినాడ కోటిపల్లి రైలు మార్గముపాతది. కాని ఆ విషయము renewal క్రిందకు వస్తుంది. ఇదివరకు యీ విషయము ప్రభుత్వముచెప్పడం, అది కేంద్రప్రభుత్వం ఆమోదించడం జరుగుచున్నది, ఇప్పుడు క్రొత్త రైలుమార్గాన్ని వేయడానికే సలహాలుయివ్వబడినవి.

SRI P. NARASIMHAPPA RAO :—శ్రీకాకుళంజిల్లాలో కళింగపట్టణంనుంచి పార్వతీపురంవరకూ రైలుమార్గము వేయటానికి proposal వున్నది దానివిషయము మంత్రిగారు మరచిపోయినట్లువున్నది, అది జ్ఞాపకమున్నదేమో చెబుతారా ?

THE HON. SRI G. LATCHANNA :—కళింగపట్టణం, శ్రీకాకుళం కాకుండా పాలకొండ విషయముకూడా జ్ఞాపకమువున్నది. Proposals వున్నంత వరకూ అన్నీ చర్చించబడ్డవి. ఇప్పుడు కేంద్రప్రభుత్వమువారు పెట్టిన షరతులకులోబడి సలహాలు యివ్వబడ్డవని యిదివరకే మనవిచేశాను.

SRI P. SREERAMULU :—Broad guage mainline ను చీరాల నుంచి గుంటూరుమీదుగా బెజవాడకు కలిపే proposal ఏమైనావున్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—అవిధమైన ఆలోచనచేసే అవకాశము మన ప్రభుత్వానికిలేదు. అది కేంద్రప్రభుత్వంది. మనకల్లావున్నది సిఫార్సు చేసే అధికారమే.

SRI S. NARAYANAPPA :—రైల్వేలైను వేసేవిషయములో, వెనుకబడిన ప్రాంతాలయిన కళ్యాణదుర్గం, మడకశిరతాలూకాలలోవున్న వర్తకవ్యాపారాభివృద్ధికి, పరిశ్రమాభివృద్ధికి అనుకూలంగావుండేటట్లు గుంతకల్లునుంచి అక్కడికి

ఒకమీటర్ గేజి రైలుమార్గము వేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపించాము. దాని విషయం ఆలోచించి కేంద్రప్రభుత్వానికి సిఫార్సుచేయటానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :—అయ్యపురెడ్డిగారికి యిచ్చిన సమాధానంలో యీ ప్రశ్నకు జవాబువున్నదని అంటున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :—Sir, కొన్ని సంవత్సరాల క్రింద మద్రాసునుంచి పుత్తూరు, తిరుపతిమీదుగా చిత్తూరుజిల్లాలో తూర్పునుంచి పడమరకు Broad-guage line వేయాలని ఒకలైను శాంక్షనుచేయడం, సర్వే చేయడం, తరువాత రాళ్లునాటటంకూడా జరిగింది. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి యెందుకురాలేదు ? దాని విషయంలో పనికాదని యేమైనాప్రభుత్వం యోచించిందా ? ఇప్పటికైనా ఆ విషయం ప్రభుత్వం ఆలోచించుతుందా ?

THE HON. SRI G. LATCHANNA :—ప్రభుత్వంవారి దృష్టికి రానటువంటిది ఒక Proposal కూడాలేదు. proposals అన్నియు ప్రభుత్వదృష్టిలో నే వున్నవి. ప్రభుత్వానికివున్న అవకాశాలనుబట్టి, చేసిన సిఫార్సులు ఏవేవో యిదివరకే నేను మనవిచేశాను.

SRI N. VENKAYYA :—వంగోలు, మార్కాపురం, శ్రీశైలం, ఆదోని యీ నాలుగింటినికలుపుతూ ఒక రైలుమార్గము నిర్మిస్తే, ఎక్కువప్రాధాన్యత వహించిన రైలుమార్గమవుతుంది. అందువల్ల ప్రభుత్వమువారు యిచ్చే సలహాలలో యీ మార్గానికి ప్రాధాన్యతయిచ్చి సిఫార్సు చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—కేంద్రప్రభుత్వమువారు పెట్టిన షరతులకులోబడి చేయవలసిన సూచనలు చేయడమయిందని నేను యిదివరకే మనవి చేశాను. అయ్యపురెడ్డిగారి ప్రశ్నకు, యీప్రశ్నకు తేడాయేమీలేదు. ప్రభుత్వము వద్దయున్న Proposals సూచనలు అన్నీ పరిశీలింపబడ్డవి. ప్రభుత్వానికి యేమాత్రం అవకాశమున్నప్పటికీనీ రైలుమార్గాలు నిర్మించటానికిఏలైనన్ని సలహాలు యివ్వటానికి ప్రభుత్వం సిద్ధంగావున్నది.

SRI A. SATYANARAYANAMURTHI :—సామర్లకోటనుంచి పిఠాపురంకు తిన్నగావెళ్లే మెయిన్‌లైనును కాకినాడమీదుగా తరలించటానికి proposal వున్నదని యిదివరకు విన్నాను. ఆ proposal ఏదైనావున్నదా? ఉంటే ఆది ఏన్నాళ్ళలో సానుకూలమవుతుంది ?

THE HON. SRI G. LATCHANNA :—ఇదివరకే దీన్నిగురించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేయబడ్డది. ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవి.

SRI A. VENATARAMA RAJU :—గుడివాడ భీమవరం మీటర్ గేజి లైనును బ్రాడ్ గేజిగా మార్చటానికి ప్రభుత్వం సలహాలు యిచ్చినట్లుగా తెలుస్తున్నది. దాని విషయంలో ప్రభుత్వంవారి అభిప్రాయమేమిటి ?

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు నేనుచెప్పిన జవాబులో ఉన్న proposals అన్ని పరిశీలింపబడినవని, అవకాశాలు వున్నంతవరకు సిఫార్సులు చేయబడినవని, మనవిచేశాను. ఆ సమాధానమే యీ ప్రశ్నకుకూడా వర్తిస్తుంది.

SRI K. SUBBA RAO :—చాలా వెనుకబడివున్న ఆంధ్రదేశములోని రహదారి సౌకర్యాలను గురించి వేయబడే ప్రశ్నలుచూడగా, యీ విషయమంతయు చర్చించటానికి అరగంటసేపు చర్చకు అవకాశమిస్తారా ?

MR. SPEAKER :—Is the question addressed to the Minister or to the Speaker ? (Laughter).

SRI K. SUBBA RAO :—స్పీకర్ గారికే అడ్రసు చేశాను.

THE HON. SRI. B. GOPALA REDDI :—It will be considered in the Planning debate.

MR. SPEAKER :—Yes. I think we can consider it in more detail at the time of the Planning debate. We have already got a number of supplementaries on this. We have more important questions down below. So, no more supplementaries on this. We shall proceed to the next question.

BIFURCATION OF THE OFFICE OF THE CO-OPERATIVE DEPUTY REGISTRAR AT CHITTOOR.

154—

11-30 a.m.

* 789 Q.—SRI S. RANGANATHA MUDALIAR :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state whether it is a fact that the office of the Co-operative Deputy Registrar at Chittoor has been bifurcated

and it is decided to have the second office at Tirupathi ; and if so, the reasons therefor ?

THE HON. SRI D. SANJIVAYYA :—

a) Yes, Sir. The Deputy Registrar's Office, Chittoor was bifurcated into two circles following the procedure in all the other districts in order that district administration may cope with the increased volume of work and the expansion of the movement.

Tirupathi was chosen as head-quarters of the second circle in view of its growing importance and its central location.

SRI S. RANGANATHA MUDALIAR:--Will the Government consider the question of restoration of the office to Chittoor in view of its central position and in view of its easy approach from all parts of the district ?

THE HON. SRI D. SANJIVAYYA :—Government have considered all these points. After all there is no point in locating an office which is intended for a particular circle in some other place.

SRI S. RANGANATHA MUDALIAR :—Do Government realise that by the shifting of such offices Chittoor loses its importance as district head-quarters ?

THE HON. SRI D. SANJIVAYYA :—Chittoor's importance will never be lost, Sir.

SRI S. RANGANATHA MUDALIAR :—Will Government consider that in future offices will not be shifted from Chittoor ?

THE HON. SRI D. SANJIVAYYA .—If it is a question of administrative convenience, I think we will have to shift.

SRI P. VENKATASUBBAYYA :—Bifurcation వల్లవచ్చిన ఇద్దరు Deputy Registrar లలో ఒక్కొక్కరిక్రింద ఎన్ని సొసైటీలున్నవి?

ఒక్కొక్కరిక్రింద Co-operative Subregistrar లు ఎంతమంది ? Senior Inspector లు ఎంతమంది ? Junior Inspector లు ఎంతమంది తెలియజేస్తారా?

MR. SPEAKER :—Aseparate question may be put.

SRI R. NATHAMUNI REDDI :—అధ్యక్షా ! రంగనాథ మొదలియారుగారు చెప్పినట్లు అన్ని office లు చిత్తూరులో పెట్టే యోచనచేస్తే బాగుంటుంది. అప్పుడు చిత్తూరుయొక్క ప్రాముఖ్యత పోకుండాఉంటుంది.

(No answer.)

SRI D. KONDAIAH CHOWDARY :—ప్రభుత్వంవారు రెండు Circles చేయడంలో North Arcot, Chingleput జిల్లాలలో ఎక్కువభాగం చిత్తూరుజిల్లాలో కలవబోతుంది, కాబట్టి అప్పుడు చిత్తూరు దూరంగా ఉంటుంది కాబట్టి, అందువల్ల రెండు Circles చేరారనే ఉద్దేశ్యం ఉండడానికి అవకాశం ఇవ్వడంలేదా ?

THE HON. SRI D. SANJEEVAYYA :—అటువంటి ఉద్దేశ్యమేమీలేదండి. అన్నిజిల్లాలూ bifurcation జరిపించాము. ఒక్కజిల్లాకూడా మినహాయించలేదండి.

SRI P. RAJAGOPALA NAIDU :—ఈ bifurcation కు ప్రాతిపదికలు ఏమిటండీ ?

THE HON. SRI D. SANJEEVAYYA :—ప్రాతిపదిక నేను చదివిన జవాబులో ఉంది. నేను చదివినప్పుడు వారు వినలేదనుకుంటాను.

TRACTORS TO RYOTS ON HIRE PURCHASE SYSTEM.

155—

* 821 Q.—SRI P. GOPALU REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) how many tractors are given to ryots on Hire Purchase System in Chittoor District ;

(b) whether the Government are aware that they are being used for purposes other than those for which they are intended ; and

(c) if so, the action taken thereon ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) Ten tractors have so far been supplied to ryots in Chittoor District on Hire Purchase System.

(b) The answer is in the negative.

(c) Does not arise.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు ట్రాక్టర్లను Misuse చేస్తున్నారని గవర్నమెంటుకు తెలుసునా Other purposesకు ఉపయోగిస్తున్నారని గవర్నమెంటుకు తెలియదా ? తెలియకపోతే ఈ రోజు ఆ tractor లు election purposes కు ఉపయోగిస్తున్నారని మంత్రిగారికి తెలుసునా ?

THE HON. SRI B. GOPALA REDDI :—తెలియదని మొదట చెప్పాను. చిత్తూరుజిల్లాలో బై ఎలక్షన్లు లేవే.

PALAR BASIN RULES.

156—

* 598 Q.—SRI. P. RAJAGOPAL NAIDU :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the action taken by the Government regarding the revision of Palar Basin Rules ?

THE HON. SRI, N. SANJEEVA REDDI :—

The question of relaxation of the Palar Basin Rules has been taken up after the formation of the Andhra State and detailed proposals have been called for from the Special Chief Engineer for Irrigation and the Board of Revenue. On receipt of the proposals, the matter will be examined by the Government.

SRI P. RAJAGOPALA NAIDU :—Final orders ఎప్పుడు వస్తాయండీ ! ఎప్పుడు ప్రారంభంచేస్తారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Report వచ్చిన వెంటనే, final order వచ్చిన వెంటనే అప్పుడేమి చర్యపుచ్చుకోవాలో ఆలోచిస్తాం.

SRI S. VEMAYYA :—Palar basin rulesను గురించి మదరాసులో యున్నప్పుడూ, ఇక్కడాకూడా అనేకసార్లు సభ్యులు చెప్పడంజరిగింది. అది ఇప్పుడు ఇంజనీర్లకు refer చేశారు. ఎంతకాలంలో నిర్ణయానికి రావడానికి వీలవుతుంది?

THE HON. SRI N. SANJEEVA REDDI :—మదరాసులో యున్నప్పుడు ప్రశ్నలువేస్తే,సమాధానం ఇంకోరకంగా చెప్పియుంటారు. ఇక్కడ అల్లా చెప్పడం వీలుకాదు, అవసరంకూడాలేదు. ఉన్ననీరు irrigation కు ఎట్లా వినియోగించాలో de novo గా విచారిస్తూయున్నాం. ఆంధ్రరాష్ట్రంలోయున్న నీటి పారుదలదృష్ట్యా ఏమిమార్పుచేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్నాం.

SRI D. RAMABRAHMAM :— అధ్యక్షా! ప్రస్తుతం రాష్ట్రాలమధ్య నీటి సరఫరా విషయంలో కేంద్రప్రభుత్వం జోక్యం కలుగజేసుకుని ఒకకమిటీ ఏర్పర్చారు. ఇదివఱకు మదరాసు రాష్ట్రంవారిని, మైసూరు రాష్ట్రంవారిని కలిపి ఒకకమిటీ ఏర్పాటుచేశారు. Palar basin rules విషయంగాని, నీటి సరఫరా విషయంగాని మన ఆంధ్రప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వం సంప్రతించిందా? దానిలో ప్రాతినిధ్యం ఆంధ్రప్రభుత్వానికి ఇచ్చిందా? ఈ విషయమై తెలియజేస్తారా?

THE HON SRI N. SANJEEVA REDDI :—పత్రికలలో చదువుతూనేయున్నాం. ఎక్కడో కమిటీవేసుకుని మాట్లాడుతూయుంటారు. వారు మనల్ని అహ్వానించవలసిన అవసరంలేదు. రాష్ట్రానికి అవసరమైన చర్యలు పుచ్చుకోవచ్చు. అవసరమైతే అప్పుడు మనల్ని ఆహ్వానిస్తారు. ఎప్పుడు ఇబ్బందికల్గితే అప్పుడు వాళ్ళేవస్తారు.

SRI P. RAJAGOPALA NAIDU :—పాలారునీళ్లు పలమనేరు తాలూకాలో ఉపయోగించబడతాయని మీకు తెలుసునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఏదో జాగ్రఫీ కొంత చదివాను. కొంతవఱకూ తెలుసును. జాగ్రఫీఅంతా తెలియదు. చదువుతాను.

ROMPERU WASTE LANDS.

157—

* 712 Q.—SRI PRAGADA KOTIAH :—Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) the number of political sufferers to whom the Romperu waste lands have been provisionally assigned ;

(b) the extent of land provisionally assigned ;

(c) the number of Sivoijamadars who were actually evicted for the purpose of granting provisionl assignments to the Political sufferers ; and

(d) the number of Sivoijamadars actually evicted or to be evicted for the purpose of assigning the Romperu waste lands to the Political sufferers under the provisions of the latest G. O. relating to assignment of Romperu waste lands ?

THE HON. SRI K. CHANDRAMOULI :

(A) 530, (B) 2650 ఎకరాలు, (C) 1560 (D) 2743

SRI PRAGADA KOTAIAH :—రొంపేరు భూములపంపకానికి 1954 జూనులో చేసిన ఉత్తరువుకూ, మొన్న May 2 వ తేదీనచేసిన ఉత్తరువుకూ ప్రధానమైన భేదాలుఏమిటండీ?

THE HON. SRI K. CHNDRAMOULI :—వేరే ప్రశ్న వెయ్యాలి.

SRI P. SUNDARAYYA :— 530 మంది రాజకీయ బాధితులైన వారికి ఈభూములు ఇచ్చేదానికొరకు 4300 మంది శివాయిజమాదార్లను evict చేయడంగాని భూములనుంచి తొలగించడంగాని, ఇదివరకు తొలగించుటకు ప్రయత్నించడంగాని ఏ విధంగా సమర్థనీయం ?

THE HON. SRI K. CHANDRAMOULI :—భూములు ఇచ్చేముందు temporary గా కొంతమంది ఆక్రమించుకుని ఉండవచ్చు. అటువంటివి assign చేసేటప్పుడు అప్పటిపరిస్థితులనుబట్టి ప్రభుత్వం ఒక నిర్ణయంచేశారు. ఆ నిర్ణయాన్నిబట్టి అవి సమంగా అందరికీ అన్వయింపచేశారు. కేవలం politicalsufferers కు మాత్రమేకాదు.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా ! మంత్రిగారు శెలవిస్తూ ఇదికేవలం political sufferers కు మాత్రమే అన్నారు. ఇతరులకు అవసరంవచ్చినప్పుడు చూస్తామనిచెప్పారు. మొత్తంమీద ఈ ప్రశ్న ఇచ్చినప్పుడు 2743 మందిని తొలగించబోతూయున్నారు. 1560 మందిని తొలగించారు. అనేక సంవత్సరాలుగా భూమి బాగుచేసి సాగుచేసినవారికి భూమిలేకుండాచేసి ఎవరికో రాజకీయ కారణాలకోసం, రాజకీయబాధితులని వారికి ఆ భూములను ఇవ్వాలని అనుకోవడం న్యాయమా ? అలాంటి విషయంలో మొత్తంమీద ఆందోళన జరిగినవిషయం ప్రభుత్వానికి తెలుసును. ఇకనైనా అల్లాంటిచర్యలు మానుకోడానికి ప్రభుత్వం కోహిస్తుందాలని అర్థుగుత్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—గౌరవసభ్యులు ఒక విషయం తెలుసుకోవాలి. అక్కడ రోంపేరుభూములు కేవలం ఒక్క రాజకీయ బాధితులకే ఇవ్వడంలేదు. అందరికీ ఇస్తూఉన్నాం.

MR. SPEAKER :—అందరకూ ఇస్తున్నామని చెప్పారు.

SRI PRAGADA KOTAIAH :—రాజకీయ బాధితులకు భూములు తాత్కాలికంగా మంజూరుచేసేనాటికే ఆ భూములను ఆక్రమించుకొనిఉన్న 2743 మంది శివాయిజమాదార్లను ప్రస్తుతం 200 మంది రాజకీయబాధితులకు సహాయం కోసం వెళ్ళగొట్టే దానికంటె ఈ రాజకీయబాధితులకు వేరొకచోట భూములు ఇప్పించకూడదా అని ప్రభుత్వాని అడుగుతున్నాను.

MR. SPEAKER :—The same question is repeated in a different form.

THE HON. SRI K. CHANDRAMOULI :—అవకాశంఉంటే వేరొక చోట ఇచ్చుటకు అభ్యంతరంలేదు.

SRI P. SUNDARAYYA :—ఆ 530 మంది రాజకీయ బాధితుల పేర్లు ఇప్పుడు కాకపోయినా త్వరలో తెలియజేయగలరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరే ప్రశ్న వేస్తే సమాధానం తెప్పిస్తాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఆ 530 మంది గాక ఇంకా ఎంతమందిఉన్నారు? ఇంకా ఎంతమంది శివాయిజమాదార్లను తొలగించుటకు ప్రభుత్వం ఆలోచిస్తోందో చెప్పగలరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—అంకెలు చెప్పుట సాధ్యంకాదు. వేరేప్రశ్న వేస్తే చెప్పవచ్చును.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా ! నేనడిగిన ప్రశ్న ఈ రకంగా తొలగించడం అనుచితమవునాకాదా అని, ప్రభుత్వం ఆలోచిస్తుందా లేదా? ఇకనైనా ఈ శివాయిజమాదార్లను తొలగించకుండా ఉండుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందాఅనికూడా నేనడిగాను. మీరు దానికి సమాధానం ఇవ్వలేదు. ఇవ్వమని కోరుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—Unauthorized గా భూములు ఆక్రమించుకోవడం తప్పని నా ఉద్దేశ్యం.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ఆ G. O. లు మాకు అందజేస్తారా ? ఆ G. O. లను గురించి గవర్నమెంటుకు వ్రాస్తే ఇవ్వడానికి వీలులేదంటున్నారు. G. O. లో ఏమిఉందో మాకు అర్థంకావడంలేదు. రొంపేరుకు సంబంధించిన G. O. లు Table మీద పెట్టే ప్రయత్నంచేయిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరే ప్రశ్నవేస్తే G.O ఇస్తాం.

SRI S. VEMAYYA :—2743 శివాయిజమాదార్లను తొలగించినప్పుడు ఈ శివాయిజమాదార్లు ఎన్ని సంవత్సరాలుగా చేస్తున్నవారున్నారు? ఐదు సంవత్సరాలు పైబడినవారు ఎంతమందున్నారు, పదిసంవత్సరాలకుపైబడి చేస్తూయున్నవారు ఎంతమందున్నారు, అన్నివివరాలూ చెప్పడానికి వీలవుతుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—నాకు తెలిసినంత వరకూ రొంపేరు ప్రోజక్టుపని ప్రారంభమై నాలుగైదు సంవత్సరాలయింది. Investigation అంతకుముందే జరిగింది.

SRI PRAGADA KOTAIAH :—ఇప్పుడు తొలగించబోతూయున్న 2743 మందికూడా అర్హులనీ వారికి పట్టాలు ఇవ్వవచ్చుననీ, పట్టాలు తయారుచేసిన తరువాత అకస్మాత్తుగావచ్చిన ఈ G. O. ను బట్టి మళ్లీ అందరినీ అనర్హులక్రింద తేల్చబోతూయున్నారు. కాబట్టి వెంటనే ఈ ఉత్తర్వులు ఆపుచేసి ఆవిషయాన్ని పునఃపరిశీలనచేస్తారా ?

THE HON. SRI K. CHENDRAMOULI :—G. O. ను బట్టి చేయడంలో 1963 ఫసలీలో ఈ List వారిగా తయారుచేశారు. ఈ list ను బట్టే చేస్తున్నాం.

12-NOON.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈరాజకీయ బాధితులకు భూదానము ఇంతటితో కట్టిపెట్టి ఇకనుంచైనాసరే రాజకీయబాధితులకు భూములు ఇవ్వకుండా ఉండేదానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—పూర్తిఅయినతరువాత కట్టిపెడతాము.

SRI P. SUNDARAYYA :—530 రాజకీయబాధితులకు రెండువేల బంజర్లు ఇస్తామన్నారు. మనిషికి 5 ఎకరాలుఇచ్చినా 2650 ఎకరాలుపోను మిగిలిన ఆరువేల ఎకరాలలో ఇంతవరకు సాగుచేస్తున్న సివాయిజమాదార్లకు భూమి పంచడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

THE HON. SRI K. CHANDRAMOULI :—రాజకీయబాధితులకన్న ఇతరులు ఇంకా ఎక్కువమంది ఉన్నారు. అందరకు ఒకే సిద్ధాంతంమీద భూములు ఇస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—పూర్తి అయిన తరువాత ఇప్పుచేస్తామఅన్నారు. భూమిఅంతా పంచిపెట్టడం పూర్తిఅయిన తరువాతనా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—రాజకీయబాధితుల లిస్టులు ఇదివరకే ఉన్నవి. లిస్టులోఉన్నవారికి భూములు ఇచ్చినతరువాత పూర్తి అగుతుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇంకా ఎంత మందిఉన్నారు రాజకీయబాధితుల లిస్టులో?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరేప్రశ్న వేయండి.

SRI P. SUNDARAYYA :—రాజకీయబాధితులకు 5 ఎకరాలుచొప్పున ఇంతవరకు 530 మందికిఇచ్చారు. దానికిమించిఉన్నదైనా సివాయిజమాదార్లకువచ్చేటట్లు చేస్తారా ప్రభుత్వం?

THE HON. SRI K. CHANDRAMOULI :—రాజకీయబాధితులకు ఎటువంటి రిస్ట్రిక్షనులేదు.

SRI P. SUNDARAYYA :—అయితే ఇదివరకే అయిదు ఎకరాలుఉన్న రాజకీయబాధితులకుకూడా కేవలము ఎప్పుడో జైలుకువెళ్ళినారనిచెప్పి ఇప్పుడు సాగుచేస్తున్నభూమిని ఆక్రమించుకోనివ్వటం ప్రభుత్వవిధానమా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—దేశముకొరకు త్యాగము చేసినవారికి భూములు ఇవ్వవలెననిచెప్పి ప్రభుత్వమే నిర్ణయించింది. మొదటిలో రాజకీయబాధితులు అడగలేదు.

SRI S. BRAHMAYYA :—ప్రభుత్వం భూములు ఇస్తున్నారని తెలుసుకొని కమ్యూనిస్టులుకూడా రాజకీయబాధితులుగా వస్తున్నారని తెలిసింది. అటువంటి వారికి ఎవరికైనా భూములుఇచ్చారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఈ రోజులలో రాజకీయబాధితులుగా పరిగణింపబడేవారు ఏ పార్టీవారైనా తరువాత పార్టీలను మార్చుకుంటున్నారు. ప్రారంభములో వారందరికి భూములు ఇచ్చారు.

SRI PILLALAMARRI VENKATESWRLU :—గత ప్రభుత్వంలో రివెన్యూమంత్రిగాఉన్న కోటిరెడ్డిగారు ఇచ్చినసమాధానములలో నాలుగువందల మంది రాజకీయబాధితులు కానివారు రాజకీయ బాధితులుగా తయారై అప్లికేషన్లుపెట్టుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయము రివెన్యూమంత్రిగారికి తెలుసునా? వారికి అయినాసరే ఇవ్వకుండాఉండడానికి ప్రయత్నంచేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—రాజకీయబాధితులు అన్నప్పుడు ఒకకమిటీనివేసి నిర్ణయించి. ఒకలిస్టు తయారుచెయ్యడం జరిగింది. ఆ లిస్టు ప్రకారం భూములు ప్రభుత్వం ఇస్తున్నారు.

SRI PRAGADA KOTAIAH :—రాజకీయబాధితులకు భూములు ఇవ్వవలెననేటటువంటి విధానము ప్రభుత్వం అవలంబించడంవల్ల 2743 మంది మే 6 వ తేదిన వెలువడ్డ G. O. ప్రకారము భూములనుండి తొలగిపోయేటట్లు ఉన్నారు. కాబట్టి, అది నిలువుదలచేసి రాజకీయబాధితులకు భూములుఇస్తారా, ప్రస్తుతము stay చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వారు వేరేఎక్కడైన భూములు పెట్టుకొనవచ్చును.

SRI T. RAMACHANDRA REDDI :—రాజకీయబాధితులకు ఎన్ని ఎకరాలు ఇస్తున్నారు ఆ ప్రాంతాలలో?

MR. SPEAKER :—This has already been answerced.

SRI C. SUBBARAYUDU :—రాజకీయబాధితులు దేశంకోసం సర్వస్వము త్యాగముచేసి సేవచేసినారు. కనుక పేదలు కష్టపడి భూమిని అభివృద్ధిచేసికొన్నదానిని ఆక్రమించడం తొలగించడంకూడా దేశసేవేనా? అటువంటి సేవను కూడా ప్రభుత్వం గమనిస్తుందా?

THE HON. SRI K. CHANDRAMOULI :—అక్రమము గా ఆక్రమించుకొనడముకూడా మంచిదనిచెప్పడం గౌరవనీయసభ్యుల అభిప్రాయమా ?

SRI P. SREERAMULU :—నిజానికి, పేదకు జైలుకువెళ్లడానికి బేధం ఏమిటో ప్రభుత్వం వివరిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—దానికే ఆలోచన.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా! మంత్రిగారు రెండు పార్లు సమాధానము అక్రమ ఆక్రమణఅని చెప్పారు. సాధ్యమైనంతవరకు గ్రామంలో రైతులు సివాయిజమాభూములను ఆక్రమించుకోనడము పెనాల్టీలు చెల్లించడము సాంప్రదాయముగాఉన్నది. అది మంత్రిగారికి తెలియదా? అది అక్రమము ఏలాగ అగుతుంది?

THE HON SRI K. CHANDRAMOULI :—అది మంచిదికాదు. సక్రమముగా ఆక్రమించుకోనమని చెబుతున్నాను.

SRI V. KURMAYYA :—రాజకీయ బాధితులకు ప్రభుత్వం భూములు ఇస్తామని చెప్పినతరువాత కమ్యూనిస్టులు ఇతరులభూములను ఆక్రమించుకోనవలెనని వస్తున్నారు. ఆక్రమణ చేసికొన్నవారిని వెళ్ళగొట్టి రాజకీయఖైదీలకు ఇస్తున్నారా? అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

THE HON SRI K. CHANDRAMOULI :—ఎవరైనాసరే శివాయి జమాదారుగా వస్తారు.

SRI P. SUNDARAYYA :—రాజకీయభాధితులు స్వయముగా సాగు చేసుకుంటున్నారా? లేక కౌలుకుఇచ్చి భూస్వాములుగా తయారుఅగుచున్నారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—లేదండి. స్వయంగా వ్యవసాయం చేసుకోనవలెను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు ఇచ్చిన భూములలో, రాజకీయబాధితులు, రాజకీయబాధితులుకాని వారుకూడా ఆక్రమించుకోనక కౌలుదార్లకు ఇచ్చినవి ఉన్నవి. అవి మంత్రివర్గం దృష్టిలోనికి తీసుకొనివస్తే వారిని తొలగించి సివాయిజమాదారులకు ఇస్తారా?

MR. SPEAKER :—Hypothetical questions are not allowed. Please put in a better form.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఎంతోమంది భూములు తీసుకొని వారు సాగుచెయ్యకుండా కౌలుకు యిస్తున్నారు. కాబట్టి కౌలుకు ఇచ్చినవారి భూములను లాక్కొని శివాయి జమాదార్లకు ఇస్తుందా?

THE HON. SRI K. CHANDRAMOULI :—పట్టాలు ఇచ్చేటప్పుడు కొన్నిషరతులు వున్నవి. ఎప్పుడైనా వైయలేటుచేస్తే తిరిగి ప్రభుత్వము తీసుకుంటారు.

SRI B. SANKARAYYA :—ఇదివరకు ఉమ్మడిప్రభుత్వంలో రాజగోపాలాచారిగారు ఎక్కడైనా శివాయి జమాదారులను ఎవరినైనా పొరపాటున తొలగిస్తేనష్టపరిహారము యిస్తామన్నారు. ఇపుడుఈ ప్రభుత్వం తెలిసే తొలగిస్తున్నారు కాబట్టి కనీసం నష్టపరిహారమైనా ఇస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—నష్టపరిహారం ఇవ్వరు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా ! పది మైళ్ళ ప్రాంతములో 27400 అక్రమందార్లను బైటకునెట్టడంవల్ల అశాంత పరిస్థితులు ఏర్పడేప్రమాదం ఉన్నదని ప్రభుత్వం గుర్తిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—నిర్బంధముగా బైటకు నెట్టకుండా మర్యాదగా ఉండడం మంచిదని నా ఉద్దేశము.

SRI E. NAGAYYA :—అధ్యక్షా ! విశాఖపట్నం జిల్లాలో కొన్ని గ్రామాలలో కమ్యూనిస్టువారు భూములను పంచిపెట్టారు. గవర్నమెంటువారు వాటి కనఫరము చేస్తారా లేక తిరిగి తీసుకుంటారా ?

NATIONAL EXTENSION SERVICE BLOCKS IN THE STATE

158—

* 727 Q.—SRI P. VENKATASUBBAYYA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether they have formulated any principles for the selection of National Extension Service Blocks in the State and if so, what those principles are ?

THE HON. SRI K. VENKATA RAO :—

The following are among the more important considerations which will generally guide the selection of National Extension Service Blocks :

1. Areas contiguous to those whose work is going on now will be considered so that problems of planning and supervision will be easier and work can be done more effectively.

2. The development of the ayacut under major irrigation projects will be another guiding principle in the location of Blocks.

3. Areas where the National Rural Water Supply Scheme is in operation or proposed to be introduced will as far as possible be brought under the National Extension Service Scheme for facilitating integrated work.

4. One National Extension Service Block will be located around each Training Centre for Village Level Workers in the State with a view to give field training to the trainees.

5. Community Projects will be converted into National Extension Service Blocks, at the end of the programme viz., 30th September, 1956 so that there is no gap in the intensive treatment of these areas.

SRI P. VENKATASUBBAYYA :—కడపజిల్లా రాజంపేట తాలూకాకు N. E. S. Scheme ను వర్తింపజేయమని కోరుచుంటిమి. ఆవిషయమై ఏమైనా ఆలోచన చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—వారు, పార్థసారధి గారు కలసి నేనుచెప్పిన షరతులకు లోబడి పనిచేస్తే తప్పకుండా ఆలోచిస్తాము.

SRI L. LAKSHMANADAS :—మంత్రిగారు కొన్నిషరతులు పెట్టినారు. ఈ స్కీములో వేయడమువల్ల పనులు సక్రమంగా జరగడములేదు. ఎవరైనా non-officials డబ్బు పుచ్చుకోకుండా మేము పనిచేస్తాము అని చెప్పినపుడు ఏవైనా కొత్తయేరియాలలో ఈ scheme ను అమలు పరచినట్లయితే ఇది ఒక కారణముగా పెట్టి ఇస్తారా అని అడుగుచున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—అది ఒక కారణముకాజాలదు. రు 7½ లక్షలకు ప్రభుత్వానికి account చెప్పుకోవాలి.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ N.E.S. blocks లో ఖర్చుపెట్టుతున్నటువంటి డబ్బులో ఎక్కువభాగము ఉద్యోగస్థులకు పోతున్నది కనుక ఈ blocks ను నిర్ణయించేటప్పుడు వాటి విస్తీర్ణతను పెంచి ఎక్కువభాగము డబ్బు local development workers కు ఉపయోగపడేటట్లు ప్రభుత్వము చూస్తుందా ?

THE HON. SRI K. VENKATA RAO :—N.E.S. blocks అనే స్కీమును ఇండియా ప్రభుత్వము నిర్వహిస్తూన్నది. చాలావరకు డబ్బును వారే ఇస్తున్నారు. ఇండియాకంతకు ఒకేరకమైన షరతులు అమలులో ఉన్నాయి. ఉద్యోగస్థ

లకు మరీఎక్కువ పోతున్నదనే విషయాన్ని అంగీకరిస్తే వెంకటేశ్వర్లుగారి proposal ఒప్పుకోవచ్చు. కాని ఆ సిద్ధాంతాన్ని నేను అంగీకరించడములేదు.

SRI PILLALAMARRI VENKATESWARULU :—మన Budget figures చూచినట్లయితే రు 36 లక్షలలో దాదాపు 15 లక్షలవరకు కూడా ఉద్యోగస్థుల జీతాలకొరకు పోతున్నది. అది ఎక్కువ proportion అని ఎవరైనా అంగీకరించవలసినదే. కేంద్రప్రభుత్వము డబ్బు ఇస్తున్నప్పుడు దానిని ఈవిధముగా దుర్వినియోగము చేయకుండా ఈ blocks యొక్క విస్తీర్ణాన్ని పెంచినట్లయితే ఈ డబ్బుతో ఎక్కువ పనిచేయడానికి వీలుంటుందనేటువంటి విషయాన్ని మంత్రి వర్గము గుర్తించి దానిని ఆమోదించవలెనని కేంద్రప్రభుత్వానికి సలహాయిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—చివర 'ఇస్తారా?' అన్నదొక్కటే ప్రశ్న; మిగిలినదంతా ఉపన్యాసము ఈ N. E. S. blocks scheme లో అనేక షరతులు ఉన్నాయి. ఏ ఏ items కు ఎంతెంత ఖర్చుపెట్టాలో ఉన్నది. ఎంత జనాభాకు ఎన్ని ఊళ్ళకు ఖర్చుపెట్టాలో ఉన్నది. ఇంతవరకు 107 గ్రామాలకు 62 వేల జనాభా ఉన్నటువంటి ప్రదేశాలు ఉన్నాయి. అందుచేత దేశమంతకు N. E. S. blocks పెట్టదలచుకున్నాము కనుక ఏరకమైన సిద్ధాంతాన్ని అమలుకు తీసుకొని రావడానికి వీలుంటుంది. ఇవన్నీ ఆలోచించి ఇన్నిషరతులు ఏర్పాటుచేశాము. దీనికి ఇండియా గవర్నమెంటువారు ఒప్పుకున్నారు. ఇప్పుడు వెంకటేశ్వర్లుగారు Budget ను refer చేశారు. Budget ఒక సంవత్సరానికి సంబంధించినది. కాని ఇది మూడుఏళ్లకు సంబంధించినది. మొత్తము సొమ్ములోనుంచి ఉద్యోగస్థులకు ఎంత చెల్లుతున్నది లెక్కపెట్టాలి. కాని ఒకఏడాది Budget provision నుంచి తీసికొని దానిని అపహాస్యం చేయడము బాగుండలేదు.

SRI PRAGADA KOTAIAH :—అక్టోబరునుంచి అమలులోనికి రాబోనున్నటువంటి బ్లాకులవారిగా చెప్పగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :—1955-56 సంవత్సరములో రాష్ట్రానికి 35 బ్లాకులు రావలసిఉన్నది కాని మనరాష్ట్రములో వీటికోసము ప్రత్యేకముగా తర్ఫీదుపొందిన ఉద్యోగస్థులు దొరకక పోవడమువల్ల మనము ఈ బ్లాకులను పెట్టుకొనే పరిస్థితులలో లేము. కాని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నాము. ఆ ఏర్పాట్లప్రకారము వచ్చే February లోపుగా అంటే ఈసంవత్సరములోపుగా 25 మొదలు 30 బ్లాకులవరకు పెట్టగలమని ఆసక్తి కన్పిస్తున్నది.

SRI G. YELLAMANDA REDDI:—అయ్యా ఈ blocks కు సంబంధించిన rules గురించి చెబుతూ మంత్రిగారు contiguty అనేది తప్పకుండా

ఉండాలని అన్నారు. మొదట ఈ blocks ను ఏర్పాటుచేసే సందర్భములో కొన్ని జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో వాటిని ఏర్పాటుచేశారు. అందుచేత ఆ కొసమండి ఈకొసకు వెళ్ళేసరికి చాలకాలము పడుతుంది. ప్రజలలో ఉత్సాహము కలిగించా లంటే ఇంకా కొన్ని ప్రాంతాలలోకూడ ఈ blocks ను ఏర్పాటుచేయాలి. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలో ఈ blocks దక్షిణప్రాంతములో ఉన్నాయి. ఉత్తర ప్రాంతానికి ఇవి వచ్చేటప్పటికి ఎంతకాలము పడుతుందో చెప్పలేము. కనుక ఉత్తర ప్రాంతములో పెట్టడానికి వీలుకలిగినట్లయితే ప్రజలలో ఉత్సాహము కలగడానికి అవకాశము ఉంది. కాబట్టి rules కు కొన్ని exceptions ఇచ్చి ఆ రకముగా చేయడానికి వీలుంటుందా అని అడుగుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—నాకు చెప్పినప్రకారము చేయడములోఉండే కష్టము నేను ఇదివరకే మనవిచేసాను. చాలకాలము వారు ఉపయోగించి వారు argumemtను develop చేశారు. మొత్తము అన్ని గ్రామాలు, జిల్లాలలోఉన్న ప్రతినూరు మూలప్రదేశముకూడా 1960 వ సంవత్సరమునాటికి ఈప్రణాళికలో చేరుతాయి. 5 సంవత్సరములు గొప్పకాదు ఒకజాతియొక్క చరిత్రలో.

SRI P. BAPAYYA :—కృష్ణాజిల్లాలో రెండు N. E. S. blocks తిరువూరుతాలూకాకు ఒకటి, నూజివీడుతాలూకాకు ఒకటి ఏర్పాటుచేశారు. తాలూకా కంతటికి ఒక్క block ను ఏర్పాటు చేయడమువల్ల block యొక్క area చాలా ఎక్కువగాఉన్నది. కాబట్టి తాలూకాకు రెండుబ్లాకులు చొప్పున ఏర్పాటుచేసినట్లైతే అభివృద్ధికరమైన పనులు బాగాజరుగడానికి వీలుంటుంది కాబట్టి ఆ విధముగా చేస్తారా అని అడుగుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—మొన్ననే వెళ్ళిచూచాను. రెండు బ్లాకులుకూడ బాగానే పనిచేస్తున్నాయని నా అభిప్రాయము.

SRI P. NARASIMHAPPA RAO :—మా శ్రీకాకుళముజిల్లా ఇచ్ఛాపురములో ఒక బ్లాకు ఏర్పాటుచేసినారు. ఏమిపనిలేకపోతే N. E. S. block కు వెళ్ళిపోఅనేసామెత మా జిల్లాలో మామూలుఅయిపోయింది. గ్రాంటు ఎంతఖర్చుఅయిందో ఇన్ని సంవత్సరాలనుండి ఎంతపని జరిగినదో ఒక్కసారైన మంత్రిగారు చూచారా అని అడుగుతున్నాను.

THE HON. SRI K. VENKATA RAO :—మొన్ననే శ్రీకాకుళము మిత్రునికి జవాబుచెప్పాను. తిరిగి ఈయన ఈమాటలంటే అర్థము ఏమిటో తెలియడము

లేదు. శ్రీకాకుళముజిల్లాలోని అన్నిప్రాంతాలకుకూడ బ్లాకులు వస్తాయని మనవి చేస్తున్నాను.

SRI N. C. SESHADRI :—"Principals in the selection of national extension service blocks' అనేవానిలో major irrigation-projects నిర్మింపబడడముకూడా చేరుతుందని మంత్రిగారికి తెలియచేశారు. భైరవాని తిప్ప major irrigation project అమలు జరుపబడుతున్న రాయదుర్గము తాలూకాలో ఎందుకు N. E. S. block ఏర్పాటుచేయాలో సెలవిస్తారా ?

THE HON SRI. K. VENKATA RAO :—ఇంకా ప్రాజక్టు పూర్తి కాలేదు. అంతేకాకుండా తుంగభద్రప్రాంతములో 6 బ్లాకులు ఇంకో 15 రోజులలో మొదలుపెట్టబోతున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—National extension areas లో డబ్బు చాల దుర్వినియోగము జరుగుతున్నదని వాటిమీద సరిఅయినటువంటి అజాయిషీ లేదు అనేటువంటి అభిప్రాయముఉన్నది. ఇప్పుడు అక్కడఉన్న Committees లో officials మాత్రమే ఉన్నారు. కాబట్టి non-officials కూడఉన్న కమిటీలను ఏర్పాటుచేయడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON SRI K. VENKATA RAO :—సాధారణముగా ఎక్కువ సంజాయిషీ తెచ్చుకొనే గోపాలకృష్ణయ్యగారికికూడా సంజాయిషీ కోపంగా ఉన్నది. ఈమాటు ప్రతి బ్లాకుకమిటీలోనుకూడ non-officials ఉన్నారు. అక్కడ ఉండేటటువంటి స్థానిక M. L. A.లు అందరు బ్లాకుకమిటీలో సభ్యులుగా ఉండాలని నేను కొత్తగా orders pass చేశాను. గోపాలకృష్ణయ్యగారు దానికి సేవచేస్తారని ఆశిస్తున్నాను.

MR. SPEAKER :—We have not even five minutes and there are a number of questions to be covered. So I would request that answers be read for the remaining questions.

UNTOUCHABILITY REMOVAL FUND.

159—

*446 Q.—SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state the amount spent from the "Untouchability Removal Fund", on the Harijan Day Celebration in Cuddapah for 1954-55 by the District Harijan Welfare Officer ?

14th July 1955]

THE HON. SRI G. LATCHANNA :—

The allotment of Rs. 3,000 sanctioned for the celebrations of the Harijan Day during 1954-55 in the Cuddapah District has been completely spent.

MANAGEMENT OF AIDED SCHOOLS.

160—

* 878 Q.—Sri V. VISWESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state whether the Government have any proposal to take over the management of the Aided Schools by the Government in the ensuing academic year ?

THE HON. SRI B. GOPALA REDDI :—The Elementary Education Committee has recommended the unification of control by transfer of management of all elementary schools to Taluk Municipal Education Committees and this recommen dation along with others is being examined.

"SEA BUND" IN DIVI TALUK.

161—

* 779 Q.—SRI S. R. Y. SIVARAMA PRASAD :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :—

(a) whether the Government sanctioned a scheme for the formation of a "Sea-bund" from Hamsaladeevi to Gullalamoda in Divi Taluk of Krishna District ; and

(b) if so, when it will be taken up ?

THE HON SRI N. SANJEEVA REDDI :—

(a) and (b) The scheme is being examined by the Government in consultation with the Collector of Krishna.

POSTS OF DEPUTY COLLECTORS.

162—

* 930 Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Minister for Revenue be pleased to state whether there is a proposal with the Government to abolish the posts of Deputy Collectors ?

THE HON. SRI K. CHANDRAMOULI :—The answer is in the negative.

POST OF A JOINT REGISTRAR OF CO-OPERATIVE SOCIETIES.

163—

* 800 Q.—SRI S. RANGANATHA MUDALIAR :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether it is a fact that a post of a Joint Registrar of Co-operative Societies under Cess Fund Scheme was sanctioned ; and

(b) if so, whether the post was filled up ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Yes, Sir.

(b) The post is not yet filled up.

12-00—Noon.

III. MOTION UNDER RULE 11 of the ASSEMBLY RULES.

SRI. P. SUNDARAYYA :—Mr. Speaker, Sir, I beg to move—

"That under Rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri. S. Kasi Reddi for a period of three months from the date of his absence."

SRI. S. VEMAYYA :—I second it.

MR. SPEAKER :—The question is :—

"That under Rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri S. Kasi Reddi for a period of three months from the date of his absence." The motion was carried.

IV. GOVERNMENT MOTION.

BUDGET FOR 1955-56—Revision of the order of Demands for Grants.

THE HON. SRI. B. GOPALA REDDI :—Mr. Speaker, Sir, I beg to move :—

"That under Rule 22 of the Assembly Rules, the Demands for Grants for the year 1955-56 be taken in the following order :—

1.	Demand No.	XI ...	District Administration and Miscellaneous.
2.	,,	I ...	Land Revenue
3.	,,	IV ...	Forests
4.	,,	XV ...	Education
5.	,,	VIII ...	Irrigation
6.	,,	XXII ...	Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes.
7.	,,	XIII ...	Jails
8.	,,	XVI ...	Medical
9.	,,	XVII ...	Public Health
10.	,,	IX ...	Heads of States, Ministers and Headquarters staff.
11.	,,	X ...	State Legislature
12.	,,	XVIII ...	Agriculture and Fisheries.
13.	,,	XIX ...	Veterinary
14.	,,	XXI ...	Industries
15.	,,	XXIII ...	Labour including Factories
16.	,,	XIV ...	Police
17.	,,	XXVII ...	Electricity
18.	,,	XXIV ...	Civil Works—Works
19.	,,	II ...	State Excise Duties
20.	,,	XX ...	Co-operation
21.	,,	VII ...	General Sales T ax and other Taxes and duties.

and the remaining Demands will be taken up for discussion in the order given in the notice of the list of Demands,

5

dated 1st July, 1955, already circulated, excluding the Demands mentioned above.''

SRI. P. SUNDARAYYA :—Sir, I move that item 7 'Jails' be omitted.

SRI. S. VEMAYYA :—I second it.

THE HON. SRI. B. GOPALA REDDI :—I have no objection to the amendment.

MR. SPEAKER :—The amendment motion is :

" Delete item ' Jails ' in the list."

The motion was carried and the amendment was adopted.

MR. SPEAKER :—The question is :

" That under Rule 22 of the Assembly Rules, the Demands for Grants for the year 1955-56 be taken in the following order :—

1.	Demand No.	XI ...	District Administration and Miscellaneous.
2.	,,	I ...	Land Revenue
3.	,,	IV ...	Forests
4.	,,	XV ...	Education
5.	,,	VIII ...	Irrigation
6.	,,	XXII ...	Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes.
7.	,,	XVI ...	Medical
8.	,,	XVII ...	Public Health
9.	,,	IX ...	Heads of States, Ministers and Headquarters staff.
10.	,,	X ...	State Legislature
11.	,,	XVIII ...	Agriculture and Fisheries.
12.	,,	XIX ...	Veterinary
13.	,,	XXI ...	Industries
14.	,,	XXIII ...	Labour including Factories
15.	,,	XIV ...	Police
16.	,,	XXVII ...	Electricity
17.	,,	XXIV ...	Civil Works—Works
18.	,,	II ...	State Excise Duties

14th July 1955]

19. Demand No XX ... Co-operation
20. ,, VII ... General Sales Tax and other Taxes and duties.

and the remaining Demands will be taken up for discussion in the order given in the Notice of the List of Demands, dated 1st July, 1955, already circulated, excluding the Demands mentioned above."

The motion was carried.

[*Note.*—An asterisk (*) at the commencement of a speech indicates revision by the member.]

V. GENERAL DISCUSSION ON THE BUDGET FOR THE YEAR 1955-56—(Contd.)

SRI CHINNAMA REDDI :—అధ్యక్షా మహాశయా ! ఈ బడ్జెటు మధ్య కాలములో తేబడుచున్నది. గడచిన శాసనసభ రద్దు కావడమువల్ల ఎన్నికలు జరగడమువల్ల, మంత్రివర్గము సకాలములో ఏర్పడనందువల్ల, ఈబడ్జెట్టు మధ్యకాలంలో ప్రతిపాదింపవలసివచ్చింది. దానివల్లకూడా ఈ బడ్జెట్టును న్యాయ రీతిగా తర్జుమా చేయడానికి మంత్రివర్గానికి వీలులేకపోయింది. సుమారు 40,50 కోట్ల వరుమానముగల వుమ్మడి మద్రాసురాష్ట్రంలో ఆర్థికమంత్రిగా వ్యవహరించినటువంటి గోపాలరెడ్డిగారు, ఈ 20 కోట్లు వరుమానము రాగల ఈ ఆంధ్రరాష్ట్ర పరిపాలన చేయడము చాలా సులభమైన సమాచారము. మరియు వారితోకూడా ఉపముఖ్య మంత్రి నీలం సంజీవరెడ్డిగారు, కళా వెంకట్రావుగారు, కల్లూరి చంద్రమౌళిగార్లు కేచుక్కలవలె వారివెంబడివున్నారు. ఇటువంటి ప్రముఖనాయకులు చేసినటువంటి బడ్జెట్టును విమర్శించడము న్యాయముకాదని నా అభిప్రాయం. పైగా ఇది లోటుబడ్జెట్టు అనిచెప్పి మన మిత్రులు చాలావరకు విమర్శించారు. అయితే ఇప్పటి పరిస్థితులను అనుసరించి మన రాష్ట్రము నూతనంగా ఏర్పడి నందువల్ల చాలావరకు మనము ముఖ్యముగా నూతనభవనాలు, వుద్యోగస్థులకు యిండ్లు, శాసనసభ్యులకు కావలసినటువంటి భవనాలు ఇటువంటివి కట్టడానికి విశేషంగా డబ్బు ఖర్చుపెట్టవలసివచ్చింది. మనకు డబ్బు చాలనందువల్ల లోటుబడ్జెటును తేవలసినటువంటి ప్రమేయము ఏర్పడింది. ఆంధ్రరాష్ట్రము ఏర్పడినప్పట్నుంచి ఎప్పుడును dificit budget గానే వస్తున్నది. కడపటిసారికూడా deficit budget గా వచ్చిందని నమ్ముచున్నాను. ఇకమీద deficit budget రాక surplus budget వస్తుందని నమ్ముతున్నాను. ముఖ్యంగా దీనిని పరిశీలించి, మనరాష్ట్రంలో వుండగల ఉద్యోగస్థుల వసతులు చాలామంది ఎక్కువగానే అచ్చటచ్చట ఆఫీసుల్లో నియమింపబడి

SRI Chinnamma Reddi.] [14th July 1955

వున్నారు. ఒక్కొక్క నోట నల్గురిని ఏర్పాటుచేసి వున్నారు. నలుగురు వున్నప్పటికీనీ ఒక్కరుకూడా సరిగా పనిచేయడము లేదన్న సంగతి చాలావరకు, మనమిత్రులు యిదివరకు ఆఫీసుల్లోకి కాగితములుపోతే తిరిగి బయటకు సరిగా రాకపోవడము గురించి విమర్శించారు. తాలూకా ఆఫీసుల్లోను, సెక్రటేరియట్ లోని ఉద్యోగులు సక్రమంగా పనిచేయడములేదు. ప్రభుత్వదృష్టికి యీవిషయము తెచ్చినారు. కనుక వారు ఉద్యోగస్థులకు తగినవసతులు కలుగచేసి సక్రమంగా పనిచేసే ఏర్పాటు చేయుదురని నమ్ముతున్నాను. ఆంధ్రరాష్ట్రము చాలావరకు వ్యవసాయము పైననే ఆధారపడి వున్నది. ధరలు పడిపోయి రైతులు ఇప్పుడు చాలా దెబ్బతింటున్నారు. అప్పుడే చాలావరకు అన్నింటిమీద ఇదివరకే పన్నులు ఏర్పాటుచేయబడి ఉన్నాయి. మనరాష్ట్రంలో ప్రతిఒక్కదానిమీద పన్నులు వున్నాయి. ఆంధ్రప్రభుత్వము పన్నులు వేస్తున్నది, కేంద్రప్రభుత్వము పన్నులు వేస్తున్నది. ప్రతివస్తువుల పైనను యిదివరకే పన్నులు ఏర్పడి ఉన్నాయి. మనము యింట్లోయుంటే house tax కట్టాలి. బయటకు అడుగుపెట్టితే road tax అంటారు, coffee త్రాగుతేపన్ను, bus ఎక్కితే పన్ను, cinema కు వెళ్ళితే పన్నులు కట్టాలి. ప్రతిఒక్కదానిమీద tax లు వున్నాయి.

MR. SPEAKER :—మరొక్క నిముషంలో ముగించివేయండి.

SRI CHINNAMMA REDDI :—కొబట్టి యిదివరకే ప్రజలు చాలా వీధములైన పన్నులు కట్టుతున్నారు. ఇకమీదట అయినా క్రొత్తగా సర్ప్లస్ budget తెచ్చి వాళ్ళమీద పన్నులు లేకుండా చేయవలెనని ప్రార్థిస్తున్నాను. ఇక మారిటోరియము చట్టంవల్ల రైతులకు గ్రామాల్లో ఎటువంటిఅప్పులు దొరకడము లేదు. ప్రభుత్వము వారికి కావలసినటువంటి సౌకర్యములు కలుగజేసి బ్యాంకుల ద్వారా వారికి అందరికిని తగుమైనటువంటి ఆర్థికసహాయము చేయాలని కోరుతున్నాను. చాలావరకు మనరాష్ట్రము వ్యవసాయముపైననే ఆధారపడి ఉండినందువల్ల క్రొత్తక్రొత్త యిరిగేషను ప్రాజెక్టులు ఒకప్రక్క వస్తున్నాయి. ఇదివరకు సాగుబడిలో వున్నటువంటి అధికంగా సాగుఅయ్యేటటువంటి పైరులు ప్రభుత్వదృష్టికి తెచ్చుచున్నాను. అధికంగా పైరులు అవడానికి అక్కడక్కడ research stations పెట్టివున్నారే గాని అక్కడ ఏమాత్రము పని జరుగడము లేదు. అభివృద్ధికరమైన పనులు చేసినారు. క్రొత్తవిత్తనములు ఏవి, ఏవిత్తనములువేస్తే బాగా పైరుఅవుతుంది అన్న సంగతులు గ్రామాల్లో ఉండినటువంటి ప్రజలకు పెద్దగా తెలియడములేదు. కొబట్టి ఇటువంటి సంగతులు అన్నీకూడా మనము తెలియపరచాలంటే ఒకతాలూకాలో ఒక్కొక్క farm పెట్టి ప్రభుత్వపు ఖర్చుతోనే అక్కడి రైతులకు నేరుగా వాళ్ళ కండ్లయెదుట చూస్తేనే

వాళ్లకు బోధపడే అవకాశము వుంటుంది. ఎక్కడో ఎన్నో research stationలు వున్నాయి, అది జరుగుతోంది, ఇది జరుగుతోంది అని నోటిమాటలలో చెప్పి పేపర్లలోనో ఎక్కడో వేస్తే పెద్దగా తెలియడములేదు. కాబట్టి ముఖ్యముగా ప్రతితాలూకాలోను ఇటువంటి ఏర్పాటు చేయాలి. కళా వెంకట్రావుగారు చిత్తూరుతాలూకాలో దయయుంచి చక్కెరఫ్యాక్టరీఒకటి ఏర్పాటుచేసేదానికి కొంతవరకు ప్రోత్సాహమిచ్చి వున్నారు. అది చాలా వెనుకబడివున్న ప్రాంతము. సాధారణముగా రాయలసీమలో ఎక్కువ వెనుకబడ్డ ప్రాంతము ఉంటే దానిలో అభివృద్ధిప్రణాళికలు అమలు జరుపడానికి 10 లక్షల రూ॥లు వసూలుచేయాలని వారు చెప్పుతున్నారు. వారు మా తాలూకాయందు దృష్టియుంచి తగునైనటువంటి సహాయం రైతులకు చేయాలని చెప్పి ఇంతటితో విరమిస్తున్నాను.

SRI C. SRIRANGANAIKULU :—అధ్యక్షా! ఈ 2 దినములుగా యీ బడ్జెటుపైన ప్రసంగము వింటూంటే ఇది చాలా నిరుత్సాహకరంగా ఉన్నదని వింటున్నాను. కాని నా ఉద్దేశము ఏమిటంటే ఇది అంత నిరుత్సాహకరంగాలేదు. కాని అంత ఆశాజనకముగా లేకపోవచ్చు. ప్రస్తుతంవున్న ఆర్థికపరిస్థితులలో ఇంతకంటే యీ బడ్జెటులో తీవ్రమైనటువంటి మార్పులు ఏమీచేయడానికి అవకాశం ఉండదని స్థూలంగాచూస్తే కనుపడుతోంది. ఇటుపైనవచ్చేబడ్జెటులోనన్నా మనఆర్థిక పరిస్థితులలో కొంతమార్పు ఈ కొత్త పన్నుల వల్ల కలిగి కొంత ఆశాజనకముగా ఉండవచ్చునని ఆశిద్దాము. బడ్జెటు మొట్టమొదట చూచుటతోనే సుమారు 4 కోట్ల రూపాయలు revenue account లో లోటుఉన్నదని తెలుస్తుంది. Revenue receipts కంటే expenditure సుమారు 4 కోట్లు హెచ్చుగా ఉన్నది. అట్లు లోటుఉండుట మనబడ్జెటుకు తగనిదని నేను అనుకొనుచున్నాను. ఈలోటు ఈ సంవత్సరమేకాదు, గతసంవత్సరము నుండికూడా వస్తున్నది. అందువల్ల మనము యీలోటును రెండువిధాలుగా పూర్తిచేసుకోవచ్చు. కొత్త taxation వేయడమువల్ల (2) ఇప్పుడుఉన్న ఖర్చులు పూర్తిగా చాలమటుకు drastic గా తగ్గించుకొనడమువల్ల, యీ రెండువిధాలుగా, మనము చేయవలసి ఉంటుంది. ప్రస్తుతము ఉన్నటువంటి administrative side ఖర్చును cut చేయుటకు ఎక్కువగా వీలుండునేమో నని ప్రభుత్వము తెలుసుకోడానికి అవకాశం ఉన్నది. వారికి తెలిసినంతగా యీసభ్యులకు తెలియదు. కనుక వారు ఇందును గురించి పరిశ్రమచేసి ఎంతమటుకు cut చేయవలసి ఉంటుందో ఆ విధులు అన్నీ కూడా వారు అన్వేషించి expenditure ను cut చేస్తారని తలుస్తున్నాను. కొన్ని superfluous departments కన్పిస్తున్నాయి. కాని ప్రభుత్వమువారు ఆ departments నిజముగా superfluous అవునో కాదో అని గమనించి చూడవలసి

[SRI C. Sri Ranganaikulu.] [14th July 1955

ఉంటుంది.అవి superfluous అని తోచిన వెంటనే ప్రభుత్వము ఆ departments remove చేయడానికి ఏవిధమైన సంకోచము ఉండదని నేను అనుకొనుచున్నాను. అయితే ఇప్పుడు కొత్తగావేసిన పన్నులను గురించి చెప్పడానికి అవకాశంలేదు. నేను చెప్పున దేమనగా క్రొత్తగావేసిన పన్నులవల్ల వచ్చే ఆదాయము మనబడ్జెటు లోటును తీర్చునని మనవిచేయు చున్నాను. మరొక ముఖ్యవిషయము. నిన్నటి దినము మాట్లాడినవారిలో కొంత ప్రాంతీయత కన్పిస్తున్నది. ఈ బడ్జెటులోని details లోకి వెళ్లినప్పుడు ఆ ప్రాంతీయ దృష్టిలేని వారికికూడా ప్రాంతీయతదృష్టి కలుగడానికి అవకాశముయిస్తున్నదనిమనవిచేస్తున్నాను.కొన్నిజిల్లాలకు civil works లోకాని దేనిలోనైన ఏవిధమైనటువంటి డబ్బును యీ బడ్జెటులో ఏర్పాటు చేయ బడక పోవుటచేత యీ ప్రాంతీయదృష్టికి అవకాశము యిస్తున్నది. కనుక ప్రభుత్వము ఈవిషయమును దృష్టిలో పెట్టుకొని ఆప్రాంతీయదృష్టి కలుగడానికి అవకాశము లేకుండా చేస్తారని భావిస్తున్నాను. మరొకసూచన ఏమిటంటే, head quarters hospitals, విశాఖపట్టణం, గుంటూరు, కర్నూలు మొదలగు వాటికే యెక్కువ ప్రాముఖ్యత యిచ్చారు గాని villages లో medical సౌకర్యాలు గురించి యిందులో ఆలోచించలేదు. 16 వేల గ్రామాలకు 160 ఆసుపత్రులు ఉన్నవంటే ఎన్నిగ్రామాలకు ఒక hospital serve చేస్తుందో చూడండి. అందుచేత emphasis, rural parts లో medical help మీదే ఎక్కువగా ఉండాలని కోరుచున్నాను. రెండవది ఇప్పుడు cash crops cultivation వృద్ధిచేయాలని, ప్రభుత్వము దానిని Encourage చేస్తున్నారు అనే సూచన కన్పిస్తున్నది. కాని cash crops వృద్ధి చేయడానికి ఏవిధమైన వసతులు కల్పించకుండా ఉన్నారు. ఎందుచేతనంటే ఇప్పుడు sugarcane వంటి crops ను వృద్ధిచేయడానికి ప్రభుత్వము sugar factories ఎక్కువగా పెట్టడానికి అవకాశం లేదంటున్నారు. Co-operative basis మీద sugar factories పెట్టవలసిఉంటుందని ప్రభుత్వము చెప్పుచున్నారు. ఏడు factories కు licences వచ్చినప్పుడు ఏడు factory లలో ఒక్కటిఅయినా co-operative basis మీద పెట్టడానికి అవకాశము ఉంటుందో ఉండదోఅని సంకోచిస్తున్నాము. ఈ పరిస్థితులలో private enterprise ప్రభుత్వము encourage చేసి private factory లను పెట్టించి ముఖ్యముగా రైతులకు సౌకర్యము ప్రభుత్వము కలుగజేయవలెనని నేను మనవిచేస్తున్నాను.

14th July 1955] [SRI K. V. Vema Reddi.]

SRI K. V. VEMA REDDI :—Mr. Speaker, Sir, with in the time allotted to me, it is very difficult to go into details of the budget. Therefore I try to compress within the compass. Before entering the budget, I wish to congratulate the Hon. Chief Minister for having begun with the momentous and most useful tour of Sri Jawaharlal Nehru. It is an indication of the wisdom of our foreign policy and also an appreciation of other countries that prosperity and well-being of the nations depend upon peace.

No doubt we have begun with a deficit budget. Deficit budget is a common feature of all the progressive States in the world. So we may try to accommodate ourselves and see that the progress achieved in the course of these few years is maintained.

The Hon. Chief Minister has referred to the States, Reorganization Commission. As Sri P.V.G. Raju has observed, I find no mention about Visalandhra in the budget. But it does not give any presumption that the Andhra State and the Government are not for VisalaAndhra. We all wish for Visalandhra, for the establishment of Visalandhra.

The next point I want to stress is the establishment of socialistic pattern of society. That is the slogan everywhere and Pandit Nehru dreams of it. Already, all the forces in the country whether it is Congress or any other political party, have prepared the background for the establishment of a Socialist State and a socialistic pattern of society is a prelude to the establishment of a Socialist State. We feel the First Five-Year Plan and the impending land reforms and the Second Five-Year Plan are the background for the establishment of that Socialist State. Anyhow, since the formation of the Andhra State, in spite of several financial difficulties, greater progress has been made ; tremendous progress has been achieved under the first Five-Year Plan in regard to irrigation and electricity projects and other social services. With all that all is not well. As a matter of fact, I want to draw the attention of the Hon. Deputy Chief Minister in charge of

[SRI K. V. Vema Reddi.] [14th July 1955

Public Works Department because it has been referred to by all the Hon. Members. Human nature as it is, is tending towards degeneracy and neither the Minister nor the Government can solve these problems. There is so much of wastage and pilferage in the Public Works Department and may I remind the House of the words of Sri Rajagopalachari that the Public Works Department is Public Enemy No. 2. No doubt Public Enemy No. 1 has been subdued to a greater extent, but Public Enemy No. 2 has yet to be subdued. I feel that efforts should be made for constant supervision over project works. It is no reflection on the Government, but still the Government should see that so far as Public Works Department is concerned, not much wastage is allowed.

With regard to medical aid, no doubt the budget provides more funds for the development of the district head-quarters hospitals ignoring the rural areas. More facilities for affording medical aid in the rural areas should be provided.

In the case of education, we have not reached the target provided in the Constitution that free and compulsory education should be provided to all boys within 14 years, within a period of ten years. No doubt we are confronted with financial difficulties. But still our aim should be to spread primary education as far as possible. Again, the recommendations of the Kuppuswami Committee's Report have not been implemented. As a matter of fact, the schools under the private management and local bodies are not working properly. I request the Government to take over the management of elementary education in the interests of the country. Otherwise the whole education system will fail. In this connection, I want to impress on the Chief Minister and the Cabinet that the status of teachers should be enhanced. We know that their conditions are very deplorable and inspite of the deficit in the budget, some accommodation must be made as far as possible to enhance the salaries of teachers.

As regards agriculture, no doubt we have reached the target of doubling the production. As Sri P. V. G. Raju has

14th July 1955] [SRI K. V. Vema Reddi.]

pointed out, over-production in agriculture may lead to disturbance of the economy of our country. Of course, taxation proposals are intended to enhance the finances of our State. But, those measures which do not affect the agriculturists should be pushed through. As matters stand to-day, the agriculturist is hard hit and he is groaning under the burden of taxation. These new additional taxation measures will really hit the agriculturists because the prices of food crops have already gone down and also the purchasing capacity has been exhausted. I request the Hon. Chief Minister to bear in mind the conditions of the agriculturists before pushing through the new taxation measures .

SRI G. BAPAIAH :—అధ్యక్షా! నేను ఈ బడ్జెటుగురించి, అందులో ఉన్న particulars గురించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. పూర్వము బ్రిటిషు ప్రభుత్వము ఉండగా మనము రాజుపరిపాలనలో ఉండేవాళ్లము. ఇప్పుడు మనకు ప్రజాపరిపాలనవచ్చింది. ఈ ప్రజాపరిపాలనలో 196 మంది రాజులము అయ్యాము. అందువల్ల ఇప్పుడు ప్రజలందరముకలసి ఈ బడ్జెటు తయారు చేసుకోవలసియున్నది. మనందరికి భిన్నరుచులు ఉండవచ్చు. ఈ భిన్నరుచులు పూర్తిఅయ్యేవరకు, ఈ బడ్జెటు Minus budget గానే ఉండడం సంభవిస్తుంది. ఎప్పుడూ minus budget ఉండడంకంటె, కొంచము balance కలిగి ఉండడం మంచిది. మనం ప్రతిసంవత్సరం పన్నులువేసి ప్రజామోదాన్ని పోగొట్టుకునేదానికంటె మనంచేసే Worksలో కొన్ని తగ్గించుకుంటేనే మంచిదని నా ఉద్దేశ్యము. అయితే ఎప్పుడూ ఆ విధంగా ఉండడానికి అవకాశము ఉండదని అనుకొంటాను. కాని పన్నులువేసినప్పటికి, ఆ పన్నులు ద్వారా రాబట్టేడబ్బు ప్రజలకు సద్వినియోగము అవుతుందాలేదా అని చూడవలసినది చాలా అవసరము. మనం ఎంతైన ఖర్చుపెట్టవచ్చు ఎన్నికోట్లైనా ఖర్చుపెట్టవచ్చు, అయితే ఆ ఖర్చుపెట్టింది సద్వినియోగం కావాలి. ఇప్పుడు సద్వినియోగం కావడంలేదని నా ఉద్దేశ్యము. ఇప్పుడు establishment విషయంలో చూసుకొందాము. ఒక డిపార్టుమెంటులో సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ,డిప్యూటి సెక్రటరీ No 2, అసిస్టెంట్ సెక్రటరీ, సబ్ అసిస్టెంట్ సెక్రటరీ ఈ విధంగా Number of officersఉంటున్నారు. దీంట్లో జరుగుతున్నది ఏమిటంటే ఒకేపని ఇంకొకరు చూడడం, ఒకే కాగితము 9 మందివద్ద తిరిగి తిరిగి, బయటికివచ్చేపాటికి 6 మాసాలు అవుతుంది. ఈలోగా దానికి ఫలితము లేకుండాపోతుంది. కనుక వివిధశాఖలలో Staff ను సాధ్యమైనంత Retrench చేసి పనిని క్షుణత్వముచేయడం అవసరం.

[SRI G. Bapaiah.] [14th July 1955

ఆ విధంగా బడ్జెటు Balance చేయాలి. ఇప్పుడు మనము ఒకనాయకుణ్ణి, ఎన్నుకొన్నాము. వారి సలహాసంఘమువారు కొంతమంది ఉన్నారు. వారు, వారి సలహాసంఘమువారు కలసి బడ్జెటు తయారుచేస్తున్నారు. వారు బడ్జెటు తయారుచేసే ముందుగానే మనందరిని సాధ్యమైనంతవరకు consult చేసి మన ఆమోదాన్ని పొందవలసిన బాధ్యతవారికి ఉన్నది. అట్లు గాకుండా ఇప్పుడు, మనం వారిని నాయకునిగా ఎన్నుకొని, ప్రతివిషయంలోను వారు ఇట్లా చేస్తున్నారు, అట్లా చేస్తున్నారు అని మనం విమర్శించడం జరుగుతున్నది. ఇది భస్మాసురుడు వరము కోరిన విధముగాయున్నది. అందువల్ల ముందుగానే మన అభిప్రాయాలను తెలుసుకొని సాధ్యమైనంతవరకు ప్రజామోదానికి అనుగుణ్యంగా బడ్జెటు తయారుచేయడం మంచిదని నా ఉదేశ్యము.

SRI P. VENKATASUBBAYYA:—అధ్యక్షా మహాశయా! నేడు మనం చర్చిస్తున్న budget చాలా ఆశాజనకంగా ఉన్నదని చెప్పడానికి ఏమి సంశయం లేదు. సుధాంశుడైన చంద్రునిలోకూడ నల్లనిమచ్చ ఉన్నట్లుగా ఇప్పుడు ఈబడ్జెట్ కూడ విమర్శలకు దారితీస్తున్నది. కారణం ఏమిటంటే—మనకుఉన్న నాలుగున్నర కోట్లు రూపాయల లోటు పూడ్చుకోడానికి పన్నులు వేస్తున్నాము. ఆ పన్నులు వేయడంలో రైతుకు పన్ను వేయడం అనేదిమాత్రం ఏమి సముచితంగాలేదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భమున మా ప్రాంతములో వున్నటువంటి సామాన్య రైతు ఏవిధమైన ఆదాయవ్యయమును కలిగియున్నాడో, ఎంత మిగులు బడ్జెట్‌లో ఉన్నాడో తమకు మనవిచేస్తాను.

రెండుఎకరాలు కలిగినటువంటి రైతుయొక్క ఖర్చులు.

	రు.		
గానుగపిండి, 6 మూటలు 13-0-0 రేటుచొప్పున	78	0	0
ఎరువు, 4 బండ్లు	20	0	0
బాడుగలు	4	0	0
నాటు, కలుపు కూలీలు	24	0	0
ఎద్దుల కొండ్లు	12	0	0
విత్తనాలు	6	[illegible]	0
కోత కూలీలు వగైరా	20	0	0
sulphate	20	0	0
చిల్లర ఖర్చు	12	0	0
మొత్తం	196	0	0

ఈ విధముగా మొత్తం ఖర్చు 196 రూపాయలు అవుతుంది. ఇకను ఎకరాకు 10 రూపాయలు పన్ను చెల్లిస్తూ ఉన్నాడు. దానితోకూడ మొత్తం 206 రూపాయలు అవుతుంది. సాధారణంగా ఒక ఎకరాకు 2 పుట్లు ధాన్యం వస్తుంది. మా ప్రాంతాలలో పుట్టిఅంటే 500 సేర్లు. ఇప్పుడు పుట్టి 135 రూపాయలు అమ్ముతున్నాము. కనుక రెండు పుట్లుకు 270 రూపాయలు వస్తుంది. అందులో ఖర్చు 206 రూపాయలు పోతే, 64 రూపాయలు మిగులుతుంది. ఈ 64 రూపాయలతో తన సంసారాన్ని ఎలా జరుపుకొంటాడు ? తాను, భార్య, పిల్లలు అందరుకలసి కృషిచేస్తేనేగాని, వ్యవసాయము సాగదు. ఈ 64 రూపాయలతో తనకుటుంబాన్ని చాలాకష్టముతో సంరక్షించుకొంటున్నాడు. అటువంటప్పుడు అతనిమీద ఏకొంచము అధికపన్ను వేసినప్పటికి కూడ, చాలా భారముగా ఉంటుంది, నిర్వహించుకోలేడు. కనుక నీటితీరువా మాగాణి భూములమీద ఎక్కువ వేయడం మానుకోవలసిందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత commercial undertakings విషయంలో కొంత మనవి చేస్తాను. Andhra Paper Mills, లో trading account ప్రకారం, ఒకలక్ష, 80 వేల రూపాయలు లాభము వచ్చింది. Trading account అంటే వ్యాపారసరళిలో పెట్టిన ఖర్చులంతా న్యాయమైనవని చూపించు లెక్కలు. దానిమీద మిగులు రు. 1,80,566 - 13 - 0 వస్తే, profit and loss account ప్రకారం 42,631 - 13 - 2 రూపాయలు నష్టము వచ్చింది. అంటే, 1,80,566 - 13 - 0 రూపాయలు ఖర్చు అయిపోగా, ఇక ఇంతనష్టము వచ్చిందన్న మాట. అంటే ప్రభుత్వము ఈ paper mill నడపడంలో వ్యవహారం సక్రమంగాలేదని చక్కగా తెలుస్తుంది. Overhead charges ఎక్కువ ఉండినందువల్ల, వచ్చినటువంటి లాభము అంతాపోగా నష్టంవచ్చింది. కనుక దీనివల్ల, పరిశ్రమలను nationalise చేయడంవల్ల ఏమి లాభము ఉండదని స్పష్టంగా తెలుస్తున్నది. నేను ముందు mica & sugar mills ను nationalise చేస్తే లాభము వస్తుందని అనుకొంటిని. కాని nationalisation వల్ల ప్రభుత్వానికి ఏమి లాభము వుండదని ఇప్పుడు చక్కగా తెలుస్తున్నది. కనుక ప్రభుత్వము ఇకముందైనా దేనినీ nationalise చేయకుండా, ఈ ఆంధ్ర పేపరు మిల్లునుకూడ ఎవరికైన లీజుకుయిచ్చి, ఇంత డబ్బు సంవత్సరానికి ఇవ్వవలెనంటే ఏదైనా లాభము వస్తుందేమో : సిరామిక్ ఫ్యాక్టరీలోకూడ రు. 1,300 మాత్రం లాభం వచ్చింది. అందులో ఎక్కువ లాభము సంపాదించవలసిన అవసరమున్నది. ఉత్పత్తిని ఎక్కువచేస్తే లాభమువస్తుంది. అయితే, ఈ ప్రభుత్వ వ్యవహారంలో అంతా establishment కే ఎక్కువఖర్చు అయిపోతున్న కారణంచేత ఉత్పత్తి ఎంత ఎక్కువఅయినా లాభము సంపాదించడం చాలా

[Sri P. Venkatasubbayya.] [14th July 1955

అరుదుగావున్నది. కనుక ప్రభుత్వము nationalise చేసే స్కీములను మానివేసి, వాటిని ప్రజలకే అప్పచెప్పడం మంచిదని సలహాయిస్తూ, రైతుమీద పన్నులు వేయకూడదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

12-30 p. m.

SRI N. VENKAIAH :—అధ్యక్షా! ప్రతికూలమైన యీ ఆర్థికస్థితిలో ఆర్థికశాఖను ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు నిర్వహిస్తున్నందుకు వారికి నా అభినందనములు. ప్రస్తుతము ముగియబోయే పంచవర్ష ప్రణాళిక మొత్తములో చాలా ఖర్చుపడక మిగులు ఉండునని, అది పూర్తిగా ఖర్చుపెట్టటానికి అవకాశాలు వుండవని తెలుస్తున్నది. కాని ప్రతిఒక మంత్రికూడా తమతమ శాఖలలో నిలువఅనేది లేకుండా పూర్తిగా వినియోగించటానికి ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను. అందులో పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకోకపోతే, వారిశాఖలో చాలా ధనం నిలువ వుండిపోతుంది. నేను ప్రతికూలమైన ఆర్థికస్థితి అంటున్నాను. ప్రతికూలమైన ఆర్థికస్థితికాదని శ్రీ రామకృష్ణరాజుగారి విసుర్శ, కాని యిప్పుడు రెవిన్యూలో మూడుకోట్లు లోటువున్నంత మాత్రాన, అది పెద్దలోటుగా భావించటానికి, అది ప్రతికూలమైన ఆర్థికస్థితి అనటానికి అవకాశములేదని శ్రీ రామకృష్ణ రాజుగారు అన్నారు. కాని ఏదో కొలదిమొత్తం రివిన్యూనుంచి పెట్టుబడిఖాతాకు మార్చినంత మాత్రాన అది ప్రతికూలమైన ఆర్థికస్థితి కాకుండాపోదు. రెవిన్యూలో 3 కోట్ల 66 లక్షలే కాకుండా పెట్టుబడి మిగతాకూడా చేరిస్తే, లోటు విపరీతంగా వుంటున్నది. ఈరోజున భారతప్రభుత్వంవల్లగాని ఇతరత్రాగాని ఇరవైకోట్లు ఋణం చేస్తేకాని పెట్టుబడిపనులుగాని, రెవిన్యూపనులు పూర్తిచేయలేనిస్థితిలో ప్రభుత్వము వున్నది. ఈ 20 కోట్లు యీ సంవత్సరము బాకీ చేయగానే, వచ్చేసంవత్సము మరి రెండుకోట్లుపైగా బాకీక్రింద చెల్లించుకోవలసిన పరిస్థితి యేర్పడుతుంది. అందువల్ల సాధ్యమైయినంతవరకూ ఆదాయం రాబట్టుకోటానికి హెచ్చువ్యయం లేకుండావున్న ఖర్చులను పరిమితం చేసుకోటానికి ప్రయత్నించి లోటులేని బడ్జెటును తయారుచేసుకోవటం ఉత్తమము. లేకపోతే రాగారాగా బాకీలు విపరీతంగా పెరిగిపోయి ముందు ముందు ప్రభుత్వపరిపాలన నడపటమే కష్టతరం అయిపోతుందని చెప్పటానికి సందేహము లేదు. ఏఏ పన్నులు ప్రభుత్వంవేయాలన్నను ఆదాయముయొక్క పరిమితిని, జీవనపరిమాణమునూ, గమనించి పన్నులు విధించడం మంచిది. పన్నులువేసేముందు ప్రభుత్వము తమ ఉద్యోగులమీద అధికంగా ఖర్చువున్నట్లైతే, అటువంటి సందర్భములో ఉద్యోగులను తగ్గించటానికి వీలువున్నదా లేదా అనేది ఆలోచించడం మరీ ముఖ్యము. రెండవది, భారత

ప్రభుత్వమువల్ల ఏమైనా రాబట్టటానికి అవకాశంవుంటే, అదికూడ ప్రయత్నం చేయడం అవసరం. భారతప్రభుత్వంవల్ల బొంబాయిప్రభుత్వం 16 కోట్లవరకూ Income tax రాబట్టుకొని పరిపాలన చాలా బాగా నడుపుకుంటున్నది. అదేవిధంగా జనపనారవల్ల కూడా బెంగాల్ గవర్నమెంటు చాలా ఆదాయం రాబట్టుకోగలుగుతున్నది. అదేవిధంగా మన ఆంధ్రప్రభుత్వంకూడా పొగాకువల్ల చాలాఆదాయం భారతప్రభుత్వమునుంచి సంపాదించటానికి అవకాశాలు లేకపోలేదు. ఈవిషయంలో ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నించవలసివుంటుంది. బొంబాయి వారి Income - tax సిద్ధాంతం, బెంగాల్‌వారి జనపనార విధానం యీ రెండింటిద్వారా కోట్లరూపాయలు ఆదాయం రావటానికి వీలుకలిగుతున్నది కాబట్టి, మనకు పుగాకుద్వారా ఆదాయం రాగలిగిన అవకాశం భారత ప్రభుత్వానికి నచ్చచెప్పవలసిన బాధ్యత మన ప్రభుత్వముది అయియున్నది. మిగతా విషయాలు మాట్లాడటానికి అవకాశము కానందువల్ల విచారిస్తూ విరమిస్తున్నాను.

SRI M. RANGAYYA :—అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు అర్థికశాఖ మంత్రిగా ప్రవేశపెట్టిన బడ్జటు మొత్తంమీద సంతృప్తికరంగా నేవున్నది. కాని ఆ సంతృప్తిలోనే ఒకటి రెండు విషయాలు గమనించవలసియున్నది. గతప్రభుత్వం నిర్ణయించిన పదిరూపాయల శిస్తు తగ్గింపు యీనాటి ప్రభుత్వము ఆవిధంగా మాఫీచేయటానికి వీలుకాదని చెప్పతూ, యింకనూ కొత్తపన్నులు వేస్తున్నారనిన్నీ, గతప్రభుత్వమువారుచేసిన సత్కార్యాలు అన్నిగూడా యీ ప్రభుత్వమువారు ఎదుర్కొంటూ వాటికి అడ్డుతగులుచున్నారనిన్నీ యిటువంటి అపవాదులు కొన్ని కొన్ని బయలుదేరినవి. ఈ విధంగా అపవాదులు వేయడము చాలా అధర్మము, అన్యాయము, అనివాసనమ్మక. ఇప్పుడు నూతనముగా ప్రభుత్వంవేసిన ఆర్డర్లలో ముఖ్యంగా మనము గమనించవలసింది యేమిటంటే పేదరైతుమీద యీ పన్నులు కొన్ని అదనంగా పడబోతున్నవి. పన్ను ఎప్పుడూకూడా పేదరైతులమీదకంటే, భాగ్యవంతులమీద, భూస్వాములమీద, "Tax the rich and protect the poor" అనే విధంగా, పన్ను వేయడం న్యాయం అనిఅంటాను. ఈ విషయము మనస్సులో పెట్టుకొని ప్రభుత్వం భాగ్యవంతులమీద, భూస్వాములమీద ఎక్కువగా పన్ను వేస్తే పేదవారిని రక్షించినట్లవుతుంది. ఇప్పుడు నీటితీరువ అదనంగా 25o/o చొప్పున పెంచడమున్నూ, తరువాత మాగాణీశిస్తు రూపాయకు 0-3-0చొప్పున పెంచటానికిproposals వున్నవి. ఆ proposals విషయంలో మాత్రం ప్రభుత్వంవారు పునరాలోచించి, అట్టువంటి పన్ను వేసేటప్పుడు, పేదవాడిమీద ఆభారం పడకుండా చేస్తారని ఆశిస్తున్నాను. తరువాత sales tax విషయము వున్నది. ఈ tax రూపాయకు 0-0-3 పైసలునుంచి 0-0-4 లకు పెంచవచ్చు. Land revenue మీదగూడా

[SRI M. Rangayya.] [14th July 1955

super tax మాదిరి graded surcharge వేస్తే, యీవిధంగా వచ్చినడబ్బుతో బడ్జటులోటు కొంతవరకు పూడ్చవచ్చు ననుకుంటాను. అంతేకాని సామాన్య పేద రైతులమీద యిటువంటి పన్నులు ఎక్కువగా వేయడము మంచిదికాదు. పైగా, మనము ముఖ్యముగా socialist సమాజాన్ని నిర్మించుకోందామని అనుకుంటున్నప్పుడు యీ tax వేయడమనేది అంత సమంజసము కాదని నాఅభిప్రాయము. కాబట్టి యీ పన్నుల విషయము ప్రభుత్వము పునరాలోచించవలసి వున్నది.

ఇక health విషయములో అన్నిటికంటే ముఖ్యమైనది మంచినీటి సరఫరా పరిశుభ్రమైన water supply కలుగచేయవలసిన బాధ్యత ప్రభుత్వమువారిదైఉన్నది. మన రాష్ట్రములో 30 మునిసిపాలటీలు పైగా వున్నవి. ఇందులో 18 మునిసిపాలటీలలో మాత్రమే protected water supply జరుగుచున్నది. మిగతా 12 మునిసిపాలటీలలో protected water supply యివ్వవలసియున్నది. తరువాత పంచాయతీలలో major అని minor అని రెండురకాలుగా వున్నవి. యీ పంచాయతీలన్నిటిలోనూ protected water supply యివ్వవలసి యున్నది. ప్రభుత్వమువారు యీ విషయములో పూర్తిగా ఆలోచించి, యీ protected water supply ప్రజలకు చాలా అవసరముగనుక, ముందు యీ సౌకర్యాలు కలిగించి తరువాత మరొకటి take up చేయవలసిందిగా కోరుచున్నాను.

తరువాత drainage విషయము తీసుకుంటే, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో విశాఖపట్నం, విజయవాడ, యేలూరు యీ మూడింటిని చేర్చారు. విశాఖపట్టణంలో దాదాపు పూర్తి అయిపోయింది. విజయవాడలో take up చేయబోతున్నారు. కాని ధనాభావంచేత, మా దురదృష్టవశాత్తు, యేలూరుది మాత్రం postpone అయింది. రాబోయే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనైనాసరే, యేలూరు స్కీమును take up చేసి, ఆ పని పూర్తిచేయ వలసిందిగా కోరుతున్నాను.

ఇక ప్రత్యేకించి ఒకటి, రెండు విషయాలు వున్నవి. అందులో Forest Department కు సంబంధించినంతవరకు మా పశ్చిమగోదావరి జిల్లాలో కొన్ని కొన్నిచోట్ల అభివృద్ధి నిరోధకమైన చర్యలు చాలా జరుగుచున్నవి. ఆ విషయములో రైతులుమాత్రం చాలా యిబ్బందులు పడుతున్నారు. ఆ యిబ్బంధులన్నీ తీర్చాలంటే ప్రభుత్వమువారు కొంచెము యీ విషయము దృష్టిలో పెట్టుకొని రైతులకు సహాయకారిగా తోడ్పడాలంటే, Forest Department లో జరిగే యీ అవినీతిని అరికట్టించ గలిగినవాడే, రైతుకు ఉపయోగకరంగా వుంటుందని మనవిచేస్తున్నాను. యేలూరు తాలూకాలో కొవ్వలి, దెందులూరు, పోతునూరు, భీమడోలు, గుండుగొలను

యీ గ్రామాలకు, గోదావరి నదిలో పుష్కలంగా నీరు వున్నప్పటికినీ, యిక్కడికి మాత్రం నీరు ఏమాత్రం రావడములేదు. యీ విషయము sub-divisional officer నోటీసుకు తీసుకొని వెళ్లబడింది. దానిమీద వారు, ఏదో ఒకరోజు మాత్రం నీరు సప్లయి చేస్తామని చెప్పారు. కాని, ఆ తరువాత మరల నీరుసప్లయి కాలేదు. యీ విధమైన పరిస్థితులు ఉండడమువల్ల, రైతులు చాలా యిబ్బందులు పడుచున్నారు. కాబట్టి ప్రభుత్వమువారు గమనించవలసి వున్నది. గోదావరిలో పుష్కలంగా జలము వుండడ మేమిటి? దానియొక్క జలము ఎక్కడికైతే రావలసియున్నదో, అక్కడికి రాకుండా దాన్ని అన్యథా పోవటానికి కారణము యేమిటి అనే విషయాలు ప్రభుత్వము విచారించి నీటికొరకు యిబ్బందులుపడే యీ రైతుల కష్టములను తొలగించాలని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

SRI P. BAPAYYA :—అధ్యక్షా! గౌరవసభ్యులు కొంతమంది యీ బడ్జెటు అసంతృప్తికరంగా, నిరాశాజనకంగా వున్నదని, యిది పేదలబడ్జెటు కాదని, యిది ఏదో ధనవంతుల బడ్జెటని, యీ విధంగా రకరకాల విమర్శలు చేశారు. అయితే దాదాపు 4 కోట్ల deficit తోటి తయారుచేసిన యీ బడ్జెటు, ఇది progressive budget కాకుండా ఎట్లావుంటుందో అది నాకు తోచడములేదు. కారణ మేమిటంటే, మన ప్రభుత్వముయొక్క ఆదాయము తక్కువ అయినప్పటికినీ ఆదాయము ఖర్చులకు సరిపోక పోయినప్పటికీకూడా ప్రజావసరాలను మనస్సులో పెట్టుకొని ప్రజల జీవిత పరిమాణాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యముతోనే యీ బడ్జెటును తయారుచేశారు కనుక, ఇది deficit balance తో తయారు అయిందని గుర్తించాలి. లేకపోతే, యీ బడ్జెటు deficit లో వుండవలసిన అవసరములేదు. ముఖ్యంగా కాంగ్రెసు సిద్ధాంతాలు, కాంగ్రెసు ఆశయాలు, మంత్రిగారు మనస్సులో పెట్టుకొని దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్లటానికే యీ లోటు బడ్జెటు తయారుచేశారు. ఈ బడ్జెటును ఎంతే పరిశీలించినా బడ్జెటులోని లోపమల్లా కేవలం ఒక్క పన్నుల విషయంలోనే. తతిమ్మా విషయా లన్నిటికీ గౌరవసభ్యులు చాలామంది అంగీకరించారు. వారు అంగీకరించనిదల్లా, నీటితీరువ పన్ను హెచ్చింపు విషయంలోనే. ఇది కేవలం రైతులమీద పడుతున్న పన్ను. నిజానికి యీ పన్ను వేయడమనేది ప్రస్తుత పరిస్థితులలో చాలా అన్యాయం.

ఐతే శాసనసభ్యులైనటువంటి మనవారందరూ ఏకగ్రీవంగా ఆ పన్ను విషయంలో చెబుతున్నారు. కాబట్టి మంత్రివర్గం బడ్జెటులో ఉన్నాకూడా రేపు ఆపన్నులు అమలుజరిపే బిల్లు pass చేసే సందర్భములోనైనా తిరిగి ఆలోచిస్తుందని నాకు నమ్మకం ఉన్నది. కాబట్టి మనం ఏవిధంగా చూచినా ఈ బడ్జెటు చాలా ఆశాజనకమైనది. ఈ స్థితిలో నేను అధ్యక్షులద్వారా మంత్రివర్గంవారికి కొన్ని విషయాలు

[SRI P. Bapayya] [14th July 1955]

మనవిచేస్తున్నాను. నేనుఎన్నుకోబడిన నియోజకవర్గం కేవలం జమీందారీ మొఖాసా దారీలతో కూడుకున్న నియోజకవర్గం. జమీందారీ, మొఖాసాదారీ estate లు రద్దయినవి. ప్రభుత్వం స్వాధీనపరచుకున్నది. అవి రద్దుకావడంతో అక్కడి రైతుల స్థితిగతులు అభివృద్ధిఅవుతవని ఆశించాము. అక్కడి రైతుల స్థితిగతులు అభివృద్ధి కాకపోగా కొన్ని చిక్కు సమస్యలు ఏర్పడి, ఎక్కువ బాధలు అనుభవిస్తూ యున్నారు. ముఖ్యంగా ఆ గ్రామంలోయున్న అడవుల విషయం వున్నది. ఇదివరకు జమీందార్ల క్రింద ఉన్నప్పుడు రైతులు కొన్నిహక్కులు అనుభవిస్తూ ఉండేవారు. ఇపుడు జమీందార్లుపోయిన తరువాత Forest Department కు స్వాధీనపరచారు. Forest Act అమలు జరుగుతున్నది. ఈ Forest Act అనుభవం లేనివారు ఆ రైతులు. Forest Act అమలుచేసి guard లపై ఆధారపడి వారి దయాదాక్షిణ్యంపై కట్టె, కంపతెచ్చుకునే పరిస్థితులు కల్గినై. ఇటువంటి కష్టాలు చాలావున్నవి. అవన్నీ కూడా survey, settlement ఐతేగాని తీరవని చెబుతున్నారు. కాబట్టి survey, settlement మొదటచేసి జమీందారీ రైతుల కష్టాలను తొలగించమని అధ్యక్షులద్వారా తెలియజేస్తూ సెలవు పుచ్చుకుంటున్నాను.

SRI B. APPA RAO :—అధ్యక్షా! ఈ బడ్జటు జమీందారీలను రద్దుచేసి జమీందారీ ప్రాంతాలను స్వాధీన పర్చుకున్నా, రైతులకు చాలా ఆశాభంగం కల్గించింది. ఉప్పుసత్యాగ్రహంలో జైలుకువెళ్లి, జైలునుంచివచ్చిన అనంతరం "మా కొద్దీ జమీందారీ పోందు" అనే నినాదం ఇచ్చిన తరువాత జమీందారీలను రద్దుచేసి స్వాధీన పర్చుకోడానికి ప్రప్రథమంగా వచ్చిన జాతీయప్రభుత్వం ప్రకాశం కమిటీని వేసిన దగ్గరనుంచీకూడా జమీందారీ ప్రాంతాలలో irrigation వసతులు, నీటి వనర్లు పాడైపోయి, ప్రభుత్వం స్వాధీనపరచుకున్నా ఇప్పటివరకూ ప్రభుత్వంకూడా ఆ ప్రాంతంపై పెడకన్ను వేసినదని చెప్పుటకు విచారించవలసి వస్తోంది. జమీందారీలు పోతాయనిచెప్పి జమీందార్లు ముందుగానే irrigation works 5, 6 సంవత్సరాలనుంచి neglect చేసి ఒక deadlock create చేసిపెట్టి ఉంచారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాతకూడా ఆప్రాంతం సర్వేకాలేదు. ప్రతిసంవత్సరం జరిగే మరమ్మతులుకూడా ignore చేశారు. మన Irrigation Department వారుకూడా జమీందారీ ప్రాంతాలను చాలా ignore చేశారని చెప్పడానికి చాలా బాధగావుంది. జాతీయవాదులైన మీకు ఎన్నో పర్యాయాలు విజ్ఞప్తిచేశాం. క్రొత్త పనులు ప్రారంభించుటకు ఆటంకాలు ఉండవచ్చు. సర్వే settlement లేనిప్రాంతం, జమీందార్ల చేత కల్పింపబడిన irrigation works కూడా, సహజంగా ప్రతితాలూకాలో యున్న irrigation పనులుకూడా ignore ఐనవి. అంటే ఎంతో బాధ

పడవలసి వస్తోంది. సామ్యవాద ప్రణాళిక అనులుపరుస్తూ taxation లో conservative విధానం అవలంబిస్తూ తిరిగి రైతాంగంమీద ఈ క్రొత్తపన్నులు తీసుకురావడం బాధాకరమైన విషయం. Minor irrigation కు ప్రభుత్వం కేటాయించింది 50 లక్షలు కనిపిస్తోంది. ఇటీవల వరదలువచ్చాయి. విశాఖపట్నం జిల్లాకు ఒక్క మంత్రిగారైనా రాలేదు. మా విజ్ఞప్తులను అందుకుని 3 లక్షల 10 వేలరూపాయలు ప్రత్యేకంగా division ఏర్పాటుచేశాం అన్నారు. కాని అందులో సగం డబ్బు department ద్వారా ఖర్చవుతూ యున్నప్పుడు సగంకన్న ఎక్కువ పనులు జరగవనే విశ్వాసం మాకుఉంది. ఆ సగండబ్బుకూడా ఈ season approach అవుతూయున్న పరిస్థితులలో నిరర్థకం. వర్షాలు పడుతూయున్న యీ సమయంలో ఈ పనులు జరగడం కష్టం. వేస్తూయున్నట్టి మట్టి వర్షంవస్తే కొట్టుకుపోదా ? గాన ప్రభుత్వదృష్టి జమీందారీ ప్రాంతాలకు మరలించాలి. ఈ పనులు సకాలంలో జరిగితే ప్రయోజనకరం ప్రభుత్వం అక్కడ ప్రజలకు నిరాశను పోగొట్టి వారి పరిస్థితులు ఆశాజనకంగా మార్చడానికి బడ్జటు proposals లో యున్న 50 లక్షలే కాకుండా అధికంగా కేటాయించి జమీందారీ ప్రాంతాల వారందరికీ — ఒక్క మా తాలూకాకే మా ఊరికే అనే సంకుచితభావం మాకులేదు. నీటివసతులు వృద్ధిచేయకపోతే రైతాంగానికి ఎక్కువ అన్యాయం జరుగుతుంది. ఇవన్నీ ప్రభుత్వం గుర్తించాలని మనవిచేస్తున్నాను. పోతే పల్లె గ్రామాల డబ్బు పట్టణాల అభివృద్ధిని గురించి ఎక్కువగా ఖర్చుపెడుతున్నట్లు ఈ budget ఋజువుచేసింది. పట్టణాభివృద్ధిని గురించి M. D. M. Act మార్చకుండా దిగుమతి, ఎగుమతి సుంకాలు విధించే అధికారం municipality లకు ఇస్తే, ప్రభుత్వానికి ఈ ఇబ్బంది తొలగిపోతుంది. వారికి ప్రత్యేకం ఇంత గ్రాంటు ఇవ్వవలసిన అవసరంలేదు. ఇది ప్రభుత్వం గుర్తించి చట్టం సవరించి ఇప్పుడైనా యీ అవకాశం కల్పిస్తే ఈడబ్బు గ్రామాభ్యుదయానికి ఖర్చుపెట్టుటకు వీలుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

SRI A. BAPINEEDU :—అధ్యక్షా ! మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జటును నేను ఏమీ విమర్శించ దలచుకోలేదు. కాని లోటు బడ్జటును ప్రవేశపెట్టినందుకు మాత్రం, బడ్జటులోటు 3 కోట్ల 66 లక్షలు అంటే చాలా ఎక్కువని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే గత 13 నెలల్లో క్రిందటి ప్రభుత్వం చేసిన administration అందరకూ తెలుసును. మనకూ తెలుసును. ప్రజలకూ తెలుసును. బంజరుభూములు పంచిపెడతామన్నీ, 13 లక్షల ఎకరాలు బంజరున్నదనీ ఒకఆశ కల్పించారు. 10 రూపాయిల శిస్తుమాఫీ విషయంకూడా opposition వారు విమర్శిస్తున్నారు. ఐతే

[SRI A. Bapineedu.] [14th July 1955

ఏయుగంలోనూ ఎప్పుడూ మనిషికి పన్ను లేదు. భూమికి పన్నువుంది. ఇంటికి పన్ను ఉంది. ఆదాయానికి పన్నువుంది. మనుష్యులు మారుతూవుంటారు. చచ్చిపోతారు. తిరిగి ఇంకొకరి పేర registration అవుతూ వుంటాయి. బీదవారికి పన్ను వుండ కూడదనికాదు. యీ భూములు బీదవారికి పట్టాలిస్తే బాగుంటుందని అనుకుం టున్నాను.

విద్యుచ్ఛక్తి గురించి డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఎవరికి, ఎక్కడ సప్లయి చేస్తున్నారంటే, పట్టణాలలో, పంకాలకు, బల్బులకు లక్సరీసుక్రింద తప్ప గ్రామా లకుపోయి నూతులకుయిచ్చి, అగ్రికల్చరుకోసము ఏమీ ఉపయోగపడలేదు అని మనవిచేస్తున్నాను. యీ ప్రభుత్వం ముఖ్యముగా విద్యుచ్ఛక్తి గ్రామాలకు యిచ్చి, నూతులకు ఎక్కువ preference ఇస్తారని ఆశించుచున్నాను.

తరువాత district administration లో ఎంతో అవినీతి ఉన్నది. ఈ పదమూడు నెలలు సహించినాము. ఎందుకంటే యీ పదమూడు నెలలు M.L.A. లను బ్రతిమలాడుకొనడంతోనే సరిపోయింది. ఇప్పుడు ఆ బ్రతిమలాడుకొనడం అవ సరంలేదు. కాబట్టి మంత్రులందరిదృష్టి కేంద్రీకరించవలయును. ఇప్పుడు రైతులు ఇవ్వ వలసిన లంచములు ఇన్నన్ని కావు. పన్నులకోసము 0-4-0, 0-6-0 ఇవ్వవలెను. అప్పుల విషయములోను పంపకములు చేసుకొని రిజిస్ట్రీ ఆఫీసుకు, తాలూకా ఆఫీసుకు, కోర్టు లకు వెళితే లంచాలబాధలు పడుతున్నారు. రైతు పన్నులకోసము బాధపడడంలేదు తల్లి పిల్లలను పెంచినట్లుగా పన్నులు చెల్లిస్తారు. రోజురోజు ఉద్యోగస్థులవల్ల బాధలు ఎక్కువగా వున్నవి. అవి నివారణచేస్తే ప్రభుత్వానికి ఎకరానికి బస్తాఅంటే 10/, 17-/, 20/ కూడా ఇవ్వడానికి రైతు బాధపడడు. అందుచేత district administation మీద కేంద్రీకరించి అవినీతిని పోగొట్టవలెను. ప్రభుత్వానికి యిప్పుడు పూర్తి మెజారిటి ఉంది. దీనికి ప్రత్యేకముగా anti-corruption minister ను వేసి ఒక portfolio కూడాచేస్తే బాగుంటుంది.

మదరాసు రాష్ట్రములో ఉండి మనము ఏమి చేయలేక పోయినాము. new taxation అవసరములేదు. Harijan welfare department ను social welfare dapartment గా మార్చినారు. హరిజన క్రిష్టియనులకుకూడా జీతాలు లేకుండాచేస్తే బాగుంటుంది. క్రిష్టియను మతము మాత్రము వారిది. Higher grade training course తీసివేసేరు కాబట్టి దానికి బదులు mid-wifery training course ఏర్పాటుచేసి ఎక్కువగా స్త్రీలను చేరుస్తే బాగుంటుంది. Prohibition పోలీసుకు ఒప్పచెప్పుతున్నారు. మంచిది. మొత్తము పోలీసుశాఖ administration ఖర్చులలో 3 లేక 4 కోట్లు cut చేసి మార్గము చూపించవలెను. లేకపోతే గత్యంత రములేదు.

రాజధాని క్రిందకూడా చాలాఖర్చుచేస్తున్నారు. Temporary capital ఇది. పరమనెంటు కేపిటల్ కువిశాలాంధ్ర వచ్చిన తరువాత 15, 20 కోట్లు ఖర్చుపెట్టుకొన వచ్చును. ప్రజలమీద న్యూ టేక్సేషను వెయ్యకుండా ఖర్చులు తగ్గించుకొన కొనలెను. మంత్రులు ఇళ్లమీద ఎంత ఖర్చుపెట్టుతూ ఉన్నారు ? Highways department లో ఎంతఖర్చు అగుతున్నదో ముఖ్యమంత్రి Gopala Reddi గారు తెలుసు కొనవలెనని మనవిచేస్తున్నాను.

SRI T. PAPA RAO :—అధ్యక్షా! భారతదేశము ఇప్పుడు పండిత జవహర లాల్ నెహ్రూ నాయకత్వములో విదేశాలలోకూడా ఎంతో గొప్పపేరు, ప్రతిష్ట, ఔన్నత్యాన్ని సంపాదించుకొంటున్నందుకు నాహృదయ పూర్వక అభివందనములు. అయితే మొన్న ఆవడికాంగ్రెసు తీర్మానము దృష్ట్యా పీడిత ప్రజానీకానికి ఇకముందు ఎంతో సహాయము కలుగుతుందని ప్రభుత్వము అందుకు తగినశ్రద్ధ తీసుకొంటుందని ఉబలాటపడ్డాము. కాని ప్రస్తుతము మన ప్రభుత్వము నేడు ప్రవేశపెట్టిన బడ్జటులో ఏమాత్రము సంతృప్తిగాని సంతోషముగాని కనబడలేదు. దానికి బదులు అసంతృప్తి, నిరాశ, కనబడుచున్నవి. ఇది ఏమాత్రము హర్షింపతగినదికాదు. గత ఏప్రెలులో నేను ఈ సెషనులోనే మాట్లాడుతూ శ్రీకాకుళంజిల్లాకు అందులో ముఖ్యముగా ఆరు తాలూకాలకు "ముఖ్యమైనట్టి పనులను చేయించి కరువు నివారణ చేయవలెను" అని చెప్పేను. వంశధార ప్రాజెక్టునువచ్చే బడ్జట్టులో అయిన పెట్ట వలసిందని మనవి చేసుకొన్నాను. కాని ఈబడ్జెటులోఅయిన వంశధార ప్రసక్తి కనిపించలేదు.ముఖ్యమంత్రిగారి ఉపన్యాసములోకూడ ఏమికనబడలేదు. వంశధార లాంటిది ముఖ్యమైనది. తక్కువ వ్యయములో పూర్తికావలసినది, వెంటనే దానిని తీసుకొనవచ్చును. గత 3 సంవత్సరలలో అనుకుంటున్న నందికొండప్రాజెక్టుముందుకు రావడము అంతకుముందు 50 సంవత్సరాలనుండి అనుకుంటున్న ఈవంశధారా విషయము వెనుకబడడము జరిగినది. మా శ్రీకాకుళంజిల్లా వెనుకబడ్డజిల్లా. అయినా కూడా ఎంతమొత్తుకున్నాగాని ప్రాజెక్టురాలేదు. Proportionate గా చూసి నట్లయితే నందికొండ కన్న తక్కువఖర్చుతో ఎక్కువ ఉపయోగము జరుగుతుంది. అలాగని నందికొండ వద్దని చెప్పలేదు. నందికొండ అవసరము. అది భారత దేశములో ఒకపెద్ద స్కీము. దాని పేరుచెప్పి గర్వించని ఆంధ్రుడు ఉండడు.

రైతులపై ఇదివరకే మొయ్యలేనంతబరువుండి బక్క చిక్కి చాలా హీనస్థితిలోఉన్న రైతులమీద తిరిగి రూపాయికి 7 అణాల పన్ను విధించడమంటే చాలా కష్టముగాఉంటుంది. ఆవడిలో చేసినతీర్మానములో మన నాయకులు డయస్ మీదఎక్కి చెప్పేమాటలు కేవలము బూటకమనిపిస్తున్నది. పేదకూలీ రాజ్యము, రైతుల రాజ్యము తెస్తామని ఆవడికాంగ్రెసులో Socialistic pattern of sociutu తీసుకొస్తామని చెప్పేరు. దానికి ఇది వ్యతిరేకమనిపిస్తున్నది. ఇకముందు

ఆర్థికముగా క్షీణించిపోయినట్టి రైతులకూలీల తరపున రాబోయే ఎన్నికలలో నిలబడడానికి చాలా కష్టము. ఇప్పుడున్న ప్రతినిధులు ధనవంతులు బూర్జ్వా ప్రతినిధులు అని ప్రజలు అనుకుంటున్నారు. ఈ పరిస్థితులలో పేదలరాజ్యము రైతుల రాజ్యము ఏర్పాటు చేసుకొనడానికి వీలు ఉండదని చెప్పుతున్నాను. Speaker గారు Time తక్కువపెట్టేరు. మా కష్టములు ఎన్నోఉన్నవి. Time లేదుగాబట్టి ఇంతటితో నేను విరమించుచున్నాను.

SRI A. YERUKU NAIDU :—అధ్యక్షా! గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు బడ్జెట్టును ఈ అసెంబ్లీలో ప్రవేశపెట్టుతూ రు. 3 కోట్ల 66 లక్షలులోటు చూపించారు. గతసంవత్సరపునికర బడ్జెట్టు చూచినట్లయిన మనము ఆందోళన చెందనక్కరలేదు. ఇది కేవలమూ నామమాత్రపు లోటు. Deficit అనుకోవచ్చును. ప్రభుత్వము తలపెట్టిన కొత్తటాక్సులలో ముఖ్యముగా నీటి తీరువపన్ను గురించి ప్రభుత్వము విరమించాలని నేను ప్రభుత్వం వారిని కోరుతున్నాను. తరువాత బడ్జెట్టు ప్రవేశపెట్టుతూ యిచ్చిన వుపన్యాసంలో socialistic pattern of society కి దారితీస్తుందిఅని సెలవుయిచ్చివున్నారు. ఈ Budget యేలా socialistic pattern of society కు దారితీస్తుందో, తెలియడంలేదు. అర్థముకూడా కావడంలేదు. కారణం యేమిటంటే పూర్తిగా నిర్వచనము లేకపోయినప్పటికి అందరికి ఆర్థికసమానత్వము యించుమించు కలుగచేయడం, అందరికికూడా మానవసమాజంలో సమాన అవకాశాలు కల్పించవలెను అనడం మా వుద్దేశం. ప్రభుత్వం ఇరిగేషన్ స్కీములు చూస్తే మైనరు ఇరిగేషన్ వృద్ధిచేయుటకు వారు కేటాయించిన ధనము యెంతమాత్రముచాలదు. మా జిల్లాలో జమీందారీలున్నవి. ఆయెస్టేట్లలో పల్లంభూములున్నవి. ఆ భూములకు ప్రభుత్వముయేలాంటి నీటిసదుపాయములను యేర్పాటుచేసియుండలేదు. దీనివల్ల ప్రజలయందు చాలా అసంతృప్తియేర్పడింది. ప్రభుత్వ వైద్యశాఖా పరిపాలన చూచినట్లు అయితే అది కూడా అందరికి సంపూర్ణ అవకాశములను కలుగ చేస్తుందన్న విశ్వాసము యెంత మాత్రము లేదు. కనీసం తాలూకా headquarters hospitals ను అయినా ప్రభుత్వం స్వాధీనపరచుకొని పరిపాలన సాగించాలని అంటుంటే వైజాగు హాస్పిటలు, గుంటూరు హాస్పిటల్లు, కర్నూలు హాస్పిటలు మున్నగు వాటికి లక్షలు ఖర్చుపెడుతూ ఇతర ప్రదేశాల ప్రజలకు రోగ నివారణకు వందలు ఖర్చుచేసుకొని యిచ్చుటకురావడం మానవ సమాజానికి సమానమైన అవకాశాలు కల్పించడం మాత్రం లేదను కుంటాను. పాలకులలో నీటిసప్లై స్కీము తలపెట్టి సుమారు కొన్నియేండ్లు అయినప్పటికి, [illegible] కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొన్న 70 లక్షలరూపాయలలో

15 స్కీములు తయారు అయినప్పటికి అందులో సాలూరు స్కీము లేకుండా పోవడం చాలా విచారకరం. నిరాశకూడా యేర్పడింది. హరిజనుల యిండ్లగురించి ప్రభుత్వం 10 లక్షలు కేటాయించారు. కేటాయించిన డబ్బు పూర్తిగా సంవత్సరంలోగా ఖర్చు కాకపోవడం కారణంగా యీ సమస్య అసంతృప్తికరంగానే యున్నది. ఇప్పుడైనను ప్రభుత్వం బడ్జెట్టులో తగిన ఏర్పాటులు హరిజనులు యిండ్లు కట్టుకొనుటకు యిండ్ల స్థలములకు గాను లాండు అక్విజషన్‌ను చట్టమును సవరనచేసి యిండ్లస్థలాలు హరిజనులకు ఇచ్చే యేర్పాటుచేస్తారని కోరుతున్నాను.

SRIMATHI B. RUKMINI DEVI:— అధ్యక్షా! Budget మీద యెంతోమంది ప్రసంగించినారు. చాలా ఆశాజనకంగా వుందని కొందరూ, నిరాశా జనకంగా వుందని కొందరూ ప్రసంగించారు. ఏది ఎట్లున్నప్పటికికూడా ప్రతి పాదించిన యీ budget ను ఆశాజనకంగానే ఉందని చెప్పవచ్చును. కాని రైతుల మీదపడిన యీ పన్నులభారం చాలా క్లిష్టముగావుంది. ఏదో నీరు కల్గిన ప్రాంతంలో యుంటే సరిపోతుంది. రాష్ట్రంలో హెచ్చుపన్ను వెనుక బడిన అనంతపురంజిల్లాలో వెనుకబడిన స్థలాలు యెన్నోవున్నవి. మా మడకసిరాతాలూకా చాలా వెనుకబడి వున్నది. సౌకర్యాలు యేమిలేవు. వర్షాలు లేవు. ఎప్పుడు భూములు యెంతవరకు పండుతాయో చెప్పలేము. ఇటువంటి ప్రాంతలో యింకాయెక్కువ పన్నులను వేయడం అంటే చాల క్లిష్టపరిస్థితులలో వుంటాము. కాబట్టి వెనుకబడిన యీ తాలూకుకు నీటిపారుదల సౌకర్యములు కలుగచేసి పన్నులు తక్కువగా పెంచినను బాగుంటుంది అని నేను కోరుతూవున్నాను. ఇంక హరిజనుల విషయంలో వారికి యిండ్ల స్థలాలు ఇచ్చుటకుగాను 10 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ 10 లక్షల రూపాయలు కేటాయించడం చాలదు అని నేను మనవి చేస్తున్నాను. ఇంతకంటె నేను యెక్కువగా మాట్లాడతలచలేదు.

SRI. A. SATYANARAYANAMURTHY:—అధ్యక్షా! మహాశయా! కొద్దిటయము ఇచ్చుటచేతను ముఖ్యసంగతులను మాత్రమే మాట్లాడ దలచుకొన్నాను. ఏమిటి అంటే, Budget అనుకూలంగానే వున్నది. Budget లో సోషలిస్టిక్ పాటరన్ ప్రతిబింబించుచున్నది అని పేర్కొన్నారు. మనదేశము అభివృద్ధి కావాలి అంటే పన్నులు వేయాలి. అందరికి ఆదాయం కావాలి అంటే దేశం అభివృద్ధి కావాలి. అందుకు అనేక ప్రణాళికలు కావాలి. దానిని పురస్కరించుకొని అనేక irrigation schemeల ను తయారుచేశారు. ఒక మాటమాత్రము మన మంత్రులకు మనవి చేస్తాను. మేము అంతా కాంగ్రెసు టిక్కెట్టుమీద యిక్కడికి వచ్చాము. మన మంత్రులు కాంగ్రెసు మంత్రులై వున్నారు. అందువల్ల మాకు మాండేటు యిచ్చి మావోటు

[SRI A. Satyanarayanamurty.] [14th July 1955

కోరుతూ వున్నాను. దానివల్ల అనేక ప్రతిబంధకాలు వస్తవి. ఎందువల్ల నంటే, మీరు చెప్పినట్లు మేము చేయవలసి యున్నది. కాని మీరుకూడా ప్రజా అభిప్రాయమునుబట్టి దేశములోని పరిస్థితులనుబట్టి మార్పులు చేయవలయును. ఇప్పుడు దేశములోవున్న అన్ని పార్టీలుకూడా వకొత్తటాక్సులమీద వ్యతిరేకంగా వున్నవి. అన్ని పార్టీలయొక్క మెంబర్లయొక్క అభిప్రాయాలు చాల వ్యతిరేకంగా వున్నవి. Water Tax వేయకూడదని ప్రజలు ప్రతిఘటిస్తారు, అని అన్నారు. అది దృష్టిలో పెట్టుకొని మీరు చేయడం మంచిది. గ్రేడెట్ సిస్టమ్ ఆఫ్ టాక్సు, లాండు ఇన్ కమ్ టాక్సు వేసి, మనకు కావలసిన మొత్తము 40 లక్షలే కనుక వాటిపై సర్దితే ప్రజలకు బాధలేకుండా వుంటుంది. ఇందులో మనము ఎలిమెంటరీ సూత్రాలను దృష్టి యందు వుంచుకొని సోషలిస్టిక్ సిద్ధాంతముమీద మనము ముఖ్యముగ బడ్జెట్టును క్షేమముచేయాలని కోరుతున్నాము. అనేక irrigation schemes, projects చాలా అవసరం. నేను ప్రాంతీయ దృక్పథంతో మాట్లాడడం లేదు. స్టేటు మొత్తం మీద మాట్లాడుతున్నాను. మా గోదావరి జిల్లాలో పండించే పంట యావత్తు దేశము మొత్తముమీద వుపయోగపడుతుందే గాని మా జిల్లాలకు, వుభయగోదావరీ జిల్లాలకు, మాత్రమే కాదు వుపయోగపడడం. అయితే యిప్పుడు వున్న పరిస్థితి యేమిటి అంటే మా గోదావరి డాము వద్ద యిసుకతిన్నెలు వేయడంచేత మొదటి పంటకు మరియు రెండవపంటకు నీరుసప్లైలేక రైతులు బాధపడుతున్నారు. అందులో ప్రత్యేకంగా వర్షాలు లేనందువల్ల సుమారు 15 రోజులుగా నీరులేక వ్యవసాయం చేసుకోవడం ఆగిపోయింది. దేశములో grow more food scheme ముఖ్యంగా నాశనమై పోతుంది. కొత్తబిల్డింగు కట్టినంత మాత్రాన పాతబిల్డింగు పడిపోకుండా చూచుకోవడం ముఖ్యమైన విషయం. అది స్టేటుబాధ్యతకూడా. కనుక మేముప్రభుత్వాన్ని కోరేది గోదావరి వరదలను అదుపులో నుంచుకోవడానికి, మరియు రెండు పంటలకు పుష్కలంగా నీరులభించడానికి అనువుగా శబరిప్రాజెక్టుకట్టాలనీ, పోలవరం బారేజ్జీమును కట్టమనిదానివల్ల 20-25 కోట్లకంటె హెచ్చుమొత్తము ఖర్చుకాదని. వెనుక ఈపూరువద్ద డాము కట్టవలయునని ప్రయత్నములు జరిగినవి. నా వుద్దేశము ఈపూరుకంటె యించంపల్లివద్ద డాముకట్టితే దానివల్ల మనకు అధికలాభమువస్తుంది అని. కారణముయేమిటంటే ఇది మూడు గవర్నమెంటులకు సంబంధించినది. ఆంధ్రగవర్నమెంటు, హైదరాబాదుగవర్నమెంటు, సెంట్రలుగవర్నమెంటులకు సంబంధించినది. హైదరాబాదు గవర్నమెంటుకు పవరు కావాలి. మనకు నీళ్లు కావాలి. అందువల్లముగ్గురుకలిసివస్తే విద్యుత్ శక్తి యెక్కువగాలభిస్తుంది. బస్తరు ప్రాంతంలోని iron ore ను జపానుకు ఇతర ప్రాంతాలకు ఎక్సుపోర్టు చేసుకోకుండా

[14th July 1955 [Sri A. Satyanarayanamurty.]

ఇక్కడనే స్టీలుగా తయారుచేసుకోవచ్చును. అందువల్ల యించంపల్లివద్ద డాము కట్టవలెనని మన ప్రభుత్వంవారిని నేను కోరుతున్నాను.

SRI P. SREERAMULU: — అధ్యక్షా! ముఖ్యమంత్రిగారిచే ప్రతిపాదించబడిన ఈ బడ్జటు ప్రతిపక్షమువారు ఒప్పుకోక పోయినప్పటికి యిది ప్రజల బడ్జటుఅని చెప్పకతప్పదు. అయితే ప్రజల బడ్జటుఅంటే, వారు పదేపదే వాడినట్లు పేదప్రజానీకముక్రింద, ఇరిగేషను, electricty అనేటటువంటి Heads క్రింద తీసుకున్నట్లు, పేదప్రజానీకము అని ఒక పేరు పెట్టిన పద్దుక్రింద, ఒక కోటి రూ॥లు కేటాయింపుచేస్తే అప్పుడు అది పేదప్రజానీకానికి చెందినటువంటి బడ్జటు అయివుండేదేమో అని వారి భావము అయివుండవచ్చు. కాని పేదప్రజానీకానికి సంబంధించినటువంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు, అనేకవిధముల అభివృద్ధిచెందటానికి ఏర్పాటుచేయబడినటువంటి అభివృద్ధి స్కీములు అమలులోకివస్తే ఇవన్నీ పేదప్రజానీకమునకే ప్రయోజనములు కలిగించునవిగాయుండునునుట వాస్తవము. ముఖ్యంగా ఆశయాలు ఆదర్శాలు చెప్పటేగాక బడ్జటుకు సంబంధించినటువంటి అవసరాలును, వున్నలోట్లు చెప్పుకోడము అవసరమని నాఅభిప్రాయము. ముఖ్యంగా ఇరిగేషను తీసుకోండి. దానిక్రింద బడ్జటులో కొంతమొత్తం కేటాయించినారు. ముఖ్యంగా గుంటూరుజిల్లాలో, కృష్ణా western డెల్టాలో అనేకసంవత్సరాలుగా ముంపునివారణ పథకాలు అమలుజరుపవలసియున్నది. రొంపేరు, తుంగభద్ర, నల్లమడ, రేపల్లి main drain మురుగునివారణ పథకాలు కొన్ని సంవత్సరాలనుండి ఎస్టిమేట్లు వేయబడి శాంక్షనుకాకుండా ఉన్నవి. ప్రతిసంవత్సరం అధికవర్షాలవలన, వరదలవలన అనేకవేల ఎకరాలు ముంపుకు గురిఅవుతున్నాయి. కేవలం తెనాలి, రేపల్లెతాలూకాలలో వరిపైరుతలపై ఈముంపునుంచే కాకుండా, గెలవచ్చిన అరటితోటల తల పైభాగమువరకుగా నీరు ప్రవహిస్తోంది. ఆ విషయము ప్రభుత్వదృష్టికి తీసుకురాబడిందికూడా. అయితే P. W. Department లో వున్నటువంటి జాగుకారణముగాకూడా అనేక సంవత్సరాలనుంచి ప్రయత్నం చేస్తున్నప్పటికి ముంపునివారణ పథకాలు executionకు రాకపోవడను చాలాశోచనీయము. కాబట్టి యిదివరకు వున్నటువంటి పాతప్రాజెక్టు ప్రాంతాలలోవున్న మురుగుబాధలను ముందు నిర్మూలనచేసి కొత్తగా ప్రాజెక్టులు అమలులోకి తీసుకోవటం అవసరం. కొన్ని సంవత్సరాలుగా వున్నటువంటి లోపాలను, రోగాలను అట్లనేవుంచి కొత్తపథకాలను నిర్మాణంచేయడంలో ఏవిధమైన అర్థములేదు. ఉపయోగముకూడా అంతగావుండదు. గవర్నమెంటుకు ఆదాయము అధికము కావడానికి అవకాశాలు చాలా తక్కువగా వుంటాయని

[Sri P. Sreeramulu.] [14th July 1955

నా అభిప్రాయము. తరువాత విద్యవిషయంలో ఈనాడు గ్రామాలలో హైస్కూల్సుకు ఎంతో ధనము కేవలము చందాలుగాఇచ్చి ప్రోత్సాహముచేసి ప్రజలు ముందుకువస్తున్న విషయం ప్రభుత్వానికి తెలిసియేయున్నది. అయితే ఈనాడు హైస్కూల్సులో విద్యార్థులు పడుతున్నయిబ్బందులు, sections formation దగ్గరనుంచి ఆయా Special Officer లు ఒకవిధమైనటువంటి యూనిఫారమ్ పాలసీలేకుండా ఒకరు విద్యార్థులు 70 వుంటే సెక్షనుయిస్తామని, యింకొకరు 80 వుంటే యిస్తామని, అంటున్నారు. ఎంతోమంది పిల్లలు అక్కడ చదువుకునేవారు వున్నప్పటికి కూడా ఆ సంవత్సరానికి admissions లేకుండా పూరికే వుండవలసిందనిచెప్పి త్రోసిపారేసి పంపిస్తున్నారు. అలాంటి representations ప్రభుత్వానికి అందాయనుకొంటూను. ఇప్పుడు ప్రభుత్వం దానిని విచారించి హైస్కూల్సులో స్థానికమైన యిబ్బందులను విద్యార్థులకు కలుగకుండాచేసి, వాటి నివారణకు ప్రభుత్వం సత్వరపరిశీలనచేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

1-00 p. m.

SRI P. GURRAJU :—అధ్యక్షా! శ్రీ ముఖ్యమంత్రిగారు సమర్పించిన ఈ బడ్జటును నేను బలపరుస్తూ కొన్నిసూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా గోదావరి జిల్లాలో మా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్ని ప్రాంతాల కంటె వెనుకబడి వున్నటువంటి ప్రాంతము. అది ఏజన్సీ కాకపోయినా, సర్కారులకు ఏజన్సీకి మధ్యభాగంలో వున్నది. ఆ ప్రాంతంలో ఇదివరకుఉన్న ప్రభుత్వం కమ్యూనికేషన్ సౌకర్యం నిమిత్తం 70 వేల రూ॥ల్లో దౌతలపూడినుంచి, కోట నందూరువరకు మట్టిరోడ్డు వేసినారు. ఈ మధ్య తుపానువల్ల ఆరోడ్డు శుభ్రంగా పోయింది. దానికి ఈ గవర్నమెంటుకూడా కొంత సహాయముచేసి దానిని పూర్తి చేయాలని నేను మనవిచేస్తున్నాను. చాలాకాలంనుంచి ఏలేరు ప్రాజెక్టు కావాలని ప్రజలు చాలా ఆందోళన చేసినప్పటికి ఈ ప్రాజెక్టుకు ఏవిధమైనటువంటి కేటాయింపు లేకపోవడము శోచనీయము. ఆ ప్రాజెక్టుకు కావలసిన డబ్బువిషయంలో కూడా కొంత ప్రజలు సహాకరిస్తామని చెప్పారు. దీనికి గ్రాంట్లు యివ్వాలని కోరుతున్నాను. అక్కడి వాళ్ళకు ఏవిధమైనటువంటి విద్యాసౌకర్యం లేదు. కాబట్టి అన్నవరం దేవస్థానం తాలూకు ఫండ్సునుండి డబ్బుతెచ్చి ఆ గ్రామంలో ఒక హైస్కూలును స్థాపించాలని నేను కోరుతున్నాను. పల్లెలలోని ఆస్పత్రులలో ఏవిధమైన వైద్యసౌకర్యాలు లేవు. పల్లెలలో rural dispensaries నెలకొల్పాలని నేను మనవిచేస్తున్నాను.

14th July 1955]

SRI M. MATCHARAJU :—అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జటులో మా విశాఖపట్టణం జిల్లానుగురించి ప్రస్తుతం ఏమియు సూచించలేదు. అందులో మా గూడెం తాలుకా ఏజెన్సీప్రాంతము అయివున్నది. జమీందారీ ప్రాంతము కూడా అయివున్నది. అందులో యిప్పటికీ శిస్తులు చాలా ఎక్కువగా వున్నాయి. అయితే కాలవల్లోగాని నీటి వనరులలోగాని ఏవిధము అయినటువంటి మార్పులేదు. అందుచేత అక్కడ నీటితీరువ శిస్తు వేయడానికి ప్రభుత్వమువారు ఆలోచించక బీదలయందు దయవుంచి శిస్తు మాఫీచేయాలని నేను కోరుతున్నాను. అంతే కాకుండా ఏజన్సీ ప్రాంతమైన గూడెం తాలుకాలో 1678 గ్రామాలు వున్నాయి. అక్కడ విద్యాసౌకర్యం చాలా తక్కువ, అక్కడ కొన్ని చిన్న స్కూల్సువున్నవి. గాన ఆ ప్రాంతము అంతటికిని ఒక హైస్కూలు ఇప్పించి సూకు ముఖ్యమైనటువంటి గూడెం చింతపల్లి ప్రాంతంలో హైస్కూలు పెట్టవలెనని ప్రభుత్వంవారిని కోరుతున్నాను. ఇదికాకుండా ముఖ్యంగా మా ఏజన్సీ ప్రాంతంలో రైతులు పండించుకునే పంటలు దిగువకు తీసుకొనివచ్చి అమ్ముకొనుటకు చాలా కష్టపడుచున్నారు. రోడ్లు సౌకర్యాలు లేకపోవడమువల్ల వారు పండించుకునేటటువంటి పిప్పళి, కాఫీ, అల్లము వగైరా దినుసులు క్రిందకు తీసుకొనివచ్చి అమ్ముకొనుటకు సౌకర్యము లేనందువల్ల, లమ్మసింగినుంచి అటు గంగరాజు మాడుగుల్ మీదుగా, పాడేరువరకునూ రోడ్లు వేసిబస్సురూటు యిప్పించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది కాకుండా మా ఏజన్సీలో dispensaries కూడా చాలా తక్కువగా వున్నాయి. అందుచేత ప్రజలు ఆరోగ్యంలేక, వారికి సరియైనమందు దొరక్క బాధపడుచున్నారు. గత సంవత్సరం గంగరాజు మాడుగుల్‌లో ఒక ఆస్పత్రిని సుజనకోటలో ఒక ఆస్పత్రిని పెట్టుటకు ప్రభుత్వము 30 వేలు sanction చేసినట్లు పేపర్లో వ్రాశారు. అక్కడ యింతవరకు dispensaries పెట్టడముకాని, ఆఫీసరును వేయడముగాని చేయలేదు. అందుచేత మా ఏజన్సీయందు ప్రత్యేకమైనటువంటి అభిమానంఉంచి ప్రభుత్వంవారు హిల్‌ట్రైబులుకు వైద్య సౌకర్యం, విద్యాసౌకర్యం కలుగచేయాలని కోరుతున్నాను.

SRI R. JAGANNADAM:— అధ్యక్షా; శ్రీముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో మా విశాఖపట్టణం జిల్లా అభివృద్ధిని గురించి ప్రత్యేకముగా చెప్పలేదు. మా విశాఖపట్టణంజిల్లాజమీందారీ area గా ఉన్నది. అక్కడ కాలువలకు, మరమ్మతు సరిగా జరగడం లేదు. రైతులకు నీటి సౌకర్యములు చాలా తక్కువగా నున్నవి, అందుకు నేను చాలా విచారిస్తున్నాను. రైతులు నీటితీరువ కట్టుకొనుట చాలా కష్టతరముగా ఉండెను కనుక ఆ area లో చెరువుల

[Sri R. Jagannadham.] [14th July 1955

కాలువల మరమ్మతును గురించి ప్రభుత్వమువారు శ్రద్ధవహించి రైతులకు నీటి సౌకర్యమును కలిగించాలని నేను ప్రభుత్వాన్ని కోరుచున్నాను. విశాఖపట్టణంజిల్లా వీరవల్లి తాలూకాలో రోడ్లసౌకర్యము చాలా తక్కువగా ఉన్నది. కాబట్టి రోడ్డుసౌకర్యము, ముఖ్యముగా వర్షాకాలములో రాకపోకలకు సౌకర్యము, కలిగించాలని నేను ప్రభుత్వమును కోరుచున్నాను. విశాఖపట్టణం జిల్లా వీరవల్లి తాలూకాలో చెరుకు పంట ఎక్కువగా ఉండును. కాన ఆ area లో ఒక sugar facotry స్థాపించిన యెడల ఆ తాలూకాలోని రైతులకు ఎక్కువ లాభకరంగా ఉండునని నేను ప్రభుత్వాన్ని కోరుచున్నాను. విశాఖపట్టణం జిల్లా వీరవల్లి తాలూకాలో శారద అను నది ప్రవహించుచున్నది. ఆనదిపైన అరంజేలు గట్టు కట్టమని శృంగవరపుకోట తాలూకా, వీరవల్లి తాలూకా ప్రజలు చాలా రోజులనుండి ప్రభుత్వమును కోరుచున్నారు. అరంజేలుగట్టు కట్టినయెడల చాలా మెట్టభూములు పల్లపుసాగు అవునుగాన ఈ రెండు తాలూకా ప్రజలకు పంటలు సౌకర్యములు కలుగచేయాలని ప్రభుత్వమును కోరుచున్నాను. విశాఖపట్టణం జిల్లా వీరవల్లి తాలూకాలో ప్రవహించే నదులు అట్టే ప్రాముఖ్యము కలిగిన జీవనదులు కానందువల్ల వారికి సకాలంలో నీటి సదుపాయాలు లేక పోవడమువల్ల ఇప్పుడు వేసిన నీటితీరువ కట్టలేక చాలా బాధ పడుచున్నప్పుడు ప్రభుత్వమువారు నీటితీరువను మరల ఎక్కువ చేయడము చాలా విచారకరమని నేను తెలియజేస్తున్నాను.

SRI. R. NATHAMUNI REDDI:— అధ్యక్షా! ఇక్కడ మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు లోటు బడ్జెటు అని చెప్పడము నాకేమో చాలా ఆశ్చర్యముగా నున్నదని మనవి చేస్తున్నాను. మనము క్రొత్తగా రాష్ట్రాన్ని స్థాపించుకొన్నాము. ఆంధ్రులకు అల్లుడైనవారు central government లో Finance Minister గా ఉన్నారు. మనము ఎన్నో project లను కట్టుచున్నాము. మనము అంతా కూడా కలసి పన్నులు వసూలుచేసి డబ్బుకూడ పెట్టగలము. లేక ఎన్నికోట్లు అయినా అప్పు తెచ్చుకోగలము. ప్రస్తుతము ఇప్పుడు ఈ పన్నులు వేయకుండా ఉండడము ఉచితమని నా ఉద్దేశ్యము. ముఖ్యముగా మనరాష్ట్రంలో ఇప్పుడు medical colleges లేక చాలా అవస్థగా ఉన్నది. ఈ దృష్ట్యా తిరుపతి దేవస్థానము వారు ఒక కాలేజి స్థాపించే విషయములో డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ గారిని సలహా కోరారు. అందుపై వారు ఒక కోటి రూపాయలు ఖర్చు అవుతుంది, 5 సం॥ లలో సం॥ 20 లక్షల రూపాయలు, 10 లక్షలు హాస్పత్రికి, 10 లక్షలు, కాలేజి భవనమునకు గాను ఏర్పాటు చేసినట్లయితే ఇది సక్రమముగా జరుగునని చెప్పారు. అందుపై తిరుపతిదేవస్థానము కమిటీ వారు ప్రభుత్వానికి ఒకమనవి చేశారు. దేవస్థానమువారు 50 లక్షల రూపాయలతో 5 సం॥ లలో భవనము కట్టెదమనియు

[14th July 1955 [SRI R. Nathamuni Reddi.]

చెప్పారు. ప్రభుత్వమువారు హాస్పటల్‌కు సం॥ నకు 10 లక్షలు రూపాయలు చొప్పున 5 సం॥ లలో అభివృద్ధి చేసిన ఎడల ఎంతో మంచి కాలేజి అక్కడ ఏర్పాటు చేయవచ్చునని ఉద్దేశించారు. ప్రభుత్వమువారు దీనిని ముఖ్యముగా గమనించి అక్కడ medical coollage ఏర్పాటు చేయగలరని కోరుతున్నాను. అంతేగాక ఇప్పుడు electricity కి charges బాగా పెంచినారు. ఈ electricity ని 1939లో తీసుకోమని అడిగినప్పుడు ఎవరూకూడా తీసుకోడానికి పూనుకోలేదు. అప్పుడే రేట్లు చాలా అధికమని ఎవరూ తీసుకోనందువల్ల ప్రభుత్వమువారే రైతులకు తక్కువరేటులలో current యిస్తూ మోటారులు వాటికి కావలసిన పరికరములు కూడా తక్కువ ధరకు hire purchase system క్రిందయిచ్చారు. మద్రాసు రాష్ట్రములోనూ మైసూరు రాష్ట్రములోనూ ఇప్పుడు ఉన్నటువంటి రేట్లను చాలా తగ్గించుచున్నారు. కాని మన ప్రభుత్వమువారు అంతకంతకు పెంచు తున్నారు. దీనిని గమనించి రైతులకు సహాయము చేయవలెనని, రేట్లనుతగ్గించాలని కోరుచున్నాను.

SRI. SHAIK MAHAMED RAHAMATHULLAH :— అధ్యక్షు మహాశయా! గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు పెట్టిన బడ్జెటును నేను బలపరు స్తున్నాను. ముఖ్యముగా ఇప్పటి బడ్జెటులో 5 కోట్లు లోటు ఉన్నదని చూపించినారు. దీనిని ఎట్లా పూడ్చవలెనంటే, రైతులమీదనే పన్ను వేసి వసూలు చేయవలెనని తెలిపి ఉన్నారు. అది కాకుండా నేను ముఖ్యముగా కొన్ని సూచ నలు చెప్పుచున్నాను. మన ఆంధ్ర దేశము నుంచి సం॥ 1 కి 15 లక్షల టన్నులఇనుప రాయి విదేశాలకు పోతున్నది. అది జపాను, జెకోస్లవేకియా మొదలగుదేశములకు పోవు చున్నది. అందులో మనఆంధ్రులకు ఎలాంటిభాగము లేదు. భాగమువచ్చినప్పుడుకూడా mine owners కు టన్నుకు 2 రూపాయలు మాత్రమువస్తున్నది. పూర్తి ఆదాయము బొంబాయి, కలకత్తావాళ్ళే పొందుతున్నారు. కాని మనకేమీలాభము లేదు. ప్రభుత్వమువారేచేస్తే తప్పకుండా 2 కోట్లు లాభమువస్తుందని మనవిచేస్తున్నాను. ఈవ్యాపారం20 సం॥లకు ముందు quay charges అని, సెస్‌ఫేజి fees అని ఒక యూనిట్ మెటలుకు రు. 0-3-0 చొ॥న collect చేస్తూఉన్నారు. ఇప్పుడది లేకుండాఉన్నది. యూనిట్ మెటలుకు రు. 0-4-0 సిమెంటు కంకరకు రు. 0-8-0 వసూలుచేస్తే ఒకకోటి రూపాయలవరకు లాభమురావచ్చుఅని మనవిచేయుచున్నాను. సిమెంటుమూట 1 కి 5-0-0 చొ॥న వర్తకులకు అమ్ము చున్నారు. కాని ఎవరికి ఆరేటుప్రకారము దొరకుట చాలాకష్టము. మూటకు రు. 0-8-0, రు 1-0-0, రు. 2-0-0 ఎక్కువ యిస్తేగానితో దొర కడములేదు. సిమెంటుతో గొప్పవారు ధనికులే పనులు చేసుకొంటు

న్నారుగాని మామూలు ప్రజలు సిమెంటుతో పనిచేసుకోవాలన్న చాలా కష్టముగా నున్నది, సిమెంటుబస్తాకు రు 0-4-0 చొ॥న tax వేస్తే గవర్నమెంటుకు యిందులో కూడా చాలా డబ్బువస్తుందని మనవిచేస్తున్నాను. ఇనుపరాయి కర్నూలుజిల్లాలో ముఖ్యముగా వెలుదుర్తి గ్రామములో దొరకును. ఇక్కడనుండి ఎన్నోకోట్ల టన్నులు ఎగుమతి అగుచున్నది. దీనియందు చాలా శ్రద్ధతీసుకొని ప్రభుత్వమువారు పన్ను వేస్తే బడ్జెటు లోటులేకుండా రైతులకు కష్టములేకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను. ప్రతిజిల్లాలోను తక్కువ Capital తో (అనగా 50 వేలు, 60 వేలు లేక ఒకలక్షకులోపున్న) పరిశ్రమలు స్థాపించిన screws, nuts, bolts మొదలగునవి చవుకగా ప్రజలకులభించును. అట్లు చేసినఎడల నిరుద్యోగులకు ఉద్యోగము దొరకుటే కాకుండా గవర్నమెంటుకుకూడా చాలా లాభమువచ్చునని నేను మనవిచేయు చున్నాను. యింతవరకు నాకు time ఇచ్చినందుకు నేను Speaker గారికి నమస్కరించుచున్నాను.

Mr. SPEAKER:—The House will now rise and meet again at 2-30 p. m. to day.

After lunch 2-30 p.m.

SRI T. LAKSHMINARAYANA REDDI :—అధ్యక్షా ! ఆర్థిక మంత్రిగారు ఈ బడ్జెటును ప్రసాదిస్తూ మన విదేశాంగ విధానాన్నిగురించి కూడ ఇక్కడ ప్రస్తావించారు. ఇది ఆయుర్వేద వైద్యులు, చేదుమందు ఇచ్చేటప్పుడు, కొస్తా తేనెనుకూడ అనుపానంగా ఇస్తూఉన్నట్లుఉన్నది. మనవిదేశాంగ విధానముగురించి ఎందుకు ఇట్లు ప్రస్తావించవలసివచ్చిందో చెబుతున్నాను. ఇప్పుడు మన ప్రధానమంత్రి తూర్పు యూరోపియన్ దేశాలలో శాంతి యాత్ర ముగించుకొని అక్కడ ప్రజలచేత అనేకమన్ననలను పొందడం కారణంగా ఈ విధంగా చెప్పబడు చున్నదని అనుకొంటున్నాను. కాని తూర్పు యూరపుదేశాలనుంచి మనకు వచ్చేటటువంటి మన్ననలు శాశ్వతమైనవి కావేమోనని నా అభిప్రాయము. ఎవరికి స్వాగత మివ్వాలో ఎవరికి ఇవ్వకూడదో ప్రభుత్వం నిర్ణయంప్రకారము వారు ఆ విధంగా చేస్తున్నారేకాని, అది వారి స్వంతఅభిప్రాయముకాదు. కనుక మనము ఆ విషయము గురించి అంతగా గర్వపడవలసిన కారణంలేదేమోనని అనుకొంటాను.

ఇక, మన బడ్జెటుగురించి చెప్పవలసివస్తే మన ఆర్థికమంత్రిగారు మనకు లోటు బడ్జెట్ ప్రసాదించారు, గతసంవత్సరంలో శ్రీ విశ్వనాథంగారుకూడ లోటుబడ్జెట్ ను ప్రసాదించారు. ఇంకా, వచ్చే ఒకటి, రెండు సంవత్సరములుకూడ మనకు లోటు బడ్జెట్ ప్రసాదించడం జరుగుతుందని ఊహించుకోవచ్చును. మన ఆదాయవ్యయము

లను సరిపెట్టుకోవడమే బడ్జెట్ అయితే, అటువంటి అంకెలే బడ్జెట్ అయితే, ఈ బడ్జెటు సరిగా సేఉన్నది. దాన్నిగురించి నాకు ఆక్షేపణలేదు. లేక ఈ బడ్జెటు మనకు ఉన్న సమస్యలను తేల్చడాన్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేసినట్లైన, ఇది నాకు ఆశాజనకంగా కన్పించడంలేదు. మనకు రెండు problems, massive unemployment and scarcity of savings ముఖ్యంగా ఉన్నాయి. ఈ రెండు సమస్యల దృష్ట్యా మనం ఈ బడ్జెటును పరిశీలిస్తే వీటిని పరిష్కరించు విధముగా బడ్జెటు తయారు చేసినట్లు కనపడదు. Unemployment ఎక్కువగా ఉన్నప్పుడు ఏమిచేయాలో దాన్నిగురించి Keynes అను బ్రిటిష్ ఆర్థిక వేత్త ఈవిధంగా చెప్పుచున్నాడు. Deficit budget ద్వారా inflated money ప్రజలకు అందించినట్లైతే అది savings ద్వారా reinvestment మరల ఎక్కువ employment and industrialisation వీలగుతుందని ఆయన చెప్పినాడు. "Unfortunately keynes won't do in a backward eco nomy. keyens won't do in a bullock cart economy" అని ఒక ఆయన అన్నాడు. అది నిజమే; మనము backward గా ఉండడంచేత మనం deficit finance కున్ను credit creation కున్ను ఒక marriage తీసుకు రావాలి. అలాగు చేసినప్పుడే గాని మన ఈ సమస్యలన్నీ కూడ ఎప్పటికీ తీరవు. అటువంటిదేమిమన బడ్జెటులో చేసినట్లుగా కన్పించదు.

తరువాత నేను ఇంకొక ప్రాంతీయమైన విషయాన్ని కూడ ఇక్కడ ప్రస్తావించ దలచాను. గోదావరి ఆనకట్ట, గోదావరి డెల్టా ఇదంతాకూడా ఎప్పుడో వంద సంవత్సరముల క్రిందట తయారు చేయబడినటువంటివి. ఆ system అంతాకూడ చాలా పాతబడిపోయిఇప్పుడు బాగా పనిచేయడం లేదని తోస్తున్నది. ఎప్పుడైనా ఆ ఆనకట్టకు ప్రమాదంరావచ్చును. కాబట్టి ఆ [illegible] system ను అంతాకూడ [illegible] చేసి క్రొత్తగా తయారు చేయడానికి ఒక expert కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత Public Works Department గురించి రెండుమాటలు చెప్పాలనుకొంటున్నాను. ఈ డిపార్టుమెంటులో ముఖ్యంగా corruption అనేది చాలా దూరము పోయింది. ఇది చాలాకాలమునుంచి ఉన్నది. దీనిని తొలగించడానికి చాలా heroic measures తీసుకొంటేనే తప్ప అది సాధ్యము కాదేమో. అటువంటి measures తీసుకోడానికి మన ప్రభుత్వము వెనుకాడదని, ఆవిధంగా P.W. Department ను reform చేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI S. JAGANNADHAM :— అధ్యక్షా! ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారి ఈ బడ్జెట్ ప్రజలకు చాలా లాభదాయకంగాను చాలా ఉపయోగకరంగాను

[SRI S. Jagannadham] [14th July 1955

ఉంటుందని ఆశించాము. ఇది ప్రజలకే కాదు ఇక్కడ ఉన్నటువంటి సభ్యులందరికి కూడ చాలా నిరుత్సాహంగా కన్పిస్తుంది. ముఖ్యంగా బడ్జెటులో చాలాలోటు కన్పిస్తున్నది. లోటు ఉన్నప్పుడు దాన్ని భర్తీచేయడం ప్రభుత్వముయొక్క విధి. అందులో మనకు కూడ బాధ్యత ఉన్నది. ఈ సందర్భంలో నేను ముఖ్యంగా ఒక విషయమును మనవిచేస్తాను. మన పంచవర్ష ప్రణాళికలో ఏవిధంగా అయితే contributions మూలంగా వచ్చిన డబ్బును జిల్లావారీగా కేటాయిస్తున్నారో, అదే విధంగానే బడ్జెటు విషయంలోగూడ జిల్లావారిగా వాటి అభివృద్ధికిగాను కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు జరుగుతున్నదేమిటంటే, ఏ జిల్లాలో అయితే ఒకమంత్రి నియామకం కాబోతున్నాడో, ఆ జిల్లాలో అభివృద్ధి కన్పిస్తున్నది. మంత్రులు లేనటువంటి జిల్లాలు అభివృద్ధికాకుండా అధోగతిపాలు అవుతున్నాయని మనవిచేస్తున్నాను. అన్నిజిల్లాలలోను మంత్రులు నియామకం కావడం చాలా కష్టము. అది సాధ్యమయ్యే పనికాదు. ముఖ్యంగా 1951 సంవత్సరానికి పూర్వము అనగా 1949, 50 ఆ ప్రాంతములో శ్రీకాకుళంజిల్లా పూర్తిగా కాంగ్రెసును support చేసింది. అట్టి పరిస్థితులలో శ్రీకాకుళం జిల్లాకు అడిగినంతమాత్రాన ఒక కాలేజి ప్రభుత్వము grant చేసింది. సదరు కాలేజికి buildings లేకపోవడంచేత అప్పటికి ఉన్నటువంటి townhall building ను free of rent కు అయిదు సంవత్సరముల వరకు అని తీసుకొని ఆ అయిదుసంవత్సరములలో కాలేజికి buildings కట్టిస్తామని హామి ఇచ్చింది. కాని ఇప్పటికి నాలుగుసంవత్సరములు అయిపోయినా ఇంతవరకు ఆ Building ప్రసక్తేలేదు. ఈ బడ్జెటులో కూడ దాని ప్రసక్తి లేకపోవడం చాలా విచారకరంగాఉన్నది. గతసంవత్సరం collegeలో చాలా Applications వచ్చినాయి. కాని అక్కడ Seats లేనందువల్ల, చాలా మంది విజయనగరం, విశాఖపట్నం కాలేజీలకు వెళ్ళిపోయినారు. ఈ సంవత్సరం కూడ Building లేకపోవడంవల్ల, కావలసినన్ని Sections open చేయడానికి వీలులేకపోవడంచేత ఆ కాలేజివిడిచిపెట్టి విజయనగరం, విశాఖపట్నం కాలేజిలకు పోవలసివచ్చింది. అది గవర్నమెంటుకాలేజి అయిఉండికూడ ఇటువంటి పరిస్థితిలో ఉండడం ప్రభుత్వానికి చాలా అవమానకరం అని మనవిచేస్తున్నాను. తరువాత Girls High School విషయంలోకూడ, ఆ స్కూలు తెరువబడి 10 సంవత్సరము లైనప్పటికిని, దానికి సరియైన వేరే Building లేకపోవడం ప్రభుత్వానికి చాలా అవమానకరంగా ఉన్నదనికూడ మనవిచేస్తున్నాను. Local bodies చేత నడుప బడేటటువంటి High schools కు వారు Contributions ఇవ్వలేదన్న మాత్రంచేత, close చేయవలసిందని ముఖ్యమంత్రిగారు హుకుం జారీ చేసినారు. కాని ప్రభుత్వంచేత నడుపబడుతున్నటువంటి, కాలేజిలకు, High schools కు బిల్డింగ్సులేకుండా ఉన్నాయంటే, ముఖ్యమంత్రిగారు యేమి సమాధానం చెబుతారు?

[Sri S. Jagannadham.] 14th July 1955]

తరువాత బడ్జెటు లోటుగురించి అనేకరకాల Taxation proposals పెడుతున్నారు. అందులో ముఖ్యంగా నీటితీరువ రైతుకు చాలా బాధించేదని మనవిచేస్తున్నాను. Taxes increase చేయాలంటే చాలా అవకాశాలున్నాయి. సామాన్యప్రజలను బాధించకుండా ఉండేవి ఏ Taxes వేసినాకూడ పరవాలేదు అని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మోటారురవాణాపై మనకు ఇప్పుడు 1½ కోట్లు ఆదాయం కన్పిస్తున్నది. Bus routes ను Grant చేయడంలో ప్రభుత్వము చాలా restrictions పెడుతున్నారు. ఈ Restrictions తీసివేసి కావలసిన వారందరికి ఇస్తే మనకు ఆదాయం బాగా కలసివస్తుందనుకొంటాను. మొత్తం ఆంధ్రరాష్ట్రములో మూడువేల Motor Vehicles, Stage Carriages ఉన్నట్లు కన్పిస్తున్నది. వాటివల్ల 1½ కోట్లు ఆదాయము కన్పిస్తున్నది. ఇవి కావలసిన వారందరికి ఇచ్చినట్లయితే, కనీసం మరొకవెయ్యి Carriages నడవడానికి అవకాశముంటుంది. ఆవిధముగా అవకాశం ఎందుకు ఇవ్వకూడదని అడుగుతున్నాను. దీనివల్ల 50 లక్షల ఆదాయం అదనంగా వస్తుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వము బస్సురూట్సు Grant చేయడంలో ఒక Hard and fast-rule ఏది Apply చేస్తున్నట్లు కన్పించదు. Regional Transport Board వారు, జిల్లాకలెక్టరు, సూపరెంటెండెంటు, Highways Engineer కలసి Routes grant చేస్తున్నారు. దీనికి ఏది Hard and fast rule లేకుండా discretion తో ఇస్తున్నారు. దీనిపైన C. R. T. B. కి అప్పీలుచేస్తున్నారు. తరువాత ప్రభుత్వానికి చేస్తున్నారు. వారు Decision ఇచ్చినతరువాత High-Court లో Writ ఇవ్వడం జరుగుతున్నది. ఈ విధంగా ప్రజలకు చాలానష్టం కలుగుతున్నది. ప్రభుత్వానికికూడ చాలానష్టం కలుగుతున్నది. ఇప్పుడు ఎవరైనా బస్సురూటుకు apply చేస్తే, నీకు vehicles ఎన్నిఉన్నవి, నీకు work shop ఉన్నదా అని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రతిజిల్లాలో కూడ work shops తయారవుతున్నాయి. అటువంటప్పుడు ప్రతివారికి Workshops ఉండాలని నిర్బంధించడం ఎందుకో తెలియడంలేదు. ఆవిధంగా ప్రతివారికి ఉండడంకూడ చాలా కష్టము. కనుక అటువంటి Restrictions లేకుండా కావలసినవారందరికి రూట్సుఇచ్చి కావలసివస్తే రూట్సును వేలముపెట్టి, ఇచ్చినట్లైతే ప్రభుత్వానికి బాగా ఆదాయంవస్తుందని మనవిచేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

SRI V. KODANDARAMI REDDI :—అధ్యక్షా! ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించినటువంటి బడ్జెట్, నాలుగుకోట్లు లోటుఉన్నప్పటికి, కొంతవరకు సర్దుబాటుచేసి మనముందు ఉంచినందుకు వారిని అభినందిస్తున్నాను. కాని,

[SRI V. Kodandarami Reddi] [14th July 1955

ఇటీవల, నేను ఈ అసెంబ్లీలో లేనప్పటికీ, పత్రికలలో ప్రకటించిన దానినిబట్టి చూడగా, నీటితీరువా పెంచుటగురించి ఆందోళనజరిగింది. ఈ ఆందోళన కొంతవరకు సబబే అనుకొంటాను. ఈ నీటితీరువను graded system గా పెడితే బాగుంటుంది. మన రాష్ట్రంలోఉన్న 11 జిల్లాలు ఒకేవిధముగా ఒకేపద్ధతిలో లేవు. కొన్ని జిల్లాలలో రెండుకార్లు, మూడుకార్లు పోస్తున్నారు. కొన్ని జిల్లాలలో ఒకకారు కూడ సక్రమంగా పండక రైతులు చాలా దురవస్థలోఉన్నారు. ఇప్పుడు కృష్ణా, గోదావరి, తుంగభద్రా డెల్టాలక్రింద రెండుకార్లు పండించుకొని అదేసిస్తులు కట్టి, ఇంకా కొత్తపంటలు పండించుకొంటూ వుంటారు. అటు వంటివారికిని, నెల్లూరుజిల్లా, రాయలసీమజిల్లాల వారికిని అదేపద్ధతిలో నీటితీరువా పెట్టుట అంత సమంజసంకాదని నా ఉద్దేశ్యము. కనుక అదికొంత సర్దుబాటు చేయవలసి వుంటుంది. మొత్తంమీద ఈలోటును భర్తీచేయడానికి ఏమైనా పన్నులువేయక తప్పదు అనేది అందరికి తెలిసినవిషయమే. కాని ఈ నీటితీరువా విషయంలో అది graded system లో పెట్టి ఎవరికి దానివల్ల ఎక్కువ లాభమువస్తుందో వారికి ఎక్కువగాను, తక్కువలాభము వచ్చేవాళ్లకు తక్కువగాను వేయడం బాగుంటుందని నా ఉద్దేశ్యం. పోయిన మంత్రివర్గము పదిరూపాయలు శిస్తు మాఫీచేసినదానికి కొంత అనుకూలము, కొంత ప్రతికూలము ఏర్పడింది. కాని నేను ఇటీవల ఎన్నికల సందర్భంలో మా నియోజక వర్గమునకు పోయినప్పుడు, ఈ పదిరూపాయల శిస్తు మాఫీ గురించి ప్రజలలో ఎట్టి ఆందోళనా లేదు. ఈ శిస్తువేసినా వేయకపోయినా వారిలో ఏ ఆందోళన లేదు. ప్రజలకు ఒక విధముగా ఈ శిస్తు పోవడంతో మాకు పట్టాభూములు పోతాయేమోననే భయమున్నది. భూమికి నీరుఇచ్చి 10 రూపాయలు కాదు 15 రూపాయలైనసరే తీసుకొమ్మని అంటున్నారు. ఈ శిస్తు మాఫీచేయడం అన్నది కేవలం అధర్మం. అది ఉంచితేనే మంచిదని నా అభిప్రాయము. నెల్లూరు జిల్లాలో సర్వేపల్లికి సంబంధించి సుమారు 80 గ్రామాలున్నాయి. అందులో 40 గ్రామాలు డెల్టాకు సంబంధించి నటువంటివి. కొదమ 40 గ్రామాలు వర్షాధారముతో అక్కడచెరువులు నిండితే వాటి ఆధారముతో పంటలు పండిస్తున్నారు. ఇప్పటికి 10 సంవత్సరములుగా, వారు ఎకరాకు నాలుగణాలు ఫలితము కూడ వారు ఎప్పుడూ అనుభవించడంలేదు. దానికిగాను ఉమ్మడిరాష్ట్రములో ఉన్నప్పుడు, P. W. D. శాఖామంత్రి భక్తవత్సలంగారు. కణుపూరు Canal proposals, estimates చేయడం జరిగింది. అది ఈ నాటికి ఏ పరిస్థితిలో ఉన్నదో తెలియదు. ఆంధ్రరాష్ట్రము వచ్చిందికదా, ఎంతో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. కాని ఈ సంవత్సరం బడ్జెటులో కూడ ఈ కణుపూరు కాలవ గురించి ఏమి చెప్పబడలేదు. దాన్ని పునరాలోచించ వలసిందని ప్రభుత్వమును కోరుతున్నాను.

14th July 1955] [SRI V. Kodandarami Reddi]

విద్యుచ్ఛక్తి విషయంలో కూడ బీదరైతులు ఉపయోగించడానికి విరాళంగా ఇవ్వవలసిందని నా అభిప్రాయము. బాపినీడుగారు సెలవిచ్చినట్లు ఈ అవినీతిని నిర్మూలించడానికి ప్రత్యేకంగా ఒక మంత్రి ఉండడం సమంజసంగా ఉన్నది. ఈఅవినీతి P. W. D. శాఖలోనే కాదు, అన్నిశాఖలలో కూడ ఉన్నది. తరువాత P. W. D. శాఖలో ఎస్టిమేట్లు తయారుచేయడంలో చాలా అవకతవకలు ఉంటున్నాయి. పదివేలకు చేసిన estimate 20 వేలకు estimate అవుతున్నది. కనుక దాంట్లో కొంత సర్దుబాటుచేయాలి. ముఖ్యంగా ఇప్పుడు తుంగభద్ర కొలువక్రింద మూడుకోట్లు ఖర్చుపెట్టవలసివస్తుందని estimate చేయబడినది. కాని అది సరిగా పరిశీలించినట్లైతే ఏ కోటిరూపాయలకో ఆ కాలువను అభివృద్ధిచేయడానికి అవకాశమున్నది. కనుక ఆ విధంగా estimate తగ్గించి ప్రభుత్వ ధనమును సద్వినియోగం చేసినప్పుడే ప్రజలకు మేలుకలుగుతుందని మనవిచేస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు అధ్యక్షులవారికి నా కృతజ్ఞతాభివందనము లర్పిస్తున్నాను

SRI B. SUBBA RAO:— అధ్యక్షా! ఈ బడ్జెటు అంత అభివృద్ధి కరంగా లేదని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా హరిజనాభ్యుదయవిషయంలో కాగితాలలోను మాటలలోను ఉన్నంత విశేషంగా ఆచరణలో జరగడము లేదని నేను భావిస్తున్నాను. అనేక గ్రామాలలో హరిజనులు ఇళ్ళస్థలాలులేక, చాలా బాధపడుతున్నారు. ఇళ్ళస్థలాలు కావలసిందిగా 10, 12, సంవత్సరములనుంచి అనేక దరఖాస్తులు పంపించుకొంటున్నప్పటికి, భూములను acquire చేయడంలో చాలా అశ్రద్ధ చూపుతున్నారు. అందువలన యిండ్లస్థలాలు లేక హరిజనులు చాలా బాధపడుచున్నారు. అందువల్ల ప్రస్తుతం ఉన్నటువంటి Land Acquisition Act ను సవరించి త్వరగా ఇళ్ళ స్థలాలు ఇచ్చే ఏర్పాటుచేయవలెనని కోరుతున్నాను. ఈ గృహ నిర్మాణం విషయంలో కూడ సగము డబ్బు ఉచితంగాను సగము డబ్బు తిరిగి వాళ్లు తీర్చుకొనే విధంగాను చేయవలసిందని కోరుతున్నాను. ఇక, పొరంబోకుల విషయంలో, ఒకసంవత్సరం క్రిందట ఈ భూములన్నిటికి పట్టాలు ఇస్తామని ప్రకటన చేశారు. దానికి ప్రత్యేకమైన సిబ్బందిని కూడ నియమించారు. దానికి హరిజనులందరు దరఖాస్తులుపెట్టడం జరిగింది. దరిమిలా 30-11-54 వ తేదీన రివిన్యూ డిపార్టుమెంటు నుంచి 2092 నంబరు గల G. O. ఒకటి జారీచేయబడింది. పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వడం నిలుపుదలచేయవలసిందిగా జారీచేశారు. దానితో ఈ పట్టాలు ఇవ్వడం పూర్తిగా ఆపుచేసి ప్రస్తుతం వీటన్నిటికి అధికంగా penalties వేసి, ఆ భూముల నుంచి evict చేయడానికికూడ క్రింద ఉద్యోగస్థులు orders జారీచేస్తున్నారు. ఎన్నో సంవత్సరములనుంచి ఎందుకు పనికిరాకుండా ఉండే

[Sri B. Subba Rao] [14th July 1955

భూములను సాగుకు అనుకూలంగా మరమ్మతులు చేసి సాగుచేసుకొన్నటువంటి హరిజనులకు ఈ విధానము తీవ్రమైనటువంటి నష్టమునకు గురిచేయుచున్నది. దీనివలన హరిజనులు ఈ ప్రభుత్వం యెడల తీవ్రమైన అసంతృప్తిని తెలియ జేస్తున్నారు. హరిజనులు ఈ విధంగా ఎంతో కష్టపడి సాగుచేసుకొన్నటువంటి పోరంబోకుభూములకు పట్టాలు ఇవ్వకపోవడమే గాక ఎకరానికి వంద, రెండువందలు రూపాయలు వరకు కూడ penalties కట్టి, ఇవ్వకపోతే ఇంటిలో ఉండే సామాన్లు జప్తిచేసి తీసుకోవాలనేది ఏమాత్రం భావ్యంగాలేదు. అందుచేత ప్రస్తుతం జారీచేసినటువంటి G. O. ను వెంటనే సవరించి, ఎంతో కష్టపడి సాగుచేసుకొంటున్న హరిజనులకు పోరంబోకు భూముల వెంటనే పట్టాలు యిచ్చే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇక లంక భూముల విషయంలో, ఫీల్డులేబరు సొసైటీలకు ఇచ్చే విధానము ప్రస్తుతము మూడు సంవత్సరాల దామాషా రేటు కట్టి ఇస్తున్నారు. మూడుసంవత్సరముల దామాషా రేటు ఎక్కువగానున్న కారణాన్న సొసైటీలు అభివృద్ధి అగుటకు మారుగా విపరీతమైన నష్టానికి గురై మెంబర్ల ఆస్తులు జప్తులవరకు వస్తున్నాయి. ఈ సొసైటీలను ఏమైనా అభివృద్ధి చేయదలచుకుంటే మూడుసంవత్సరాల దామాషా పద్ధతి తీసివేసి జిరాయితీ రేట్లుమీద లంకలను ఫీల్డులేబరు సొసైటీలకు లీజుకు ఇచ్చే ఏర్పాటు చేయమని కోరుతున్నాను. వరదల టైములో వరధబాధితులకు యిండ్లుకట్టుకొనుటకు అప్పులిచ్చారు. వరదబాధితులు ఆ అప్పులు తిరిగి ఇవ్వడం చాలా కష్టంగా ఉన్నది. కాబట్టి గృహనిర్మాణ విషయంలో వరదబాధితులకు ఇచ్చిన అప్పులు రద్దుచేయమని కోరుతున్నాను. ఇక రాజమండ్రి తాలూకాలో తొర్రిగడ్డ పంపింగు scheme ముఖ్యమైనది. అది ఇదివరకే ప్రభుత్వంవారి దృష్టిలో యున్నది. అది ఎప్పుడువస్తుందాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు. అది తక్కువ వ్యయంతో జరిగే చిన్న scheme కాబట్టి దాన్ని ఈ budget లో include చేసి అమలుజరిపే ఏర్పాటు చేస్తారని కోరుతున్నాను.

* **Sri U. RANGABABU** :—Mr. Speaker, Sir, I associate myself with the sentiments expressed by many members of this House in respect of the enhancement of water tax and the increase in the consolidated wet assessment. I think it is an unsound fiscal policy to introduce these taxes at this stage when there is a fall in prices of paddy and other cereals. The previous Government when in office could not introduce the land revenue surcharge bill when there was a boom in paddy prices. Now, at this stage when the purchasing power of the

peasant is low it is unthinkable that the burden of tax should be increased. Further, the ordinary peasant generally has only a holding of less than five acres. Whether it is an economic holding or not I leave it for the Land Reform Commission or any committee which may be set up by Government to decide. The general idea is that such holdings are uneconomic; and such being the case it does not appear just to put this extra burden on the poor peasant. So it is in the interests of the State to see that these taxes are not levied at this stage. Government may well wait till such time as and when the purchasing power of the peasant has increased. From the Government side it has been said that the deficit has to be made up. I would like to impress on the Government that this deficit can be made up if certain expenditure is cut short. As some of my friends have expressed, there is a great deal of saving which can be brought about in the Public Works Department. I believe forty per cent of the estimates of the cost of works executed is not going to the productive wealth of the State. To that extent it is a drain on the State's exchequer. If this is checked Government will be in a position to make up the deficit. In respect of the sales tax it is an ordinary truth that there is a lot of leakage. That has to be plugged, and by so doing I think an extra one and a half crores or more can be brought to the exchequer. Therefore if the present Government has a will not to tax the poor peasant they can do it and adopt the measures I suggested to make up the deficit.

Since I have brought to the notice of the House the defects in the Public Works Department, I think it will not be out of place here if I mention one instance which came to my notice in my constituency. This same defect has crept into the block development schemes. For a well an estimate was made by a supervisor for six thousand rupees. But when the Superintending Engineer came to the work spot he scrutinised the estimates and reduced it to three thousand rupees. In the same block there is a similar case in respect of Park estimate for ten thousand rupees. I am afraid the same amount

[SRI U. Rangababu] [14th July 1955

will be sanctioned. Therefore Government should take pains to check expenditure of this sort, and if that is done than can make up the deficit. As regards the suggestion regarding bus routes I think nationalisation at the present stage is not advisable. Most of the bus operators get their income not from the entire route from one end to another. It is only intermediate halts that are remunerative and yield good income. So it is better to auction the routes and get revenue thereby.

SRI N. RAMULU:— అధ్యక్షా! గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఈ సంవత్సరానికి లోటు బడ్జటు ప్రతిపాదించారు. అసలు మన రాష్ట్రం లోటుబడ్జటుతో ఏర్పడింది. రాష్ట్రం ఏర్పడి 2 సంవత్సరాలు కాలేదు. అందుచేత ఈ స్వల్ప వ్యవధిలో ఈలోటు budget భర్తీచేసుకోగల్గిన అవకాశాలు లేవు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన వెంటనే అనేక సౌకర్యాలు కల్గుతాయని ప్రజలు ఆశించారు. అదేవిధంగా ప్రభుత్వంవారు కూడా ఎంతతొందరగా మన రాష్ట్రాన్ని అభివృద్ధిపరచగలం అనే ఆకాంక్షతోయుంది. తొందరలో మనదేశం గుర్తుపట్ట గల్గలేనంత అభివృద్ధి పొందగలదని, అందుకు రాష్ట్రపురోభివృద్ధికి కావలసిన సాధన సౌకర్యాలు కల్గచెయ్యాలంటారు. దానికి కావలసిన ఆదాయం తెచ్చుకొనుటకు రెండేమార్గాలు. ఒకటి అదనంగా పన్నులువేయడం. రెండవది అప్పుచేయడం. అదనంగా పన్నులు వెయ్యాలని అంటే బీదప్రజానీకం అంగీకరించదు. అప్పుచెయ్యాలంటే అప్పుఇచ్చేవారు అప్పు ఇచ్చేముందు ప్రభుత్వం ఆదాయం వృద్ధిచేసుకొనుటకు ఏమి ప్రయత్నాలు చేస్తోందని ఆలోచిస్తారు. అటువంటి పరిస్థితులు మన ప్రభుత్వం ఎదుర్కొంటోంది. ఈనాడు ప్రభుత్వం నడిపిస్తున్న ప్రజాప్రతినిధులైన నాయకులకు ప్రజావసరాలను గురించి క్షుణ్ణంగా తెలుసునని భావిస్తున్నాను. ఈ అవసరాలు తీర్చుటకు కావలసిన ఆదాయం, సామాన్యప్రజానీకాన్ని దృష్టిలోయుంచుకుని ఏవిధంగా సంపాదించాలో వారు యోచిస్తూ ఉంటారు. ఆదాయం పెంచుటకు సామాన్యజనాన్ని దృష్టిలోపెట్టుకొని మార్గాలు నిర్ణయించాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వంవారు క్రొత్తగా పన్నులు వేస్తున్నారు. పన్నులలో ఒకటి Super Tax గుడ్డలమీదటాక్స్, ఈనాంశిస్తులను రైతువారీరేటుకు పెంచడం. నీటితీరువా పన్నును గురించి చెప్పవలసివస్తే విపరీతంగా ధాన్యంధర పడిపోతోంది. ఆ ధరలను స్థిరీకరించడం అవసరం. దీని విషయమై రైతాంగం ఆందోళన చెందుతోంది. ఈ నీటితీరువాపన్ను వేయడంవల్ల గిట్టుబాటులేని వ్యవసాయ పరిశ్రమ మరింత నిరుత్సాహపడగలదు.

14th July 1955] [Sri S. Narayanappa]

3 p.m.

Sri S. NARAYANAPPA:— అధ్యక్షా! ఇప్పుడు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు వారు ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో ఆర్థికశాఖను నిర్వర్తించిన అనుభవాన్ని పురస్కరించుకొని ముందురాబోవుబడ్జటు Surplus బడ్జటుగా తయారుచేసే విధానాలను వెదకి అటువంటి పరిస్థితులలో యీ బడ్జటును అందజేస్తారని నేను ఆశిస్తున్నాను.

తరువాత, ముఖ్యంగా వైద్యమును గురించి, విద్యనుగురించి చాలమందిసభ్యులు ప్రసంగించారు. తదుపరి పన్నులవిధానాన్ని యిటు ప్రభుత్వపక్ష సభ్యులు అటు ప్రతిపక్షసభ్యులు చాలావరకూ ఆమోదిస్తూ, ఒక్క నీటితీరువ పన్నుగురించి మాత్రము వ్యతిరేకిస్తూ ప్రసంగించారు. కాబట్టి నీటితీరువ విషయము మాత్రము ప్రభుత్వం బాగుగ యోచించి, ఒకనిర్ణయానికి వస్తుందని ఆశిస్తున్నాను.

వైద్యవిధానము చూస్తే, ముఖ్యంగా పల్లెప్రాంతాలలో ప్రస్తుతము యేవిధంగాను ఉపయోగపడడములేదని చెబుతున్నాను. వైద్య విషయములో ఆయుర్వేద వైద్యాభివృద్ధికిని, హోమియోపతి వైద్యాభివృద్ధికిని రాష్ట్రప్రభుత్వము యిదివరలో కమిటీలను నిర్ణయించింది. ఆ కమిటీలు విచారణజరిపి రిపోర్టులను ప్రభుత్వానికి అందజేసినవని పత్రికలలో చదివాము. ఆ విషయమై ప్రభుత్వము అనుసరించు విధానమేమో యీ బడ్జటు స్పీచ్‌లో ముఖ్యమంత్రిగారు కనబర్చలేదు. వైద్యవిధానము ప్రజలు ఆశించినట్లు పల్లెప్రాంతాలలో చౌకధరలకు మందులు లభించు పథకాన్ని తీసుకొని అమలుపరిచితే, చాలా ఉపయోగంగావుంటుంది. జిల్లా కేంద్రాలలో ఆస్పత్రులకు లక్షలకొలది డబ్బు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. అక్కడ జనాభా ఎక్కువగా వున్నందువల్ల అంతడబ్బు ఖర్చుచేయడము న్యాయమే. ఆ విధానమును నిరోధించడములేదుగాని, అదేవిధంగా పల్లెప్రాంతాలలోగూడా వైద్యమునకు డబ్బు ఖర్చుచేస్తే బాగుంటుంది. ఆయుర్వేదవైద్యము, హోమియోపతి వైద్యము ముఖ్యంగా పల్లెప్రాంతాలలో ఎంతో ఉపయోగపడగలవు. మన దేశములో యీరెండు వైద్యములలోనూ బాగుగ తరిఫీదుపొంది పరీక్షలలో ఉత్తీర్ణులై ముందుకువచ్చినవారు అనేకులున్నారు. వీరందరికి ఉద్యోగములుయిచ్చి వారియొక్క వైద్యఅనుభవాన్ని ప్రజలకు లభింపచేస్తే, మిక్కిలి హర్షింపదగినదని విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత, ప్రభుత్వమువారు నందికొండ ప్రాజెక్టును సాధించినందులకు చాలా సంతోషముగా వున్నది. ఇదేవిధంగా రాయలసీమ ప్రజలు చిరకాలంగా వాంఛిస్తూ వున్న, తుంగభద్ర ఎగువకాలవనుగూడా ప్రభుత్వం కృషిచేసి త్వరలో సాధించిన

[SRI S. Narayanappa] [14th July 1955

యొకల, రాయలసీమవాసులకు ఎంతో ఉత్సాహప్రోత్సాహములు గలుగును. ఈ ఎగువ కాలవ విషయములో Planning Commission వారిద్వారా మైసూరు ప్రభుత్వముతో వున్నత గాదానుతీర్చి, వెంటనే దీనిని సాధించి శంఖుస్థాపనజరిపి, రాయలసీమవాసులలో ప్రబలి వున్న నిరుత్సాహన్ని పోగొట్టటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని నేను ఆశిస్తున్నాను.

తరువాత అడవిప్రాంతాలలో పేదరైతులు వెనుకబడినజాతులు, ముఖ్యంగా హరిజనులు G. M. F. Scheme క్రింద ఎన్నోభూములు సాగుచేస్తూవచ్చినారు. ఆ భూములు వదలివేయమని, వాటికిబదులు వేరే బంజరుభూములు, సివాయిజమా భూములు యిస్తామని ప్రభుత్వంవారు చెప్పినారు. కాని ప్రభుత్వమువారు శివాయి జమాభూములుగాని బంజరు భూములుగాని యింతవరకు యివ్వలేదు. అందువల్ల తిరిగి అడవిభూములు సాగుచేయగా వారిమీద హెచ్చుగా penalties వేసి, కోర్టులలో కేసులుపెట్టి, అరెస్టువారంటులు జారీచేయించి యీ పేదప్రజలకు అనేకబాధలు అధికారులు కలుగజేసినారు. ప్రభుత్వంవారు యీ యిబ్బందులను తొలగించుటకు పూనుకొనవలెను. ఉదాహరణకు పందికుంట అనే గ్రామములోవున్న 30 మందిరైతులకు యిప్పుడు అరెస్టువారంట్లు అధికారులువారు జారీ చేసియున్నారు. అందువల్ల వారు ఆ గ్రామము విడిచి పారిపోవలసిన దుస్థితి సంభవించింది. ఈ విషయము ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పటికి, యింతవరకు ఏ విధమైన నిర్ణయము చేయలేదు. అటవీశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రిగారు యీ విషయములో తగుశ్రద్ధవహించి పేదరైతాంగానికి ఉపయోగపడే విధానాన్ని ఆలోచించి యీ బాధలనుండి వారిని తొలగిస్తారని ఆశిస్తున్నాను.

ఇకపోతే చేనేత పారిశ్రామికుల విషయము ఒకటివున్నది. ప్రస్తుతము వీరు ఆర్థికదుస్థితివల్ల చాల బాధపడుచున్నారు. వీరిలో ఎక్కువమంది నిరుద్యోగులుగా వున్నారు. ధనాభావంచేత వీరు చేనేతవృత్తి చేసుకోలేక యిబ్బందిపడుచున్నారు. ఒక Financial Corporation అనేది ప్రభుత్వము యేర్పాటుచేసి, వీరికి ఆర్థిక సహాయము, యితర అనుకూలపరిస్థితులు ఏర్పరచవలెను. ప్రభుత్వమువారు ఏర్పరచిన Cess fund ద్వారా, 660 చేనేత సొసైటీలలో పనిచేయు వీరికి నేరుగ యేవిధంగాను సౌకర్యాలు లభించడములేదు. అందువల్ల యీ చేనేత పారిశ్రామికులకుగాను ఒకపథకాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసి, collective centres స్థాపించి, నెంబరు నూలురేట్లనుతగ్గించి, వస్త్రవిక్రయశాలలు ఎక్కువచేసి, విదేశాలకు ఎగుమతి సౌకర్యాలు కలుగజేస్తే, యీ పారిశ్రామికులందరికి ప్రభుత్వము పని కల్పించవచ్చునని ఆశించుచున్నాను. ఈ విషయములో ప్రభుత్వం తగుశ్రద్ధ వహిస్తుందని నమ్ముచు యింతటితో విరమిస్తున్నాను.

SRI K. VENKATARATNAM:— అధ్యక్షా! ఈనాడు మన ఆర్థిక శాఖను నిర్వహించుచున్న ప్రధానమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించిన బడ్జటును నేను బలపరుస్తున్నాను. కాని యిందును గురించి నేనుకొన్ని ముఖ్య విషయాలను చెప్పదలచాను. ఈనాడు ఆంధ్రదేశంలో జరుగుచున్న నీటితీరువను గురించిన ఆందోళన, యిప్పుడు సరిపెట్టబడిన బడ్జటును చూస్తే, నిజంగా యిది లోటు బడ్జటు అయినప్పటికినీ, నీటితీరువను గురించిన ఆందోళనమాత్రం మా ప్రాంతాలలో చాలా హెచ్చుగా వున్నది. ఇప్పుడు సరిపెట్టిన యీ బడ్జటు ప్రకారం నడవాలంటే, యిందులోవున్న లోటును భర్తీచేయటానికి ఏవిధంగాను వీలు కనబడదు. కాని యీ లోటు భర్తీచేయటానికి ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. డబ్బు సమీకరించే విధానములు ఆలోచించవలసి యున్నది. ముందుగా sales tax విషయము ఒకటివున్నది. ఇప్పుడు అమలులోవున్న sales tax విధానములో కొన్ని లోపాలున్నవి. ఈ tax ను వసూలు పరచడములో ప్రభుత్వము కట్టుదిట్టముచేసి వసూలుచేస్తే కనీసము అదనముగా కోటిరూపాయలు రావటానికి అవకాశము వున్నదని వర్తకులే చెబుతున్నారు. వర్తకులు చెప్పినంతసొమ్ము వస్తుందోలేదో నేను గట్టిగా చెప్పలేను కాని, మొత్తమువిూద వీలయినంత హెచ్చుగా డబ్బు రాబట్టటానికి అవకాశం వున్నది. ప్రభుత్వము యీ విషయములో చాలా మట్టుకు వున్న లోపాలు పరిశీలించి, tax వేసే విధానంలో కొంచెము కట్టుదిట్టములు చేసి వసూలు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తప్పక హెచ్చుడబ్బు సేకరించవచ్చునని అంటున్నాను.

తరువాత Education Department పనిచేసే టీచర్లు, జీతాలు చాలడంలేదని గల్లంతు చేస్తున్నారు. ఉదాహరణకు మా కృష్ణాజిల్లా వ్యవహారము చెబుతున్నాను. Elementary education క్రింద కృష్ణాజిల్లాబోర్డు రు. 15 లక్షలు ఖర్చుపెట్టుతూంటే, ప్రభుత్వము ఎయిడెడ్ స్కూళ్ళకు 15 లక్షలు గ్రాంటుక్రింద యిస్తున్నారు. మొత్తము ఆ జిల్లాలో యీ elementary education క్రింద 30 లక్షలు ఖర్చు అవుతున్నదన్నమాట. ఇంతసొమ్ము ఖర్చు చేస్తూంటే, 30 లక్షల రూపాయల ఖర్చుకు 30 లక్షలు మాటలలో రావటములేదంటే అతిశయోక్తికాదు. యిందులో ఎన్నో అవకతవకలు, అవినీతిపనులు జరుగుచున్నవి. నిజంగా చూస్తే జీతాలుచాలవని వుపాధ్యాయులు గోల ఎక్కువగానే ఉంది. కుప్పుస్వామి కమిటీ రిపోర్టు వున్నదిగదా, దాని ప్రకారం జీతాలు యివ్వండని అంటున్నారు. బోర్డు స్కూలు ఎయిడెడ్ స్కూల్లు 2, 3. పనిచెయ్యుచున్న గ్రామాలున్నవి. ఎంత డబ్బు ఖర్చు అగుతున్నదో ఆలోచించండి. ఇటువంటి పరిస్థితులలో యిప్పుడు యీ స్కూళ్ళ మేనేజిమెంటు ప్రభుత్వ మేనేజిమెంటులోకి తీసుకొని నిర్వహిస్తే,

యీ టీచర్లకు కొంతవరకు జీతాలు హెచ్చుచేయవచ్చును, పిల్లలకుగూడా విద్యా బోధన సక్రమంగా సాగటానికి అవకాశము వుంటుంది. కట్టుదిట్టముగా యీ స్కూళ్లను నడిపించుటయేగాక ఇంకను కొంతసొమ్ము save చెయవచ్చునని కూడా నాకు దృఢ నమ్మకము వున్నది. ఇంతవరకు జరిగేదిచూస్తే, పిల్లలు బడికివెళ్ళి, అక్కడ పూరకనే కూర్చొనిరావడం జరుగుచున్నది. జీతాలుపెంచికట్టుదిట్టములతో విద్యాబోధనచేయిస్తే యీ సొమ్ము సక్రమంగా ఖర్చుపెట్టినట్లవుతుంది. టీచర్లలో నిరుత్సాహము తగ్గటానికి అవకాశము వుంటుంది. తరువాత అవినీతులసంగతి చాలా వున్నది. చెప్పటానికి వీలు కానివి జరుగుచున్నవి. కృష్ణాజిల్లా బోర్డు ప్రెశిడెంటుగా నాకున్న అనుభవాన్ని బట్టి చెప్పుతున్నాను. ఈఅవినీతి డిప్యూటియిన్స్పెక్టర్లలో ఉన్నది. ఇంకను చెప్పదలిస్తే, యీ డిపార్టుమెంటుకు సంబంధించిన గుమాస్తాలదగ్గరనుంచి, క్రిందనుంచి పైదాకా జరుగుచున్నది. Aided school యిస్తున్నటువంటి గ్రాంటులో లక్షలకొలది డబ్బు దుబారా అయిపోతున్నది. ఈనాడు కాంగ్రెసు మంత్రులు వచ్చారు పరిపాలన మొదలుపెట్టారు. ప్రతిచిన్న కాగితముకు గూడా దాఖలుచేసిన రోజునుంచి దానికోసము క్రిందనుంచి పైదాకా తిరుగుతూ వుండవలసిందే. లేదా కొన్నిగోట్ల అసలు ఆ కాగితము అంతుకూడా లేకుండా పోతున్నది. ఇది administration కు సంబంధించిన వ్యవహారాలు అనుకొండి. ఈ అవినీతి అనేది పరిపాలన అంతటిలోను వున్నదనడం కాదు. అందరుకూడా అవి నీతి పరులని చెప్పడముకాదు. కొంతమంది sincere గా పనిచేసే వారుగూడా ఉండవచ్చు. లేరనిచెప్పను. కాని అవినీతిగా నడచుకునేవారు ప్రమోషనులు సంపాదించుకొని పైకిపోతున్నారు. నిజానికి sincere గా పనిజేసేవారు, దిక్కులేకపోతే వారు ఎన్ని ఏండ్లయినను అదేచోటులో వెనుకబడివుంటున్నారు. ఇక వారిసంగతి ఆలకించువారే వుండరు. అదేవిధంగా డిపార్టుమెంట్లు అన్నీతీసుకొండి. ఎక్కడచూచినా యిదే మాదిరి నడుస్తున్నది. అన్ని డిపార్టుమెంట్లలోనూ అందరూ అవినీతి పరులని నేను చెప్పడములేదు. నిజంగా యీ అవినీతి అనేది హెచ్చుగా వున్నదని అంటున్నాను. ఈ అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వము యెంతో కృషిచేయవలసివుంటుంది. ఇంతకుముందు గౌరవసభ్యులైన కోదండరామరెడ్డిగారు చెప్పినట్లు, యీ అవినీతి నిర్మూలన సాధించటానికి, ఒక మంత్రిని వేయండి. లేదా ఒక కమిటీని వేయండి. నిజంగా యీ అవినీతిని పట్టుకోవాలంటే తప్పకుండా పట్టుకోవచ్చు. Corruption లేదు అని చెప్పుటకు వీలులేదు. ఉదాహరణకు ఒక petition పెట్టినట్లైతే, దానికి ఎవ్వాళ్లు చూచినా జవాబురాదు. ఆరు మాసాలు అయినా గూడా, చివరకు సమాధానమైనా, పరిశీలించుచున్నారనో, అవునో కాదనో యే సమాధానముగూడారాదు. ఆరు నెలలు యీ పిటిషను ఎక్కడ

వుంటుందో గ్రహించండి. ఈ విధంగా యిన్ని నెలల వరకూ సమాధానము రాక పోవటానికి, కారణము యేమి ? ఇంత ఆలస్యమునకు కారకులు ఎవరు ? ఈ రోజున ప్రధానా మాత్యులుగా గోపాలరెడ్డిగారు వున్నారు. యింకను యితర మంత్రులు గూడా వున్నారు. ఈ corruption ప్రత్యేకంగా ఒకే డిపార్టుమెంటులో వున్నదని చెప్పడములేదు. అన్ని డిపార్టుమెంట్లలో ఖచ్చితంగా వున్నదనే చెబుతున్నాను. ప్రత్యక్షంగా రుజువు చేయాలంటేయిప్పుడు ఒక ఉదాహరణ చెబుతాను. అది మన కళ్ళకు కనబడుతున్నది. ఇక్కడ మన Secretariat లోనే వున్నది. అది యేదో బ్రహ్మాండంగా పది లక్షలు ఖర్చుపెట్టి బిల్డింగు కట్టించారు. ముందు మెట్ల దగ్గరకు వెళ్ళగానే కనుపడుతుంది. ఈ బిల్డింగు పూర్తి అయి ఎన్నో సంవత్సరాలుకాలేదు. మొన్న మొన్ననే తయారైన బిల్డింగు, దాకిని ఎంతో డబ్బు ఖర్చుచేశారు. ఈ డబ్బు ఎవరిది ? ప్రజల డబ్బు తీసుకొనివచ్చి యేవిధంగా వృధావ్యయము చేశారో, మీ కళ్ళ ఎదుట కనబడు చున్నది. దీనికి సంబంధించిన మంత్రి ఆ పనిచేయించిన ఉద్యోగస్థులపైన గాని, చేసిన కంట్రాక్టరుపైనగాని ఏమైనా action తీసుకొన్నారా? అని అడుగు చున్నాను. మన కళ్లకు కనబడుచున్నది. శాసన సభ్యులు ఎవరైనా వెళ్ళి చూడవచ్చు. ఇందులో అబద్ధములేదు. కాబట్టి యిటువంటి అవకతవకల పనులు అవినీతితోకూడినవి, అందులో మనకు ముఖ్యమైన బిల్డింగు విషయములో మనకు ప్రత్యక్షంగా జరిగించంటే, యిక చాటున మాటున వున్న జిల్లా కేంద్రాలలో, తాలుకా కేంద్రాలలో, ఆఖరుకు గ్రామాలలో జరుగడము అంటే దానికి ఆశ్చర్యములేదు. అక్కడ యింకనూ ఎన్నో అవకతవకలు జరుగుచున్నవి. కనుక నేను యిప్పుడు కాంగ్రెసు మంత్రులు వచ్చారు గనుక, వారందరు యీ అవినీతిని నిర్మూలించటానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను. నిజంగా కాంగ్రెసు పరిపాలన సక్రమంగా జరగాలంటే, కాంగ్రెసు ప్రతిష్ట నిలపాలంటే ముందు యీ అవినీతిని పోగొట్టండి. అది చేయకుండా ప్రజలకు ప్రభుత్వము ఎన్ని పనులు చేసినా, ఎన్ని సౌకర్యాలు కలిగించినా అందుకుగాను ప్రభుత్వము ఖర్చు చేసే సొమ్ము దుర్వినియోగము చేయబడుతున్నదని చెప్పకతప్పదు. ఒక petition యిస్తే, దానికి జవాబు పంపిస్తేచాలు. ఎన్నిరోజులు నెలలు, సంవత్స రాలు జరిగినప్పటికికూడా, ఆ పిటిషనుకు జవాబు రాకపోతే, అదిపరిపాలన కాదనే అనవలసి ఉంటుంది. కాబట్టి పరిపాలనలో మార్పుతీసుకొని రావలసిందిగా కోరుచున్నాను. ఈనాడు మనకు కొత్త రాష్ట్రము వచ్చింది గనుక, మనకు కొరత బడ్జటు రావడము సహజమే. ప్రభుత్వ పరిపాలనలో అవినీతి ఎక్కువగా వున్నది కాబట్టి, దానిని సరిచేయటానికి సత్వరచర్యలు ప్రభుత్వమువారు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శెలవు తీసుకొంటున్నాను.

[SRI P. Sundarayya] [14th July 1955

బడ్జెటు సమావేశము జరుగుతున్నప్పుడు general discussion కు ముందుగానే ప్రభుత్వ డిపార్టుమెంటులు గత సంవత్సరము అది ఏమి చేసినది రెవ్యూ తయారుచేసి పంచిపెడతారు. అది ఇంగ్లీషులోను, హిందీలోను ఇస్తారు. ఈనాడు మన మెంబర్ల ముందు అటువంటి రిపోర్టులు ఏమీలేవు. ఒక్క ఫ్యాక్టరీ ఆక్టుకు సంబంధించినది మాత్రము ఉన్నది. అది కూడా 1953 వ సంవత్సరానికి సంబంధించినది. ఏప్రిలు 1954 మధ్యన లేబరు ఆఫీసరు దానిని ప్రభుత్వానికి అందచేశారు. జూను మధ్యను దానిమీద ప్రభుత్వ ఆర్డరు వేస్తే ఇప్పటికి మనకు వచ్చింది. అంటే ఒక సంవత్సరం పట్టిందన్నమాట. మనకు ఉపయోగ పడటానికి ఈరీతిగా హోము మంత్రి, ఇరిగేషనుమంత్రి, విద్యామంత్రి, తక్కినవారు యీడిపార్టుమెంటులో చేసిన పని గురించి మనముందు పెట్టకపోతే కేవలము అంకెలను బట్టి 25 పేజీల పుస్తకముతో బడ్జెటును సక్రమముగా రెవ్యూచెయ్యడం చాలా కష్టం.

విద్యావిషయములో ఈరోజున యెంతమంది బాలబాలికలు చిన్న తరగతులలో చదువుచున్నారు అనే విషయం లెక్కలు దొరకవు. మంత్రిగారు 14-17 సంవత్సరాలలోని వారు 100 కి 6 వంతున, సెకండరీ స్కూళ్ళలో 11-14 సంవత్సరాలవారు 100 కి 8 మంది చొప్పున, ప్రాథమిక పాఠశాలలో 100 కి 63 చొప్పున ఉన్నారని అన్నారు. గాని సంఖ్యా వివరములు లేవు. మొన్న 55 జూనులో పాఠశాలలు తెరిచారు. 54 వ సం॥ జూనులో ఒకపర్యాయం పాఠశాలలు తెరిచారు. ఆలెక్కలు 55 జూను వరకు యెందుకు తయారు కాలేదు. అది తెలిపివుంటే కొంత సవ్యంగా వుండేది. అదేవిధంగా ఆరోగ్య డిపార్టుమెంటుకుగాని మరో యితర డిపార్టుమెంటుకు గాని సంబంధించిన వివరాలు యింతవరకు తెప్పించబడలేదు. గతసంవత్సరం నివేదికలను డిశెంబరు నాటికి యెంతపని జరిగితే అంతవరకు లెక్కలను తయారుచేసి పంపితే వాటిని పరిశీలించి అవసరమైన సూచనలను చేయడానికి అవకాశం వుంటుంది.

తరువాత మన ముందువున్న budget ను గురించి వివరాలకు వచ్చినప్పుడు ఇది ఒకమామూలు బడ్జెట్టు అని చెప్పకతప్పదు. పాతకాలపునాటి మాదిరిగానే మామూలుగానే డబ్బుఖర్చు చేయబడుతున్నది. ప్రపంచ దృక్పథము, ప్రజాదృక్పథము బట్టి ప్రజలస్థితిని అభివృద్ధి పరచుటకు సూచనలు బడ్జెట్టు వివరాలలో అగుపించుచున్నవా? మార్పువుందా! అనేవిషయం ఆలోచించినట్లయితే ప్రజలకు ఆశకల్పించేది యీ budget లో యేమీలేదు. అనేకమంది ప్రతిపక్షమున వున్నటువంటి సభ్యులేకాదు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులే కాదు, అందరు, అధికంగా కాంగ్రెసుపక్ష సభ్యులు ప్రతి ఒక్కరూకూడా ప్రభుత్వ Budget ను, ముఖ్యముగా ప్రజలమీద పడిన పన్నుల విధానమును, వ్యతిరేకించుతూ ప్రసంగించడం నాలుగురోజులుగా వింటూనే

14th July 1955] [Sri P. Sundarayya]

యున్నాము. ఎందుకోఅనగా యీలాంటి Budget తయారగుచున్నది. ఆ బడ్జెట్టును నేను సక్రమంగా విమర్శించవలసివచ్చినప్పుడు నేను మూడు గీటురాళ్లు పెట్టుకొని విమర్శిస్తాను. మూడు అంగములబట్టి విమర్శలు చేస్తాను. ఈరోజున ధరలుతగ్గించాలని ప్రజానీకమునకు అవసరమగు వస్తువులు తక్కువధరకు లభించాలని యేమి ప్రయత్నాలను ఈప్రభుత్వం చేసింది అని అడుగుతున్నాను? వాటిని ఒకసంవత్సరములో సాధించాలని నేను కోరడములేదు. క్రమక్రమముగా చేయడానికి ప్రయత్నములు తలపెట్టబడినవా? ఇది మొదటి గీటురాయి. రెండవది ప్రజల అవసరాలను తీర్చడానికి ఈప్రభుత్వం పూనుకొందా? మంత్రిగారు మొదట పంచవర్ష ప్రణాళిక కాలంలో సాధించిన విషయములను గురించి యేకరువు పెట్టడం సంతోషం. బడ్జెట్టులో ఇటువంటి వివరాలను యివ్వడం యెంతో అవసరం. అయితే కొత్తసంవత్సరానికి యెన్ని కోట్లరూపాయలు ఖర్చుపెట్టబోతున్నాము. ఎన్నిబడులు యెక్కువ చేసాము. ఎన్నిరోడ్లువేశాము. ఎంతమంది విద్యార్థులను యెక్కువగా పాఠశాలలో చేర్పించాము అన్నవిషయాలు వివరంగా తెలిపియుంటే యింకా యెక్కువ సంతోషించేవాళ్లము. ఈమాత్రము చెప్పనంతమాత్రాన, నేను యీ ప్రభుత్వమును బ్రిటిషు ప్రభుత్వముతో పోల్చుటలేదు. బ్రిటిషుప్రభుత్వంకంటె కాంగ్రెసు ప్రభుత్వం యెంతో మెఱుగుఅని నేను అంగీకరిస్తున్నాను. కాని బ్రిటిషుప్రభుత్వంతో పోల్చిన పరిస్థితులలో మనము ముందు అడుగువేశాముఅని అనడం అది యెవరికి అయినా సంతృప్తిని కలిగిస్తుందా? అందుచేత మనము చేయవలసిందియేమి? మనము యెంతో త్వరగా ముందుకుపోవలసియున్నది. దానికి తగినపద్ధతులుయేవి? అందుకు మార్గాలు ఆలోచించవలసియున్నది. వాటిని సాధించుటకు కార్యాచరణకు పూనుకోవలసిన విధానమేమో మంత్రిగారు సూచించి సాధించవలసియున్నది. ఆ విధంగా చూచినప్పటికి యీ Budget సంతృప్తికరంగాలేదు. ప్రజల అవసరాలను తీర్చవలెను అన్నచో ప్రభుత్వయంత్రము సరిగా పనిచేయవలసిఉన్నది. ఇది మూడవ గీటురాయి. ఈ మూడుగీటురాళ్ళనుబట్టి నేను బడ్జెట్టును విమర్శించడానికి పూనుకొంటాను. వివరములకు వచ్చినప్పుడు వాటినిగురించి యెక్కువగాను వివరంగాను విమర్శించుకొనవచ్చును. ఈ Budget మీదవచ్చిన ఆదాయం చూచినట్లయితే ఖర్చులు చూచినట్లుఅయితే ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు పి. వి. జి. రాజుగారు చెప్పినట్లు ప్రభుత్వఆదాయం యించుమించు జీతాలక్రింద ఖర్చుపెట్టడం జరుగుతోంది. ప్రభుత్వానికి ఆదాయం 22 కోట్ల రూపాయలుఅయితే అందులో 8½ కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం యీ ప్రభుత్వానికియిచ్చే గ్రాంటులే. అంటే నూటికి నలుబదివంతులు కేంద్రప్రభుత్వంయిచ్చే గ్రాంటులే. మనము సాధారణంగా వసూలుచేసే పన్నులుచూస్తే స్టాంపుడ్యూటీలు, రిజిస్ట్రేషన్ మూలంగా

వచ్చే ఆదాయం 2 కోట్ల 20 లక్షలు. ఇది నూటికి 10 పాళ్ళు. Municipalities, District Boards, Panchayat Boards నిమిత్తం వేసెడి టాక్సులవల్ల ఆదాయం 2 కోట్ల 10 లక్షలు. ఇది నూటికి 10 పాళ్ళు. భూమిపన్ను ద్వారా ఆదాయం 5 కోట్లు. ఇది నూటికి 22 పాళ్లు. అమ్మకంపన్ను అన్నిరకాలు 3 కోట్లు ఇది నూటికి 14 పాళ్ళు. ఇతరవిధాలపన్ను నూటికి 10 లేక 14 పాళ్లు అంటే కేంద్ర ప్రభుత్వందగ్గరనుంచి తెచ్చుకొన్న 8½ కోట్లు మినహాయిస్తే మన ఆదాయం 13½ కోట్లు. ఈ 13½ కోట్ల రూపాయల ఆదాయంలో ఖర్చుచూస్తే ప్రభుత్వ యంత్ర నిర్వహణకోసం 12 కోట్లు Budget లో చూపించారు. అందుచేత మనము వసూలుచేసినపన్నులు అంతా ప్రభుత్వనిర్వహణకే ఖర్చుఅవుచున్నదిగాని ఆర్థికాభివృద్ధికిగాని లేక ప్రజలయొక్క విద్యావైద్య సదుపాయాల విషయంకోసం గాని ఖర్చుపెట్టడంలేదు. ఇది పరిస్థితి. అందుచేత యిది లోటు Budget అని విమర్శించడం సబబుకాదు. ఇది తప్పకుండా లోటుబడ్జెట్టుగావుండాలి. ఏ విధంగాను మనము అభివృద్ధి చూపలేకుండా వున్నప్పుడు, చాలినంతడబ్బు లేనప్పుడు, కేవలం ప్రభుత్వనిర్వహణకే పన్నులవసూలు మన విధానముగా నున్నప్పుడు మిగతా అభివృద్ధి పనులకోసం మనము తప్పకుండా కేంద్రప్రభుత్వము వద్దకువెళ్ళి వీలుఅయినంతవరకు డబ్బును రాబట్టుకొంటే త్వరితంగా మన లోటును భర్తీచేసికొని యెంత మనము అభివృద్ధి చేసేందుకు వీలువుంటుందో అంతా చేసుకోవచ్చును. గౌరవసభ్యులెవ్వరు దీనిని ఆమోదించకపోరు. లేకపోతే మనము ఒక అడుగుగూడా ముందుకు వెళ్లలేము అని యీ బడ్జెటులో నిరూపించుదాము. అయితే పన్నులువేస్తే ఈ లోటును పూర్తిచేయగలము. మేము ఎవరి మీదా పన్నులు వేయకూడదని చెప్పడంలేదు. పన్నులు వేయకుండా ప్రభుత్వము ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చ వీలులేదు. ఆంధ్రరాష్ట్రి ఆర్థికాభివృద్ధికి అవసరాలకు కావలసిన పన్నులు వేయకూడదని చెప్పేవారముకాదు. పన్నులు యెవరిమీదవేస్తే అది బాధలు కల్పించకుండా సులభంగా వసూలుకాగలదు అనే విషయం ఆలోచించాలి. పన్నులు యెవరుయొక్కవ భరించగలరో వారిమీద నే పడాలి. బీదవారిమీద, చిన్న చిన్న పెట్టుబడి దారులమీద, పన్నువేసినచో వారు భరించగలరా? పన్నులు చెల్లించగలరా? ఇంగ్లీషులో దీనిని represssive taxation అంటారు. తెలుగుభాషలో అభివృద్ధి నిరోధకం అంటారు. అందువల్ల మనం ప్రభుత్వం వసూలు చేస్తున్న 14 కోట్ల రూపాయలుకూడా, ప్రధానంగా స్టాంపు డ్యూటీ, రెజిస్ట్రేషన్లద్వారా, అమ్మకపు పన్నుద్వారా భూమి పన్ను ద్వారావసూలు చేయబడుతోంది. ఈ పన్నులు ఎవరిమీద ప్రధానంగా పడుతున్నవి అనే విషయం గురించి మంత్రిగారు తెలిపివుంటే బాగుండును.

పేదరైతులమీద బీద ప్రజానీకము మీద పన్ను భాగం యెంతపడుతుంది, మిగిలిన వారిమీద యెంతపడుతుంది అనే లెక్కలను తయారుచేసి అందరికి స్పష్టంగా చెప్పవలసి ఉన్నది. 100 రూపాయలు ఆదాయం వచ్చువారిమీద యెంతపడుతుంది ? 100 రూపాయలనుంచి 250 రూపాయలవరకు దాని తర్వాత 250 రూపాయలనుంచి వేయిరూపాయలవరకు అంతకు మించిన ఆదాయం కలవారికి యెంత యెంత పన్ను వేస్తున్నారు అనే విషయం స్పష్టంగా తెలియజేయాలి. నీటి పన్నులు వేయ్యవలసి వచ్చినప్పుడు యెవరిమీద పన్ను వేస్తారు ? అధిక పన్నుల భారమును మోయలేని చెల్లించలేని మధ్య తరగతి రైతాంగముపైన పేదవారిపైన విధించిన వారు యేరీతిగ ప్రభుత్వమునకు హెచ్చుపన్ను చెల్లింపగలరు ? అటువంటి లెక్కలు మనకు చూపక, లోటు వుండడంచేత సన్నకారు రైతులమీద కొత్తపన్నులు వేయడం యే మాత్రం సరికాదు. దానిని మేము బలపరచము. ఇదే రీతిగ యీ పన్నుల పద్ధతి చూచి నపుడు చాలమంది నీటి తీరువకు వ్యతిరేకంగా వున్నారు. ఇప్పుడు సన్నని గుడ్డల మీదు sales tax హెచ్చుచేయ తలచారు. అది 1½ అణాలు మాత్రమే కాక ఇంకా యెంత యెక్కువ వేసినప్పటికికూడా మాకు అభ్యంతరం లేదు. బీద ప్రజానీకంగాని మధ్య తరగతి ప్రజానీకంగాని 40 నెంబరు నూలులో తయారుచేసిన గుడ్డలనే వుపయోగిస్తారు. ధనికులు మాత్రం సన్నని గుడ్డలు వుపయోగిస్తారు. కాబట్టి యీ హెచ్చు అమ్మకపు పన్నుకు నాకు యేలాటి అభ్యంతరంలేదు. హెచ్చు డబ్బు ఇచ్చుకుంటే మనం మరింత సంతోషిస్తాము.

3-30 P.M.

వ్యక్తుల ఆదాయాలనుబట్టి పన్నులు విధించాలి. ఇందుకుగాను గ్రేడింగు పద్ధతి తీసుకురావాలి. Flat rate ప్రకారం వంద ఎకరాలు వున్న మనిషికి ఒకేపన్ను, ఎకరము వున్నవాడికి ఒకేపన్ను, అర ఎకరము వున్నవాడికి ఒకేపన్ను, సెంటు వున్నవాడికి ఒకేపన్ను, వేయడము అనేదిసక్రమ విధానం కాదు. 1937 కరాచీ కాంగ్రెసు తీర్మానము నుంచి తీసుకున్నప్పటికి కూడా పన్నుల రీతి ఈవిధంగా వుండకూడదని వాటిల్లో వుంది. కాంగ్రెసు పాలనలో గత మంత్రి వర్గము కూడా ఈ గ్రేడింగు పన్ను విధానాన్ని ముందుకు తీసికొని వచ్చారు. ఈరోజున ఆపద్ధతి మానేసి flat rates ప్రకారం ఎందుకు తీసుకొనిరావలసి వచ్చిందో అవగతము కావడము లేదు. ఎన్నికల్లో పదిరూపాయిల మినహాయింపు శిస్తు సంగతి చెప్పినప్పటికికూడా దానిని అమలు చేయలేమని ఈరోజు చెబుతూ పైగా రైతాంగము మీద భారమైనటువంటి పన్నులు వేయటమంటే చాలా అన్యాయం. ఎన్నికలలో మాకు ఓటు యిచ్చారు, మరొక అయిదు ఏండ్ల పాటు మీతో యిక మాకు పనిలేదు అని మీరు ప్రజలతో అంటున్నారన్నమాట, ఈరోజు మీ

[Sri P. Sundarayya] [14th July 1955

కాంగ్రెసులో 150 మందికి పైగా వున్నారు. మరొక అయిదు యేండ్లు పాటు రాజ్యాంగము ప్రకారము మమ్మలిని కదిలించే వీలులేదు, కనుక యీ అయిదు యేండ్లు వచ్చేప్పటికి అప్పుడు చూచుకుందాముఅనుట న్యాయముకాదు. ఈరోజున వీరు పన్నులు వేయాలనేకోరికతో వేశారో లేకపోతే ఈ 'late rates పద్ధతితో ఎందుకు వేశారో అర్థము కావడములేదు. ఏమైనా ఈ పన్నులు విషయంలో కాంగ్రెసు శాసన సభ్యులుకూడా చాలామంది వ్యతిరేకించారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వమువారు దీనిని మార్చుకొని గ్రేడింగు పన్నులు తీసుకురండి. ఈరోజు ఎక్కువ భూమి వున్నవారి మీద ఎక్కువ పన్ను వేయండి. అప్పుడు కొంతమందికి నాలుగు అణాలు వేయండి, కొంతమంది మీద రెండు అణాలు వేయండి, రూపాయి వేయండి, అర్థ రూపాయి వేయండి అని నేను చెప్పుతున్నాను. మీ పార్టీ గత శాసన సభలో నూటయేబది రూపాయిలు అంతకు లోపు పన్ను చెల్లించే వారిమీద మినహాయించి, దానికి ఆరోజు ప్రభుత్వము తయారు అయింది. అందువల్ల యికనైనా ఆవిధంగా ప్రభుత్వం మిగిలిన వాళ్లమీద అటువంటి పన్నులు వేసేదానికి ఆలోచించాలి.

సేల్సు టాక్సు విషయానికి వచ్చినప్పుడు, ఈరోజు సేల్సు టాక్సు మొట్ట మొదట తెచ్చినప్పుడు, ఇది అమ్మకం పన్ను అన్నారు. పదివేలు రూపాయిలు అమ్మకం సాగించేవాళ్ళే యీ పన్నును చెల్లించాలిగాని అంతకు తక్కువ అమ్మేటటువంటి చిన్న చిన్న వర్తకులుదీనిని చెల్లించాల్సిన అవసరము లేదు అంటే దానిఅర్థము ఏమిటి? అమ్మకంవల్ల వచ్చిన దాంట్లోనుంచి అక్కడ చెల్లించుకోవాలి. అది సక్రమమేనా ? పన్నులను కొనుక్కునే వాళ్ళమీదే పన్నులు ఎక్కువగా పడుచున్నవి. అమ్మకము చేసేటటువంటి వర్తకుల మీదనే ముఖ్యంగా పదివేలు రూపాయలు పైగా వ్యాపారము చేసేటటువంటి వాళ్ళమీద పన్నులు బడాలి అని వున్నప్పటికి గూడా కొనుగోలు ప్రజానీకము మీద దానిని తోయడం సహజం. పన్నుల్లో వుండే పద్ధతి అంతే అయితే యిప్పుడు ఆ రీతిగానే ప్రతి చిన్న దమ్మిడీ గూడా సగం దమ్మిడీకూడా బిల్లులో వ్రాసి కొనుక్కునే వాళ్ళవద్దనుంచే వసూలు చేస్తున్నారు. అందుచేత సేల్సుటాక్సు యిదేరీతిగానే అమలు జరిపినట్లయితే అన్నివస్తువులమీద బడ్జటు మెమోరాండంలో చూపించినట్లు (బడ్జటు వివరాల్లోకి వెళ్ళినప్పుడు సావకాశంగా చెబుతాను.) ఇరువది అయిదువేల రూపాయిలు turn-over వున్నటువంటి హోటలువాళ్లు కూడా పన్ను కట్టుకోవాలి: సేల్సుటాక్సును కూడా రేపటినుంచి చీటీలుపెట్టి పన్నెండు అణాలు యిచ్చి భోజనం చేసినటువంటి వాళ్ళమీద యింకో రెండు అణాలు పన్ను వేసినట్లయితే యిది ఎంతచక్కగా వుంటుందో ఆలోచించండి. అందుచేత ప్రజలకు సంబంధించిన వాటన్నింటి మీదా ఏదో ఒక రకంగా పన్ను యుంటూనే వున్నది. పన్నులు యిచ్చుకో గలిగిన వాళ్లు చాలామంది తప్పించుకుంటున్నారు. ప్రజలమీద

14th July 1955] [Sri P. Sundarayya]

నుంచి వాటిని వసూలు చేస్తున్నారు. చెల్లించడం లేదంటున్నారు మన కాంగ్రెసు శాసనసభ్యులు. దీని నుంచి ప్రజలు బయట పడేదానికి మార్గము ఏమిటి. మా వుద్దేశ్యము సింగిల్ పాయింటు పన్ను వేసి ఒక్క పెద్దహోల్ సేల్ డీలర్సు దగ్గరనుంచే దానిని వసూలు చేయమని. వాళ్ళమీదనే ఖచ్చితంగా అమలు జరిపే దానికి తగిన యత్నాన్ని వేయవచ్చు. అప్పుడు మనకు ఎక్కువ స్టాఫ్ అవసరం వుండదు. మొదట నుంచి చివరవరకు పరీక్ష చేసుకొని పోయేదానికంటే ఆవిధంగా సింగిలు పాయింటు టాక్సు వేయాల్సి వుంటుంది. దాని వల్లనే మన ప్రభుత్వానికి వున్నటువంటి లోటు అంతా తీరుతుందని అనుకోను. ఎందుకు అంటే సేల్సుటాక్సులో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వము అనేక భాగాలు తీసుకున్నది. యింకా కొన్ని తీసుకోనబోతున్నది. వివిధరాష్ట్రాల మధ్యన ఈవిధంగా జరిగే వర్తకము విషయంలో ఒకచట్టముచేసి దానిని పార్లమెంటులో ప్యాసుచేసి యీ పన్నులు అన్నియు యూనిఫారముగా వుండేట్లు చేయబోతోంది. ఆవిధంగా క్రమేణా రాష్ట్రప్రభుత్వాల ఆదాయానికి కామధేనువు అని చెప్పబడిన యిది కూడా వట్టిపోయేట్టుగా వుంది. కేంద్ర ప్రభుత్వం పన్నులన్నీ తామే వసూలు చేసుకుంటుంటా, చేసుకోనివ్వండి. మనకు రావలసినది మనకు వస్తే మాకు ఏవిధమైనా అభ్యంతరమూ లేదు. అయితే అప్పుడు రాష్ట్ర పరిపాలన అనేది మన జిల్లాబోర్డులు, గ్రామ పంచాయితీల పాలనక్రిందనే తయారవుతుంది, తప్పితే అంతకన్న ఏమి లేదు.

ఇంతవరకు ఆదాయము గురించి మాట్లాడియున్నాను. ఇక ఖర్చులగురించి చూద్దాము. ప్రభుత్వము తాను పెట్టే ఖర్చు ఏరీతిగా యుంచో కొన్ని లెక్కలు యిచ్చింది. ప్రభుత్వ నిర్వాహణకోసం 12½ కోట్లు మనము ఖర్చు చేస్తున్నాము. ఆదాయము 22 కోట్లు. పెట్టుబడి ఖర్చులగురించి నేను చెప్పడము లేదు. మామూలుగా చేసేఖర్చు చూచుకున్నట్లయితే 12½ కోట్లు. ప్రభుత్వ నిర్వాహణకోసం ఖర్చు పెడుతున్నారు. కొందరు జిల్లా హెడ్సుక్రింద, జిల్లా యడ్మినిస్ట్రేషను క్రింద - దాదాపు ఒకకోటి ఎనుబదిలక్షల రూపాయిలు వివిధ అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చు పెట్టేదాన్ని తీసివేసి కొన్ని ప్రభుత్వ నిర్వాహణకు సంబంధించిన దానితో కలిపి-లెక్కలు చూసినట్లయితే 12½ కోట్లు వుందని తెలుస్తోంది. ఆర్థికాభివృద్ధికి, అంటే వ్యవసాయము, పరిశ్రమలు, కోఆపరేషను, వెటర్నరీ శాఖలన్నీ చూసుకున్నప్పుడు 6 కోట్లు ఖర్చు పెట్టుతున్నాము. విద్య, వైద్యము వంటి వాటిమీద ఆరున్నరకోట్లు బడ్జటులో కేటాయించినాము. పెట్టుబడి ఖర్చులు, capital expenses, కూడా తీసుకొని చూచినట్లయితే ఇరువదికోట్లు ఆర్థికాభివృద్ధికి, అంటే యిరిగేషను ప్రాజెక్టులు, పరిశ్రమలక్రింద ఇరువదికోట్లు ఖర్చు పెట్టుతున్నాము.

[Sri P. Sundarayya] [14th July 1955

పం(డెండున్నరకోట్ల రూపాయలు ఒక్క ప్రభుత్వ నిర్వహణకోసం ఖర్చు పెట్టుతున్నాము. విద్య, వైద్యమునకు ఏడున్నరకోట్లు ఖర్చుపెట్టుతున్నాము. మన ఆదాయాన్నిబట్టి చూచినట్లయితే ప్రభుత్వ నిర్వహణకోసం సగానికి సగము ఖర్చు పెట్టుతున్నాము. ఇరిగేషను, వ్యవసాయము, పరిశ్రమలు కోసం నూటికి యిరువది అయిదు పాళ్లు మనము ఖర్చు పెట్టుతున్నాము. విద్యా వైద్యమునకు నూటికి యిరువది పాళ్లు ఖర్చు పెట్టుతున్నాము. మన దేశ రక్షణ నిమిత్తం మనకు సైనిక ఖర్చు లేదు. మనకు వచ్చే డబ్బులో సగము ప్రభుత్వ నిర్వహణకోసం ఖర్చు పెట్టినట్లయితే చాలాడబ్బు ఖర్చు అయిపోతుంది. మొత్తం ఖర్చులో విద్యకు వైద్యమునకు నూటికి యిరువది, చొప్పున, అర్థికాభివృద్ధికి 100 కి 50 చొప్పున, ప్రభుత్వ నిర్వహణకోసం 100 కి 30 చొప్పున అవుతున్నది. అభివృద్ధికొఱకు ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ కట్టుతున్నాము. మనము ఏరీతిగా ఖర్చుపెట్టుచున్నాము? మన department ల ద్వారా ఖర్చు పెట్టిస్తున్నామా? డిపార్టుమెంటులే పనులుచేస్తున్నారా అంటే లేదు. టెండర్లు పిలుస్తున్నారు. కాంట్రాక్టులను పిలుస్తున్నారు. ఉదయం ఒక ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారు రు. 9,500 లకు మన డిపార్టుమెంటు చేసేపనిని ఇంకొకరు 100 కి 40 రూ॥లు అదనంగా అడిగారని చెప్పారు. ఏపని అయినా తక్కువగా అవడానికి డిపార్టుమెంటే సక్రమంగా జాగ్రత్తగా చేస్తె పని అవుతుంది. Department లో జరిగే గందరగోళము గురించి తరువాత చెబుతాను. అభివృద్ధికరమైనపనులు అన్నియుకూడా, అభివృద్ధికొఱకుచేసే కార్యక్రమములన్నియుగూడా ప్రభుత్వయంత్రమే నిర్వహిస్తారని అనుకోడము పొరపాటు. మన ప్రభుత్వము డబ్బువాళ్లకు యివ్వడము, వాళ్లు ఒకపని నిర్వహిస్తే అదంతా తాముచేసినట్లు చెప్పుకోవడముక్రింద తయారవుతోంది. ప్రభుత్వయంత్రం క్రింద దానిని నేను లెక్క చేయడంలేదు. మనము అభివృద్ధికొఱకు ఒకపని చేస్తున్నప్పుడు ఏరీతిగా చేసినా 100 కి 30 పాళ్లు అదనం కావడం చాలా హెచ్చు అనుకుంటాను. ఏ పరిస్థితులలో పనులు జరుగుచున్నది గమనించండి. చిన్నచిన్న వుద్యోగస్థులకు జీతాలు హెచ్చు చేయమని కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ చెబుతూనే యున్నది. పైగా ప్రభుత్వం ఖర్చులు ఎక్కువ కాగూడదు అంటారు, అంటే వుద్యోగాల్లో వున్నవాళ్లంతా వూడబెరికేయమంటారా? అనవచ్చు. దానికి మేము వ్యతిరేకమే. ప్రభుత్వయంత్ర నిర్వహణ ఎట్లా తగ్గుతుందనేదానికి ఒకటేమార్గము యున్నది. ఈ యంత్రంలోని వారికి వుత్సాహం కనబరచి ఈరోజు సాగిస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమము లన్నింటినీకూడా ఎక్కువలాభాలు అర్జించే కంట్రాక్టర్లకు వదిలివేయకుండనే ఈ యంత్రముచేతనే

ప్రజోపయోగకరమైనటువంటి పనులు సాగించడానికి మార్గాలు ఏమిటి? ఎంతవరకు సాధించాలి అని ప్రభుత్వం ఆలోచించాలి.

యీ ప్రభుత్వోద్యోగులలో ఉత్సాహము రావాలని తలచినప్పుడు ముఖ్యముగా N. G. O. లకు వాళ్ళకుటుంబపోషణకు తగినంతగా జీతము యివ్వనిదాడు ఇవన్నీ సాధ్యముఅవుతాయని నేను అనుకోను. అయితే మార్గము ఏమిటి? దానికి నేను చెప్పగల్గింది అంతాకూడాచెప్పాను. ముందు పెద్ద ఉద్యోగస్తుల జీతాలుతగ్గించాలి. అయితే పెద్ద ఉద్యోగస్తుల జీతాలుతగ్గిస్తే చిన్న ఉద్యోగస్తులకు జీతాలు సరిపోయేటట్లు పెంచడానికి వీలుఉంటుందా అంటే ఢిల్లీపార్లమెంటులో దేశముఖ్ గారు ఒక పర్యాయము యీ విధముగా లెక్కలువేసి అడిగితే పెద్ద ఉద్యోగస్తుల జీతాలుతగ్గించి నందువల్ల మిగిలేసొమ్మును చిన్న ఉద్యోగస్తుల జీతాలు పెంచుటకు వినియోగిస్తే వాళ్ళకు నెలకు రు 2-0-0 లో లేక 3, 4 రూపాయలుకన్న ఎక్కువరాదు అన్నారు కాబట్టి భరించగలిగే వాళ్ళమీద అదనముగా పన్నువేయాలని కోరుతున్నాను. ఈరోజు ఈ బేధాలు (చిన్న ఉద్యోగస్తునికి పెద్ద ఉద్యోగస్తునికి ఉన్న బేధము) ఎన్నోవిధాల అసందర్భముగా ఉన్నవి. కాబట్టి ఎంతో పెద్ద తేడాలుఉన్నప్పుడు వారు ఉత్సాహముగా పనిచేయడానికి వీలుండదు. ఒకమూల తినేతిండికి చాలక, ఇంటిఅద్దెకుచాలక, యమయాతనలు పడుతూఉంటే ఏ కొద్దిమందో (పెద్ద ఉద్యోగస్తులు) వేలతో సుఖముగా కాలయాపన చేస్తూఉంటే అందరూకూడా ఉత్సాహముగా పనిచేయాలంటే సాధ్యముకాదు. ఈ విషయంలో నేను కొన్ని లెక్కలు మీముందు పెడతాను. ప్రస్తుతపు బడ్జెటు వివరములను చూచినట్లయితే ఏయే డిపార్టుమెంటులో ఎంతెంతమంది offiers ఉండేది, ఎంతెంతమంది గుమాస్తాలు ఉండేది, ఎంతెంతమంది బంట్రోతులు ఉండేది లెక్కలువేసి చూపారు. ఇంకా వివరములు కావాలి. వాటి నన్నింటిని tabular form లో వేయడానికి సావకాశంలేదు. కనుక వేయలేదు. ప్రభుత్వాన్ని తయారుచేసి యివ్వమనిచెప్పితే చేస్తామనిచెప్పారు. బంట్రోతును చూచినట్లయితే 18 రూ॥నుంచి రు. 20/ వరకు basicpay. మరొక రు. 15 నుంచి 19 వరకు dearness allowance, ప్రయాణమునకు బేటా రు. 0-12-0 లు మైలుకు రు 0-3-0 చొ॥న road charges ఈవిధముగాఉన్నది. అయితే ఈమధ్యనున్నవాళ్ళను వదిలేద్దాము. Lower division clerk, typist లకు రు. 40 నుంచి 90లు జీతము, రు 22లు dearness allowance, అన్నీ కలుపుకొని 25, సం॥లు పనిచేస్తే retire అయ్యేటప్పటికి వచ్చేది D. A. తోకూడా రు 112 లు. ఇదేరకంగా Upper division cler కుసంగతికూడాఉంది.వీళ్లకు రు100/ రు125లో వస్తూఉంటే మనప్రభుత్వ కార్యదర్శులు ఎంత తీసుకుంటున్నారు. రు. 3000 లు

[Sri P. Sundarayya] [14th July 1955

కంటె ఎక్కువ తీసుకొనే ఉద్యోగస్థులు నాకు తెలిసినంతవరకు ముగ్గురు లేక 5 గురు మాత్రమే ఉన్నారు. మిగిలినవాళ్లు రు 2000 లకు మించి ఎంతమందిఉన్నారో నేను లెక్కలు వేయలేకపోయాను. నేను చెప్పేది, Dearness allowance తో కూడా రు 35ల నుండి రు 50 ల వరకు ఒక బంట్రోతుకు యిస్తూన్నప్పుడు ఒక్క గుమాస్తాకు రు 67 నుంచి 110 వరకు ఇస్తున్నప్పుడు ఒక కార్యదర్శికి రు 2000 లు ఎలాయిస్తా న్నారు అని. అనగా 60 రెట్లు ఎక్కువఇస్తూన్నారు. అట్లా ఒక Departmental Head కు బంట్రోతుకన్న 60 రెట్లు ఇవ్వడానికి అవసరమేముంది. 30 రెట్లు పెట్టుకోండి. నేనుచెప్పేది 20 రెట్లకన్న ఎక్కువ అవుసరములేదు అని. యీ రోజు మన స్థితినిచూస్తే 10 ట్లకన్నా రెఎక్కువ అవుసరములేదు. మన ఆదాయము పెరిగితే 20 రెట్లు చేయవచ్చు. లేదా యీ రోజువరకు 60 రెట్లు అనుభవిస్తున్నారు కాబట్టి 30 రెట్లకు తగ్గిస్తాము అంటారా, అంతవరకైనా చేయండి. ఆ రీతిని తగ్గించ డానికి ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తోందా? కార్యదర్శులసంగతి చూద్దాము. వెంటనే తగ్గిస్తే వాళ్లు తిరుగుబాటు చేస్తారేమో, సరిగా పనిచేయరేమో, అనేక చిక్కులు వస్తాయేమోఅని అనుకుంటే, మనమంత్రులను తీసుకోండి. కాంగ్రెసు వాళ్లు జైళ్ళకువెళ్ళేరు. ప్రజలకు సేవచేయాలని అధికారానికి వచ్చారు. వారికి ఖర్చు అయ్యేదిఎంత? Personal staff ఖర్చులు, telephone ఖర్చులు మినహాయించి మిగిలింది తీసి, 8 మంది మంత్రులున్నారంటే దానిని 12 నెలలకు భాగించినట్లయితే, ప్రయాణాపుఖర్చులు, వారి ఇతర allowance లు పోను నెలకు రు 3000/ లు అవుతున్నది. అయితే మంత్రులు తిరుగవలసినదే. తప్పకుండా తిరగాలి. అది వారివిధి. ఏమైనా రు 3000/ ఇస్తున్నప్పుడు దాని అర్థము బంట్రోతుల కంటే 90 రెట్లు ఎక్కువ కాదా? అందుచేత రు 35/ నుంచి 50/ వరకు బంట్రోతులకు గుమాస్తాకు రు 110/25 సంllలు పనిచేసిన తరువాత యివ్వడంవల్ల వారు యిబ్బందులు పడుతున్నప్పుడు, అదేవిధంగా ఉపాధ్యా యులు అవస్థపడుచున్నప్పుడు, మంత్రి రు 3000/ లు తీసుకుంటున్నారు. దానితో మహాసుఖము అనుభవిస్తున్నారు, అనిగాని మహాభోగలాలసము అనుభవిస్తున్నారు అని గాని చెప్పడములేదు. కాని ఇంకొక విషయము. రు 35/ నుంచి రు 50/ లు కన్న యివ్వలేము అని చెప్పాము. 90 రెట్లు ఎక్కువ తీసుకోవడము ఏ రీతిగా సమర్థ నీయము. ఆరీతిగా ఇతరులను ఉత్సాహపరచేందుకు, 'కష్టపడి పనిచేయండి మనము నూతనసమాజాన్ని నిర్మిస్తాము' అని చెప్పితే ఎవరు serious గా ఆలోచించడానికి వీలుంటుంది. మన గవర్నరు గారి విషయంచూస్తే, వారి రాజభవనము కోసము, repairs కోసము, మరమ్మతులకోసము యీ మూడేండ్లలో 12 లక్షలు ఖర్చుపెట్టారు. యింకా current account లో ఎంతదానికోసము ఖర్చు పెట్టుదురో తెలుసుకోవడముకకు time పట్టుతుంది. వారియొక్క Secretariatను

తీసివేసి కేవలం వారికి సంబంధించిన ప్రయాణాలు, saloons వంటి వాటి కోసము మరొక 7 లక్షలు, యీ 2½ సం॥ లలో ఖర్చు పెట్టడం జరిగింది. మొదటి సంవత్సరము క్రొత్తగా వచ్చారు. కాబట్టి repair చేసుకో వలసివచ్చింది. ఆ సంవత్సరము తీసివేసి గత సంవత్సరము యీసంవత్సరము చూచినా నెలకు రు. 20,000 లు ఖర్చు అవుతోంది. అయితే ఇదిఅంతా గవర్నరు జేబులో వేసుకున్నారని కాదు. బ్రిటిష్ ప్రభుత్వము కాలములో 12½ లక్షలు ఖర్చుపెట్టే వాళ్ళము, ఇప్పుడు 12½ లక్షలనుంచి 2½ లక్షలకు తగ్గించాము అని చెప్పవచ్చు. కాని 35 రూపాయలు బంట్రోతుకు, 20 వేలు గవర్నరుకు ఖర్చుపెట్టడము ఏరీతిగా సబబో ఆలోచించండి. 10 లక్షలు తగ్గించినా దానితో మన బడ్జెటు లోటు పూడుతుంది అని కాదు. ఇంత పెద్ద వ్యత్యాసాలు పెట్టారని మాత్రమే నాభావము. పోనీ గవర్నరు గారు మన ముఖ్యమంత్రిగారి కంటే ఎక్కువ బాధ్యతలు వహిస్తున్నారా ? లేదు. వీరిపనంతా మన ముఖ్యమంత్రిగారు చెప్పితే క్రింద సంతకాలు పెట్టడమే. కాకపోతే అతిథులు వచ్చినప్పుడు మన హోదాను చూపించడానికి ఒక చిహ్నంగా పెట్టుకున్నాము. కాబట్టి ఆ చిహ్నమునకు మన ప్రజలకు తిండిలేనపుడు యీ రీతిగా నెలకు రు. 20,000 ఖర్చుపెట్టడం ఏరీతిగా సమర్థనీయమో ఆలోచించండి ? తరువాత యీ సందర్భములోనే కొంతమంది రాజధానికోసము 70 లక్షలు ఖర్చు పెట్టాము, temporary capital కు ఇంతఖర్చు పెట్టాము, మరల విశాలాంధ్ర వచ్చినప్పుడు మళ్ళీ అక్కడకు వెళ్ళవలసి వచ్చినప్పుడు ఇదిఅంతా దండుగకాదా ! అని చెప్పాచున్నారు. రాజధానిలో ఒకకోటి డెబ్బదిలక్షలు ఖర్చుపెట్టాము. ఇక B type quarters చూస్తే 2 గదులతో ఒక పెరడుతో ఉండే ఇంటికి రు. 7500 ఖర్చుపెడితే Legislators Hostel లో గది ఒకటింటికి 10 వేలు ఖర్చుపెట్టాము. ఇట్లా చేసినప్పటికి ఇష్టమున్నా లేకపోయిన అందులో ఇద్దరు ఉండవలసినదే. చదువుకో వలసి వచ్చినప్పుడు ఒకరి ఇష్టము నచ్చినప్పుడు ఇంకొకరు జదువుకోవాలి లేదా ఇద్దరూ బాతాఖానీలోకి దిగాలి. రాజధానికోసము 1 కోటి 70 లక్షలు అనవసరముగా ఖర్చు పెట్టామని నేను చెప్పడము లేదు.

రాజదానికోసం ఒకకోటి డెబ్బదిలక్షలు ఖర్చుపెట్టి అనవసరముగా పాడు చేశాము అనే విమర్శలతో నేను ఏమాత్రం యేకీభవించడం లేదు. ఈసొమ్ము ఇంకొక రకంగా ఖర్చుపెట్టేవాళ్లము. కర్నూలులో నాలుగుకోట్లే ఖర్చుపెట్టు దాము, 3 కోట్లే ఖర్చుపెట్టుదాము అంటే, ఖర్చుపెట్టటానికి మనవద్ద డబ్బులేదు. ఢిల్లీప్రభుత్వంనుంచి తెచ్చుకుందాము అంటే తెచ్చుకుని అది ఖర్చుపెట్టినతరువాత ఎక్కడికి పోదాము? మనం యీరోజుకాకపోయినా, విశాలాంధ్రకు ఎప్పటికైనా

[Sri P. Sundarayya] [14th July 1955

సాధించగలం. తప్పకుండా విశాలాంధ్ర సాధించి హైదరాబాదుకే వెళ్లుతాము. వెళ్లితే మహబూబ్‌నగర్ జిల్లా ఒక విశ్వవిద్యాలయము కేంద్రంగాను, పరిశ్రమ కేంద్రంగానూ అభివృద్ధిచేసుకోకూడదా ? రెండు సంవత్సరాలలో ఒక ప్రధానమైన కేంద్రం చేసుకోవడం కష్టమా ? విశాఖపట్నం ఒక కేంద్రం, రాజమండ్రి, కాకినాడ రెండు కేంద్రాలు, గుంటూరు-విజయవాడ ఒక కేంద్రం, తిరుపతి ఒక కేంద్రం, అనంతపురం ఒక కేంద్రంగా అభివృద్ధి చెందుతూవున్నవి. వరంగల్ యింకొక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నది. ఈరకంగా సర్వసమగ్రంగా చూచుకున్నప్పుడు ఒకదానికి ముందుగాను యింకొకదానికి వెనుకగాను కొన్నికోట్లు ఖర్చుపెట్టినంత మాత్రంచేత మునిగిపోయింది ఏమీలేదు. అందుచేత మనము స్థానికంగా ఖర్చుపెట్టే రీతిగా కాకుండా యిక్కడ ఎక్కువగా ఖర్చుపెట్టుతున్నారు, దుబారాచేస్తున్నారు అనే విమర్శలు అందరూ తగ్గించుకుని ప్రజల దృష్టిలో దీని చూచినప్పుడు అది మెరుగుగా వుంటుందిగాని, యీరీతిగా ఒకకోటి డెబ్బదిలక్షలు యిక్కడ కర్నూలులో ఖర్చుచేశారు, రేపు యిక్కడనుంచి పీఠము ఎత్తివేసికునిపోతాము అంటే యిక్కడ డబ్బు దుబారాచేశాము అని విమర్శించడం చాలా పొరబాటు విమర్శ అవుతుందని నేను చెప్పవలసి వుంటుంది.

ప్రభుత్వపు ఖర్చులను గురించి general గా చెప్పినతరువాత, ఆర్థికాభివృద్ధిని గురించి తీసుకుందాము. ముందు ప్రాజెక్టులు తీసుకుందాము. నందికొండ సాధించి నందుకు, అది ఎంత కష్టతరమైన సమస్య అయినప్పటికినీ, ఆంధ్రప్రజానీకం అంతా, అంటే రాయలసీమప్రజలు, కోస్తాజిల్లాలవారు, అందరూచేరి, ఒక బ్రహ్మాండమైన ఆందోళన చేయడమువల్ల సాధించగలిగామనుగాని, లేకపోతే ఏఒక్క పార్టియో, యేఒక్క ప్రాంతపు ప్రజలో ఆందోళనచేస్తే వచ్చిందని అనుకోవడం చాలా పొరబాటు. ఎందుకంటే ఢిల్లీలో పార్లమెంటులో, Planning Commission తో అనేకపర్యాయములు మేము చర్చించినప్పుడు, దానికి ఎన్ని అభ్యంతరాలు వచ్చినవో మాకు తెలుసు. అందుచేత మన ఆంధ్రప్రజలు నిజానికి 122 కోట్లు విలువ గల ప్రాజెక్టును సాధించడం చాలా గొప్పసంగతిఅనే చెప్పవచ్చు. దానికి మన మందరము హర్షించవలసివుంటుంది. అయితే దీనిలో ఒకకిటుకు యీ రోజువరకూ వుంటున్నది. దాన్ని గురించి మంత్రివర్గం జాగ్రత్తగా ఆలోచించాలి. తుంగభద్ర ప్రాజెక్టుకట్టేటప్పుడు మొదటి phase క్రింద దిగువకాలువతో సంతృప్తిపడడం అయింది. ఎందుకంటే, తూములు కట్టినట్లైతే, ఎగువకాలువ ఎప్పటికైనా వస్తుందని అన్నారు. కాని మొదటికాలువ పూర్తిఅయ్యేటప్పటికి, కొన్ని ఆటంకాలు, సంప్రదింపులు, డబ్బువిషయాలు, అనేకములు వస్తూవున్నవి. మొదటి Phase లో మాత్రం దాన్ని శాంక్షన్ చేయించుకొని రెండవదానిలో మరల

మొదలుపెట్టవలసివస్తే, రెడ్డివచ్చి మొదలాడిన సంగతిగా అవుతుంది. అందుచేత ఆరీతిగా కాకుండా మొదటి Phase, రెండవ Phase అన్నిటినికలిపి ఆ స్కీము అంతా ఒకేసారి శాంక్షను చేయించుకోవాలి. 15 ఏండ్లు పడుతుందో, పదిఏండ్లు పడుతుందో అది మనశక్తినిబట్టి, ప్రజల సహకారాన్నిబట్టి మనము తెలుసుకోవాలి. అంతేకాని యీనాడు మున్నేరువరకు అక్కడఅని, మునివరకూ ఇక్కడనిచెప్పి, అంతవరకేతెచ్చి, తరువాత యిటు పెన్నవరకూగాని, అటు తమ్మిలేరుదాకాఅని చెప్పటం అవుతున్నది. ఈ సందర్భములో గత పర్యాయము యీ నందికొండ ప్రాజెక్టును గురించి ఎప్పుడో వెనుకబడిన పథకాలువేసి అందరిని పొరబాటు మార్గంలో మీరుపెట్టి అనవసరచర్చలకు దారితీస్తున్నారు. అది హైదరాబాదు ఆంధ్రప్రభుత్వముకలిసి పంపిననివేదిక. దాని తరువాత technical ప్రణాళికల మీద కేంద్రప్రభుత్వము కొన్ని సూచనలుచేసింది. దానితరువాత తమ్మిలేరుదాకా తీసుకొని పొయ్యేదానికి పులిచింతలలోవున్న ప్రాంతం సాగుచేయడానికి వారు అంగీకరించారు అని అప్పుడు నేను అనుకున్నాను. దానిలో మొదటనే కొన్ని పాతపథకాలు విషయము తీసుకొనివచ్చి యింతవరకే నీరు వస్తుందని చెప్పడం ఎందుకో అర్థంకాకుండావున్నది. ఆ విషయాలు అన్నిటినీ గురించి వివరాలలోకి తరువాత పోవచ్చు. ఇదేరీతిగా తుంగభద్ర ఎగువకాలవనుగురించి యింకా కొంత సాధించవలసివుంది. సంజీవరెడ్డిగారు కేంద్రమంత్రివర్గము, ప్లానింగు కమిషను-వారందరు దానికి చాలా సుముఖంగావున్నారని చెప్పినందుకు నాకు చాలా సంతోషం. ఎందుకంటే దానికి అభ్యంతరాలు చాలా వున్నవి. అవి చాలా చెబుతూ వచ్చారు. అనేకపర్యాయములు దానిమీద వాగ్వివాదాలు మేము చేయవలసివచ్చింది. తుంగభద్ర ఎగువకాలవను సాధించగలిగినప్పుడు ఆంధ్ర ప్రజానీకానికి, అన్ని పార్టీలవారికి నేను విజ్ఞప్తిచేసేది యేమిటంటే, మిగిలిన ప్రాజెక్టులతోపోల్చి యిది గూడా ఒక ప్రాజెక్టుఅని దీన్ని చూడకండి. దీనివల్ల ఎన్ని ఎక్కువపంటలు పండు తాయి అనేసమస్యకాదు. ఒకపర్యాయము 1953 సంవత్సరములో రాయలసీమలో కరువు ప్రబలంగా వున్నప్పుడు, మేము అక్కడికి వెళ్ళిచూడడం తటస్థించింది. అప్పుడు అక్కడ పరిస్థితులు ఎట్లావున్నవిఅంటే, త్రాగేదానికి నీరులేదు. నూరు, నూటయాభై అడుగులలోతున బావులుత్రవ్వి చూచినాగూడా నీరు కనబడదు. మిలిటరీవచ్చింది. బావులు త్రవ్వారు, ఎంతలోతుత్రవ్వినా నీరుబడలేదు. ఈ రోజున మీరు విద్యుచ్ఛక్తియిచ్చారు. బావులలో నీరులేకపోతే విద్యుచ్ఛక్తి ఎంత యిచ్చినా, అది యేమిప్రయోజనము ? త్రాగేదానికి నీరులేదు. స్నానానికి నీరు లేదు. పశువులకా నీరులేదు. విద్యుచ్ఛక్తి వచ్చిందంటే భావులలో నీరు లేనప్పుడు నీరు దొరకనప్పుడు దానితో వ్యవసాయానికి ప్రయోజనము లేదంటే, పరిశ్రమలైనా

[Sri P. Sundarayya] [14th July 1955

పెట్టించండి అప్పుడు యీ వ్యవసాయమైనా మానివేస్తాం. పరిశ్రమలు పెట్టినట్లైతే దానిలో కూలిఅయినా చేసుకుంటాం, అయితే, దానికైనా నీరు కావలసివుంటుంది గదా. అందుచేత ఏపనికైనా నీరు అవసరంగనుక తుంగభద్ర ఎగువకాలవ ఆ ప్రాంతానికి, ఏవైపుభూములుకూడా తడవకుండా వెళ్ళినాసరే, బావులలోకి నీరువచ్చివుంటుంది. అందుచేత దీనికి ఎన్నిఅభ్యంతరాలున్నప్పటికినీ, అక్కడవున్న 2,50 లక్షల ప్రజలు కాకపోయినా 30 లక్షలుఅయినా ఆ రెండుజిల్లాలలో వుండే వారికి వుపయోగంగావుంటుంది. 30 లక్షలు ప్రజలంటే, తక్కువేమీకాదు. కనీసము త్రాగేదానికైనా వారికి నీరువుంటుంది. స్నానానికైనా నీరులేని పరిస్థితులలో ఆ కాలువయొక్క ప్రాముఖ్యత చెప్పవలసిన అవసరంలేదు. ఆ తాలూకాకు పోటీగా అక్కడ కట్టుతున్నారేమి, మా తాలూకాలో ఎందుకు కట్టరు, అని ప్రశ్నలు మొదలు పెట్టుతారు. అదేవిధంగా మనము వంశధార ప్రాజెక్టును గురించి ఆందోళన చేస్తున్నాము. అయితే అది రాయలసీమ లాంటి ప్రదేశముకాదని నేను నిర్మొఖమాటంగా చెబుతున్నాను. అంటే వంశధారకు ఆందోళన తగ్గించమనికాదు. దాన్నిగురించి యిదివరకే విజ్ఞప్తులు పంపించాము. దానిలోగూడా యీమూడు జిల్లా ప్రధాన ప్రాజెక్టుల క్రింద తీసుకొని శాంక్షను చేయించమని మొదటినుంచి కోరుతు నేవున్నాము. దీన్నిగూడా సాధిస్తాము. దీనితోబాటు మైనరు యిరిగేషన్ ప్రాజెక్టులు యిదివరకే శాంక్షను అయినవి. దానితోబాటు కొన్ని మురుగుకాలవలుకూడా త్రవ్వించడము అవసరము. బ్రహ్మాండమైన వరదలు వచ్చినప్పటికినీ, బుడమేరు, అదేమాదిరిగా తమ్మిలేరు, కొల్లేరు, వీటి అన్నింటిలోకి వరదులు వచ్చి సస్యశామలంగా వుండే పైర్లనన్నింటినీ ముంచివేసే సరికి పంటలు పండించే రైతుకు ఎంతో బాధకరంగా వుంటుంది. అందుచేత వాటినిగురించికూడా రెండవ పంచవర్ష ప్రణాళికలో నీటి ముంపు నివారణ స్కీములు సాధించటానికి ప్రభుత్వం పూనుకుంటే, దాన్ని అందరమూకలసి సాధిస్తామని అంటున్నారు. దీనితోబాటు విశాఖపట్నం జిల్లాలో యిదివరకు జమీందారీ ప్రాంతాలుగావున్నచోట్లలో అక్కడక్కడ చిన్న చిన్న చెరువులు చాలావున్నవి. ఆ చెరువులన్నీ మరమ్మతులు లేకుండాయున్నవి. ఈమరమ్మతులు, తరువాత ఎప్పుడో చేస్తామని ప్రభుత్వం చెబితేకాదు. ప్రభుత్వం శ్రద్ధ వహించి యీ చెరువుల మరమ్మతులు, యింకా యితర చిన్న చిన్న ప్రాజెక్టులు వెంటనే కట్టించటానికి ప్రయత్నించాల్సివుంది. జమీందారీలు తీసుకున్నామని సంతోషిస్తే కాదు. అక్కడ నివాసముగావున్న పేద ప్రజలకు యీచెరువులే ఆధారము. అందుచేత ప్రభుత్వము యీ చెరువులను త్వరలో మరమ్మతు చేయించాల్సివున్నది. [illegible] ఎన్నో విషయాలు వున్నవి. గోదావరి డెల్టా సంగతి నేను యింకా

చెప్పలేదు. సోమశిలను సంగతికూడా చెప్పనేలేదు. మన ఆంధ్రరాష్ట్రం, విశాలాంధ్ర సస్యశ్యామలంగా వుండాలంటే ఈ పన్నులన్నీ సాధించాలి. గోదావరి నదిపై కృష్ణాపురం, ఇంచంపల్లి ప్రోజెక్టులు పోలవరం barrage నిర్మించి గోదావరి నీటిని మనం సక్రమంగా వుపయోగించుకోవలసి వుంటుంది. అదేరీతిగా మనకు యింకనూ రావలసినవి సిద్దేశ్వరం, సోమశిల వున్నవి. సోమశిలతో సిద్దేశ్వరంను ముడిపెట్టివున్నట్లయితే అది ఎందువల్ల ఆవిధంగా ముడిపెట్టబడిందో, దానికి కారణము ఏమిటో నాకు మాత్రము అర్థము కావడములేదు. సోమశిల రావలసిందే. సిద్దేశ్వరంరావలసిందే. రెండూ రావలసినవే. ఇవి అన్నీగూడ మనము సాధించుకోవలసినవే. కాని వీటికి priority మాత్రం వుండాలి. అంటే ఏదిముందు, ఏది వెనుక అనేది చూడాలి. అందుచేత ఒక స్థానిక తత్వాలతో కాకుండా, మొత్తం ఆంధ్రదేశం అభివృద్ధిని, ఆంధ్ర ప్రజలందరి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మనము వీటిని ముందుకు తీసుకొనిరావాలి. అంతేకాని స్థానిక తత్వాలను రెచ్చగొట్టినట్లయితే, యివి ఎవ్వరికీకూడా రాకుండాపోయే పరిస్థితులు, అవకాశాలు ఏర్పడవచ్చు. అయితే సోమశిల వచ్చినప్పుడు, సోమశిలకు పెద్ద reservoir కట్టమనికాదు. దీనిక్రింద ఒక barrage కట్టి, వచ్చేనీటిని సక్రమంగా వినియోగించటానికి యీరోజునుంచి నందికొండలో దాన్ని ఒక భాగముగా తీసుకొని దీన్ని వెనువెంటనే పూర్తి చేయించటానికి ఆందోళనచేస్తే, రేపునందికొండ వచ్చేసరికి ఆ కాలవనీటిని క్రిందకు తీసుకొని పోవటానికి అవకాశము వుంటుంది. కాబట్టి, అవిధంగా చేయాలేగాని, ఎక్కడికక్కడే నెల్లూరు జిల్లా వారు సోమశిలకావాలని, కడప జిల్లావారు గండికోట కావాలని కర్నూలు జిల్లా వారు సిద్దేశ్వరం అని, అనంతపురంవారు, మేము మాకాలవను మాజిల్లాలోనే ఆపు చేసుకుంటాము అని, యీవిధంగా ఎక్కడివారు అక్కడ, వారికి వుపయోగపడే విధముగా మాట్లాడుతూవుంటే, చివరకు, ఏదీగూడా రాకుండాపోయే పరిస్థతుల లోకివచ్చి, అసలు ఆంధ్రదేశం అభివృద్ధి చెందడమనేది అట్టె అడుగున పడిపోవటానికి మార్గమవుతుందేకాని మరొకటి యేమీకాదు. అందుచేత ఆంధ్రజాతి అనిపించుకునేవారు, మొత్తము ఆంధ్రదేశమువారు విశాలాంధ్ర దృష్టిలో చూచి, వీటికి ప్రాముఖ్యత యివ్వాలని అంటున్నాను.

4-0-0 p. m.

ఇప్పుడు గోదావరినదిపై project కావాలంటే దేనికి ప్రాముఖ్యత ఇస్తాం. కృష్ణాపురందగ్గరకడితే నల్గొండ, వరంగల్లు, కరీంనగరు, మెదకు ఆదిలాబాదు ఈ 5 జిల్లాలకు సంబంధించి 12 లక్షల ఎకరాలకు నీరుపారుతుంది. 50 కోట్లతో అయ్యే ఆ ప్రాజెక్టుకు ప్రాముఖ్యతఇస్తే, ఇప్పుడున్న delta ను కాపాడవచ్చును.

[Sri P. Sundarayya] [14th July 1955

అంతేకాదు. Delta కాపాడాలంటే మన కళావెంకట్రావుగారు మన సంజీవరెడ్డి గారు పునరాలోచించుటకు తయారైనట్లయితే regulator తో సహా road bridge ధవళేశ్వరందగ్గరకడితే కొంతఖర్చుతగ్గివచ్చి అక్కడ వెనువెంటనే దానికి పూనుకున్నట్లుంటుంది. కేంద్రప్రభుత్వం Road bridge కోసం 5 కోట్లు ఇచ్చుటకు తయారుగా ఉన్నది. మరొక 7, 8 కోట్లతో Road regulator కట్టుకొనుటకు వీలుంది. అలా కాకుండా అలమూరువద్ద నే మనం వంతెనకడితే రాజమండ్రీ రావాలన్నా పది మైళ్లు రావాలి. కాకినాడకు పోవాలన్నా 20, 30 మైళ్లు పోవాలి. ముందు ముందు కోటిపల్లి అమలాపురం కలిపివేయవచ్చును. ఎక్విడిక్టు గన్నవరం—నేను గెల్చిన నియోజకవర్గ గన్నవరం కాదు—నుంచి నొడ్డిపట్లవరకూ వంతెన కట్టాలన్నా పది మైళ్ళలో వంతెనఉన్నప్పుడు మళ్ళీ వంతెనకట్టమని అడగడం సాహసమే. ఏప్రభుత్వమైనా ఇవ్వడంగూడా కష్టమే. ఇప్పుడు ధవిళేశ్వరందగ్గర కట్టుకుంటే, రాజమండ్రీ దగ్గరున్నది. కనుక, పారిశ్రామిక అభివృద్ధికి, కోనసీమకు కావలసిన bridge ఒకటి, regulator ఒకటి రెండుకూడా సాధ్యమవుతాయి. కాని కళావెంకట్రావుగారూ, సంజీవరెడ్డిగారూ ఈ సంగతి పునరాలోచిస్తారా? వారు యోచించవలసియుంటుందని మాత్రం మనవిచేస్తున్నాను. వీటితో ఈరీతిగా సమగ్రంగా మన ఆంధ్రదేశం అభివృద్ధి చేసుకొనుటకు వీలుంది.

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇదివరకున్నది పునరాలోచన మొదలుపెడితే Bridge కూడా పోతుంది. (నవ్వు)

SRI P. SUNDARAYYA :—ఇంక పరిశ్రమలవిషయం వచ్చినప్పుడు చిన్న చిన్న పరిశ్రమలు, కొన్ని చక్కెరఫాక్టరీలు కడతామన్నారు. ఒకటి రెండు నూలు మిల్లులుకూడా పెట్టుటకు ప్రయత్నంచేస్తామన్నారు. ఇంకా కొన్ని కుటీరపరిశ్రమలు అభివృద్ధిచేయవచ్చును. ఇవన్నీ చేయవచ్చును. వివరాలలోకి వెళ్లుటకు సావకాశం లేదు. టైము ఐపోతోంది. చెప్పదలచుకున్న విషయాలు చాలా ఉన్నవి అనుకోండి. అందుచేత నేను మంత్రివర్గానికే కాకపోయినా ఆంధ్రప్రజలను దృష్టిలో ఉంచుకొని చెబుతున్నాను. ఈ పరిశ్రమలు కొన్ని అభివృద్ధిచేస్తాంగని ఈ పరిశ్రమలతోపాటు మనతెలంగాణా, ఆంధ్ర - విశాలాంధ్ర States Re-orginization Commission ఇచ్చినా ఇవ్వకపోయినా, ఎప్పటికైనా మనం సాధిస్తాం - అభివృద్ధి చెందాలంటే ఎప్పటికైనా ఉక్కుపరిశ్రమ చాలా అవసరం. కొత్తగూడెం, ప్రాంతంలోఉన్న బొగ్గు ఇనుము ఈ రెండింటినీ ఉపయోగించి అక్కడ ఆంధ్రజాతికి, ఆంధ్రరాష్ట్రింలో బ్రహ్మాండమైన ఉక్కుపరిశ్రమ ఏర్పాటు

చేయుటకు మనం ఇప్పటినుండీ ఆందోళనచేస్తేనే తరువాత నాలుగవ ఉక్కు-ఫాక్టరీ కింద్రైనా మనకు వస్తుంది. అది వచ్చినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి వీలుంటుంది. ఇప్పుడు పరిశ్రమలను గురించి చెప్పాను. ఇంక ఈ పరిశ్రమలలో కార్మికుల స్థితిని గురించి ప్రభుత్వం శ్రద్ధవహించడంలేదు. ఈరోజు ఫాక్టరీ report కనుక చూచినట్లయితే మన ఆంధ్రరాష్ట్రంలో ఫాక్టరీ కూలీలకు ఇచ్చే జీతాలు మామూలుగా un-skilled labour కంటె skilled అనగా కొంచం నైపుణ్యం కలిగినవారికి 1-8-0 దగ్గరనుంచి 2 రూపాయిలవరకూ ఉన్నది. అంటే నెలకు 60 రూపాయలయింది. ఈ రీతిగా ఇంత తక్కువ జీతాలివ్వడమే కాకుండా, తగినటువంటి ఇతర సౌకర్యాలు ఇళ్ల సౌకర్యం, నీటి సదుపాయాలు latrine సౌకర్యాలు ఇటువంటివి కూడా ఏవీలేవని factory report లో యుంది. Factory కార్మికుల స్థితి బాగుచేయనంతకాలం పరిశ్రమలు అభివృద్ధిచేయగలమా అని ప్రశ్నిస్తున్నాను. ఎక్కువ లాభాలు దృష్టిలో పెట్టుకుంటే ఈ పని చేయలేము. Labour Demands వచ్చినపుడు వివరాలు చెప్పటకు వీలుంటుంది. ఇంక వ్యవసాయాభివృద్ధి తీసుకున్నప్పుడు మొత్తం మనం ఖర్చు పెట్టేది అంతా సంవత్సరానికి కోటి రూపాయలు మించదు. దానిలో మేము 2 కోట్లు లేకా కోటి 50 లక్షలైనా ఆంధ్ర రైతాంగానికి వ్యవసాయకూలీలకు, వ్యవసాయ అభివృద్ధిచేశామని అంటే మునుపటికన్న 10 లక్షలు ఎక్కువ ఖర్చుచేస్తున్నాం. కాబట్టి మనగీటురాయి ఏవిధంగా ఉండాలి? ఈ తాలూకా వ్యవసాయ క్షేత్రాలు కానివ్వండి, పశువుల కేంద్రాలు కానివ్వండి ప్రజల అందుబాటులో ఉన్నవా? మేము లెక్కలు వేయడానికి ప్రయత్నం చేశాం. సమయానికి record లు దగ్గరలేవు. కనీసం ఒక తాలూకాకు ఒకటైనా ఉండాలి, కొన్ని కొన్ని స్థలాలలో తాలుకాకు ఒకటి చాలదు. తాలూకాకు రెండు మూడుకూడా పెట్టవలసిన అవసరం ఉన్నది. నెలకొక పర్యాయమైనా వ్యవసాయ క్షేత్రజ్ఞుడుకాని ఈ పశుసంపద • Department Head గాని ప్రతి గ్రామం వెళ్ళి జాగ్రత్తగా రైతాంగానికి వాటికి సంబంధించిన విషయాలు వివరిస్తూ ఉన్నారా? దానికి తగిన సిబ్బంది ఉన్నదా అంటే, లేదు. అందుచేత దానికి కోటి రూపాయిలు ఖర్చుపెట్టి, దానికి కోటి రూపాయిలు ఖర్చుపెడుతున్నామని సంతృప్తిపడి వ్యవసాయాభివృద్ధి చేస్తున్నామనుకునేది పొరపాటు. అందుచేత ఆ దృష్టితో చూచినా అదిసరిగాలేదని చెప్పవలసియుంటుంది. వ్యవసాయం విషయం వచ్చినప్పుడు పశుసంపద, మంచి విత్తనాల సరఫరా ఇనే కాకుండా, భూమిలేని బీద ప్రజానీకానికి భూమి ఇవ్వగల్గుతున్నామా? సంజీవరెడ్డిగారు చెబుతూ ఇక రెండేండ్లలోపల భూమికి గరిష్ట ప్రమాణం తీసుకొవస్తామన్నారు.

THE HON SRI SANJEEVA REDDI :—Public meeting లో నేను కాంగ్రెస్ తరపున చేయవలసిన కర్తవ్యం అనుసరించి చెబుతూయుంటాను. ఇక్కడ Ministers గా మాకు ప్రత్యేకవిధు లున్నాయి.

Sri P. Sundarayya :-మీరు అక్కడొక్కటే చెబుతూయుంటా రుఅనే మాట నేనెరుగుదును. నేను వారికి సూచించేది ఏది మాకు ఉపయోగకరమో అక్కడొకటి, ఇక్కడొకటీ చెప్పడంకాదు. మేముకోరేది త్వరగా భూమికిగరిష్టప్రమాణం నిర్ణయించి హైదరాబాదులో అమలులోకి తెచ్చినట్లు బీద ప్రజానీకానికిసాగుచేసుకోడానికి కాస్తో, కూస్తోఅంటే ఒకపూటయినా తిండితినుటకు కావలసినంతభూమి ఇచ్చుటకుచట్టం అమలుజరుపుటకు పూనుకొన్నప్పుడు నిజమైన వ్యవసాయాభివృద్ధి ఉంటుంది. నందికొండక్రింద ఈ రోజు betterment taxes అనీ, నీటితీరువా అనీ బీదప్రజానీకానికి ఎకరానికి 200, 300 మధ్యవేసి ఇస్తాం వడ్డీ నూటికి 6 రూపాయలచొప్పున వసూలుచేస్తాంఅంటున్నారు. ఇవన్నీచూస్తే ఎకరానికి 75రూపాయలు ప్రతిసంవత్సరం పడుతుంది. ఈ రీతిగా భూమిలేని వ్యవసాయకూలీకి మీరు చెప్పినట్లు నందికొండ ప్రాజెక్టుక్రింద బంజరుతీసుకొని నీరువచ్చినతరువాత నీటి తీరువా వడ్డీకట్టి, betterment వడ్డీకట్టి ఎకరాకు 70 రూపాయలచొప్పున కట్టితే ఏమి తింటాడో ఏమి బాపుకుంటాడో ఆలోచించండి. అంతేకాకుండా మీరు ఈరోజున రాజకీయబాధితులు అనే పేరుతో ఇదివరకు సాగుచేస్తున్న బీదరైతులను తొలగించారు. ఈ రోజు ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు ఇచ్చిన జవాబు ప్రకారం 4400 మంది వ్యవసాయకూలీ ప్రజానీకాన్ని 500 మంది రాజకీయబాధితుల పేరుతో తొలగిస్తున్నారు ఒక్కరొంపేరు ప్రాంతంలోనే. కేవలం ఒక్క కమ్యూనిస్టులనే దృష్టిలోకి తీసుకోకుండా ఈ సమస్య పరిష్కరించండి. ఈరోజు మా వెనుకనున్నవారు, మీరుమంచి పనులుచేస్తే మీ వెనుకకు వస్తారు. మీరు ఇటువంటిపనులు చేస్తాంటే మీ వెనుకఉన్నవారుకూడా మా దగ్గరకువస్తారు. ఇది కమ్యూనిస్టు, కాంగ్రెసు సమస్యక్రింద చిత్రించి రొంపేరు సమస్యనూ, బంజరుసమస్యనూ ఇదంతా రాజకీయ సమస్యగాచేసి బీదప్రజల పొట్టకొట్టవద్దని మరల మనవిచేస్తున్నాను. రాజకీయబాధితులలో కాంగ్రెసులోనే జైలుకు వెళ్ళివచ్చినవారెంటే, వారికి ఆస్తిలేక వారు బాధపడుతూంటే అటువంటివారికి ఇవ్వండి. అందుకు మేము వ్యతిరేకం కాదు. కమ్యూనిస్టుపార్టీవారు ఎవరూ వాటిని కోరపెట్టుకున్న బీద ప్రజానీకం కాంగ్రెసులోనే చాలామంది ఉన్నారు. త్యాగాలు చేసినవారున్నారు, ఆస్తులు పోగొట్టుకున్న వారంతా ఉన్నారు. కాని ఇదివరకే 20 ఎకరాలు, 30 ఎకరాలు మంచి సాగుభూమి ఉన్నవారికే ఇంకో పది ఎకరాలు

14th July 1955] [Sri P. Sundarayya]

ఇస్తే ఏమి లాభం ప్రచ్చుకున్నవారికి లాభమే. అటువంటివారికి ఇంకో 10 ఎకరాలివ్వడం ఏ ప్రభుత్వమైనా అవలంబించవలసినదేనా ? ఇప్పటికైనా మించిపోయిందేమీలేదు. ఈ సమస్య మంత్రివర్గం పునరాలోచించి భూములులేని రాజకీయబాధితులకు, ఉపాధిలేని రాజకీయ బాధితులకు వారు స్వయంగా కష్టపడిచేసుకోడానికి ఇస్తే మాకు అభ్యంతరంలేదు. కాలుకు ఇచ్చేవారికి భూమి ఎందుకు ? వారికి pension ఇవ్వండి, మా కభ్యంతరం లేదు. అంతేకాని బంజరు సాగుచేయుటకు ముందుకువచ్చి కష్టపడి బాగుచేసుకున్న వ్యవసాయకూలీని తొలగించి మేము ఇంకొకరికి ఇస్తామని చెప్పేపద్ధతిమాత్రం అది ఏ ప్రభుత్వమూ చేయవలసినపద్ధతి కాదు. అది కమ్యూనిస్టు సమస్యగా చిత్రించడానికి అక్కడఉన్న బీదప్రజానీకం కమ్యూనిస్టులా ? వారిని అణచివేయడానికి వారి భూములు లాగుకోడానికి పూనుకుంటే మాత్రం అది సమర్థనీయం కాదు. దాన్నిగురించి అవతల పరిణామాలువస్తే అదంతా మళ్ళీ కమ్యూనిస్టు దౌర్జన్యం అని మీరనకండి. ఎందుకంటే ఆ ప్రజలు కమ్యూనిస్టులు కారు. వారు కాంగ్రెసువారైనా మేము వారితరఫున నిలబడి ఎన్నికష్టాలువచ్చినా, ఎన్నినష్టాలువచ్చినా, మేము చేయగలిగినపని, జైలుకు వెళ్ళడమే.

4-30 P. M.

ప్రజలు కాంగ్రెసు వారయినాసరే బీదవారయితే ఎన్నికష్టములు నష్టములు వచ్చినాసరే వారి తరఫునఉంటాము. కాంగ్రెసువారుకూడా గాంధీగారి నాయకత్వములో ఇంగ్లీషు ప్రభుత్వాన్ని ఎదుర్కొనడానికి ఆ రోజులలో జైలుకువెళ్ళేరు. రాజకీయ సమస్యలపై మేము ఎవరము జైలుకువెళ్ళడానికి వెనుకంజ వేయము. ప్రజలుసమస్య న్యాయమా కాదా అని చూడవలెను.

తరువాత ధరలసమస్య వచ్చినప్పుడు ఏమాలోచించవలెను. ఈమధ్య సేబస్తా 7/8/9 అన్నారు సంతోషమే. కాని ధరలు 12/8/0, 13/ ఉన్నప్పుడు మా పూళ్ళలో తక్కువగాఉన్న సన్నకారు రైతు అమ్ముకున్నాడు. పెద్ద పెద్ద భూస్వాములవద్ద వ్యాపారస్థులవద్ద ధాన్యం చేరినతరువాత ధరలు పెరిగితే రైతాంగానికి ఏమిప్రయోజనము ? దానిగురించి ప్రభుత్వము చర్యలు తీసుకోనవలసి ఉంటుంది.

కమ్యూనిటీ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు ఎక్కువ వివరములులేవు. Demands, cut motions ఇక్కడలేవు. వెనుకబడిన ప్రాంతాలలో ప్రతిదానికి సగము ఇవ్వవలెనని చెప్పడము సరియైన పద్ధతికాదు. మొన్న గన్నవరం ప్లానింగు కమిటీలోచూస్తే మట్టిరోడ్డువేస్తే 5 వేల రూపాయలు కావలెనని, కంకరరోడ్డుకు 15 లేక 30 వేలు కావలెననిఅంటే సాధ్యముకాదు. సగము అంటే 10 వేలు ఎక్కడ

[Sri P. Sundarayya] [14th July 1955

నుండి వస్తుంది. శ్రమదానమంటే కడుపునిండా తిండిలేనివారు ఏమిచేయగలరు. సగము అనేకంటే నాల్గవవంతు కాంట్రిబ్యూషన్ ఇవ్వాలిఅంటె బాగుంటుంది. కొంత డబ్బు కేటాయించి కమ్యూనిటీ ప్రాజెక్టుల్లో పనిచేయించవలెను. డబ్బు ఉన్నవారికి అభివృద్ధిజరుగుతుంది. వెనుకబడినవారికి ఏమిఉండదు. అందుచేత ఈమూలసూత్రము తీసివేసి మూడుపాళ్లు మినహాయించి నాల్గవవంతు అభివృద్ధి ప్రాంతాలకు వచ్చేటట్లు చేయవలెను. ఆ విధముగా మనము చేయకపోతే ముందుకు వెళ్ళడము సాధ్యము కాదు.

ప్రజావసర సమస్యలయిన విద్యావైద్య విషయములో నేను చెప్పదల్చుకున్నాను. నూటికి 63 ప్రాథమికవిద్యార్థులు 6 నుంచి 11 వయస్సుగలవారు వెళ్లుతూ ఉంటారు. 100 కి 63 వెళ్ళితేచాలదు. ఈ 6,11, వయస్సుగలవారు 11 సంవత్సారానికి 5 వ క్లాసుకువెళ్ళిన వారు ఎందరుఉంటారు. చూడవలెను. 100 కి 10,18 మంది ఉంటారు. 5 వ క్లాసుకుకూడా రానివాడు 3 సంవత్సరముల తరువాత చదువుమానివేసి నిరక్షరాస్యుడుగా తయారయి పశువులు కాచుకుంటాడు. నూటికి నూరుపాళ్లు 11 సంవత్సరాలవాడు 5 వక్లాసులో ఉన్నప్పుడుప్రాథమిక విద్యాసమస్య పరిష్కరించినట్లు, అభివృద్ధిఅయింది అనుకోవడము చాలా పొరపాటు. 5 ఏండ్లలో, రాజ్యాంగ చట్టప్రకారము 1960 వ సంవత్సరానికి, 14 సంవత్సరములవారికి ఉచితముగ చదువుచెప్పవలెనని అన్నారు. 1960 సంవత్సరానికయినా 11 సంవత్సరాల వయస్సువారికి నూరుపాళ్లు ఆంధ్రదేశములో ఉండేటట్లు చేయవలెను. ఈ సంవత్సరము 60% వచ్చేసంవత్సరము 70,80,90,95,100% ఆవిధముగ ప్రణాళిక వేయవలెను. అందుకు ఉపాధ్యాయులు కావలెను. ఇందుకు ఏఏచర్యలు తీసుకోనవలెనో ఆలోచించవలెను. అదేరీతిగ 11,14 వయస్సువారు 100 కి 8 మంది మాత్రమేఉన్నారు. 1960 నాటికి 100 కి 25 మందినిఅయినా భర్తీచేయగలము.

విద్యావిధానము లెక్కలుచూస్తే Development Commissioner శ్రీ నటరాజన్‌గారి statistics చూస్తే చదువుకొన్న స్త్రీలసమస్య చాలా ముఖ్యమైనది. 25 వేలమంది బాలురు Arts colleges Professional colleges లో ఉంటే అందులో స్త్రీలు 14,15 వందల మంది మాత్రమేఉన్నారు. ఇది కళాశాలల విషయము. High schools లో 11, 16 సంవత్సరములవారిని చూచిన 100 కి 15 మందికన్న ఎక్కువ లేరు. కాబట్టి స్త్రీలవిద్యను గురించి Training Schools పెట్టడానికి ప్రభుత్వము ఆలోచించవలెను. ప్రాథమిక విద్య సార్వజనకంగా చేయవలెనని అంటే ప్రాథమిక స్కూళ్లను ప్రభుత్వమే తీసుకొని ఒకేరూల్సు ఒకేజీతము ఒకే pension ఏర్పాటుచేసి, జిల్లాబోర్డులు

14th July 1955] [Sri P. Sundarayya

పంచాయితీబోర్డులు నడుపుతాయి అన్నమాటవదిలిపెట్టి, ప్రభుత్వమే స్కూల్సు తీసుకొని రూల్సు అమలుచేయడానికి స్థానిక సంస్థల సహకారముతో చేయవచ్చును. కాని ప్రభుత్వము ఇంతవరకు ఏచర్య తీసుకొనలేదు. కొంతమంది మిషను మేనేజిమెంటును, ప్రయివేటు మేనేజిమెంటును లాభసాటి బేరంగా తీసుకొని దినిని వ్యతిరేకించ వచ్చును. వారికి బుద్ధిచెప్పాలంటే అలాంటివారిని హెడ్‌మాస్టర్లుగా ఉండమని చెప్పవచ్చును. అదే విధముగ ఉపాధ్యాయుల జీతాలు, Secondary Grade ఉపాధ్యాయుల జీతాలు పెంచడానికి ఆలోచించవలెను. Higher grade తీసివేసి secondary grade ఉంచవలెనని ప్రభుత్వము ఆలోచించినదని తెలుస్తుంది. మేము దానికేమి అభ్యంతరము పెట్టలేదు.

Higher grade teacher లు అందరికి, ఇంగ్లీషు లేకుండా S. S. L. C. ప్యాసయినవారికి ప్రత్యేకము training లేకుండా చేస్తే secondary grade Teacher లుగా తయారుకావచ్చును. ప్రాథమిక పాఠశాలలు ఉండడానికి అవసరము ఉన్నదోలేదో ఆలోచించవలెనని కోరుచున్నాను.

ఈ సందర్భములో ప్రభుత్వముయొక్క భాషావిధానముగూర్చి చెప్పాలి. Hindi, Telugu, English, Sanskrit, కావాలని అంటున్నారు. I form నుండి Hindi, Telugu చెప్పలేము. ఇంగ్లీషు చదువుకొన్నాగూడ విదేశ, రాజకీయ, రాజ్యాంగవ్యవహారములలో పాల్గొనపోతామా? అందుచేత మేము చెప్పే దేమంటే 8-వ తరగతి వరకు ఏ భాషా నిర్బంధము చేయకూడదు. మాతృభాష అయిన తెలుగులోనే ఆరంభించవలెను. నైజాముప్రభువు ఉరుదును, ఇంగ్లీషు ప్రభుత్వము ఇంగ్లీషును నిర్బంధముచేసినారు. కాంగ్రెసుప్రభుత్వము నిర్బంధము ఏమి చేయ కూడదు. 8 వ తరగతినుండి S. S. L. C. వరకు 4 సంవత్సరాలు తెలుగులో చదివిన తరువాత హిందీ నేర్చుకొనవచ్చును. నేను జైలులోనున్నప్పుడు 2 నెలలో హిందీ నేర్చుకొన్నాను.

University లో second language ని compulsory చేయండి. అంతేగాక ఇంగ్లీషు, హిందీ అనేది భాషావ్యతిరేకులుగా ప్రజలను రెచ్చగొట్ట డానికి దారి తీయవచ్చును. మన జాతీయ ఐక్యతకు కావలసిన హిందీని ప్రోత్స హించడము అవసరమే. అదే విధముగ Sanskrit ఉన్నది. నేను Sanskrit చదువుకున్నాను. Inter వరకు కావ్యాలు చదివాను. బండార్కర్ చదివాను. కాని ఈ రోజున శ్లోకమునకు అర్థంకూడా చెప్పలేను. కాబట్టి ఏదీరాకుండా ఉభయ భ్రష్టత్వం ఉపరిసన్యాసముగా చేయకండి. Sanskrit కు తెలుగుకు అవినాభావ సంబంధమున్నది.

[Sri P. Sundarayya] [14th July 1955

తెలుగును భాషబోధించడానికి సంస్కృత వ్యాకరణం తర్వాత సంస్కృత భాషాపదజాలము కావలసినంత మన భాషలోవుంది. కొన్ని Research Institutes పెట్టడం అవసరం. సంస్కృతభాషను యెక్కువగా పఠించగోరువారు దానిని ఆప్షనల్సుగా తీసుకొని భాషాజ్ఞానాన్ని అభివృద్ధిచేసుకొంటారు. అందుచేత మీరు నిర్బంధంగా చదివించాలి అనే ఆలోచన మానుకొంటే ప్రజలకు వుపయోగంగా వుంటుంది.

తరువాత వైద్యాన్నిగూర్చి ఒక సంగతి. వైద్యానికికూడా యెంతో కొంత ఖర్చు పెడుతున్నారు. కొన్నిపట్టణాల్లోమాత్రము నీటి సౌకర్యములు కలుగచేస్తున్నారు. డ్రైనేజిస్కీములు పెద్ద మునిసిపాలిటీలయందుకూడా లేవు. వాటి విషయం ఎప్పుడు పూనుకొంటారు? ఈ రోజున మన జనసంఖ్య యేమిటి? ముందు మనకు యెన్ని ఆస్పత్రులు కావాలి? మన జనసంఖ్య 100 కి 14 వంతున పెరిగిపోతున్నప్పుడు యితర నాగరిక దేశాలలో వైద్యసహాయము జరుగునట్లు మనదేశములోకూడా జరుగవలసిన అవసరంలేదా ? మనము వైద్యానసరాలకు ఖర్చు 1/5 నుంచి 1/4 చేశాము. ఇక్కడ ఒక బ్లాకు ఓపన్ చేశాము అంటే లాభములేదు. మనము యీ విషయమై ఒక పథకమును తయారు చేసుకొనవలయును.

మనకు ఈరోజున యెంతమంది డాక్టర్లువున్నారు? మనకు ఎంతమందికావాలి? నేను దానిని యిప్పుడే చేయమనడం లేదు. అయిదు యేండ్లకు కాకపోతే 10 సంవత్సరాలలోనైనా మనకు కావలసిన హాస్పిటల్సు యేర్పాటు చేసుకొందాము. ఈరోజులలో ప్రతి వేయిమందికి ఒక్కరు చొప్పున 22 వేలమంది డాక్టర్లు మనకు కావాలి. ఈరోజుచూస్తే 6 వేలమంది డాక్టర్లుమాత్రమే వున్నారు. మన జనాభా దాదాపు సంవత్సరమునకు 3½ లక్షలు లేక 3 లక్షలువంతున పెరుగుతున్నది. మనము ప్రతి సంవత్సరము 250 మందిని మాత్రమే మెడికలు కాలేజీలయందు చేర్చుకొనుచున్నాము. ప్రతి సంవత్సరము తయారు అగునట్టి డాక్టరులు ప్రతి సంవత్సరం వృద్ధి ఆగుచున్న జనాభాకుకూడా తగినంతగాలేరు. అందుచేత జనాభాకు తగిన వైద్యసహాయం చేయాలి. అంటే మరికొన్ని మెడికల్ కాలేజీలు యేర్పాటుచేయాలి. అంతేగాక ప్రస్తుతము 5 యేండ్ల యెంజినీరింగు కోర్సును తగ్గించి అవసరాలదృష్ట్యా కొత్తకాలేజీలు యేర్పడినట్లే వైద్యవిద్యార్థులకుగూడా కాలపరిమితి తగ్గించి చదువుటకు కాలేజీలను యేర్పాటుచేయాలి. తరువాత వారు వృత్తిలోచేరినపిమ్మట పరీక్షలకు హాజరై పూర్తి డిగ్రీలు సంపాదించుటకు అవకాశము వుండవలెను. అదేరీతిగా మన హాస్పిటల్సులో ఏడువేలు పడకలుమాత్రమే వున్నవి.

14th July 1955] [Sri P. Sundarayya]

అంటే ప్రతి మూడువేల మందికి ఒకపడక అన్నమాట. ఈనాడు నాగరికత గల దేశాలలో ప్రతి మూడువందలమందికి ఒక పడకవుండాలి. అప్పుడే మనము యెంతో ముందుకు పోతాము అని చెప్పవచ్చును.

తరువాత యీ సందర్భంలో నేను చెప్పేది యేమిటంటే, మన జనన రేటుపడి పోతూవుంది. చావు రేటు పెరిగిపోతూవుంది. ఆంధ్ర Statistics Director-General, B. Natarajan గారు యిచ్చిన యీ క్రింది జననమరణ వివరాల సంఖ్యను తెలుపుచున్నాను. 1954 వ సంవత్సరం లెక్కలు యింకను రాలేదు.

Birth Rate

సంవత్సరం,	నూటికి.	పెర్సెంటేజి.
1951	100 కి	26
1952	,,	29·68
1953	,,	26·61

Death Rate

1951	,,	16·3651
1952	,,	16·36
1953	,,	16·5663

1954 వ సంవత్సరపు లెక్కలు యింకను అందలేదు. కలరా, మలేరియా, డిసెంట్రీ వీటివల్ల చావులు యెక్కువ అయినవి. అందుచేత యిదికూడా ఒక ప్రమాద చిహ్నమని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను.

మంత్రులకు వుచితవైద్యసహాయం చేస్తున్నట్లు ప్రభుత్వోద్యోగులకుకూడా యెందుకు వుచితంగా చేయకూడదో ఆలోచించాలి. మిగిలిన ప్రజానీకం సమాచారం తర్వాత చూచుకోవచ్చును.

THE HON. SRI N. SANJEEVA REDDI:—ప్రభుత్వోద్యోగులకు వుచితంగా వైద్యసహాయం వుంది.

SRI P. SUNDARAYYA:—ఇదేవిధంగా మనము తెలుసుకోవలసినది దాదులు మంత్రసానులవిషయం. మూడువందలమందికి ఒక మంత్రసాని చొప్పున మనకు కావలసినది 60 వేలు. మనకు వున్నవారు 4 వేలు. మనము చేయవలసినది ఎంతోవుంది. దీనినిబట్టి ప్రభుత్వం ఎంత వెనుకబడివుందో చెప్ప నక్కరలేదు. దీనికి ఒక ప్రణాళిక వచ్చే సంవత్సరం అయినా తయారుచేస్తారా?

[Sri P. Sundarayya] [14th July 1955

10 యేండ్లలోపున ఈలోటును భర్తీ చేస్తారా? అట్లా యేమీ మీరు చేయుటలేదు. ఈసందర్భంలో నేను కోరేది ఏమిటి అంటే యీవిద్యావిధానము చూచినప్పుడు మనకు యింకా యెక్కువకళాశాలలు కావాలి. ఈరోజు ఆనర్సుకోర్సులను ఒక విశాఖపట్నంలో మాత్రం పెట్టవలసిన అవసరం యేమి వుంది? అనంతపురంలో యెందుకు పెట్టకూడదు? గుంటూరులో యెందుకు పెట్టకూడదు? గుంటూరులో యెందుకు పెట్టకూడదు? దానికి ప్రభుత్వం యెందుకుతోడ్పడటంలేదో నాకు అర్థంకావడంలేదు. ఇదేవిధంగా వైద్యకళాశాల, తిరుపతి విశ్వవిద్యాలయ కేంద్రము కాబట్టి అక్కడ అవసరమని మన రాష్ట్రప్రభుత్వము ఎందుకు గుర్తించలేదో అర్థముకాలేదు. వీటి అన్నిటినిగురించి ఒక ప్రణాళికను తయారుచేయవలయునని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆఖరుకు ప్రభుత్వయంత్రాన్ని గురించి, చాలమంది విమర్శలు చేశారు P. W. D. యంత్రంలో లంచగొండితనము వుందన్నారు. చాలామంది కాంగ్రెసుసభ్యులు చెప్పింది యేమిటంటే, మేము ప్రజలముందు తలయెత్తుకొని తిరుగలేకపోతున్నాము అని. మేముచూస్తే ప్రజలచేత యెన్నుకోబడినాము. ఈ శాసనసభలో మేము చాలా పెద్దహాండ్లము. M. L. A. యెంత అడుగుకొన్నప్పటికీ ఒక పోలీసు స్టేషన్‌లోని S. I. కు గాని తాసీల్దారుకుగాని శాసనసభ్యులంటే లెక్కలేదు. జవాబుకూడా యివ్వరు. బాకీల వసూలుగురించి వివరములు చెప్పమంటే పోస్టలు అక్నాలెడ్జిమెంటు పెట్టినట్లైతే చేరిందని జవాబువస్తుందికాని, చేస్తాముఅనిగాని చేయలేదు అనిగాని జవాబురాలేదు. కనుక శాసనసభ్యులంటే విలువేమిటి. హరిజన అభ్యున్నతి తీసుకోండి. వెనుబడిన ప్రజలసంగతి తీసుకోండి. మనము యేమీచేయలేదు. ఈ సందర్భంలో వెనుకబడిన ప్రజలగురించి తీసుకొన్నప్పుడు అదేరకంగా హరిజనులగురించి తీసుకొన్నప్పుడు నేను ప్రత్యేకంగా యీ ప్రభుత్వ వుద్యోగస్థులను గురించి కాని క్రొత్త గ్రహించింది ఒక్కటే. ఈ ప్రభుత్వయంత్రమంతా పాతపద్ధతులలోనే నడుస్తున్నదే దృక్పథము రానే రాలేదు. బడ్జెటులో ఆఫీసర్ల ఖర్చులు చూచినప్పుడు ఇక్కడ కేవలము ప్రజలతరఫున పనిచేసే అధికారులు, 8 మంది మంత్రులుతప్ప మిగిలినవాళ్ళంతా ప్రభుత్వయంత్రాంగంగాని ప్రజాయంత్రము యే మాత్రమూకాదు. అందుచేత ప్రజలలో యెంతమాత్రం వుత్సాహం పుట్టలేదు. దానిఫలితం యేమవుతుంది? శాసనసభలు యెన్నిచట్టములుచేసినా వుద్యోగస్థులు వాటిని పాటించనప్పుడు, లాభములేదు. అందరూవచ్చి మంత్రుల చుట్టూ తిరుగుతారు. ఎంతమంత్రులైనప్పటికి కొంతవరకు ఎప్పటికైనా వారికి ప్రజలతో సంబంధమువుంది. కాబట్టి కనీసము వారిపార్టీవారు చెప్పినదానిని అయినాకొంత

వరకు చేయవలసియున్నది కాబట్టి వారు మంత్రులచుట్టు తిరుగుతారు. కాబట్టి ఈవుద్యోగస్థుల విధానము మారనప్పుడు ప్రజలకు వారియందు విశ్వాసము నమ్మకము యేర్పడదు. ఇట్టి విధానము ప్రజాయంత్రాంగమునకు అనుకూలము కానేరదు.

ప్రభుత్వము ఆదృక్పధాన్ని మార్చేదానికోసం చర్య తీసుకోవలసివుంటుంది. (తాలూకాబోర్డులను ఏర్పాటు చేయమంటున్నాము.) జిల్లాబోర్డులకు, శాసనసభకు ప్రతినిధులు ప్రజలచేత ఎన్నుకోబడుతున్నారు. అయితే ప్రజలచేత ఎన్నుకోబడినటువంటివాళ్ళ బంధుమిత్రుల కొఱకుగాని లేకుంటే, మంత్రి మిత్రులకొరకుగాని వుద్యోగస్థులు తమ అధికారములను దుర్వినియోగం చేస్తూవుంటారు. ప్రజలచేత ఎన్నుకోబడినవాళ్ళకు అధికారము యివ్వకూడదు. ఎవరో ఒక్క వుద్యోగస్థుడే వుండాలని చెప్పారు. ఉద్యోగస్థులు చాలా నిష్పక్షపాతంగాయుండాలి. ప్రజలచేత ఎన్నుకోబడిన వాళ్లుఅంతాకూడా బంధుప్రియులుగా వుంటారనిచెప్పి నేను అనుకోనను. బంధుప్రియులు అక్కడావుంటారు, యిక్కడావుంటారు కాని, ప్రజలతో ఎన్నుకోబడినవారిని ప్రజలు ఎప్పుడుపడితే అప్పుడు నువ్వు ఏమిచేశావు, ఏమి చేస్తున్నావు అని నిలబెట్టి అడుగవచ్చు. కాంగ్రెసుకు మాకు బేధాభిప్రాయాలు చాలావున్నాయి. అనేకవిధానాల్లో తేడాలు వున్నాయి. ఈరోజు కాంగ్రెసు సభ్యులు 150 మంది ఉన్నారు. రామకృష్ణ రాజుగారుకూడా ఆ పార్టీకి సంబంధించిన వారేనని మా అంచనా.

THE HON. SRI. B. GOPALA REDDI :—మీరు మావారే.

SRI P. SUNDARAYYA :—మన మందరం ఆంధ్రులము, భారతీయులము. వారు రాజకీయంగా కార్యక్రమంలో మిమ్ములను పూర్తిగా బలపరిచేవార్లు. కాని ఎన్నికలగొడవవల్ల కలుపుకో లేకపోయినారు. కాని త్వరగా వారినికలుపుకుంటారని నేను అనుకొంటున్నాను. నేను ఆ సమస్యగురించి మాట్లాడ దలచుకోలేదు.

మీరు అంతా 170 మంది వుంటారు. మీలో కొందరు భూస్వాములు మమ్ములను బద్ధవైరులుగా చూచేవాళ్లు వున్నారు. మీ చేతుల్లో అధికారమువున్నాకూడాను, (అంటే మంత్రులద్వారా చేసే అధికారము కాదు.) గ్రామాల్లో వున్నప్పటికీకూడా ఈ వుద్యోగస్థులు కాస్తాకూస్తా ప్రజలను తీసుకొనివచ్చి మీ దగ్గర పెట్టితే వాళ్ళ వోట్లుఅయినా అడగాల్సి వుంటుందిగదా మరి! వాండ్లకు మొఖాముఅయినా చూపించాలని వుంటుందిగదా! ఏమి చేయకుండా ఎట్లాపోతారు? అందుచేత నేను చెప్పేది ప్రజలక్రింద, ప్రజల అధీనంక్రింద ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధుల క్రింద, ప్రతిష్ఠాయిలోనూ ప్రభుత్వయంత్రాన్ని నడపాలి పంచాయితీబోర్డు అధికా

SRI Gopala Reddi] [14th July 1955

విమర్శనలు చేసినప్పుడు అందరికి సంతోషంగానే యుంటుంది. ఈనాడు ఈసమీక్ష చేసేదానికి ముందు నిన్నటిరోజున పండిటు జవహర్లాల్ నెహ్రూ తమశాంతి విజయయాత్రను ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చినందులకు మన అందరితరపున వారికి శుభసందేశములు తెలుపవలసివున్నది. ఆవిషయము మనము ప్రత్యేకంగా వ్రాసినప్పటికిన్ని వ్రాయకపోయినను మన హృదయాల్లో వారియొక్క విజయ యాత్రనుగురించి అందరూ సంతోషిస్తున్నాము.

ఇక సుందరయ్యాగారు ఈబడ్జట్టు వుపన్యాసము తెలుగులో యిచ్చివుంటే యింకా అందరికి తెలిసివుండేదన్నారు. మాకు అలాంటి వ్యతిరేకత ఏమీలేదు. తప్పకుండా దానికోసం ప్రయత్నం చేస్తాం. కాని యిక్కడ కొన్నికొన్ని యిబ్బందులువున్నాయి. మన గవర్నమెంటు ప్రెస్సులోగాని, ఇక్కడ సెక్రెటేరియటులో గాని కొన్నికొన్ని యిబ్బందులువున్నాయి. అందువల్ల ఒక్కసారిగా అన్నీ తెలుగులో చేయాలంటే కొంతకాలం పడుతుందేమోనని అనుకోవలసి వున్నది.

East Godavari లో district administration అంతా కూడ తెలుగులోనే చేయాలని ఉత్తరవులు 5, 6 సం॥ నుంచి ఉన్నాయి కాని ఇంకా కొన్ని కొన్ని యిబ్బందులు ఉన్నందువల్ల ఇంకా ఎక్కువ ప్రగతి మనము పొందలేకుండా పోతున్నాము. కొన్ని యితర జిల్లాలకుకూడా దానిని extend చేయడానికి కొంత సందేహముగా ఉన్నది. వీటన్నిటికీకూడా మొదట కొన్ని అంతరాయాలు ఉన్నవి. కాని వాటిని మనము క్రమేణ నిర్వహించుకొని ప్రజలందరికి తెలిసేభాషలోనే మనము పరిపాలన సాగించడము చాలా ఉత్తమమైన విషయము. దానికి మనము ప్రయత్నము చేస్తాము. కాని తొందరపడితే లాభములేదేమో అనేమాట ఉన్నది. కాని ఇప్పటికే పోయినసంవత్సరము చాలాకు Assembly proceedings ఇంకా ఇప్పటికి రాలేదని చెప్పుచూ ఉండడము మనము వింటూఉన్నాము. అవి ఎప్పటికి వస్తాయో తెలియదు. కాని ఇప్పుడు మనము ఆంధ్రరాష్ట్రములో గవర్నమెంటు ప్రెస్‌లోగాని ఇతరవిషయములలోగాని కొన్నికొన్ని అంతరాయాలు ఉన్నాయి. వాటిని మనము దాటుకొనిపోతూ ఉండవలసినదే కాని ఒకేసారి తొందరపడితే ప్రయోజనం లేదు.

అట్లాగే Administration reports విషయములోకూడా చెప్పారు. Administration reports ఇప్పుడుకూడా యిస్తారు. కాని కొంత ఆలస్యముగా వచ్చినప్పటికికూడా ప్రతి department కు సంబంధించినంతవరకూ irrigation కాని public health కాని education గాని వీటన్నింటికి ప్రతిసంవత్సరము

14th July 1955] [SRI B. Gopala Reddi

Administration reports వస్తూనే ఉన్నాయి. బహుశా ఇంకా కొత్తగా మెంబర్లు వచ్చారు గనుక వారికి administration reports అందలేదని అంటే వాటిని అందచేయవచ్చు; క్రమేణా అన్నీవస్తాయి. మన గవర్నమెంటు ప్రెస్‌లో కొంచెము ఇబ్బందిగా ఉంది కాబట్టి కొంతఆలస్యము కావచ్చు. మద్రాసులోకూడా ఒక్కొక్కసారి 13 మాసాలకు 2 సం॥లకు administration reports వస్తూ ఉండేవి. అవి సత్వరముగా తీసుకొనిరావలెనని ప్రయత్నముచేసినప్పటికి సాధ్యము కాలేదు. ఇక్కడకూడా ప్రయత్నముచేస్తాము. కాని ఎంతవరకు జయప్రదము అవుతుందో తెలియదు. ఎందుకంటే దానికి కావలసిన పరికరములు అన్ని మనము ఏర్పాటుచేసుకోవలసి ఉన్నది.

తరువాత ఈ బడ్జెటు అంతాకూడా పాతదే, దీనిలో రసము మాకు కన్పడ లేదు, రసహీనముగా నున్నది, అంతా పాత పాటే అని చెప్పినారు. నిజమే పాతదే. పరిపాలనావిధానము అంతాకూడా పాతదే. పాతదని చెప్పి ఒక్క సారిగా విసర్జించి ఏదో క్రొత్తదిగా వచ్చిందనిచెప్పి మనము దానిని అట్టే కాగ లించుకుంటేప్రయోజనములేదు. కాబట్టి ఉన్నవిషయాన్ని సమగ్రంగా చేసుకొని నెమ్మదిగా క్రమేణా మార్చుకుంటు రావలసినదేగాని ఒక్కసారిగా పాతమెషీనరీని వదిలేస్తామా? ఈ administrative machinery ని మార్చడం అంటే మనము ఒక్కసారిగా గోతిలోపడతామనే భయముకూడా ఉన్నది. అది brakes లేని ఇంజను లాగా ముందుకుపోయి ఎక్కడకుపోతుందో ఏమిటో తెలియకుండా పోవునని భయం. ఎందువల్లననగా అనుభవజ్ఞులు పరిపాలనా దక్షులు అయినటువంటివారు కొన్ని systems ఏర్పాటుచేశారు. ఈ నాడు ప్రజాతత్వాన్ని అనుసరించి redtape లేకుండా Ministers ఎందుకు ఉత్తరువులు చేయకూడదు అన్నమాట చెప్పడము న్యాయమైన విషయముకాదు. ఒక విషయం వచ్చినప్పుడు ఒకవిధమైన పరీక్షచేసి అన్ని departments వారు చూచి orders pass చేస్తే అది సక్రమంగా ఉంటుంది. కాని ఎవరో మరి ఆవేశము తాత్కాలిక ఉద్రేకాన్నిబట్టి సానుభూతిని బట్టి మొహమాటమునుబట్టి ఏదో ఒక orders వేస్తే దానికివచ్చే ప్రతిఫలము ఉంటే తరువాత చూచుకోవలసి వస్తుంది. దానివల్ల ఎంత నష్టమువస్తుందో గమనించాలి. కాబట్టి అన్నీకూడా సమగ్రంగా చేసుకోవడము మంచిదే ననుకుంటాను. కాని కాల తత్వము మారుచున్నదని మనకు తెలుసు. గత 20 సంవత్సరాలలో మన దేశములో అనేక విషయాలలో అనేక మార్పులు వచ్చినవి. Land ceilings పెడతాము అన్నమాట 3, 4 సంవత్సరముల క్రితంవరకూ కూడాలేదు. Estate Duty అనేది England లో ఉన్నది. America లో ఉన్నది. మనకుకూడా ఇప్పుడు Estate duty వచ్చింది. చనిపోతుండగనే ఆస్తిఅంతా బిడ్డలకు పోకుండా అతనికున్న ఆస్తినిబట్టి 30% లేక 40% Government వారు తీసుకుంటారు అన్న

SRI B. Gopala Reddi] [14th July 1955

ఈ పద్ధతి ఇదివరకులేదు. అయినప్పటికీకూడా ప్రజలుఅంతా దానికి అలవాటు పడుతున్నారు. ఈనాడు land ceilings అంటే ప్రజలు భయపడడము లేదు. ఈ 3, 4 సంవత్సరములుగా land ceilings వస్తాయి అనేటప్పటికి ప్రజలు దానికి adjust కావడానికి ప్రయత్నించేస్తున్నారు. అందువల్ల వీటినన్నిటికీ కూడా ముందు ప్రజలను మనవెంబడి తీసుకొనిపోయి యీ మార్పులను సాధించుకోవాలి గాని ఒకేసారిగా నూతనమైన పంథా మేము త్రొక్కుతాము, పాతది విసర్జిస్తాము అంటే, కొంత యిబ్బంది అవుతుందేమో అని అనుకోవలసివస్తుంది. అందుకనే మొన్న మొన్ననే Estate duty తీర్మానం pass చేసినాము. నిజముగా అది పెద్దవిషయము. Agricultural lands అన్నీకూడా అంతకుముందు తండ్రినుంచి కొడుకునకు, కొడుకునుంచి మనుమడుకు పోతున్నదానిని ఒకసారిగా మార్పుచేసి ఒకడు చనిపోయినప్పుడు అతని ఆస్తి విలువనుబట్టి గవర్నమెంటువారు తీసుకోపోతున్నారు అన్నమాట Govt. of India వారు శాసనాన్ని చేయడము, మన agricultural lands కు కూడా apply చేయడమన్నది చాలా పెద్ద విషయము. కాబట్టి ఇవన్నీకూడా స్పష్టంగా ప్రత్యక్షంగా మన యధార్థస్వరూపాన్ని కనపరిచే విషయాలు. మనస్సులో క్రమేణా అందరి తత్వాలు మారుతున్నాయి. కాలతత్వము మారుతోంది. దేశములో ప్రజలయొక్క ఉద్దేశ్యములు మారుతున్నవి. దానికి మనము సహాయముచేసి ఆ ప్రకారంగా మన రాజ్యాంగమును నడుపుకుంటే మంచిదిగాని ఒకేసారిగా ఏదో మనము ముందుకుపోతాము అనేమాటగా తొందరచేస్తే లాభములేదు. అందువల్ల ఈ బడ్జెటు విషయములో మాత్రము ఇది కేవలము మొదటి పర్యాయముగా వచ్చింది లేదు. బహుశా సుందరయ్యగారు పార్లమెంటులో ఉన్నప్పుడే యీ బడ్జెటుమీదకూడా వారు discussion చేశారేమో అనిపిస్తున్నది. ఏదైనా సరే దేశములోని పెద్దలు ఢిల్లీలోని రెండు శాసనసభలలో ఉన్నటువంటి వారు దీనిని ఆమోదించారు. వారి ఆమోదముద్ర దీనిమీద పడ్డది. అటువంటి బడ్జెటును ఇది పాతబడ్జెటు, రసహీనమైన బడ్జెటు, ఏదో గోపాలరెడ్డి ఇంకాఏదో తయారుచేస్తాడు అనుకున్నాము, వీరు రసజ్ఞులు, రసవత్తరమైన బడ్జెటు తయారుచేస్తా రనుకున్నాము, అది అంతయు నిరాశాజనకముగా ఉన్నదని చెప్పడము న్యాయమైన విషయం కాదు. కేవలం కర్నూలులో స్థానికంగా కూర్చొన్నటువంటి వారే కాకుండా ఢిల్లీలోని పెద్దలు అక్కడ రాజేంద్రప్రసాద్‌గారి పాలనలో ఉన్నప్పుడు, ఇక్కడ త్రివేదిగారియొక్క పరిపాలనలో ఉన్నప్పుడు, అక్కడ గారు ప్రవేశ దేశముఖ్ పెట్టినతర్వాత అక్కడి రాజ్యసభ లోకసభలు అందరూ కూడా చాలా బాగుందని ఆమోదించిన బడ్జెటు. దానిని కొంచెము improve చేసి మేము ఇంకా యీ College పెడుతున్నాము. హాస్టల్స్ కట్టుచున్నాము అని చెప్పి

దాదాపు 30 లక్షలవరకు new service schemes ను add చేసి ఇంత స్వల్ప కాలములో తీసుకువచ్చాము, కాని దేశముఖ్ గారు ప్రవేశపెట్టినది యిక్కడి మంత్రులు దానిని ఇంకోరకంగా చూపిస్తారు అన్నమాట ఏమీలేదు. పోలీసువారి జీతాలు దేశముఖ్ గారు గాని ఇంకెవరుగాని ఎవరయినా యివ్వవలసినదే కదా? Revenue administration అంతా జరిపించవలసినదేకదా! ఏదో మన దృక్పథము ననుసరించి కొద్దిగా ఏ 10% మార్పుతోనే మార్పుచేసుకోవలసినదేగాని 90% of the framework అంతాకూడా వారు వేసినట్లు జరుగవలసినదే. కాబట్టి ఇటువంటి బడ్జటులో అన్నే ఎక్కువ ఆశించ వలసినవిషయం ఏదీలేదు. ఇది అంతా నిరాశాజనకంగా ఉన్నది అనడం సబబుకాదు. ఎందుకు నిరాశాజనకముగా ఉన్నదో నాకర్థము కావడములేదు. ఒకవేళ water-tax రూపేణా 40 లక్షల రూపాయలు మేము కోరినందువల్ల ఇది అంతా నిరాశాజనకముగాఉన్నది, మేము తలెత్తుకోలేకుండా ఉన్నాము, మేము ఎన్నో వాగ్దానాలు చేశాము, అవన్నీ తీర్చుకోలేకుండా ఉన్నాము, ఇదేనా కాంగ్రెసుపార్టి అని చెప్పుకోవలసినంత నిరాశాజనకముగా ఉన్నదనుటలో నాకేమీ అర్థము కావడములేదు. మూడు విషయాలు అందరూ ఒప్పుకున్నారు. Super fine cloth పై పన్ను పెంచడం విషయంలో మాకు ఆక్షేపణ లేదు. రు 0-1-6 కాదు రు. 0-4-0 వేసినా మాకు ఆక్షేపణలేదు అని సుందరయ్యగారే అన్నారు. ఈనాముల విషయములో కూడా ఎవరూ ఆక్షేపణ చెప్పలేదు. దానివిషయములో ఆక్షేపణవస్తుందేమోనని అనుకొన్నాను. బహుశా జగన్నాథరాజుగారు మరెవరో ఒకరు చెప్పినట్లు జ్ఞాపకము. ఏమైనప్పటికి దానిమీద ఆక్షేపణలేదు. Water-tax మీద ఆక్షేపణ వచ్చింది. ఇదేమంటే పెద్దబ్రహ్మాండమైన విషయంకూడా కాదు. 5 కోట్లు భూమిశిస్తు కట్టుచున్నారు. ఇంకా 40 లక్షలు ఎక్కువచేయాలని కోరుతున్నాము. అయితే దాని విషయములో అంత నిరుత్సాహపడవలసిన గుండెజారిపోవలసిన ప్రమాదములేదు. అందులో యీనాడు మన ఆంధ్రదేశములో 17 లక్షల ఎకరములు సాగుబడిలో ఉన్నది. దానిమీద ఇంకా 40 లక్షలరూపాయలు water cess వేస్తాము అని చెప్పాను. నేను అది కడపట చెప్పాలనో ముందుచెప్పాలనో తెలియడములేదుగాని యీనాడు subject ముందుకు తెచ్చాను కాబట్టి అది యిక్కడనే చెపుతాను. water-tax మెట్ట ప్రాంతాలకుపడదు. రాయలసీమగాని నెల్లూరుజిల్లాగాని, కృష్ణాజిల్లాలోగాని చింతలపూడితాలూకా, శ్రీకాకుళం, విశాఖపట్టణములలో మాకు నీటితీరువలు లేవు, మాకు కాలువలు కావాలి, చెరువులు కావాలి, ఆనకట్టలు కావాలి అని అంటున్నారు. ఎక్కడైతే లేవో అక్కడ యీ tax వాళ్ళమీద పడదు. మెట్టప్రాంతాలమీద ఒక దమ్మిడికూడ పడదు. ఇంకాచూస్తే మెట్టప్రాంతాలకంటే మాగాణిప్రాంతాళ

వారు ఐశ్వర్యము అనుభవించుచున్నారు. ఈనాడు పెనుకొండ తాలూకాను తెనాలి తాలూకాలో పోలిస్తే తెనాలితాలూకావారు ఐశ్వర్యమును అనుభవిస్తున్నారు. అటువంటప్పుడు పెనుకొండతాలూకా వారు ఈ water-tax భరించ నక్కరలేదు. తెనాలితాలూకా, రేపల్లితాలూకా ప్రజలను కొంచెము పన్ను ఇవ్వండి అని చెప్పడములో పెద్ద అభివృద్ధి నిరోధకమైన పంథా ఏమీలేదు. మా జిల్లాలు చూడండి. మా జిల్లా చూస్తే కొవ్వూరికి కనిగిరికి ఎంతో వ్యత్యాసము ఉన్నది. కొవ్వూరుతాలూకా ఐశ్వర్యమును అనుభవిస్తున్నది. ఇందుకని కొవ్వూరు వారిని కొంచెము water cess యివ్వండి అని అడిగితే దానిలో పెద్దప్రమాదము అయిన విషయములేదు. నిజముగా యీ విషయములో కమ్యూనిస్టుపార్టీవారు సహాయము చేస్తారని నేను భావించాను. కానివారి ఉపన్యాసాలనుబట్టి చూస్తే ఇది పనికిరాదు, అది పనికిరాదు, ఇది అంతా భాగ్యవంతులమీద వెయ్యండి అని చెప్పుచున్నారు.

SRI P. SUNDARAYYA :—ఈనీటి తీరువకూడ graded పద్ధతిలో వేయాలంటున్నాను. Flat rate గా వేయవద్దని నా అభిప్రాయం.

THE HON. SRI B. GOPALA REDDI :—ఇప్పుడు యధార్థంగా చూడండి. మెట్టతాలూకాలకు మాగాణి తాలూకాలకు వ్యత్యాసం ఉన్నది. ఈ బిల్లు కేవలం మాగాణితాలూకాలమీదనే పడుతున్నది. అక్కడ కొద్దో గొప్పో ఐశ్వర్యాన్ని వాళ్లు అనుభవిస్తున్నారు. కనుక అక్కడమాత్రం కొంచెము నీటితీరువ ఎక్కువ చేయండి అని చెప్పుచున్నాము. అక్కడ ప్రస్తుతమున్న నీటితీరువ ఎప్పుడో వేసినది, మా నెల్లూరు తాలూకాలో ఎప్పుడువేసినదో నాకు తెలియదు. నేను పుట్టినతరువాత re-settlement జరుగలేదు. ఏ 40, 50 ఏళ్లనాడో ఒక రేటు fix చేసినారు. పుట్టి 32 రూపాయలు ఉన్నప్పుడూ, 300 రూ. వున్నప్పుడూ ఇదే నీటితీరువా ఉంది. కాని నాకు తెలిసినంతవరకూ మార్పేమీ జరుగలేదు. గోదావరిలో కృష్ణాలో 1931-32 లో కొంతమార్పు చేసినారు. కాని ఈ re-settlement ఎప్పుడో, బహుశా, 1894 లోనో చేసి అప్పుడు ఏదో ఒక rate fix చేసినారు. చాలా తాలూకాలలో, చాలా జిల్లాలో అదే అమలులో ఉన్నది. ఈనాడు చేసిందికాదు ఈ water rate.

అదీగాక, నీటి maintenance expenditure విషయంలో, మాదగ్గర కొన్ని లెక్కలున్నాయి. గోదావరి డెల్టాకుగాని, కృష్ణాడెల్టాకుగాని దినదినానికి maintenance charges ఎక్కువ అవుతున్నాయి. ఏదో ఆనకట్ట తెగిందనో,

లేక కాలువ తెగిందనో మరేదైనా ప్రమాదము సంభవించిందనో, ఈవిధముగా నీటికి maintenance ఖర్చులు ఎక్కువ అయిపోతున్నాయి, గోదావరి డెల్టా విషయంలో చూడండి. 1946-47 లో దానివల్ల వచ్చింది 58 లక్షలు. ఖర్చు 18 లక్షలు. మిగులు 40 లక్షలు. అదే 1951-52 వచ్చేటప్పటికి ఆదాయం 57 లక్షలకు దిగింది. Maintenance ఖర్చు 18 లక్షలుమొదలుకొని 47 లక్షలువరకు పెరిగింది, మిగులు 19 లక్షలుమాత్రమే. ఈవిధంగా 1951-52 లో గోదావరి డెల్టామీద ఖర్చులుపోను ప్రభుత్వమునకు మిగిలింది 19 లక్షలుమాత్రమే. ఇక కృష్ణాడెల్టా విషయంలో చూడండి. 1951-52 లో 28 లక్షలుమాత్రం మిగిలింది. ఆదాయం 66 లక్షలు, ఖర్చు 38 లక్షలు. ఈమాదిరిగా, డెల్టాలలో మాకు maitanance charges— P. W. D. Engineer యొక్క జీతాలు, సిబ్బంది జీతాలు అనండి, వారి dearness allowance అనండి ఏదైనప్పటికీ, అవన్నీ లెక్కవేసి చూస్తే మొత్తంమీద ఖర్చులు దినదినానికి ఎక్కువ అయిపోతున్నాయి. 1951-52 లో గవర్నమెంటుకు వచ్చిన gross revenue కోటి 27 లక్షలుమాత్రమే. వానికి అగు ఖర్చు 78 లక్షలు, మిగులు 49 లక్షలుమాత్రమే. ఈమాదిరిగా డెల్టాలలో గవర్నమెంటుకు ఖర్చు అవుతున్నది. ఇప్పుడు graded tax వేయండి అని సుందరయ్యగారు చెప్పుతున్నారు. Land revenue కు వేసే బిల్లు ఒకటి ఉన్నది. అటువంటిదే మద్రాసు అసెంబ్లీవాళ్లు పాస్ చేసినారు. అది వచ్చినప్పుడు land revenue మీద graded tax వేయండి అనవచ్చును. అది అన్ని తాలూకాలమీద, నెల్లూరు బెజవాడ, పెనుగొండ అన్నిటిమీదపడుతుంది. మెట్టమీదపడుతుంది. నీటివసతులు ఉన్నప్పుడు లేనప్పుడును పడుతుంది. కాబట్టి అక్కడ graded tax పెట్టండి అని చెప్పడం సరిగా ఉంటుంది. ఇప్పుడు ఈ విషయంలో గవర్నమెంటువారు లక్షలకొలది రూపాయలు ఖర్చుపెట్టి నీటివసరులను కలుగజేస్తున్నారు. అందులో ఎక్కడో క్రింద పోతున్నటువంటి నీటిని high level కు తీసుకువచ్చి దాన్ని natural flow of water గా చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందో అందరికి తెలుసు. ఈ నాడు తుంగభద్రకు ఎంత ఖర్చు అవుతున్నదో, నందికొండకు ఎంత ఖర్చు కాబోతున్నదో మీకు తెలుసును. రేపు ప్రొద్దున, ఏ ప్రాజెక్టో, చిన్న మరమ్మతు తీసుకొన్నప్పటికికూడ ఎంత ఖర్చు అవుతుందో మీకు తెలుసు. అంత డబ్బు ఖర్చుపెట్టి ఎక్కడో క్రిందపోతున్న నీటిని పైకితీసుకొనివచ్చి మెట్టను మాగాణిగా చేస్తున్నప్పుడు, new irrigation schemes కు ఎక్కువ ఖర్చు పెడుతున్నప్పుడు, రైతులుకూడ కొంత త్యాగంచేసి, కొంత ఉదారంగా .నీటి తీరువ ఇస్తేనేగాని లేకపోతే, ఈ లోటును మేము ఎక్కడనుంచి తీసుకొనివచ్చి పూడ్చగలము? కాబట్టి

SRI B. Gopala Reddi] [14th July 1955

ఈ విషయంలో దీర్ఘంగా ఆలోచించండి. Water supply అనేదికూడ ఒక service. ఎట్లా అయితే electricity విషయంలో దాన్ని ఉపయోగించిన ప్రతివారు కట్టవలసియుంటుందో, అదేవిధముగా ఈ water supply విషయంలోకూడ కూడ కట్టవలసియుంటుంది. ఎవరైనాగాని, ఒక barber గాని, ఒక tailor గాని ఎవరైనాసరే నాకు ఒక దీపము ఇవ్వండి, ఒక fan ఇవ్వండి అయితే నా దగ్గర దానికి charge మాత్రం చేవయద్దండి, నేను బీదవాడను, నాకు నూరు.రూపాయలు ఆదాయముకూడరాదు అని చెప్పడంలేదు. అదేవిధానం ఈ water విషయంలోకూడ అవలంబించవలసి యుంటుంది. Electricity మాదిరిగనే ఇదికూడ ఒక సర్వీసు. ఈ నీరు మనుష్యులయొక్క Engineers యొక్క ప్రభావంచేత మెట్టభూములకు తీసుకొనివచ్చి, వాటిని మాగాణి చేస్తున్నారు. ఎక్కడో క్రిందపోతున్నటువంటి నీరును తీసుకొనివచ్చి మెట్టప్రాంతాలకు ప్రవహింపజేస్తున్నారు. కనుక ఇదికూడ ఒక సర్వీసు. కనుక నేను బీదవాణ్ణి, నాకు ఒక ఎకరానే ఉన్నది, నేను ఇచ్చుకోలేను, ఇది ఏచల్లపల్లిరాజాగారిమీదనో, జాగర్లమూడి, చంద్రమౌళిగారిమీదనో వేయండి అనడం సరికాదు. దీనికిగాను కోట్లకొలది రూపాయలు ఖర్చుపెడుతున్నప్పుడు, దీనికిగాను అప్పులుచేసి వడ్డీమొదలుకొని తీర్చుకోవలసి యున్నప్పుడు, ఏదో graded tax పెట్టడానికి వీలులేదు. ఎట్లాఅయితే Sales tax విషయంలో బీదవాడుకాని ఇంకొకరుగాని ఎవరైనాసరే ఒకవస్తువు కొనేటప్పుడు tax ఇవ్వవలసియుంటుందో, ఎట్లా అయితే electricity, విషయంలో దాన్ని ఉపయోగించే ప్రతివాడు దానికి charges కట్టవలసియుంటుందో, అట్లాగే ఈ water విషయంలోను, Government కొంత service చేస్తున్నది కనుక ఎవరైతే నీరు తీసుకొంటారో వారు ఆ నీటికి తీరువ కట్టవలసియుంటుందని గవర్నమెంటు చెప్పడంలో అన్యాయం లేదు. చిన్నవాళ్లకు 10 రూపాయలు శిస్తు చెల్లించేటటువంటివాళ్లకు లేకుండా, ఎక్కువ ఆదాయమువచ్చేవారికి, భూస్వాములకు వేయండి అంటె, ఆదాయం విషయంలో, భూమిశిస్తు విషయంలో అదివేరే చేసుకోవచ్చును. Agricultural income tax, surcharge on land revenue వీటిలో వీరు చెప్పిన విధముగా Graded tax వేసుకోవచ్చును. కాని నీటితీరువా విషయంలో అట్టి graded tax వేయడానికి వీలులేదు. మెట్టకు మాగాణికి తేడాఉన్నది. ఎంతో ఖర్చుపెట్టి మెట్టను మాగాణి చేయవలసియున్నది. ఒక ఎకరా ఉండేవాడు తక్కువ నీరు తీసుకొంటాడని, నూరు ఎకరా లుండేవాడు ఎక్కువ తీసుకొంటాడని కాదు. ప్రతివీకరాకు ఒకేమాదిరిగా నీరుతీసుకొంటారు. కాబట్టి 'service done must be paid' అనేటటువంటి సిద్ధాంతంతో ఈ నాడు water tax వేయబడింది. ఇక, ప్రగడ కోటయ్యగారు—Surcharge Bill ను పోయిన గవర్నమెంటు

SRI B.Gopala Reddi] [14th July 1955

publish చేసినారు, దాన్ని తీసుకురాకుండా దీన్ని ఎందుకు తీసుకువస్తున్నారని అడిగారు. అదికూడ వస్తుంది. ఇవన్ని కొంచెము ముందువెనుకల వస్తున్నాయి. అది రావడం లేదని ఎవరు అనలేదు. అది మెట్ట, మాగాణి, అన్నిటిమీద పడుతుంది. వర్ష ప్రాంతమైనా, కాకపోయినా revision లేకుండాఉండే ఏప్రాంతమైనాసరే, Surcharge on land revenue లకు లోబడి ఉంటుంది. ఇప్పుడు ప్రభుత్వము మాగాణి సదుపాయాలను కలుగచేసింది. కనుక, దానివల్ల, కొద్దో గొప్పో ఐశ్వర్యము అనుభవిస్తున్నటివంటివాళ్లు కొద్దిగా ఇవ్వండి అని అంటున్నాము. ఎప్పుడో మనము పుట్టకముందు చేసినటువంటి water rates ను ఇప్పుడే మేము ఎక్కువ చేస్తున్నాము. ఇది రూపాయికి 0-4-0, 0-8-0 చొప్పున consolidate గా ఉంటున్నది. దీనివల్ల రాబట్టే 40 లక్షలకే మీరు నిరాశచెందితే, మీరు కోరే ప్రాజెక్టులకు plans కు ఈ నందికొండ ప్రాజెక్టు వగైరాపనులకు మేము ఏవిధంగా,యింతడబ్బు ఎక్కడనుంచి తెచ్చి, ఎట్లా వీటిని సాధించ వలసియుంటుంది? మేము రేపు నెలలో Planning commission" వారి దగ్గరకుపోయి మన స్కీములగురించి మాట్లాడవలసి యున్నది. అప్పుడు అన్ని విషయాలు వాళ్లు మమ్ములను అడుగుతారు."మీరు ఈ deficit ను ఏ విధంగా సరిచేసుకొంటున్నారు, పన్నులు ఏవిధంగా అభివృద్ధి చేశారు. మేము ఇచ్చేటటువంటి అప్పును మీరు ఎట్లా తీర్చగలరు. What is your repaying Capacity" అని అడుగుతారు. మనకి Central Government ఇచ్చేటటువంటిది అప్పుగాని grant కాదు. వంశధార, నందికొండ, తుంగభద్ర మొదలగు పెద్ద పెద్ద irrigation schemes కు ఇచ్చేటటువంటిదంతా అప్పేగాని grant కాదు. దానికి వడ్డీమొదలుకొని అంతా చెల్లించవలసియుంటుంది. 20 ఏళ్లుగాని, 30 ఏళ్లుగాని. ఎప్పటికైనా ఆంధ్రప్రభుత్వము వారిచ్చినటువంటి డబ్బును repay చేయవలసియుంటుంది. ఇక, మొదటి పంచవర్ష ప్రణాళికలో 10 కోట్లు ఎందుకు మిగిలించారు, దానితో ఏకాలేజిలో, hospitals మరేవో కట్టించకూడదా, ఆ డబ్బు ఉపయోగం లేకుండా చేశారు అని రామకృష్ణరాజుగారు అన్నారు. ఈడబ్బు ఎవరిజేబులో ఉండేదిగాని, ఏ current account లో ఉండేదిగాని కాదు. మనంచేసిన స్కీములు, పనులు ఇవన్నీ కేంద్రముయొక్క ఆమోదాన్ని పొందవలసియున్నది. మనం చేసిన పనులకు మనం సమర్థించుకోవలసి యుంటుంది. ఏదో వాళ్లు డబ్బు ఇచ్చినారని మన ఇష్టం వచ్చినట్లు ఉపయోగించడానికి లేదు. Five-Year-Plan లో ఇంత చేయగలిగాము, ఇంత మిగిలింది, అని వివరాలన్నీ వారిముందుపెట్టి వారిని ఒప్పించి, వారి ఆమోదాన్ని పొందవలసియున్నది. మనం చేసే ప్రతిస్కీమును వాళ్లు scrutinise చేస్తున్నారు. ప్రతిదీకూడ వాళ్ల ఆమోదాన్ని పొందవలసియున్నది. ఈ పెద్ద పెద్ద స్కీములకంతా వాళ్లు ఇచ్చేటటువంటిది అప్పుగా ఇస్తున్నారుగాని మరేమీ కాదు.

14th July 1955] [Sri B. Gopala Reddi]

దాన్ని వడ్డీ మొదలుకొని అంతా repay చేయవలసియుంటుంది. మనం చేసే స్కీములు ఇవన్నీ వాళ్లతో ఒప్పించి వాళ్ల ఆమోదాన్ని పొందగలిగినట్లయితే, ఇంకా మనం వారివద్ద అడగడానికి వీలుంటుంది. ప్రతి విషయంలోను మన capacity ని వారు పరీక్షిస్తారు.

అందువల్ల రేపు ప్రొద్దున అక్కడికి వెళ్లినప్పుడు వారు అడగడం సహజం. ఆంధ్ర రాష్ట్రం వచ్చినతరువాత మొదటిసంవత్సరం అంటే 1953-54 లో 1,13,83,000 లు మనకు deficit వచ్చింది. రెండవ సంవత్సరము అంటే 1954-55 లో రు. 3,43,82,000 లు deficit వచ్చిందని చెప్పి, యీ Revised Budget estimate చూపించారు. అది యింకా ఎక్కువేవచ్చి వుంటుంది గాని, అంతకు తక్కువ వచ్చినట్లు కనబడలేదు. Auditor-General దగ్గరనుంచి మనకు accounts గూడా వచ్చినవి. ఈ సంవత్సరము రు. 3,66,00,000 లు deficit ఏర్పడుతున్నదని చెబుతున్నాము. మొత్తమువీూద 1953-వ సం॥ అక్టోబరు ఒకటవ తేదీనుంచి 1956 వ సంవత్సరం మార్చి 31వ తేదీవరకూ యీ నాటి లెక్కల ప్రకారం 829 లక్షల రూపాయలు మనకు లోటు రాబోతుంది. ఈమాదిరిగా, మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత యీ నాటికి అంటే యీ 2½ సంవత్సరముల లోపల 829 లక్షలరూపాయలు మనకు లోటు ఏర్పడుతున్నది. 82 లక్షల రూపాయలు మనము యీ నాటికి Reserve Bank నుంచి అప్పుతెచ్చి మనము వేసుకున్న ways and means position ను మనము కాపాడుకొంటున్నాము. లేకపోతే 829 లక్షల రూపాయలు ఎక్కడినుంచి మన ప్రభుత్వానికి వచ్చింది! అది కాకుండా యీ సొమ్మువీూద Reserve Bank వారు వడ్డీ చార్జిచేస్తున్నారు. మనకు అందులో మొదటి 80 లక్షలవరకూ వడ్డీ 2½% ప్రకారము చార్జి చేస్తున్నారు. మనము Reserve Bank నుంచి ఎప్పుడైనా అప్పుతీసుకుంటే, ఆ సొమ్ముమీద వడ్డీగూడా చార్జి చేస్తారు. అంటే మొదటి 40 లక్షలవరకూ 2½% వడ్డీ చార్జిచేస్తారు. 40 లక్షలు మొదలు 90 లక్షలవరకూ 2¾%, అటుతరువాత 90 మొదలు 165 లక్షలవరకు 3% చార్జీచేస్తారు. ఆపైన తీసుకుంటే 3½%వడ్డీ వేస్తారు. ఈ మొత్తము ఎక్కువఅయిన కొద్దీవడ్డీ ఎక్కువ తగులుతుంది. అంటే deterent గా, తీసుకోకూడదు అనేది లేకుండా, మీరు ఎక్కువ మొత్తము overdraw చేయకూడదు సుమా, మీరు 40 లక్షలువరకే తీసుకొంటే మీకు వడ్డీ 2½%మాత్రమే చార్జిచేస్తాము అని Reserve Bank వారు చెప్తున్నారు. మొత్తము ఎక్కువైన కొద్దీ, దీనికి proportionate గా ఎక్కువ వడ్డీ యివ్వవలసివస్తుంది. అయితే ఈ special ways and means advance కు గరిష్టపరిమితి 2 కోట్లుమాత్రమే కాబట్టి మనము 2 కోట్లు అప్పుతీసుకుంటే, 3½%చొప్పున ఇవ్వాలి. కేంద్రప్రభుత్వమే ఈమాదిరిగా overdraft draw చేస్తున్నప్పుడు మీరు మీ ప్రభుత్వము స్వయంపోషకంగా వుండేటట్లు చేసుకోవాలి

[SRI B. Gopala Reddi] [14th July 1955

కాని, మీ ఆదాయము తగ్గించుకొని, ఖర్చులు ఎక్కువ చేసుకోవద్దు అని వారు అన్నారు. ఈ మాదిరిగా చెప్పడము యిప్పుడే కాదు. ఇండియా గవర్నమెంటు Finance Minister గా చింతామణి దేశ్‌ముఖ్ వున్నప్పుడు నేను ఉమ్మడి మద్రాసులో Finance Minister గా వున్నప్పుడు నేను మద్రాసు వ్యవహారాలలో అక్కడికి వెళ్ళినప్పుడు వారికి నాకు వాగ్వాదాలు కూడా జరిగాయి. అప్పుడు మద్రాసు గవర్నమెంటు వ్యవహారములో వారికి మాకు అప్పుడు వచ్చిన తగాదా యేమిటంటే, మద్రాసు గవర్నమెంటువారికి కొన్ని revenue reserves వుండేవి, ఆ reserves ను మేము cash లోకి మార్చుకుందామని వెళ్ళాము. అప్పుడు, దేశ్‌ముఖ్ ఆ విధంగా మార్చుకోటానికి ఒప్పుకోలేదు. ఆ విధంగా చూచినా మనకు అటువంటి reserves ఏమీ యీ ప్రభుత్వానికి లేవు. కాబట్టి మనము వాళ్ళవద్దకు దేనికిపోయినాగూడా వాళ్ళవద్దనుంచి అప్పు తెచ్చుకోటానికి వెళ్ళవలసిందే గదా. అప్పు తీసుకుంటున్నప్పుడు మనము 3¾% ప్రకారము వారికి వడ్డీ కట్టిపెట్టవలసిందే గదా. కాబట్టి మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చినతరువాత యిప్పటికి, యీ 2¾ సంవత్సరాలలో ఎప్పుడైనా తీసుకున్నది లెక్కచూస్తే 829 లక్షలవరకూ తీసుకున్నాము. వారివద్ద అప్పుతీసుకుంటున్నామంటే, యిది ఒక సంవత్సరంతో పోయేది కాదు. పోనీయండి, అదియేదో తాత్కాలికంగా, ఏదో ఏ Flood damages కోసం అవసరంగా కావలసివచ్చింది, తెచ్చుకున్నామని అంటే, యీ మాదిరిగా యిప్పటికి ప్రతిసంవత్సరమూ మనకు ఏదో అవసరము రావడము, అందుకు అప్పుకు వారివద్దకు వెళ్ళడము, జరుగుతూనే యున్నది. ఆ విధంగా ప్రతి సంవత్సరము మనకు ఏవో అవసరాలు వుంటూనేవుంటున్నాయి. కనుక మనకు యీ విధంగా ప్రతిసంవత్సరము వుంటే, మనకు ఇచ్చేవాళ్ళు అప్పు ఎట్లా యిస్తారు ? యిక్కడ మనకేదో ఆదాయము వస్తున్నది అంటె అప్పుడు ఫరవాలేదు అనిచెప్పి అప్పు ధైర్యముగా చేయవచ్చునంటారా ? అప్పుతీస్తే, దానికివడ్డీ ఎంతఅవుతుంది ? ఈ అప్పు తీర్చేది ఎట్లా ? కాబట్టి యీ విషయాలన్ని మనము ఆలోచించుకోవలసివున్నది. కాబట్టి ఎన్ని చెప్పినాకూడా, అన్ని పార్టీలవారు, యీ విషయము సమగ్రంగా ఆలోచించి మనకు యీ బడ్జెటులో లోటులేకుండా చేసుకుంటే మంచిదిగాని, సుందరయ్యాగారుగూడా చాలా ఉద్రేకంగా మాట్లాడారంటే ప్రయోజనము ఏమిట్టి వారు నిజంగా serious గానే మాట్లాడారు. వారు అందరికి ఉద్బోధనగూడా చేశారు. వారు మాట్లాడేటప్పుడు చాలా ఉద్రేకంగా సేవాతత్పరత అందరము అలవాటుచేసుకోవాలని అన్నారు. అదివారు వాస్తవంగా చెప్పారు. సేవా తత్పరత అంటే, మనకు డబ్బువుంటే అంతా సేవాతత్పరతగానే వుంటుందిగాని, డబ్బులేనప్పుడు ఏమిచేయగలను ? డబ్బులేనివాడికి సేవాతత్పరతవుంటే, అతడు ఎక్కడికైనాపోయి ఉపన్యాసాలు చేయవచ్చు లేదా మట్టితట్టలు తలమీద పెట్టుకొని

14th July 1955] [Sri B. Gopala Reddi]

మోయగలదేగాని, యిక్కడ గవర్నమెంటులో డబ్బులేనప్పుడు, మీరు సేవాతత్పరత చూపండి ప్రజలకోర్కెలన్నీ తీర్చండి, కావలసిన సౌకర్యాలన్నీ చేయండి, అంటే, యిక్కడ గవర్నమెంటులో వుండేవారుమటుకు యేమి చేయగలరు ? కాబట్టి అది అయ్యేపనికాదు. మనకు యీనాడు యిక్కడ డబ్బు లేకపోవడం అనేది ఒక paralysis మాదిరిగావుంది. ఈ నాటికి యీ 2½ సంవత్సరములలో మనము 829 లక్షల అప్పులోపడిపోయ్యాం. కాబట్టి ఆవిధంగా అప్పుచేస్తూ పోవడము మంచిదికాదు. మాకు ఏదో యిక్కడ surplus వున్నది, మాకు 50 లక్షలువున్నవి, యిది యీరకంగా ఖర్చుపెట్టుతున్నాం. హరిజనులకు గాను ఇంత చేయబోతున్నాం, రోడ్లకోసం యింతఖర్చుపెట్టబోతున్నాం, హాస్పిటల్ కోసం ఖర్చు చేయబోతున్నాం, అని మనం చెప్పగలిగినప్పుడు అది ఆశాజనకంగా వుంటుంది. కాని, యిక్కడ deficit పెట్టుకొని, యీ deficit తీర్చటానికిచేసే ప్రయత్నాలన్నీ నిరోధించి, మాకుపుష్టికరంతమైన, కఠోత్తరమైన ప్రణాళికలు మీరు తయారుచేయాలి, యిప్పుడు గోపాలరెడ్డిగారు వచ్చారు, ఆయనైనా వచ్చే ఆరునెలలోపలఅంతా చేస్తారు అని ఆశించడం న్యాయంకాదు. అందువల్ల మనకు యిప్పుడువున్న బడ్జటులోని లోటును మనం తీర్చుకోవలసివుంది. సుందరయ్యగారుగూడా ఒకసంగతికాదు చాలా సంగతులు అడిగారు, వారు అడిగింది ఏమిటంటే "మీరుచేసే పంథాయేమిటి ? వచ్చేసంవత్సరానికి కాకపోతే 1960 వ సంవత్సరానికైనా ఎంతమంది college students వుంటారు ? ఎంతమంది డాక్టర్లువుంటారు ? ఎంతమంది students వుంటారు ? ఎంతమంది గరల్ స్టూడెంట్సు వుంటారు ? లేకపోతే girls, education ఏమాదిరిగా వుంటుంది ? ఏమాదిరిగా చేయబోతున్నారు ? మీ పంథాలుయేమిటి ? అసలు మీకు పంథాలు అనేవివున్నవా, లేవా ? అని యీ మాదిరిగా ప్రశ్నలు అడిగారు. ఏప్రణాళికలుఅయినా వేయాలంటే, మనకు డబ్బువుండాలిగదా ! ప్రణాళికలువుంటే, దానికి అయ్యేడబ్బు యిక్కడ యీశాసనసభ ఆమోదించాలి. డబ్బు చాలకపోతే, యింకా కొన్ని కొత్తపన్నులు వేసుకోవాలి. మన ఖర్చుతోబాటు మన ఆదాయముకూడా ముందుకు తెచ్చుకోవాలి. ఆ విధంగాచేసినప్పుడే, మనం ఏప్రణాళికలైనా తయారు చేసుకోవచ్చును. ఇప్పటికి మనకువున్న ప్రణాళికలు Departments లో వున్నవి. రాబోయే ఎన్ని Second Five Year Plan కు సంబంధించిన కొన్ని targets మనము పెట్టుకొని 1957 వ సంవత్సరంలో ఎట్లావుండాలి ? 1958 లో ఎట్లువుండాలి ? schools కావాలి ? ఎంతమంది trained teachers కావాలి ? అని ఇటువంటి విషయాలన్నింటికి అంచనాలు వేసుకుంటున్నాము. ఏదో సామెత చెప్పినట్లుగా

[Sri B. Gopala Reddi] [14th July 1955

భూమినివిడిచి గాలిలో సాముచేసినట్లుగావుంటే ప్రయోజనములేదు. ఏదో వాస్తవానికి సమీపముగావుంటేనే, అది యదార్థంగావుంటుందే యిదంతాచూస్తే ఎట్లావున్నదంటే, నాథమునిరెడ్డిగారు అన్నట్లు అక్కడ, యిండియాగవర్నమెంటులో Finance Minister గా మన అల్లుడు వున్నాడు, ఆయన ఎంత కావాలంటే అంతయిస్తాడనే మాటగాచెబితే, ప్రయోజనములేదు. అందువల్ల యీ విషయములో మేముచేసిన పన్నులుఎక్కువ యేమీకాదు. పూర్తి సంవత్సరానికి 135 లక్షలో, లేక 125 లక్షలో వస్తుందని బడ్జటుస్పీచ్‌లోవున్నది. అదికాకుండా, యింకా 2½ కోటిబాకా లోటువుంటుంది. దాన్ని పూడ్చటానికి యేమిచేయాలి? అందులో యిప్పుడు కొత్తగా మనము పెట్టుకున్న స్కీములు రావాలంటే, అక్కడ వారిజీతాలుఏమి, యింజనీరింగు కాలేజీలు ఏమి, వెంకటేశ్వర యూనివర్సిటీయేమి, హాస్పిటల్సుయేమి, వీటన్నిటికి ఏమవుతుంది? అదంతా ఆలోచించిచూస్తే, అది Recurring expenditure కూడా అవుతూ వుంటుంది. అటువంటప్పుడు మనకులోటుగూడా యింకా ఎక్కువే కావచ్చు. దానితోబాటు మన ఆదాయముకూడా ఎక్కువ చేసుకోవాల్సివుంటుంది. కాబట్టి మీరు యీవిషయములో కొంతశ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వం కోరేది పెద్దప్రమాదమైన విషయంకూడాకాదు. Taxation Enquiry-commission వారి రిపోర్టులో యీ water rates విషయంలో ఏమిచెప్పారో చూడండి. హైదరాబాదు గవర్నమెంటువారుకూడా ప్రతి సంవత్సరం యీ water rates మార్చుతూనేవస్తున్నారు. బొంబాయి,మధ్యప్రదేశ్‌లో గూడా taxes ఎక్కువ చేశారు. పంజాబులో యిటీవల నూటికి 50 వంతులు ఎక్కువచేశారు. U. P. వారు నూటికి 75 వంతులువరకూ ఎక్కువచేశారు. అక్కడ P. S. P. వారు సత్యాగ్రహంకూడాచేశారు. కాబట్టి యీ మాదిరి ప్రతి ప్రాంతంలోగూడా taxes ఎక్కున చేయడం జరుగుచునేవున్నది. ఇది కేవలం ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే ప్రత్యేకించి చేసేదికాదు. Taxation-enquiry commission లో జాన్‌మతాయ్ మొదలయినవారు వున్నారు. వారంతా కాంగ్రెసువారుకాదు. వారందరు నిపుణులైన అర్థికవేత్తలు. అన్ని విషయాలు వారు పరిశీలించి, మీరు యీమాదిరిగా చేసుకోండి అని వారి రిపోర్టులో వ్రాశారు. ఈ విషయంలో వారు వ్రాసిందియేమిటో చూడండి. ఇదిఏదో ప్రమాదకరమైన విషయమని అంటేకాదు. అదికాకుండా, శాయగలవారిమీదనే మీరు యీ పన్నులువేయండి, భాగ్యవంతులమీదవేయండి, పేదవాళ్లకడుపు కొట్టకండిఅని ప్రతిపక్షంలోని వారు అంటున్నారు. అది పాతపాటేకాని, కొత్త పాట యేమీకాదు. పాతబడ్జటు చూడండి యిప్పుడు యీ బడ్జటు ఎలా వుందో, చూడండి. ఆ విమర్శనకూడా పాతవిమర్శనే. కాని మీరుచెప్పే

[14th July 1955 [SRI B. Gopala Reddi]

ధనవంతులు ఎవరూ దీని క్రిందకు రారు. వాళ్ళేదో Income-tax, excise-duty, యింకా ఏవేవో కట్టుకుంటారేగాని, యిక్కడయిచ్చేది ఎవరంటే హరిజనులు, వెనుకబడిన తరగతివారు, మన ప్రాంతాలవారు యిటువంటివారే యీ ప్రభుత్వానికి యిచ్చేది. Income-tax, excise duty, customs-duty, యిటువంటివి అన్ని కోట్లు వచ్చే items అన్ని Government of India క్రింద వుంటున్నవి కాని, Provincial Government క్రిందలేవు. మీరు కావాలంటే Government of India Act లో items ఏవేవి వున్నవో చూడండి. నేను మద్రాసులో వున్నప్పుడు అవన్నీ ఒకపర్యాయము చదివాను. మనము యేయే విషయములలో అభివృద్ధి చేసుకోవటానికి ఏది వీలవుతుందో చూడాలి. అందులో 10 to 14 items వున్నవి. Government of India వారి items లో ఏవీగూడా మనము ఎక్కువ చేసుకోటానికి వీలుండదు. ఏదిచేసినప్పటికీ గూడా agriculturist మీద మనము పడవలసిందే. Agriculturalist ను తప్పించి, ఎవరో పట్టణాలలో 20 యిళ్లు కట్టుకున్నారు, 30 యిళ్లు కట్టుకున్నారు, వీరందరిమీద యీ tax వెయ్యకూడదా అని అంటున్నారు; లేకపోతే sale tax పాలన tighten up చెయ్యండి, లేదా bus routes వేలంవేయండి, coffee hotels గూడా auction వేయండి అని అంటున్నారు. వాటి అన్నిటి విషయంలో ఎంతవరకు చేయడానికి వీలవుతుందో, అదంతా ఆలోచించే చేశాము. నేను చెప్పిన విషయాలలో కొత్తయేమీ లేదు. కాని ఎంతచెప్పినప్పటికీగూడా, దానికి కొంతపరిమితివున్నది. మనకున్నదల్లా land revenue మాత్రమే. ఇకపోతే tax on agricultural income అనేది ఒకటి వున్నది. ఇది కూడావేయవచ్చు. దానికి నాకేమి ఆక్షేపణలేదు. ఆ tax ను గనుక మనమువేస్తే అందుకుగాను తయారుచేయవలసిన account తయారుచేయకుండా agriculturists వేధిస్తారు. పైగా అందులోవచ్చేది యేమీ అంతగా జాస్తిరాదు. వచ్చినాగూడా ఏ తొమ్మిదిలక్షలో, పది లక్షలో వస్తుందేమోగాని, అంతకన్నా ఎక్కువరాదు. కాబట్టి యీచిన్న మొత్తముకోసం మనము ఆ tax వేస్తే, దానికివారు account సరిగా పెట్టక వేధించడం యిదంతా ఎందుకుఅనే వుద్దేశ్యముతో అది పెట్టకుండా వున్నామేకాని, యీ tax on agricultural income వేయటానికి నామటుకు నాకేమీ అభ్యంతరములేదు. మా ప్రభుత్వానికిగూడా ఆక్షేపణలేదు. దానికిగాను బిల్లును తీసుకుని రమ్మంటే తీసుకొని వస్తాము. తీరాదాన్ని తీసుకొనివస్తే దానివల్ల యీ లెక్క సరిగాలేదు, ఆలెక్క సరిగాలేదు అని అనిపించుకోవడమే జరుగుతుంది. అందువల్ల యీఅయిదులక్షలు, పదిలక్షలకోసం ఆబిల్లును తీసుకొని రాకుండా వుంటున్నాము. Government of India వారి లిస్టులో

[Sri B. Gopala Reddi] [14th July 1955

"Duties in respect of the succession of agricultural land:— Estate duty in respect of agricultural land, taxes on lands and buildings, taxes on mineral rights subject to some limitations imposed by Parliament, duties on alcoholic drinks, opium, Indian hemp and all that. Taxes on M. P. F. goods in local areas. Taxes on Consumption and sale of electricity, taxes on sale or purchase of goods other than newspapers, sales-tax etc.," అని ఉన్నది.

ఈమాదిరిగా అందులో ఏవేవో కొన్ని ఉన్నవి, ఎన్ని చెపినప్పటికీకూడా యీదేశములో నూటికి 80 మంది భూమిమీద ఆధారపడి వుంటున్నప్పుడు వారందరినీ వదిలిపెట్టి, మిగతా అందరిమీద పన్నులు వెయ్యండి అంటే మనకువున్న అధికారాలలో చూచుకోవాలేకాని, వేరుమార్గము యేమీ ప్రయోజనములేదు. అది అంతా కూడా Government of India వారు చేయవలసిందే. మనకు వున్నదానిలో మనము ఆదాయము ఎక్కువ చేసుకోవాల్సివుంది. ఇప్పుడు sales tax వేశాము అనుకోండి. sales tax అంటే, నూటికి 80 మందో, 90 మందో agriculturists వున్నప్పుడు, అటువంటివారిమీద sales tax పడుతున్నదిగదా? అదిమాత్రం agriculturists మీద పడకుండా ఎట్లా పోతుంది? అది పేదవారిమీద పడుతున్నది, మహారాజులమీద పడుచున్నది. అది వారి capacity ని బట్టి, అతను ఎంత కొంటాడో దానిమీద sales tax అనేది పడుతుంది. కాబట్టి నూటికి 80 మందో 90 మందో పేదవారు ఉన్నప్పుడు, నూటికి ఏ పదిమందో మహారాజులుంటారు అని అనుకుంటాము. అదిగూడా అనుమానమే. లెక్కలు చూస్తే తెలుస్తుందని సభ్యులు కొంతమంది చెబుతున్నారు. బహుశః సుందరయ్యగారి ఉద్దేశ్యములో ఎంతమందోగాని నా ఉద్దేశ్యముమాత్రం ధనవంతులు అనిపించుకునేవారు నూటికి పదిమందిగూడా వుండరని అనుకుంటాను. ఎంతమంది వున్నప్పటికి కూడా నూటికి 90 మంది పేదవారు, మధ్యరకంవారు, lower middle class కు చెందినవారు వుంటారు. కాబట్టి అటువంటి వారి మీద ఎంత tax వేసినప్పటికిని, వారిమీద అది పడకతప్పదు. కాబట్టి తీరువలు మోయగల వారిమీదనే వేయండి అంటే, బహుశ మనకువున్న పరిస్థితులలో, వారు కోరే కోర్కెలనుబట్టి అంటే చదువు ఆరోగ్యంసహా దారిసౌకర్యాలు యివన్నీ మనము చేసుకోము గనుక, యీభారము వారిచేతనే మోయించేటట్టు చేయాలి. వారు మోయలేక పోయినా, మనము ఆభారమును వారిచేతనే మోసేటట్టు చేయాలి. గనుక వారిమీద పన్ను భారము వేసి, యీపన్నులు వసూలు చేయవలసి వుంటుంది.

14th July 1955] [SRI B. Gopala Reddi]

లేకపోతే ప్రభుత్వానికి వేరే గత్యంతరము ఏమిటి ? పైగా అంతకుతప్పితే మనకు ముందుకు పోవటానికి వీలులేదు.

ఆనాడు వారు కృపదలచి ఆ Planning Commission రాబట్టి ఏదోకొంత అడిగినందులకు అప్పుఇస్తూ ఉన్నారు గాని లేకపోతే వారు అప్పుఇచ్చేటటువంటి వారుకారు. వారికి ఉండే ఇబ్బందులు వారికి ఉన్నవి. Government of India వారు అందువల్ల ఈనాడు ఏదో పెద్ద plan వేసుకొని దేశంలో అంతా మహోత్తరమైన భవిష్యత్తు కలుగచేయాలనే భావంతో వాళ్లు ఎట్లా ఐనాసరే, Deficit financing ఐనా చేసి ఈనాడు Provincial Governments కు కొంత అప్పుగా ఇస్తున్నారేగాని, లేకపోతే మామూలుపరిస్థితులలో ఇంత అప్పు ఇస్తారనుకొనడానికి వీలులేదు. అటువంటి పరిస్థితులలో ఈనాడు మనం మన deficit తగ్గించుకోడానికి తప్పకుండా పెద్దప్రయత్నం చేయివలసియుంది. కొదువ ప్రయత్నాలుకూడా మనం చేసుకోవచ్చును.

మన సంజీవరెడ్డిగారు చేయవలసిన ఉపన్యాసంకూడా సుందరయ్యగారే చేశారు. చాలా ఉదాత్తమైనటువంటి ఉపన్యాసం చేశారు. నిజంగా అంతకన్న ఎక్కువేమీ మేముకూడా చెప్పలేము. ఈ వంశధార, తుంగభద్ర విషయంలోగాని ఎక్కడెక్కడో ఉన్నటువంటి విషయాలలోగాని వారు నిర్మాణాత్మకమైన సలహాలిచ్చినందులకు చాలా సంతోషం. వారు చెప్పిన విషయాలు కేవలం వారి పార్టీవారేగాక అన్నిపార్టీలవారూ అనుసరిస్తారని నే నాసిస్తున్నాను. అట్లా ఇటువంటి విషయాలలో తప్పకుండా ఈ తుంగభద్ర విషయంలోగాని, వంశధారవిషయంలోగాని లేకపోతే ఇతర నీటిపారుదల విషయాలలోగాని ఎంత వరకూ వీలుంటుందో అంతవరకూ maximum effort చేసి వాటినన్నిటినీ సాధించుటకు ప్రయత్నంచేయవలసి యుంది. కాని దీనికంతాకూడా వారి కృపకూడా మనకు కావలసియున్నది. వారు అప్పు ఇస్తేగాని, వారు sanction చేస్తేగాని, వారు administrative sanction ఇస్తేనేగాని మనం స్వంతంగా మనకున్న ద్రవ్యంతో, లోటు budget లో మనం చేసుకొనుటకు వీలులేదు. వారివద్ద నిపుణులైనవారంతాకూడా ఉన్నారు. అర్థశాస్త్రజ్ఞులు అంతా మీ బడ్జటు ఏమిటి ? మీరంతా ఏమిచేయబోతూ ఉన్నారు ? మీరు betterment levy వేసినారా లేదా ? surcharge on land revenue వేసినారా లేదా ? ఈ water rates ఏమిచేసినారు ? అనేమాటలు పదేపదే అడుగుతున్నారు. ఇదేమీ కేవలం వ్యాపారికమైన విషయంకాదు. మేము ఢిల్లీ వెళ్ళి, ఏ Finance Minister దగ్గరకుపోయినా, ప్లానింగు కమిషన్ దగ్గరకుపోయినా, కృష్ణమాచారిగారి దగ్గరకు పోయినా, ఏమడిగినప్పటికీ కూడా ముందు మీరు మీ ఆదాయం ఎక్కువ చేసుకొనడానికి ఎంత ప్రయత్నంచేస్తున్నారనే మాట పదేపదే అడుగుచున్నారు. మేము

దానికి సరిగ్గా సమాధానం ఎప్పుడు చెప్పగల్గుతామంటే, మనకు ఎంతశక్తి యున్నదో అంతాకూడా మనం వేసుకొన్నపుడు, మేము ఎంతవేయుటకు వీలుందో అంతా వేశాం ఇంతకన్న ఎక్కువ వేయుటకు వీలులేదు. కాబట్టి మీరు సహాయంచేయండి అని అడగవచ్చు, లేకపోతే Finance Commission వచ్చినప్పుడు మేము ఈ మాదిరిగా చేసినాము, Water rates ఎక్కువ చేసినాం, Surcharge ఎక్కువ చేసినాం Agricultural income-tax వేశాం, Estate duty వేసుకున్నాం, లేకపోతే sales tax ఈమాదిరిగా వేసుకున్నాం, ఐనప్పటికీ మా ఖర్చుకు తగిన ఆదాయం మాకులేదు కాబట్టి మీరు excise duties లోనో, లేక income-tax లోనో, ఎక్కువభాగం మాకు ఇవ్వండని అప్పుడు కోరడానికి వీలవుతుంది. కాని ఈనాడు మనకు ఉన్నభారం మనం వేసుకోకుండా, income-tax ఆదాయంనుంచి ఎక్కువ లాగండి, state excise duties నుంచి ఎక్కువకోరండని రామకృష్ణరాజుగారు చెప్పినారు. ఆమాదిరిగా కోరడం తేలికే కాని వారు 28 రాష్ట్రాల అవసరాలను చూడవలసిన అవసరం ఉన్నది. అటు Assam మొదలుకొని ఇటు తిరువాన్కూరువరకూ చూసుకోవలసి యుంది. అటువంటప్పుడు వారు సమగ్రమైనటువంటి యావత్తు దేశపరిస్థితులూ గమనించి ఎంత సహాయంచేయుటకు వీలున్నదో అంతా చేస్తున్నారు. ఇంతవరకూ రాష్ట్రాలకు income-tax లో వాటా 50% ఉన్నది. మొన్న commission లో 55% చేశారు. ఇంకొక Commission వచ్చినప్పుడు ఏదైనా 60% చేస్తే చేయవచ్చును. Excise duties ఇంతకుముందులేదు మనకు. ఈ టుబేకోమీద, వాటిమీద ఏదో compensation ఇవ్వాలని రెండులక్షలరూపాయిలు ఇస్తున్నారేగాని దానిలోఒక proportion ఒక share మనకు రావాలనేమాట మొన్న commissionలో ఒక మూడు సంవత్సరాలక్రిందట కాబోలు K. C. నియోగిగారు కమిషన్‌లో మాత్రం ఒప్పుకున్నారు. ఈమాదిరిగా ఈ State excise duties క్రింద చాలా మనకు వస్తూయున్నది. కోట్లరూపాయలకుపైగా వస్తూయున్నది. అట్లనే అది అంతా మనం క్రమేణారాబట్టుకోవాలేగాని, మనకు టుబాకోవల్ల ఇంతే వస్తున్నది, ఎంతోరావాలి, వాళ్లు ఇచ్చేది ఇంతే, కాబట్టి మీరు ఏమి చేస్తున్నారనేమాటగా మమ్మల్ని ఆక్షేపణ చేస్తే ఏమి ప్రయోజనంలేదు. మనకు రాజ్యాంగచట్టం ఒకటి ఉన్నది. పైగా పెద్దలంతా ఉన్నారు. న్యాయంచేయవలసినవారంతా ఉన్నారు. Supreme court ఒకటిఉన్నది.అన్నిటికీలోబడి మన ఆర్థికపరిస్థితిని మనం బాగుచేసుకుని మనం సరియయిన స్థితిలో ఉన్నప్పుడు ధైర్యంగా మేము చేయవలసిందంతాకూడా చేశాం, మాకు ఈ సహాయము చేయండి అని కృష్ణమాచారిగారిని, లేక నందాగారిని లేకపోతే దేశముఖ్‌గారిని మనం అడగవచ్చు. చేయవలసినదంతా చేసినాము, కాబట్టి మా plan అంతకూ 300 కోట్లు

మీరు పెట్టండి. మేము మా స్తోమతునుబట్టి చేసుకుంటున్నామనే మాటగా మనం కోర వచ్చును. అంతేగాని deficit గా ఉన్నప్పుడు అడిగితే మనకు మర్యాదగా ఉండదు. Planning Commission దగ్గరకు పోయినా Finance Minister దగ్గరకుపోయినా యీలోటు ఎట్లా భర్తీ చేసుకొంటారు అని అడుగుతారు అప్పటికిన్ని కూడా మనకు deficit ఉంది అందులోనూ revenue deficit.capital deficit ఐతే ఫరవాలేదు. ఇప్పుడు బెంగాలులో 17 కోట్లరూపాయిలు deficit. ఉందంటారు. అక్కడ వారు capital expenditure అంతా ways and means position బట్టి చెబుతూయుంటారు. అందువల్ల 17 కోట్లరూపాయిలు బెంగాలుకు deficit వచ్చిందనే మనకు కనబడుతూయుంటుంది. మనకు ఆ మాదిరిగా చూచుకుంటే ఈసంవత్సరం మన deficit బహుశః ఏ 17 కోటులో, 18 కోటులో P ఉంటుంది. మనకు Revenue Account లోని లోటునుమాత్రమే చెప్పడం సాంప్రదాయంగా ఉన్నదికొబట్టి ఈ deficit లేకుండా చేసుకోడానికి మనం సత్వరమైన ప్రయత్నం చేయవలసి ఉంటే దానికోసంగా ఒకవేళ గవర్నమెంటువారు కొన్నిపన్నులు వేసినప్పటికీ కూడా అట్టే ఆక్షేపణచేయబోకండి. ఆక్షేపణచేసినప్పటికి దానికి వ్యతిరేకంగా ఓటుచేయబోకండి. అందువల్ల ఈవిషయమంతా కూడా సమగ్రంగా ఆలోచించవలసియున్నది. నేను చెప్పినట్లు ధనవంతులు మనచేతుల్లోలేరు, వారిమీద అట్టే పన్నులు వెయ్యడానికి, ఇప్పుడు మీరు ఏ Municipal Chairman నైనా అడగండి. Urban population మీద ఎప్పుడూ tax లు ఎక్కువ వేస్తున్నాం. మా drainage tax ఉన్నది, మా water tax ఉన్నది, scavenging tax వున్నది, property tax ఇంత peresentage ఎక్కువగా ఉన్నది అని చెప్పి ఏ Chairman ను అడిగినప్పటికీ కూడా, ఏ town లో అడిగినప్పటికీకూడా ఈమాదిరిగా చెబుతూయుంటారు. రైతులుగా ఉండేవారు రైతులమీదనే మీరన్ని పన్నులు వేస్తున్నారు, అన్నమాట చెబుతూఉంటారు. ఈమాదిరిగా పరస్పరంగా అభిప్రాయాలూ ఉంటూఉన్నవి. ఇంకా sales tax విషయంగా చాలామంది చెప్పినారు. Sales tax వసూలు విషయంలో మీరు హెచ్చుశ్రద్ధ తీసుకోండి, మీకు చాలా ఆదాయం వస్తుంది, అథమపక్షం 2 కోట్లయినావస్తుంది, కనీసం కోటి 50 లక్షలు ఐనా వస్తుందని ఉదారంగా లెక్కలు చెబుతూ ఉన్నారు. తప్పకుండా ప్రయత్నం చేస్తాం. ఇంకా ఏదైనా ఉంటే districts లో Advisory Committee పెట్టి sales tax వసూలు హెచ్చుచేయుటకు non-officials సహాయం తీసుకోడానికి వీలుంటే తప్పకుండా ప్రయత్నం చేయమంటే చేస్తాం. ఆక్షేపణలేదు. ఎంత వీలవుతుందో అంతా చేయడానికి ఆక్షేపణలేదు. దాన్నిగురించి చాలా పెద్దవారు ప్రయత్నంచేశారు. రాజగోపాలాచారి గారు మద్రాసులో ప్రయత్నం చేశారు. అక్కడున్నప్పుడు మేమూ ప్రయత్నం

[SRI B. Gopala Reddi] [14th July 1955

చేశాం. పట్టాభిరామారావు గారున్నప్పుడూ ప్రయత్నించేశారు. అందరూకూడా ఏ Finance Minister ఐనా ఏ Commercial tax Minister ఐనప్పటికీ కూడా తన department లో leakages ఉండి, రావలసిన ఆదాయం రాకుండా చేసుకుందామని ఎవరికీకూడా ఉండదు. ఐనప్పటికీకూడా సహజమైనటువంటి, రహస్యమైనటువంటి ప్రతిబంధకాలు దానిలో ఉన్నవి. ఇది మొదటినుంచీ దేవుడి సృష్టిలోనుండీ కూడా ఉన్నది. పన్నులు ఇచ్చేవాడికి, పన్నులు వసూలుచేసేవాడికి ఉన్న స్పర్థ. పన్నుయిచ్చేవాడు ఎగనామం పెట్టాలని, ప్రయత్నించేస్తూ ఉంటాడు. వసూలుచేయాలని వాడు ప్రయత్నించేస్తూ ఉంటాడు. ఇన్ని చేసినప్పటికీకూడా ఎగవేయడం జరుగుతోంది. Income tax department లో కూడా ఇటువంటిది ఉన్నది. Sales tax department లో కూడా ఉన్నది కొంత. ఈమాదిరిగా కేవలం భూమి శిస్తువలె స్థిరమైన ఒక tax కానప్పుడు పన్ను చెల్లించకపోవడం సంభవం. ఇంకా entertainment tax విషయంలోకూడా మారుమూలప్రదేశాలలో కొంతమంది evade చేయడానికి ప్రయత్నించేస్తూ ఉంటారు. అయితే ఎవరుకూడా ఈప్రయత్నం హర్షించరు. ఆ ప్రయత్నం నిరోధించడానికి ప్రయత్నించేస్తూ ఉంటారు. దానికి కావలసిన establishment ఇస్తూ ఉంటారు. మీరు కావలిస్తే లెక్కలు చూడండి. గత 3, 4 సంవత్సరాలలో ఈ commercial taxes శాఖలో సిబ్బంది ఎక్కువయింది. మేము Madras లో ఉన్నప్పుడు, ఇద్దరు Deputy Commissioners మాత్రమే ఉండినారు. ఇప్పుడు ముగ్గురు Deputy Commissioners ఉన్నారు. వారిక్రింద కావలసిన సిబ్బంది ఉన్నది. Deputy Commercial Tax Officers, Assistant Commercial Tax Officers మొదలైనవారు జిల్లాలో ఎక్కువైనారు. ఐనప్పటికీ కూడా ధరల తగ్గుదలవల్ల కొంతవరకూ మన రాబడి తగ్గుచున్నది. Commercial tax demand మీద ఏమైనా concrete suggestions చెయ్యండి. తప్పకుండా అవలంబించడానికి మాకేమీ ఆక్షేపణలేదు. దానిలో prestige ఏమీలేదు. దానికి అవసరమైతే non-official committees కూడా ఒక ముగ్గురు నలుగురిని ఒక్కొక్క commercial tax officer కు, ఒక advisory council మాదిరిగా పెట్టి, ఆ జిల్లాలో ఏమి జరుగుచున్నదో అది అంతా మీరు పరిశీలనచెయ్యండి అని చెప్పడానికి మాకు ఆక్షేపణలేదు. దానివల్ల ఆదాయంఏమైనా వస్తే దాదాపు 5% ఎక్కువ వస్తుందేమోగాని అంతే ఎక్కువ వస్తుందని నాకు నమ్మకంలేదు. కాబట్టి నేను tax వేసినప్పుడు ఆ tax మీరు మానుకోండి అని tighten up Sales Tax Department అని ఏదో పెడదారిని నాకు చూపించే మాదిరిగా కాకుండా ఉండాలి. పోనీ tighten up చేయమంటే చేస్తాం. ఇదికూడా మీరు ఆమోదించండని చెప్పేవాడినేగాని, ఇది మానుకొని, అది tighten up చేయమంటే అది ఏమీ

14th July 1955] [SRI B. Gopala Reddi]

ప్రయోజనంలేదు. అట్లానే auction the bus routes అనే సూచన ఒకటి ఉన్నది. ఇదైనా 7, 8 సంవత్సరాలనుంచి వింటున్నాను. Bus routes ను auction చేస్తే తప్పకుండా ఆదాయం వస్తుంది. వాళ్ళంతా మహారాజులు ఎంతెంతో సంపాదిస్తున్నారు. లక్షాధికార్లయినారు అనేమాటలు వినిపిస్తూంటాయి. ఇటీవలనే Andhra University లో ఒక Professor గారు ఆయన ఏదో Doctorate కూడా పొందినాడు ఈ transport విషయంపై 3, 4 నెలలు తిరిగి విషయాలు సేకరించి పెద్ద Report తయారుచేసి పంపినాడు. దానిలో ఆయన మొత్తం మీద ఇప్పుడున్న taxes లో కొంతతగ్గిస్తేగాని లేకపోతే ముఖ్యంగా రాయలసీమలో transport నడవడానికే వీలులేదు అన్నారు. ఈనాడు petrol కు, spare parts కు ఖర్చుఎక్కువ అవుతోంది. వారికి రావలసినటువంటి వాటాలు రావడంలేదు. వీరంతా మార్వాడీక్రింద అడుమానంగా పెట్టుకున్నారే గాని, బస్సులు వారి స్వంతంకావు. ఈ Bus ల వారంతాకూడా ఒక కోటిరూపాయిలు లేక రెండుకోట్లరూపాయిలు మన ఆంధ్రదేశంలో మార్వాడీ అప్పుక్రింద 10%, 15% వడ్డీ కట్టుకుంటున్నారు. వారు prosperous గా ఉన్నారన్న మాటంతా బూటంకం అనేటటువంటి మాటగా వారు చెబుతున్నారు. వారి Report చూశాను. ఆయన కాంగ్రెసువాడుకాదు, College Professor. ఆయనకు రాజకీయాలతో నిమిత్తంలేదు. He went into the question and reported tnat there is no scope for increase.

ఇటువంటి పరిస్థితులలో bus routes auction చెయ్యడమంటే ఏమిటి? భాగ్యవంతులు ఏ రహీంతుల్లా, లేక మహబూబ్‌ఖానులాంటి వారువచ్చి జిల్లారూట్లు అన్నీ అక్షనుకు తీసుకుంటారు. మొదటి సంవత్సరము వచ్చేసంవత్సరం ఆదాయము పోతున్నది. నష్టముగా ఉన్నదనిచెప్పి ఎవరువస్తారు? కాబట్టి వాటినుండి ఆదాయము కూడా తగ్గవచ్చును. నేను రహస్యముగావెళ్లి రహీంతుల్లాఖాన్ గారిని ఈ విషయమై అడిగినాను. యుద్ధకాలంలో లాభముగా ఉండేది, ఇప్పుడు ఏమీలాభాలు లేవు, అందులో రాయలసీమలో చాలా కష్టముగాఉన్నది అని ఆయనచెప్పినారు. వారు అధికముగా ఇనకంటాక్సు కడుతున్నారు. పెట్రోలుమీద గాలనుకు 0/6/0 సేల్సుటాక్సు స్పేరుపార్ట్సుమీద సేల్సుటాక్సు కడుతున్నారు. వారికి ఏమోలాభాలు వస్తున్నాయని భావించి అక్షను వెయ్యవలెను అని అనడం న్యాయముకాదు. బెజవాడ బందరు రూటులలో ఒక transport zamindar ను తయారుచెయ్యవలయును. ఆయన వర్క్‌షాపు పెట్టుకుంటాడు కాబట్టి లైసెన్సు అయిదు సంవత్సరాలకు అయినా ఇవ్వవలయును అప్పుడు S. I. ల్ తోను C. I. ల కంప్లెయింటులు చేసుకోని కూర్చోవలయును. అట్లానే కాఫీ హోటల్సునకూడా కంట్రాక్టులు చెయ్యవలెనని అంటున్నారు. ఇది

[SRI B. Gopala Reddi] 14th July 1955]

కూడా సాధ్యపడదు. అందువల్ల అటుతిరిగి ఇటుతిరిగి మనము భూమిమీదికే వెళ్లవలసిఉంటుంది. అది ఇప్పుడు ఎక్కువబరువుగా ఉన్నది అంటున్నారు. ఇప్పుడున్న రేట్లు మేము పుట్టకముందు వేసినాం. వాటిని ఇప్పుడు ఎక్కువ చేస్తున్నాము. అందువల్ల దానిమీద ఇప్పుడు క్రిటిసిజము ఉండవలసిన అవసరంలేదు. కొంతమంది వారి, వారి జిల్లాలనుగురించి చెప్పేరు. ఇక్కడ ఆవేశాలకు తావులేదు. జాగ్రత్తగా చూడవలెను. రిట్రెంచిమెంటు చెయ్యండి అంటున్నారు. Wasteful expenditure ఉన్నమాట నిజమే. P. W. D. లో కొంతవరకు జరుగుతున్నది. ఖర్చుతగ్గించుటకు ఎంతవరకు వీలుఅగుతుందో ప్రయత్నము చెయ్యవలెను. O. P. Ramaswami Reddi గారు ఉండగా ఇంజనీర్లలోచెప్పి ఈ విషయంలో కట్టుదిట్టముచేయ ప్రయత్నించారు. కాని ఏమీలాభము లేకపోయింది. ఇవన్నీ పాతుకుపోయి ఉన్నవి. అట్లాగనే P. W. D. అధికారులను పిలిచివచ్చే వారములో ఒక కాన్ఫరెన్సు పెట్టి ఒరిజనలు ఎస్టిమేట్లకు, రివైజుడు ఎస్టిమేట్లకు ఎందుకు తేడా వస్తున్నదో చూసి అటువంటివిలేకుండా చేస్తాము. ఇది మొదటిపర్యాయము కాదు. 1947-48 లో O.P.Ramaswami Reddi గారి టైములో కొంత విచారణ జరిగింది. ఎక్కడనో లోటుఉంది అనుకున్నాము. ఇంజనీర్లు చెప్పిన కారణములు కూడా సకారణమైనవిగానే కనబడతాయి.

రిట్రెంచిమెంటు విషయములో 1947-49 లో Ramalingam Chettiar Committee వేసినారు. విచారణచేసి పెద్దరిపోర్టు తయారుచేసినారు. దానితో ఇద్దరు ముగ్గురు ప్యూనులను కొద్దిమంది లోయరు డివిజనుక్లర్కులను తీసివేయడం జరిగింది. ఒకవారమునకు ఒక క్లర్కుకు ఏడు కర్రెంట్లు ఉండాలని వెంకటయ్యగారు టోటనుహోము స్కీము ప్రకారం చెప్పారు. O. P. Ramaswami Reddi గారు కర్రంట్లు ఉండాలని G. O. issue చేసినారు. మనకు అనుభవంగల అసిస్టెంటు సెక్రటరీలు, డిప్యూటీ సెక్రటరీలు లేరు. ఇప్పుడు మనము కర్నూలు వచ్చినతరువాత మనవారు కొత్తకొత్తగా పనినేర్చుకుంటున్నారు. ఈ పదకొండు కర్రెంట్లు పనిచెయ్యలేము, తగ్గించవలెనని ప్రతి డిపార్టుమెంటువారు కోరుచున్నారు. e Ware unable to work అని అంటున్నారు. నేను ఒక D. O. వ్రాస్తే అది ఒక క్రరంటు. హోముడిపార్టుమెంటువారు పైనాన్సు డిపార్టుమెంటువారు కరంట్ల సంఖ్య తగ్గించవలెనని అడుగుచున్నారు. ఇప్పుడు గవర్నమెంటు డిపార్టుమెంటులు పెరిగినవి. ఎన్నో స్కీములున్నవి. అగ్రికల్చరు, కో ఆపరేటివు డిపార్టుమెంటులు పెరిగినవి. దానికి తగినట్టుగా సిబ్బంది ఎక్కువ కావలసి వచ్చింది. సుందరయ్యగారు ఎస్టాబ్లిషమెంటు ఛార్జస్ 12 కోట్లనుంచి తగ్గించాలన్నారు.

SRI P. SUNDARAYYA :—Salaries తగ్గించకూడదు. వైద్య, విద్యాభివృద్ధికి డిపార్టుమెంటులు అవసరం. పోలీసు మిగిలిన అడ్మినిస్ట్రేషనును సంబంధించిన ఖర్చులు తగ్గించవచ్చునని నేను అనుకుంటున్నాను. జీతాలక్రిందనే ఎక్కువ అగుచున్నది.

THE HON SRI. B. GOPALA REDDI :—పోలీసులక్రింద ఖర్చు ఎక్కువని ఎవరూ చెప్పలేరు. పోలీసు డిమాండులో పోలీసు స్టేషన్లు ఎక్కువ కావలెనని పరిస్థితులనుబట్టి డిపార్టుమెంటు ఖర్చులు ఎక్కువ అగుతవి. హెచ్చుమందిని నియమించినపుడు ఎక్కువజీతాలు ఇవ్వవలెను. ఈ మాదిరిగా అనేక విషయాలు అందరు చెప్పినారు.

టెక్స్టుబుక్కుల విషయములో కూడా ఒకకమిటీవేసి రెండుమూడు మాసాలలో report చెయ్యమనిచెప్పేము. వచ్చేసంవత్సరానికి అయినా కుప్పుస్వామి కమిటీ రిపోర్టును అమలుపరచడానికి ప్రయత్నంచేస్తాము. Aided schoolsను తీసివెయ్యాలని కుప్పుస్వామి కమిటీ చెప్పింది. పట్టాభిరామారావుగారుకూడా ఎంతో ప్రయత్నం చేశారు. ఎయిడెడు స్కూళ్లను తీసివేస్తామన్నారు. దానికి దాదాపు నాలుగుకోట్లు రూపాయలవరకు ఖర్చుఅగుతుంది అని అన్నారు. దేనికైనా కొంత ద్రవ్యముకావలెను. కేవలం ద్రవ్యమేకాదు. ప్రజాసహకారముకూడా కావలసిఉంటే ప్రతిబంధకములను ఎదుర్కొని ప్రయత్నము చెయ్యవలెను. ఇర్రిగేషను విషయంలోను ఎలక్ట్రిసిటీ విషయంలోను శ్రద్ధవహిస్తున్నారు. ఇవన్నిక్రమముగా జరుగుతున్నవి. డిమాండులు వచ్చేటప్పుడు అన్ని విషయములను సాకల్యముగా చర్చించుకొనవచ్చును. కాబట్టి ఈ నాడు సభ్యులందరు మొత్తముమీద పెద్ద విమర్శలు చెయ్యలేదని అనుకుంటు న్నాను. దానికి సుందరయ్యగారి ఉపన్యాసమే తార్కాణం. అందరూ చెబుతు న్నారు కాబట్టి మనము చెప్పవలెనని ఆయనకొన్ని విషయాలు చెప్పారు. మొత్తము మీద ఎక్కువ విమర్శలులేవు. నేను చెప్పినట్లు మొదటపార్లమెంటులో ఈ బడ్జెటు చర్చింపబడింది. దీనినే తిరిగి మనము ఇక్కడ చర్చిస్తున్నాము.

మంత్రులకు ఇచ్చినట్లు ప్రభుత్వోద్యోగులకుకూడా free medical aid ఇవ్వవలెనని చెప్పారు. దానినిగురించి ప్రత్యేకము ఎక్కువ చెప్పవలసినది, లేదు. Non-Gazetted ఉద్యోగులకు ఇపుడుకూడా ఉచిత వైద్య సౌకర్యంఉన్నది.

శ్రీ సుందరయ్యగారు ఆనర్సుకోర్సులను ఏర్పాటుచేసే విషయమై చెప్పారు. ఆనర్సు కోర్సులను యూనివర్సిటీవారు గుత్తకు తీసుకుంటున్నారనే విమర్శ ఒకటి వచ్చింది. అఫిలియేటెడ్ కాలేజీలలో బి.ఏ., మొదలైన డిగ్రీ కోర్సులను మేము పెడతాము, అందుకు కావలసినటువంటి సరియైన ప్రొఫెసర్లను నియమిస్తాము, సరియైనటువంటి ఎక్విప్‌మెంటు, లైబ్రరీ మొదలైన ఏర్పాట్లుచేసి ఈ పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులను మేము నిర్వహిస్తాము అని ఆంధ్ర విశ్వవిద్యాలయమువారుచెబు

తున్నారు. ఆంధ్రా యూనివర్శిటీయాక్టులో అటువంటి నిబంధన మొదటినుంచి, 1926 నుంచి ఉన్నది. మద్రాసు యూనివర్శిటీకూడా అదేవిధముగా పనిచేస్తున్నది. ఒక్క తిరుచునాపల్లిలోతప్ప ఇంకెక్కడకూడా తంజావూరులోగాని, కోయంబత్తూరులోగాని పాల్ఘాటులోగాని ఆనర్సుకోర్సులను పెట్టడానికి మద్రాసు యూనివర్శిటీ ఒప్పుకోదు. కాబట్టి అదేమాదిరిగా పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులను అన్నిటికిని ఒకేచోట కాన్‌సెన్‌ట్రేట్ చేస్తే మంచిదనే అభిప్రాయముతో వారు ఈ విధముగా చేస్తున్నారు. బి.ఏ., బి.ఎస్.సి., బి.కామ్., మొదలైనటువంటి కోర్సులను ఎక్కడ కావాలంటే అక్కడ, కడపలోగాని మరొకచోటగాని పెట్టుకోండి. కాని ఆనర్సు కోర్సులను మమ్ములను పెట్టనివ్వండి. ఈ కోర్సులకు కావలసిన పెద్ద ప్రొఫెసర్లను నియమిస్తాము. పెద్దలైబ్రరీ పెద్ద ఎక్విప్‌మెంటు సమకూరుస్తాము. మమ్మ ఆ కోర్సులను నడపనివ్వండి, అని యూనివర్శిటీవారు చెబుతున్నారు.

స్కేల్ ఆఫ్ పే విషయములో పెద్ద వ్యత్యాసాలున్నవని 90, ఇంతలు వ్యత్యాసాలున్నాయని శ్రీ సుందరయ్యాగారే చెప్పారు. ఇందులోని సాధకబాధకాలు అన్నీ వారికి తెలుసు. పెద్ద ఉద్యోగస్తులైన ఐ.ఎ.యస్., వారి జీతాలు మేము తాకడానికి వీలులేదు. వారికి రు. 800 లు మొదలు రు. 1800 ఇచ్చి వేయాలి. వాళ్లను ముట్టుకోకుండా మా చేతులో ఉన్నటువంటి అసిస్టెంటు ఇంజినీర్లను, సూపర్‌వైజర్లను పట్టుకోమంటే పట్టుకొంటాము. కాని అదేమీ లాభములేదు. పైన నడుస్తున్నటువంటి ఐ.సి.యస్., ఆఫీసర్లయొక్క పెద్ద ఆఫీసర్లయొక్క జీతాలు తగ్గించుటకు అధికారము లేదు. అది ఇండియా ప్రభుత్వమువారి చేతులలో ఉన్నది.

SRI PILLALAMARRI VENKATESWARULU :—డియర్నెస్ అలవెన్సులు, హౌస్‌రెంటు అలవెన్సులు మొదలైనటువంటివి తగ్గించ వచ్చుగా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఏవీ తగ్గించడానికి వీలు లేదు. డియర్నెస్ అలవెన్సు విషయములోకూడ మనము ఏవీ తగ్గించడానికి వీలులేదు, అందువల్ల ఈ ఐ.సి.యస్., ఉద్యోగులను ముట్టుకోకుండా మన ఉద్యోగస్తుల జీతాలు తగ్గించడానికి వీలులేదు. అయితే శ్రీ సుందరయ్యగారు ఒకవిషయము వినవలెనని కోరుతున్నాను. మన డిపార్టుమెంట్సులోని ఉద్యోగులకు యునైటెడ్ ప్రావిన్సెస్ మొదలైన ఇతర రాష్ట్ర ప్రభుత్వశాఖలలోని ఉద్యోగులకు ఇస్తున్న జీతాలు ఎలా ఉన్నాయో చూస్తే మనము తక్కువ ఇస్తున్నట్లు స్పష్టమవుతుంది. మన అసిస్టెంటు ఇంజనీర్లకు ఎంత జీతాలున్నాయో అక్కడ యు. పి. లో ఎంత జీతాలున్నాయో చూడండి. మనము వాటిని ఎంతో ఎకినామిక్‌గా పరిపాలన చేసుకొంటున్నాము. మనకు ఇక్కడఉన్న పరిస్థితులనుబట్టి ఈ జీతాలు ఇస్తున్నాము. మొదటనుంచి మద్రాసులో ఉన్నటువంటి బడ్జెట్లును ఇస్తున్నాము. పి. డబ్ల్యు. డి. ఉద్యోగులకు వెటరినరీ డిపార్టుమెంటులోని ఉద్యోగులకు డాక్టర్లుకు మనము తక్కువగా నేజీతాలు

14th July 1955]

ఇస్తున్నాము. ఎవరికికూడ మనము పెద్దజీతాలు ఇవ్వడములేదు. అదేవిధముగా లోయర్ డివిజను క్లార్కుల విషయములో కొంత పెంచడము జరిగింది. పై ఉద్యోగస్తులకు ఇచ్చేటటువంటి జీతాలుకూడ కొంత తగ్గాయి. ఇదివరకు రు. 3,750 లు జీతాలు కొంత తగ్గాయి. ఇండియా గవర్నమెంటువారు ఇదివరకు సెక్రటరీలకు రూ. 4,000 లు ఇస్తుంటే ఇప్పుడు ఐ. సి. యస్. వారికి 3,000 మాత్రయే ఇవ్వాలని చెబుతున్నారు అప్రకారముగా గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు కూడ జీతాలు తగ్గిస్తున్నారు. ఆర్మీలోకూడా జీతాలు తగ్గిస్తున్నారు. ఆ మాదిరిగా తగ్గించడానికి అందరు ప్రయత్నము చేస్తున్నారు. కాబట్టి ఏమీ జరగడము లేదని చెప్పడము సబబు కాదు. అందువల్ల ఎవరిమీదా పన్నులు వేయకుండా ఉంచాము అనేది సామ్యవాద సిద్ధాంతము కాదు. అది ఆవడి కాంగ్రెసు తీర్మానము కాదు. ఎవరిమీద పన్నులు వేయాలో వారిమీద వేసి ప్రజలకుండే కష్టాలను తొలగించడానికి ప్రయత్నము చేయాలి. అదేసక్రమమైన విధానము. ఏమీలేకుండా మనము చాల ఉదారముగా దాక్షిణ్యంగా ఉంచామంటే ఎవరిమీద పన్నులు లేకుండా చేసుకుంటా మంటే కడపటకు మనము ప్రజాబాహుళ్యం యొక్క దుఃఖాన్ని ఎక్కువచేయడమే అవుతుంది. వాళ్లయొక్క సుఖాన్ని పెంపుచేసేవాళ్లము కాలేము. కాబట్టి ఈవిషయము లన్నింటినీ సమగ్రముగా పరిశీలించవలసినదని కోరుతూ ఈ బడ్జట్టుపై ప్రసంగించిన 82 మంది గౌరవసభ్యులకు హృదయపూర్వకమైన ధన్యవాదములు అర్పిస్తున్నాను.

కొత్తపన్నుల విషయములో కొంత వ్యతిరేకులు ఉండవచ్చును. గత 5 సంవత్సరములనుంచి ఉన్న నీటి తీరువను హెచ్చిస్తాం అనగానే కొంత కష్టము కలుగవచ్చును. కాని మొత్తము మీద ఈ బడ్జెటుకు కొంత హర్షము కాకపోయినా ఆమోదము ఇచ్చినందులకు, ఈ 82 మంది గౌరవసభ్యులకు హృదయపూర్వకమై నటువంటి ధన్యవాదములు అర్పిస్తున్నాను. ఈ మాదిరిగా నిర్మాణాత్మకంగా ఈ విషయములన్నింటినీ పరిశీలిస్తారని వారివారి జిల్లాల అధికారులకు తెలియజేస్తారని నేను ఆలోచిస్తున్నాను.

కాశీశ్వరరావు గార్కి రెండు విషయములను గురించి చెప్పుచున్నాను. రెండు రాష్ట్రములకు ఒకే రాజప్రముఖ్ గాని లేక ఒకే గవర్నరుగాని ఉండేటట్లుగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారుగాని స్టేట్స్ రీ అర్గనైజేషను కమిటీవారుగాని మీతో ఏమైనా ప్రత్యుత్తరములు జరిపిరా ? అని అడిగారు. అక్కడక్కడ పత్రికలలో ఈ విషయమై వార్తలు ప్రకటింపబడినవని చెప్పినారు. అటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరిగితే స్టేట్స్ రీ అర్గనైజేషను కమిటీ వారు ఇక్కడకు వచ్చి నప్పుడు అప్పటి ప్రభుత్వము ఏ రిపోర్టు ఇచ్చినారో తప్ప తరువాత ఫలానావిధము గా చేస్తే బాగుంటుందని మేమే మీ కెరస్పాండెన్సు జరుపలేదు. ఆ విషయములో ఎవరికి కూడా ఏలాంటి అనుమానాలు ఉండనవసరము లేదు. అందరితో బాటు, సుందరయ్య

గారితోబాటు, కాశీశ్వరరావుగారితోబాటు, నేనుకూడా విశాలాంధ్ర వస్తే మంచిదనే అనుకుంటాను. కాని వేరు అభిప్రాయములేదు.

ఇక రెండవ విషయము ఎన్నికలకు సంబంధించినది. రాబోయే పార్లమెంటు ఎన్నికలు జరిగినప్పుడు ఆంధ్రలో కూడా ఎన్నికలు వస్తాయాఅని దాని విషయములో ప్రభుత్వానికి ఏమైనా తెలుసునా అని అడిగారు. ఈ విషయమై నేను ఎలక్షను కమీషనువారికి వ్రాశాను. ఎక్కడైతే ఎన్నికలు జరుగవలసి యున్నవో ఆప్రాంతాలన్నింటిలో ఒకేసారి జరగాలి కాని, తిరువాన్కూరు కొచ్చిన్, పెప్సూ, ఆంధ్రలో 1956 లో ఎన్నికలు జరుగనక్కరలేదని వారి ఉద్దేశ్యము. ఇంకా ఏమైనా ప్రత్యేకపరిస్థితులు అంటే ఎసెంబ్లీ రద్దుఅయినప్పుడు కాని మామూలుగా 5 ఏండ్లవరకు ఎన్నికలు ఉండవని స్పష్టముగా చెప్పినారు.

SRI S. BRAHMAYYA :— మళ్లా ఎన్నికలు వచ్చినా కాంగ్రెసువారికి ఎన్నటికీ భయములేదు.

THE HON. SRI B. GOPALA REDDI :— కమ్యూనిష్టులకు అంతకంటె భయములేదు. పోతేపోతాం, వస్తేవస్తాం అని వారికి ఉంటుంది. వస్తే అధికారానికి వస్తారు. పోతే వాళ్లు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉంటారు. వాళ్లకుమాత్రము భయము ఏమిటి ? కాబట్టి యీ రెండు విషయములను గురించి శ్రీ కాశీశ్వరరావు గారికి తెలియచేశాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— నైజాము రాజప్రముఖుగా ఉండవచ్చు నన్నవిషయమై ఇదివరకు ప్రభుత్వము ఏమి చెప్పినారో తెలియజేయలేదు. దానినిగురించి ఏమైనా కరెస్పాండెన్సు జరిగినదేమో చెబుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— రాజప్రముఖుగా ఉండేందుకు మాకుసమ్మతమేనని ప్రభుత్వము తరఫున ఎవరూ చెప్పలేదు. ఎవరు చెప్పినారో మాకు తెలియదు. ఇదివరకటి ప్రభుత్వముగాని, యీ ప్రభుత్వముగాని ఎవరూ చెప్పలేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— ప్రభుత్వము తరఫున ఇటువంటి అభిప్రాయము తెలియజేశారని ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథముగారు పత్రికలలో స్టేటుమెంటు ఇచ్చారు.

THE HON. SRI B. GOPALA REDDI :— ఆయన వ్యక్తిగతముగా ఏమైనా చెప్పినారేమో.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— రాజప్రముఖుగా నైజాము వుంఠేటట్లయితే మాకు అభ్యంతరము లేదని చెప్పినట్లు ఆయన ప్రభుత్వము

తరఫున స్టేటుమెంటు ఇచ్చారు. కావాలంటే ఎల్లుండి మీటింగుకు తీసుకొనివచ్చి చూపిస్తాను.

THE HON. SRI B. GOPALA REDDI :— పోయిన గవర్నమెంటు తరఫునకూడ నేనుచెబుతున్నాను. ఇక్కడ సంజీవరెడ్డిగారు, పట్టాభిరామారావుగారు, సంజీవయ్యగారు కూడా ఉన్నారు. వాళ్లుకూడ గవర్నమెంటు తరఫున ఎప్పుడూ చెప్పలేదు, యీ గవర్నమెంటు కూడా చెప్పలేదు, యీ గవర్నమెంటుకు వాళ్లదగ్గరనుంచి ఒక్క జాబుకూడా రాలేదు. మేము వాళ్లకు వ్రాయలేదు.

మనము ఎన్నో పనులను చేసుకోవాలి. ఎంతో త్యాగముచేసి మన ఆర్థిక పరిస్థితులను బాగుచేసుకొని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములోనైనా మన ఆంధ్రదేశము ముందుకు పోవటానికి ప్రయత్నంచేస్తామని ఆశిస్తూ అన్ని పక్షములవారు యీ పురోగమనానికి సహకరించాలి అని కోరుతూ అందరికి నమస్కారములు చెప్తున్నాను.

MR. SPEAKER :—The House will now adjourn and meet again at 11 a.m. on Monday the 18th instant.

The House then adjourned.

—(o)—